


సచిత్ర
మాసపత్రిక

సంపాదకుడు

శి. శంభుప్రసాద్


విషయసూచిక

467



పురుషులబలము
స్త్రీలచే
ప్రశంసింపబడును

వయసు పైబడిన కొలది ప్రతివారును అలసట జెంది బలహీనులై జీవిత సౌఖ్యమనుభవించుటకు శక్తి చాలకయుందురు. అయినను, తిరిగి యౌవనబలము చేకూరి ఆరోగ్యముగాను దార్ఢ్యముగాను నుండుట యెంత సులభము! దానికి సనటోజన్ వాడుట తప్ప వేరేదియు చేయ నవసరములేదు. అది ఆరోగ్య ప్రద మగు క్షీరచూర్ణము. శరీరమునకు బలమొసంగును. కొంచెము నీళ్లలో యీ పౌడరు కలిపి త్రాగినచో మీరు యెక్కువ జవసత్వములు కలిగియుండి యౌవనముగా నుండెదరు.



SANATOGEN

నిజమైన బలప్రవర్ధకాహారము

బజారులలో ప్రతి మందులదుకాణమునందు దొరకును.
చేతితో తాకబడలేదు. ఏజాతి మత విరుద్ధములగు వస్తువులు లేవు. (1)

వేలూరి — సుందరశాస్త్రిగారి

సర్వసవామేహములకుసంజీవి

గుణముప్రత్యక్షము
అనుభవసిద్ధము. ఇంజెక్షన్లు అవసరంలేదు. ఎటువంటిసవామేహాలనైనా కుదుర్చును
రుంమారు ౫-

మా సక్సెస్ పాలిసీ మూలముగా...............

మీ కుమారునకు

21 యేండ్ల వయసువచ్చునప్పటికి వైద్య పరీక్ష లేకుండ, లాభములతో గూడిన ఎండోమెంటుపాలిసీ చౌకగాలభించును.

ఇంతేకాకుండ మీకు గూడ

అతడు ఎదుగుచుండగా మీకు సంపూర్ణముగా భీమా రక్షణము యేర్పడును. రేట్లు మొదలైన పూర్తివివరములు గల కరపత్రి మాకు వ్రాసి తెప్పించుకొనుడు.

నేషనల్ యిన్సూరెన్సు కంపెని లిమిటెడ్.

నేషనల్ యిన్సూరెన్సు బిల్డింగ్సు,
యెస్ప్లనేడ్, మదరాసు.

భారతి-పంచదశ సంపుటము-భా. ౧

వ్యాసముల అకారాది సూచి


త్రివర్ణచిత్రముల అకారాది సూచి

భారతి చందాదార్లకు హెచ్చరిక


ఈ క్రింది కనబరచిన నెంబర్ల వారికి ఈ నెల (1938 సం. మే నెల)తో ఇదివరకు చెల్లించిన చందా పూర్తి యగుచున్నది. తిరిగి ఇంకొక సంవత్సరమునకగు చందా మాకు చేరునట్లు ఈ నెలాఖరులోగా మనియార్డరు చేసినచో తెంపులేకుండ పత్రికను పంపుచుందుము. అట్లు తమయొద్దనుండి 30-వ తేదీ లోపుగ సొమ్ము రానిచో సహజభాషాభిమానులగు తాము తిరిగి ఇంకొక సంవత్సరము వరకు చందాదారులుగ నుందురను నమ్మకముతో 1938 సం. జూన్ 10-వ తేదిని రూ 6-4-0 లకు వి.పి. పంపుచున్నాము. గావున తా మెప్పటివలెనే పత్రికయం దభిమానముంచి సొమ్ము చెల్లించి వి. పి. ని గైకొన ప్రార్థితులు. ఒకవేళ తమ కీ పత్రిక ప్రస్తుతి మనవసరముగ దోచినచో మా కావిషయము వెంటనే తెలియజేసినయెడల వి. పి. పంపుట మాపుదుము.

D 4. G 3. H 20, 22, 23, 57. J 1. K 8, 9, 10, 17, 20, 21. M 14. N 8, 10. P 10, 12 13, 14, 29. R 9, 41. S 36, 25, 38, 39, 42, 44, 46, 48, 105, 110, 111, 113, 114, 135, 136. S 135 Old. V 14. Y 2.





స్మృతి తరంగము —కె. వి. నాథం.



సంపు. ౧౫ | బహుధాన్య, జ్యేష్ఠమాసము (జూన్ 1938) | సంఖ్య ౬

కువలయానందసారము

కే. శేషశర్మ

ప్రపంచమున గల పాంచభౌతికము లైన వస్తువుల నెందరో గాంచుచున్నారు. ప్రకృతి నంతయును పలువురు పరికించుచున్నారు. కాని, సామాన్యముగ జనులందరును ప్రకృతి యొక్క బాహ్యస్వరూపమునందే విశ్రాంతు లగుచున్నారు. కవి యొకడుమాత్రము సార్వజనీనమైన యాప్రకృతినే చూచి, తత్స్వరూపమును మనస్సున ప్రతిఫలింపజేసికొని, పలుమరు భావించి, దానితత్త్వము నరసి, నిగూఢము లైన భావములను ప్రపంచముపై వెదజల్లుచున్నాడు. చూడుడు—

"కలిమి గల లోభికన్నను
విలసితముగ పేద మేలు వితరణి యైనన్,
జలచెలమ మేలు కాదా?
కులనిధి యంభోనిధికన్న గువ్వల చెన్నా"

...ందరు పేరు చెలమను, సముద్రమును ...వినవారు. అందరకు నీ నిగూఢభావము ...రించినదా? కవి తనభావనామహిమచే ...తియందు నిలీన మైన యీ తత్త్వమును ...ంచి ప్రజల "నా నా" ననిపించెను.

...గదా

"...తిజ్ఞ భావ్యప్రణేతల్ కవుల్"

...ను. ఇట్టికవి యొనర్చిన ప్రకృతి ...కావ్యము.

సామాన్యముగ ప్రకృతినిజూచినవా రందరు దానియందు నిలీనమైనభావముల నేవిధముగ నెఱుంగజాలరో, అటులనే కావ్యమును జూచినవా రందరు దానితత్త్వమును కనుగొనుటకు గూడ చాలరు. అందులకుగూడ భావనాశక్తి యవసరము. అట్టిభావనాశక్తికి దారిచూపునవియే అలంకారశాస్త్రములు, కావ్యమీమాంసలును.

మన ఆంధ్రవాఙ్మయము పురాణకాలము నుండి సంస్కృతమునుండి మూలములను తెచ్చుకొనుచున్నది. పురాణములు, ఇతిహాసములు, ధర్మములు, శాస్త్రములు, కావ్యములు— వేయేల, విజ్ఞానమంతయు దాననుండి దిగుమతి యైనదే. మఱి ప్రకృతము కావలసినది కావ్యవిషయము.

కావ్యము లెప్పుడు సంస్కృతము ననుసరింపసాగెనో, అపుడు వానిలక్షణములుగూడ యాభాషనుండియే రావలసివచ్చెను. కావ్యాలంకారచూడామణి, నరసభూపాలీయము, ఆంధ్రదశరూపకము మొదలైన వన్నియు పై భాషయందలి గ్రంథములకు తెనుగుచేతయని యెల్లరకును తెల్లముగదా!

ఆరీతిగా సంస్కృతభాషలోనుండు లక్షణగ్రంథములే తెనుగువేషముతో వెలువడినవి, నేటికి వెలువడుచున్నవి; వెలువడగలవు.

గీర్వాణభాషయందు దిగ్దంతులవంటి పండితప్రకాండులు విమర్శించివిమర్శించి, వాదప్రతివాదఫలితముగ నిర్ధరించి, లక్షణముల నిరూపించిరి. ఆసిద్ధాంతితవిషయములను అనాయాసముగ తెచ్చి, మన తెనుగుతల్లి నలంకరించుట క్రొత్తగు కాదు.

కాని సూక్ష్మతరములైన విషయముల గాంచియు, వాటినే తెనుగులోనికి మార్చుచు, మన లాక్షణికులు సరిగ పరిశీలించకనో, మఱి యేకారణముననో, సరియైన యర్థముల తెలుపుటయందు తబ్బిబ్బు లగుచున్నారు. కావ్యాలంకారచూడామణి, నరసభూపాలీయము మొదలైనవాటియందలి అనౌచిత్యములు పెల్లు రేగినవే. సంస్కృతాలంకారగ్రంథములు చదివినవారలకు ఇవి చదువుట నరక మనుభవించుటయే. వాటియందలి దోషములు పరిగణించుట కిది యదనుగాదు.

సంస్కృతాలంకారగ్రంథముల యెల్ల మేలి యలంకారసారమది చంద్రాలోకము. పెక్కుకుమించిన అలంకారగ్రంథములు చదివిన మహాపండితులకుగూడ స్ఫురణకు వచ్చునని చం

ద్రాలోకలక్షణములే. సూక్ష్మమై సొంపైన లక్షణములతో ముద్దులొలుకు ఉదాహరణములతో కూడియుండుటయే దాని మహత్తునకు కారణము. అప్పయ్యదీక్షితులు కువలయానందమును వ్యాఖ్యతో దానికి పెరుగు బెట్టిరి.

వాటిసారమే బులుసు వేంకటరమణయ్యగారిచే రచింపబడిన కువలయానందసారము. దీనియందు చంద్రాలోకలక్షణములు అన్యూనాధికముగ, సామాన్యముగ గీతలలో లిఖింపబడినవి. ప్రాచీనులవలె పద్యమంతయు నొకలక్షణమునకై వదలి, అనవసరములైన పొల్లుపదములతో పద్యము కల్పింపక, ఒకపద్యమునందే రెండుమూడు, సీసములయందైన ఐదు, ఆరు లక్షణములనుగూడ నిముడ్చుచు వచ్చిరి.

లక్షణోదాహరణమునకే కావ్యము పూర్వవలయునన్న సామాన్యముగ విద్యానాథుని ప్రతాపరుద్రీయనాటకమువలె జీవకళ లేక, చెక్కబొమ్మవలె నుండును. అటుగాక అప్పయ్యదీక్షితులమార్గమునే యనుసరించి, సహజాలంకారవిరాజమానములైన ప్రాచీన కావ్యముల నుండుపద్యముల నుదాహరించి, కువలయానందసారస్యము నన్వర్థము గావించిరి. ప్రాచీన కావ్యములలో నుదాహరణములు దొరకకున్న స్వయముగ కువలయానందమును తెలిగించిరి.

వీరియనువాదము "లక్షణములయందు గాని, లక్ష్యములయందుగాని మూలమునకు తీసి పోదు" అని చెప్పుటకుమారు ఒకపద్యమును— అందును తొలిపద్యమును ఉదాహరించుచున్నాను.

మూలము. "అమరీకబరీ భార
భ్రమరీముఖరీకృతం,
దూరీకరోతు దురితం
గౌరీచరణపంకజం".

దేవతాస్త్రీలెల్లరు గౌరీదేవి పాదకమలములకు శిరంబుల వాల్చిరి. వారికొప్పులయందలి సౌగంధ్యమున కాసపడి, తిరుగుచున్న తేంట్లు ఆ గౌరిపాదకమలములను ముసరుకొన్నవట. దీనిచే "వారి కబరీభరములకన్న గౌరి పాదపంకజము సౌరభ్యాతిశయముగల" దని వ్యంగ్యము. అట్టి పాదకమలము పాపహారమగుగాక యని దీనియర్థము.

దీనికి తెనుగు:
"వేల్పుటింతుల పెన్నెరివేణితావి
కాసపడి క్రాలుతుమ్మెద యాలపించు
గానమున మారుమ్రోగెడి గౌరిపాద
పంకజము పాపహారమయి పరగుగాక."

మూలార్థమేమాత్రము మొక్కపోలేదు. వ్యంగ్యమునకు బాధ కలుగలేదు. "పెన్నెరి వేణితావికాసపడి" యనుమాటచే కబరీభారమునందు భ్రమరసక్తతకు కారణము తెల్లమైనది. మూలమందున్న యలంకారము మారలేదు.

చరణపంకజ మనుచోట, తుమ్మెదలు ముసరుకొనుటకు కారణమగు సౌగంధ్య మకరందములకు అనుగుణముగ "చరణమనెడిపంకజము" అని రూపకసమాసము నాశ్రయించి పంకజమునకు ప్రాధాన్య మీయవలయును. అట్టికమలము స్వయముగ దురితదూరీకరణమునం దసమర్థము. గౌరి-పాదమునకుగదా ఆ సామర్థ్యము గలదు! దానిచే గావలసినపని పంకజముచే నెరవేరునా? కాన పంకజమునకు గౌరీపాదతాదాత్మ్య మవసరము. కాన పరిణామాలంకారము మూలానుకృతుల యందు రెంటను సమానము.

"స్తనాదీనాం ద్విత్వావిష్టా జాతిః ప్రాయేణ"అని వామనసూత్రము. స్తనములు, కన్నులు, మొదలగునవి నేకవచనమున ప్రయోగింపగూడ దని తాత్పర్యము. నీకాలికి నమస్కార మనుట మరియు ననుచితముగదా!

"గౌరీచరణపంకజం" అనుటచే, ఈ ఏకవచనముతో దోషము లేకుండుటయేగాదు, వాచ్యమునకు విషయముగాని గొప్పయర్థము తెలియవచ్చుచున్నది.

దేవతాస్త్రీలు గౌరీపాదమునకుమాత్రము నమస్కరించినట్లు వాచ్యమున్నది. కాని దంపతుల కిద్దరికిని నమస్కరించినట్లు కవి భావము. ఒక్కపాదమునకు నమస్కరించుట ఎట్లు? మరొకదానికి విడచుట ఎట్లు? కాన గౌరి కొక్కటేపాద మున్నట్లంగీకరించవలయును. అర్ధనారీశ్వరదశయందు పార్వతి శంకరునితోనే నైనప్పుడుగదా ఒక్కటేపాద ముండుట! అట్టిపాదమునకు వందనముచే అతిరిక్తమైన శివపాదవందనము గూడ దేవతాస్త్రీలకు సిద్ధించుచున్నది. అట్టిదేవతలనతుల నొందు ప్రాచీనదంపతులస్తుతి గ్రంథాదిని ఏకవచనముచే కవికి సిద్ధించుచున్నది. ఈ సారస్యమంతయు "పాదపంకజము పాపహార మయి పరగుగాక" అను ననువాదమునందును విడిపోకయున్నది. ఈ రీతి మూలసారస్యము చెడక గ్రంథమంతయు రమణీయముగ నుండున ట్లేర్చికూర్చిరి. కాని—

"ఎచ్చు లేనియుం దప్పుండు నేరికైన
ధర్మమే, భ్రాంతి పురుషుల ధర్మమనుట."

అన్నట్లు అపరిశీలితములు, అసమీక్షితములుమూలముగా, కొన్నిదోషములు దీనియందు సంక్రమించినవి. ఈ పొత్తము విద్యార్థిలోకమునకు పాఠ్యగ్రంథముగగూడ నెలకొల్పిరిగాన, పాఠకులు ఆ దోషముల సంస్కరించుకొనుటకు సహాయపడుటకుగానే యీవ్యాసము వ్రాయుచుంటిని. పుణ్యభాగిత్వ మనక పాఠకులు దీనిని కైకొందు రని భావించుచున్నాను.

ఉల్లేఖము :

మూ."ఏకేన బహుధోల్లేఖో ప్యసౌ విషయాశ్రయతః, గురు ర్వచ స్యర్జునో௨యం కీర్తౌ భీష్మః శరాసనే". గృహీతృభేదము లేకున్నను, విషయభేదముచే ననేకవిధముల నుల్లేఖించుట (విషయీకరించుట) ఉల్లేఖము. మాటల విషయమున బృహస్పతి, కీర్తివిషయమున అర్జునుడు, ధనుర్విషయమున భీష్ము డీరాజు అని లక్షణోదాహరణములు.

"పెక్కుగతుల నుల్లేఖము, నొక్క
యొకదానిఁ గూర్ప నుల్లేఖ మగుట"
లక్షణము చెప్పి,

"మనసిజమంత్రభాషణములు,
మన్మథునానతిమాట, లిం
తనయవిహారహాసములు,
దర్పకునార్పు లెలుంగు
న్మరలిచదువ్రల్ మనోభవుని
మోహనగీతము, లింగచా

గనములు నెల్లడెక్కులం జై
లంగె మదోత్కటకోకిలధ్వనుల్"

"ఇట మదోత్కటకోకిలధ్వనులు మన్మథుని మంత్రఘోషములుగను, ఆనతిమాటలుగను, మన్మథుని విహారహాసములుగను, దర్పకు కేలుంగసులుగను, మదనుని చమువులుగను, మోహనగీతులుగను ఒక్కనిచే నుల్లేఖింపబడినవి. ఆయుల్లేఖించినవాడు కవి" అని సమన్వయించిరి. మూలమున విషయభేదము నాశ్రయించి లక్షణము ఉదాహరణము నుండగా వీరులక్షణమున "విషయభేద"మనుమాట త్రోసివైచిరి.

మదోత్కటకోకిలస్వనుల మన్మథునిమంత్రఘోషములు మొదలైవాటినిగా నల్లేఖించెననిరి. ఇచట "నేకవిషయమున" ననునది అసలే చెప్పబడలేదు. "కామోద్దీపకత్వమున" ననునొక్క విషయమైనను తెచ్చిపెట్టుకొనవలసినదిగా నున్నది. కానలక్షణమునకు విరుద్ధము

అక్రమాతిశయోక్తి:—

"అక్రమంబగు కార్యమును హేతువునొక్కసారి జెప్ప" అని లక్షణము వ్రాసిరి. ఈ"ఒక్కసారి జెప్ప" ట యన నేమి? ఒక్కసారి కార్యకారణవాచకపదముల నెట్లు చెప్పవీలగును? శ్లేషచే కొన్నిచోట్ల చెప్ప వీలైన కావచ్చు ననుకొనుడు. అది స్వాభిప్రాయము గాదు. మూలార్థమునుగాదు. కాన కార్యకారణములను "ఒక్కసారి జెప్ప" "ఒకేవాక్యమున జెప్ప" అని యర్థమగుచున్నది. అట్లైన,

"హేతో ర్హేతుమతా సార్ధం వర్ణనం హేతు రుచ్యతే."

కారణమును కార్యముతోడ చెప్పడము హేత్వలంకృతి అని హేత్వలంకారముగదా యగును!

మూల మెట్లున్నదో చూచెదముగాక.

"అక్రమాతిశయోక్తి స్స్యాత్ సహత్వే హేతుకార్యయోః" అనియున్నది.

కార్యకారణములకు సహత్వము = సమకాలికత్వము అనిచంద్రిక. కారణము కార్యమునకన్న పూర్వకాలము డుండవలయును. అటుగాక, కార్యకారణములకు ఏకకాలికత్వము వర్ణించుట అసంగతమై, క్రియ శీఘ్రముగ నెరవేరిన దని తెల్పుచున్నది. ఈ అర్థము "కార్యమును హేతువు నొక్కసారి జెప్ప" అనుటచే రాదు.

"కార్యమును కారణమును ఒక్కసారిదే యైనట్లు చెప్ప" అని అనవలయును. కాన లక్షణము సరిగలేదు. ఇక నుదాహరణమును పరికింతము.

"పాటంజూచిన రిపుసేన పాటంజూచు.
వింటికొలగిన రిపురాజి వింటికొగు."

అని. "శత్రువుల బాణములచే గొట్టినపిదప వారు వింటికొరగుట లోకసిద్ధము. కాని, ఇచట రాజు వింటికొరగిననే రిపురాజి మరణించెనని రెండుపను లొక్కసారి జరిగినట్లు (అనగా క్రమములేక) వర్ణింపబడినది. కావున నిది అక్రమాతిశయోక్తి" అని సమన్వయించిరి.

ఇందు కార్యకారణము లొక్కసారి జరిగినట్లు వర్ణింపబడినవియా? అని విచారింపవలయును.

బాణముచే గొట్టుట కారణము. వింటికి ఆకసమునకు ఒరగుట కార్యముగదా! "బాణములచే గొట్టిన శత్రువులు వింటికొరగిరి" యన్న కార్యకారణము లొక్కసారి జరిగినట్లు కావని వారే యొప్పికొనిరి. ఒప్పుకొనవలసినదియును.

"ఉన్నకలసిన వర్ణంబులు ధవచ్ఛాయశత్రుత్వవదర్థంబులం దగు" (బాలవ్యా.) అని విధించిరి. "తెలుగున భూతకాలమున '' వర్ణకము కలుగునని భావము"అని సర్వార్థప్రకాశిక. "బాణమునగొట్టిన" అనుదానికి కార్యపూర్వవృత్తిత్వము సిద్ధించినట్లే, వింటనొరగిన యను దానికిగూడ ఆ 'న'వర్ణకముచేతనే సిద్ధించుచున్నది. కాని కార్యకారణములకు ఏకకాలికత్వము సిద్ధించలేదు. అట్టియెడ "రెండుపను లొకసారి జరిగినట్లు వర్ణింపబడినది" అనుట సరిగలేదు. ఏకకాలికత్వము సిద్ధించలేనందున కనే యిది అక్రమాతిశయోక్తి కాజాలదు.

మూలోదాహరణ మెట్లున్నదో యించుక పరికింతము.

"అలింగంతి సమం దేవ
జ్యాం శరాశ్చ పరాశ్చతే."

(రాజా! నీ బాణములు, శత్రువులును (సమం) ఒక్కటేసారి (జ్యాం) అల్లెత్రాటిని భూమిని తాకుచున్నారు.)

ఇచట "సమం" అనుపదముతో కార్యకారణము లొక్కసారిజరిగినట్లు తెల్పుచున్నాము. దానికి తోడనట్లు "జ్యాం" అనుపదమును శ్లిష్టమైనదానిని ప్రయోగించుట యెంతయు రమణీయమై, "అల్లెత్రాటిని, భూమిని, అని రెండు పదములచే నుచ్చరించువ్యవధానముగూడలేనంత శీఘ్రముగ భూపతనము జరిగినదేమో" యని అనిపించుచున్నది. "వింటనొరగిన" యనుదానియందు "సమం" అనునట్టిపదము లేదు. కాన అక్రమాతిశయోక్తి కాదు. "జ్యాం" అను పదమువలె "వింటక్" అనుపదముగూడ శ్లిష్టమైనదిగాన, నిచటగూడ నాయలంకార ముండవచ్చునని వారియూహ రేమో! మఱి యిచట నేమియలంకార మన్న—

—వునకు బాణముచే కొట్టుటగాని వింటికొరగుట కారణము కాదు. అది కారణమునకింకను ప్రయత్నమే. కారణప్రయత్నమునందే కార్యము జరిగినట్లు వర్ణింపబడినది: కాన ఇది చపలాతిశయోక్తి.

"చపలాతిశయోక్తిస్స్యాత్ కార్యే హేతు ప్రసక్తిజే." అని లక్షణము. "యాస్యామీ త్యుదితే తన్వ్యా వలయోఽభవ దూర్మికా" అని యుదాహరణము.

చపలాతిశయోక్తి:

"మన్మథనాలతాపంబు మాన్ప వేడి
దెంపమునఁ జేర్పఁ బూనుకెంపమ్మవిరులు
వెలఁదినొట్టుకొన్నగాడ్పుల నిచ్చ దాఁకి
(?)జెరని యరత్రోవమర్మ్మము లయ్యె."

అని చపలాతిశయోక్తి నుదాహరించిరి. "పూవులు వాడిపోవుటకు హృదయముపై నుంచుట కారణము. అదిలేక హృదయము నుండి వెల్వడిన ఊర్పులచేతనే అవి పసిఁడిపడినవి" గాన కారణప్రసక్తి మాత్రముచేతనే కార్యమువర్ణించుటచే చపలాతిశయోక్తి." అని రీతిసమన్వయము.

అట్లుచెప్పుట సరియైనట్లు తోచదు. ఊర్పులచేతనే తగిలియేగదా యని వివక్షించుటు.

పుష్కలకారణమేయున్నదియే కారణప్రస క్తిమాత్రమని యెట్లు చెప్పనగును?

"ఊర్పులవేడి కారణముగాదు. హృదయ ముపై నైచుటయే వాడుటకు కారణము" అనియెదరా ?

అదెట్లు మాత్ర మెట్లు కారణము కాగలదు? నిప్పనబెట్టుట ఎండనైచుటగదా శుష్కించు టకు కారణము? హృదయనిధానము కారణ మగునా ?

"అంతయెక్కువతాప మున్నదని తెలియ జేయుటకుగాను హృదయనిధానము శోషణ కారణ మనియెదరా ?

దానినుండి వెల్వడినయూర్పు ఆపనిజేసెనన మరియు తాపాతిశయము వ్యంగ్యము కాగల దుగదా! అతిశయోక్తిగా చెప్పట కెంతను సమమే: కాన నది చపలాతిశయోక్తి కుదా వ్యుత్పత్తి కాజాలదు.

మఱి, "అనిష్టస్యాప్యవాప్తిశ్చ తదిష్టార్థ సముద్యమాత్". తనయభీప్సితము నెఱవేరకుం డుటగాక, పైన నవిష్టము గూడ దాపురించు ట విషమాలంకారము" అనిరి.

తాపశాంతిజేయబోయిన విరులకు ఆఇష్ట ము నెఱవేర్చుట గల్గలేదుగదా! పైగా తమకే శోషణమను అనిష్టముగూడ ప్రాప్తించినది: కాన విషమాలంకారము.

ప్రతివస్తూపమ :

"సదృశవాక్యార్థములకైక్య సంఘటనము నయిన నది ప్రతివస్తూపమయగు కృతుల"

అని "ప్రతివస్తూపమకు లక్షణ" మనిరి. సదృశవాక్యార్థములకు ఐక్యసంఘటనము ప్రతి వస్తూపమ ఎట్లు కాగలదు ?

వాక్యార్థముల నైక్యసంఘటన మన్న
"యద్గాతు సౌమ్యతా సేయం
పూర్ణేందో రకలంకతా."

అనునదిగదా! అట్లయిన నది నిదర్శనగాని ప్రతివస్తూపమ యెట్లు గానోపు? "వాక్యార్థ యో స్సదృశయో రైక్యారోపో నిదర్శనా." అని లక్షణము.

కాని ఉదాహరణమేమిచ్చిరో చూతము.

"మందారమకరంద మాధుర్యమునదేలు
మధుపంబు వోవునే మదనములకు
నిర్మలమందాకినీ వీచికలఁ దూగు
రాయంచచనునె తరంగిణులకు
లలితరసాలపల్లవఖాదియై చొక్కు
కోయిల సేరునే కుటజములకు
పూర్ణేందుచంద్రికా స్ఫురితచకోరకం
బరుగునే సాంద్రనీహారములకు."

అని యుదాహరించి, "ఇచట వాక్యము లన్నిటియందును "ఏగకుండుట" ధర్మమొక్క టియే, అని నిరూపించబడినది: కావున "ప్రతివస్తూపమ" అని సమన్వయించిరి. లక్ష ణము చెప్పిన దొకటి సమన్వయము చేసిన దొకటి. ముందువెనుకలు చూడలేదు.

మూలము పరికింతము.

"వాక్యయో రేకసామాన్యే ప్రతివస్తూప మా మతా" అనిలక్షణము. "ఉపమానోపమే య వాక్యయో రేకః సమానో ధర్మః పృథగ్ నిర్దిశ్యతే" అని వ్యాఖ్య. ఉపమానోపమేయ వాక్యములయందు ప్రత్యేకముగసమానధర్మము భిన్నపదములచే నిర్దేశించుట ప్రతివస్తూపమ అనికాని, సదృశవాక్యార్థముల నైక్యసంఘ టన కాదు. అందుచే లక్షణమును పరిష్క రించవలెను.

వ్యతిరేకము:

చెలఁగు వ్యతిరేకమగుచు విశేషమున్న
వర్ణ్యము నవర్ణ్యమునకంటె వర్ణనమున

అని లక్షణము. విశేషము, ఉన్న, వర్ణ్య ము, ను, అవర్ణ్యమునకంటె, అనిగదా పద చ్ఛేదము! ఇచట 'ఉన్న' అనుధాతువునకు కర్తయేది? విశేషము అను ప్రథమాంతమున కన్వయ మెచ్చటికి ?

'ఉన్న' అనునది ధాతుజవిశేషణ మని పోవుమన్న అనునదివోలె, 'వర్ణ్యమున'కు విశేషణ మందమన్న, 'విశేషము' అనునది ధాతువు గాదుగదా! వారు సమన్వయమున "వర్ణ్యమునందు విశేషమున్న" అని వివరిం చిరి. లక్షణమున ప్రథమ - వివరణమున సప్త మియైనది. యథావస్తుగా నన్వయము కుదర దనిగదా దానిభావము. కాన లక్షణమందలి ప్రథమ కన్వయమెట్లో ?

అతద్గుణము

"అతద్గుణంబయి సెలయు వన్యసంగతి
దానిగుణము పొసంగకున్న"

అని లక్షణము చెప్పిరి.

కరతలపీడనంబునను
కందనిచక్కని పూలచెండ్లుక
ప్పురమున రూపు సేపుచెడి
పోవని పచ్చని నిమ్మపండ్లు మేల్
పరిమళసంపదం గలిగె
వర్ధిలు బంగరుగిండ్లు నీకు నే
పరమతపంబునం గలిగె ?
(ప్రాయముచే ననుకొందు) గోమలీ.

"ఇచట కరతలపీడనాదులచే పూలచెండ్లు మొదలగునవి కందిపోవుట మొదలగుగుణములు గలవి కావలసినవి. అట్టిగుణములు గలుగలేదని వర్ణించుటచేబట్టి ఇది అతద్గుణము" అని సమన్వయించిరి.

కాని, అనుబంధమునందు "అతద్గుణతద్గుణా లంకార లక్షణములయందలి గుణశబ్దము రూప రసగంధాది గుణపరము. అచట నొకదానిగుణ ముచే వేరొకదానికి తాద్రూప్యము వివక్షింప బడియుండును." అని ఉల్లాసావజ్ఞాకృతుల కన్న భేదమును నిరూపించిరి.

కాని తాము మును పుదాహరణ మెట్టి దిచ్చియుండిరో ఒకపరి సింహావలోకనము చేసియుండిన బాగుండెడిది.

"కరతలపీడనంబునను కందనిచక్కనిపూల చెండ్లు" అనుచో కందకము పూలచెండ్లకు రాలేదట. అది దేనిగుణము? కరతలము గుణమా? తద్రూపత్వము చెండ్లకు రాలేదని చెప్పుటకు? అట్లులనే "రూపు సేపు చెడి పోవుట కప్పురము" గుణముగాదు: కాన అభిప్రేతలక్షణము లక్ష్యమున లేదనుట స్పష్టము.

మూలమందలియుదాహరణ పరికింతము.

"చిరంరాగిణిమచ్చిత్తే నిహితోపి నరజ్యసే"

ఇచ్చట రాగము ఎరుపు - అనురాగము చిత్తముయొక్కధర్మము. అట్టినిత్తిమున నెంత

పేక్షించినను, నాయిక రక్తకాంతే దని, "అతద్గుణంబు నెలయు నన్యసంగతి దానిగుణము పొసంగకున్న" అనులక్షణము సమన్వి మగుచున్నది. అది తెలుపక కొఱఁతపడ్డది.

దీపకము :

"ఘండీతుండు శూరపరుడును పరులసేవ
యందు దిట్టతనము నందువాడు
స్వర్ణపుష్పయైన వసుధను కోయగా
నంచితగతి మది దలంచుచుండు."

అనుపద్యమున "ఇచట సర్వము తొలుత ప్రస్తుతమునను ఆపై నప్రస్తుతమునను సమన్వయింపలేదు. ప్రస్తుతాఽప్రస్తుతములయం దొక్కసారియే యన్వయించుచున్నది. కావున నిది దీపకోదాహరణము కాజాలదేమో?" అని చెప్పబోవు సమాధానమునకు శంక నుపక్షేపించిరి.

మూలమున నున్న శంకాసమాధానములను తెనిగించుట యుక్తమేగాని—మూలమందు శంక కవకాశ మున్నట్లు తెలుపక లేదు. చూడుడు—

"మదేన భాతి కలభః ప్రతాపేన మహీపతిః"

అనిమూలము. క్రియాపదము ఏకవచనాంతము గాన ప్రకృతమునందు ప్రత్యేకముగ నన్వయించి, ఆవృత్తిచే పిమ్మట నప్రకృతము నం దన్వయించుచున్నది.

"మణిశ్శాణోల్లీఢఃసమరవిజయీ హేతినిహతో
మదక్షీణో నాగః శరది సరితః శ్యానపులినాః,
కలాశేషశ్చంద్రః సురతమృదితా బాలవనితా
తనిమ్నా శోభంతే గలితవిభవాశ్చార్థిషు నృపాః"

అనుకువలయానందోదాహరణమునను ప్రథమమున "శోభంతే" యనుక్రియ "నృపాః" అను ప్రకృతమం దన్వయించి ఆవృత్త్యాదులచే నప్రకృతములయం దన్వయించుచున్నది: కావున నచట శంకావకాశము గలదు. కాని,

"వాసనలేనిపూలు, గుణ
వర్గములేనిపురంధ్రి, నిశ్చల
శ్వాసములేనిభామ్య, గుణ
వంతుడుగాని కుమారుడున్, సద
భ్యాసములేనివిద్య, పరి
హాసప్రసంగము లేనివాక్యమున్,
గ్రాసములేనికొల్వు కొఱ
గానివి పెమ్మయసింగధీమణీ."

అనుపద్యమున "కొఱగానివి" అనుపదము ప్రస్తుతాప్రస్తుతముల యన్నిటియందును నొక్కసారియే "పండితుండు" ఇత్యాది పద్యము నందువలెనే అన్వయించుచున్నది. అట్టిచోటి దానియందు పూర్వము సమన్వయమైన లక్షణమునకు మరల నిట్టిశంకకు అవకాశ మెక్కడిది.

ప్రస్తుతాంకురము :

ప్రస్తుతం బొక ప్రస్తుతార్థంబు దెలుప
ప్రస్తుతాంకురసంజ్ఞచే బరగుచుండు.
"భ్రమరమా యుపమర్దమింపలర నోర్చు
పువ్వులతగూడి సౌఖ్యము పొందవలయు.
చాల నరజస్క నవమల్లికాప్రసూన
కళిక నేలనె చెఱుతు వకాలమునను."
"కళిక నేలర" యనుట యుక్తము.

"ఈపద్యమున నన్యాపదేశధ్వని యని లోచనకారుడు." అభినవగుప్తాచార్యులంతటి వారు ఇట్టిదానిని ధ్వని యని యనగా, దాని నలంకారమని నిరూపించుటకు ఎట్టిప్రబలమైన కారణము గావలయునో యూహింపదు.

అప్పయ్యదీక్షితులు మూలమున నీశంకకు సమాధానము చిత్రమీమాంసయందు చూచుకొమ్మనిరి. చిత్రమీమాంస యంతవరకు లేదాయె. అట్టిచో నిట్టి చిక్కునకు ఒక్కమాటతో సమాధానము చెప్పినట్లు భావించుట యుక్తముగా తోచదు.

దీనికి నీసమాధాన మరయుదము.

"ఇచట శృంగారవృత్తాంతము ప్రస్తుతమే యైనను, కోరిన ముఖ్యవృత్తాంతము నాయక సంబంధమైన దగుటచేత, ఆ శృంగారవృత్తాంతము మాత్రమే చెప్పగలదని గొందరు, కాముకవృత్తాంతమునుగూడ చెప్పు నదగుట యుక్తము. కావున నిదియుగూడ నలంకారమే యగును. కాని ధ్వని కాజాలదని చెప్పితి అట్లైన—

"నిశ్శేషచ్యుతచందనం స్తనతటం నిర్మృష్టరాగోఽధరో నేత్రే దూరమనంజనే పులకితా
తన్వీ తవేయం తనుః, మిథ్యావాదిని, దూతి బాంధవజనస్యాఽజ్ఞాతపీడాగమే వాపిం స్నాతు మితో గతాసి నపునస్తస్యాధమస్యాంతికం." అను ఆలంకారికులచే ధ్వనిగా అంగీకరింప బడినదానియందుగూడ, కోరినముఖ్యవృత్తాంతము "మాతికోపాలంభనము" అభిధేయము గావలసివచ్చును.

"శయితా సవిధేఽప్యనీశ్వరా సఫలీకర్తు మహోవరోరథాన్, దయితా దయితాననాంబుజం దరమీలన్నయనా నిరీక్షతే" ఇత్యాది కావ్యములయందు రసాదులు కోరినముఖ్యవృత్తాంతములుగాని నివన్నియు ప్రస్తుతాంకురములు గావలసివచ్చును: కావున నీసమాధానము శంకానిరాసకము కాజాలదు.

గొప్ప శంకకు సమాధానము చెప్పబూనుట శ్లాఘనీయాంశమే, గాని, ఏదోయొక సమాధానము చెప్పినా మని నాటినేయుట కన్న శంకనే యనువదించుకొను యుక్తము.

దీనికి రసగంగాధరమున అప్రస్తుతప్రశంస యందు శంకాసమాధానము లున్నవి. అనువదించుట యెంతయు రమణీయము.

ఇట్టిచెరసలు కొన్ని కువలయానందసారమున కనబడుచున్నవి. ముద్రణసమయమందు వాటిని సరిదిద్దుకొనినయెడల యమూల్యగ్రంథ నాణ్యమునకు కారణము.

శాస్త్రకర్తల యుద్దేశమేమి?



పళ్లపిళ్ల వేంకటశాస్త్రి

ఇష్టప్రాప్తిన్నీ అనిష్టనివృత్తిన్నీ శాస్త్రాలవల్ల నేర్చుకుని వాటిని అనుసరించే పనులను ఆచరించవలసి వుంటుంది. యిష్ట మనఁగా, యీ లోకమందుమాత్రమే తాత్కాలికంగామాత్రమే సుఖాన్ని కలిగించేదిగా వుండకూడదు. యిక్కడ వుండే కించిజ్ఞులైన అధికారులకేకాక ఆలోకంలో వుండే సర్వజ్ఞులైన అధికార్లకుకూడా జవాబు చెప్పడానికి ప్రతివాను ష్యుఁడున్నూ అర్హుఁడుగా వుండాలనే వుద్దేశంతో ఋషులు కొన్ని శాసనాలు యేర్పరిచి వున్నారు. వాట్లప్రకారం సంచరించవలసి వస్తే చాలాకష్టంగా వుండేమాట సత్యం. అందుచేత వీట్లైనంతవఱకు ఆచరిస్తూ వీలుకానివాట్లకు 'అయ్యో! అతిక్రమిస్తూ వున్నాంగదా!' అని పశ్చాత్తాపాన్ని పొందుతూ కాలక్షేపం చేసేవారే చాలామంది. యిప్పుడు ఆ పశ్చాత్తాపానికి అవకాశమే లేకుండా అవన్నీ సదాచారాలే అని కొందఱు కొన్నిసూత్రాలు యేర్పరచడానికి ప్రయత్నిస్తూ వున్నారు. యీ ప్రయత్నం అభినందనీయమే కానియిది సక్రమంగా ఆయా ఆచారాలను పూర్తిగా ఆచరించేవా రయినా భవిష్యత్కాలంలో పుట్టేయెడల వారిప్రవృత్తిని భంగించేది కాక మానదు. సదాచారానికి కట్టుబాట్లుండవలసి వస్తుందిగాని దురాచారానికి కట్టుబాట్లతో అవసరమే వుండదు. దొంగతనం, వ్యభిచారం, ఋణము యెగవేయుట, కూటసాక్ష్యము, తాగుడు, జూదము యీ మొదలైనవాటికి శాస్త్రాధారం వుండ నక్కఱలేదు.

శ్లో. "లోకే వ్యవాయామిషమద్యసేవా
జంతోస్తు నిత్యా నహి తత్ర చోదనా,
వ్యవస్థితి స్తత్ర......"

యీ శ్లోకంలో నేను పైని వుదాహరించిన వాట్లలో కొన్నిటినిమాత్రమే వుదాహరించి నప్పటికీ తక్కినవి వుపలక్షణతయా వ్యాఖ్యానం చేసుకోవడానికి అభ్యంతరం లేదు. శ్లోకంలో వున్న—(౧) స్త్రీ పురుషసాంగత్యమున్నూ, (౨) మాంసభక్షణమున్నూ, (3) మద్యపానమున్నూకూడా నిత్యములే అయినను పూర్తిగా లేకుండా చేయడం అప్పటి శాస్త్రకర్తలకు అసాధ్యంగా కనపడి కొంత వ్యవస్థను యేర్పరచి ఆప్రకారం ప్రవర్తించడం యుక్తమని తోచింది కాబట్టి వ్యవస్థ చేసి వున్నారు. అందులో వున్న వివాహానికి యేర్పరచిన కట్టుబాట్లు యిక్కడ వివరించ నక్కఱ లేదు. ఆకట్టుబాట్లను భిన్నంగా యిప్పటివారు కొన్ని కొత్తత్రోవలు తొక్కుతూ వున్నారు. యెక్కువకులంవారి కన్యకను తక్కువకులంవారివరుఁడు పనికిరాఁడని యెన్నో సందర్భాలు కనపడుతాయి. (అనులోమ వివాహాలుకూడా పూర్వపుగ్రంథాల్లో తప్ప యిప్పుడు లేనేలేవు.) దాన్ని యిప్పటివారిలో ప్రముఖులైనవారు వుపన్యాసరూపంగానే కాక ఆచరణరూపంగాకూడా అమల్లో పెట్టి "మీ రందఱూ యీలా ప్రవర్తించండి" అని చాటించుచున్నారు. వారికి యేగ్రంథం గాని ప్రమాణకోటిలో చేరదు. అట్లా చేరినా యేకొంతభాగమో చేరుతుందిగాని పూర్తిగా చేరదు. వర్ణాశ్రమాచారాలనుగూర్చి వారు పూర్తిగా విశ్వసించరు. వీట్లకు యేర్పఱచిన నియమాలు చాలా చిక్కుగా వున్న మాట సత్యం. కాని వివాహవిషయంలో సవర్ణవివాహ మనేది యేజాతివారికికాని అంతగాని కొంతగాని బాధించేది కాదు. కాకపోయినా దాన్నికూడా సన్నచుట్టడానికి మొదలు పెట్టారు. "వర్ణాశ్రమాచారాలు యిటీవల కల్పితమైనాయి కాని మొట్టమొదటినుంచీ లేనేలేవు" వంటూ వకవాదం భగవద్గీతలలో "చాతుర్వర్ణ్యం మయా సృష్టం" అని స్పష్టంగా శ్రీకృష్ణభగవానుఁడు—సృష్టం అని చెప్పినప్పటికీ వారు దాన్ని విశ్వసించనే విశ్వసించరు. ఆ విశ్వసించనివారు తొక్కేత్రోవలు సామాన్యలోకానికి యెంతో ప్రీతిగా కనపడతాయి. విశ్వసించి వర్ణాశ్రమాచారాలు అనాదిగానే వున్నాయి అనుకొనేవారు సంచరించే సంగం లోకూడా బుద్ధిపూర్వకంగానో అన్యథాగానో కొన్నిలోపాలు వుంటూ వుంటాయి. సోమయాజులుగా రున్నా రనుకోండి. ఆయన యెంతో శ్రద్ధాసక్తులతో ఆయా కర్మలు జరుపుకుంటూ కాలక్షేపం చేసినా యెప్పుడో రైలెక్కవలసి వస్తుంది. ఆరైల్లో యేదో అస్పృశ్యత ఆయనకి తటస్థిస్తుంది. దానికోసంఆయన యేదోప్రాయశ్చిత్తం చేసుకున్నప్పటికి అసలు రైలెందు కెక్కాలి అంటూ ప్రశ్నిస్తారు. యెక్కకుండా కాలక్షేపంచేసిన కర్మనిష్ఠులుకూడా వుండేవారు. యిప్పుడువున్నారో లేదో? చెప్పలేను. యీ భారతభూమినిపరమపవిత్రమైనకర్మక్షేత్రంగా మనపూర్వులు నిర్వచనం చేశారు. యీరపుఖండంతోపాటు మంచు గడ్డకట్టుకొనే ప్రదేశాల్లోకూడా ప్రాతఃస్నానాదులు ఆచరిస్తూకర్మకాండ నెఱవేర్చుకున్నారు. అట్టి భారతభూమినియిప్పుడు మనం దుష్కర్మభూమిగా మార్చివేశాము. కొందఱు ఉన్నతవిద్యాభ్యాసానికియూరోపు వెళ్లినవారుఅక్కడ—'యస్మిన్ దేశే య ఆచారః' అన్నట్లు ప్రవర్తించినా యిక్కడికి వచ్చాక— "కులంతో పాటు గోవిందా" అని ప్రవర్తించడం లేదు. అట్టివారు ఆయీ సోమయాజులుగారికి సన్నిహితబంధువులు కావడం తటస్థిస్తూ వుంది. వారు యీయన యింటఁగాని, యీయన వారి యింటఁగాని తిన్నా తినకున్నా యేలాగో కరిసొత్తు వారిని సాక్షాత్తూ కాకపోయినా పరంపరాగానైనా కలుస్తూ వుంది. యీలాంటి వన్నీ యెక్కడఁజేసి సంస్కర్తలు యెత్తిపొడుస్తూ వున్నారు. యేదోమాదిరికి వకటి వుదాహరించాను. యీలాంటి వెన్నో వున్నాయి. వోకావిడ వున్నతవిద్యాభ్యాసానికి యూరోపు వెడుతుంది. యేముప్పైయేళ్ల వయస్సులోనో దేశానికి వస్తుంది. యింత పర్యంతమున్నూ బ్రహ్మచారిణిగానే వుంటుంది. ఆవిడ అప్పుడు పెళ్లాడవలసివస్తే యెవరో ఆలాటి బ్రహ్మచారి తప్ప వరుఁడు దొరకఁడు. ఆదొరకడంలో జాతివివక్షకూడా అవసరం లేకపోవలసి వస్తుంది. కర్తవ్య మేమిటి? యిత్యాదులెన్నో యిప్పుడు తటస్థిస్తూవున్నాయి. యీలాటివారి నంపజేనీ "త్రోసిరా" జంటామా? అన్న సంఘానికే చిక్కు. యీ సంఘం చాలా తక్కువగా వుంటుంది. అందఱితోటీ కలిసిమెలిసి వుందామంటే? తాము

కూడా గ్రోష్టులు కావలసివస్తుంది. కర్తవ్యం యేమిటి? అందుకోసం కొందరు ప్రాచ్యాచారాలకీ, నవీనాచారాలకీ మధ్యగా వుంటే వారు యేకోవిధంగా యీ నవీనాచారాలు కూడా యథాక్రమంగా శాస్త్రసమ్మతాలే అనేశక్తి తీసికొస్తుందని ప్రయత్నిస్తూ వున్నారు. పూర్వంకూడా ధర్మశాస్త్రాలు దేశకాలపాత్రాల ననుసరించి మారుతూనే వచ్చాయి కనక యిప్పుడు యెందుకు మనం మార్చకూడ దని వారి ఆశయం. వారేమీ అజ్ఞులు కారు, విజ్ఞులూ కారు.కాదాను. పైపెచ్చు విజ్ఞతములు. అయితే "కతస్య గతిః ప్రాంతరీయూ" అనే తెగలోవారు. అంతే కాని అన్యులుకారు. తీరా మనకిల్ల యీజాత్యంతరుణ్ణో భర్తగా స్వీకరించిం దనుకుందాం. దాన్ని పరిత్యజించడంకన్న అదికూడా లోకమాదిరిసర్కమే అంటే అంత చిక్కుండదనుకోమంటారు. సర్వత్రా ఆలాటిసందర్భాలే జరుగుతూవున్నప్పుడు బహిష్కరించడంకన్న పరిగ్రహించడమే యుక్తంగావుంటుందికదా! బహిష్కరించి చేసే దేమిటి? అసంఘం హెచ్చిపోతుంది. అక్కడినుంచి అసంఘమే యీసంఘాన్ని బహిష్కరించడానికి ఆరంభిస్తుంది. "సంఘే శక్తిః కలౌయుగే." యీకష్టసుఖాలన్నీ వారు బాగా ఆలోచించారు. ఆలోచించి యేదోలోవ కనపడాలని వారి వుద్దేశం. పూర్వపండితుల వుద్దేశమో?—

"వచనాత్ ప్రవృత్తిః, వచనా న్నివృత్తిః"

అన్నట్టిలోనే వుంది. అప్పుడప్పుడు ధర్మవ్యవస్థలు మారినా యింత చండాలంగా మారలే దంటారు. యెంతైతేం మారిందా లేదా ధర్మవ్యవస్థ అంటారు మీరు. యిది సమ్యక్తర్కం మీద ఆధారపడవలసిన విషయం కాదు, శ్రద్ధావిశ్వాసాలతో సంబంధించిన విషయం. ఆడవాళ్లు యుక్తవయస్సు వచ్చాక బ్రహ్మచారిణులుగా వుండి దేశంగాని దేశానికి వెళ్లి విద్యాభ్యాసం చేయడమున్నూ దానికి కన్న పెళ్లిపందిళ్లలున్నూ అన్న దమ్ములున్నూ సహకారులుగా వుండడమున్నూ ప్రస్తుతాన్నర్థ పరివర్తనానికి ఆవసరాన్ని కల్పిస్తూ వున్నాయంటూ స్థూలదృష్టితో కొందరు అంటారు కాని నా కది నచ్చదు. అనేక కారణాల్లో అదికూడా వొక కారణం అయితే కానివ్వండి. యీకాల 19-వ శతాబ్దంలో వచ్చిన ప్రతివిషయమున్నూ పరివర్తనకు కారణమే అని నేననుకుంటాను. పరివర్తన మంటే పరివర్తనమా? మార్పేనా! మనదేశంలో వెలమవా రున్నారా? వారి ప్రవర్తనంకన్న అధికారప్రవర్తనం యేనాము యూజులు గారికిన్నీ వుండేదు. వారి మీసాలనుగూర్చి యెన్నో కథ లున్నాయి. వారి కొండెకిగలనుగూర్చిన్నీ డిటో. యింకా కొన్ని విషయాలలో వారికుటుంబాచారాలకు రాజపుత్రకుటుంబాల ఆచారాలు తీసికట్టనే చెప్పవలసి వస్తుంది. చూడండి, యిప్పుడు వారిమీసా లేవైనాయోను, కొండెకిగ లేవైనాయోను! మరికొన్నిటినిగూర్చి వ్రాయడ మెందుకు? వారి అభివృద్ధి కంటూ యేర్పడ్డ పత్రికలో చదివితే యెన్నో విశేషాలు బోధపడతాయి. యెవరేనా మారితే మారుతారేమోకాని నా చెప్పడేనా యీలా మారుతా రనుకున్నామా? వారిసౌగుణం యేమంటారా? ఆయాటి సౌగుణం ప్రస్తుతాచారాలకు దోసిలి వొగ్గుతూ వుంది. వారు కొందరిలాగ స్వంతపౌరోహిత్యం చేసుకుందా మని యిప్పటికి అనుకోవడం లేదు. మాకు వేదాధికారం కావాలని అనడం లేదు. యింకా యేవేవో కొన్నిటిని కొన్నివర్ణాల వారితోపాటు అభిలషించడం లేదు. కాని స్త్రీపునర్వివాహాలనీ, సంతాననిరోధం అవసరమనీ వ్రాస్తూ వున్నారు. యెందుచేత? ఆలా వ్రాయడం? పూర్వపుకట్టుబాట్ల ప్రకారం యిక జరుగదని లేమనే అశక్యంచేతనే పైదరాబాదానవాబుకుటుంబానికే యిప్పుడు ఘోషా లేదు మనకెక్కడిమి టంటూ కొంద అనంగా విన్నాను. ఆకుటుంబానికి ఘోషా వున్నా వున్నట్టే లేకున్నా వున్నట్టే. ఆప్రభువు సకుటుంబంగా షికారుబయలుదేరితేనే యీనగానే కిటికీ నిస్తునం దానంతట అదే అవుతుంది. అందుచేత మనం ఆవుదాహరణ మనకి వుపయోగించుకొనుకోవడం యుక్తం. బ్రాహ్మణులకు వాండనం దేలాటిదో, వెలమవారికి సౌగుణమునున్నూ ఆలాటిదే కనక దాన్ని వుదాహరించాను కాని లేకపోతే యెన్నో వుదాహరణాలు వుండంగా దాన్ని వుదాహరించి వుండను. ఈ నాగరికతా ప్రభావం యేలాంటిదో కాని అందరినీ ఆక్రమిస్తుంది. [illegible] లేకపోన్నా బలవంతం చేస్తూ [illegible]. యీ నాగరికతలో సర్వత్రా పరివర్తనమే కనపడుతుం. స్త్రీలు పురుషులుగా వుండాలను కుంటారు. పురుషులు స్త్రీలుగా వుండాలను కుంటారు. బ్రాహ్మణులు శూద్రులుగా వుండా మనుకుంటారు. శూద్రులు బ్రాహ్మణులుగా వుండా మనుకుంటారు. యింకా స్త్రీలలో మరికొన్ని పరివర్తనాలు పునిస్త్రీలు విధవలుగా, విధవలు పునిస్త్రీలుగా, కులస్త్రీలు వేశ్యలుగా, వేశ్యలు కులస్త్రీలుగా, యీలాటి మార్పులకుకూడా అభిలాష పుట్టిస్తూ వుంది యీనాగరికత. దీనిమాహాత్మ్యాన్ని యెంతో వివరించినా తనివి తీరదు. వేదోపనిషత్తుల అగ్నిహోత్రశాలలో చూచినా అంతో యింతో యీ నాగరికతాచిహ్నాలు కనపడతాయి. యిప్పటికి సుమారు [illegible] నాళ్ల నెల్లూరులో శ్రీ[illegible] శాస్త్రులుగారు [illegible]గా వున్నప్పుడు మేము అవధానాలకంటూ అప్పుడు [illegible] తటస్థించింది. మేము ఆనాగరకశాస్త్రులుగారికి అతిథులుగా కొన్నాళ్లు వున్నాము. కొవ్వొత్తిదీపాలే అప్పటికాలంలో [illegible] అపురూపం. [illegible] భోజనకాలంలో [illegible] పెట్టేవారు. కాని ఆ "స్టాండు" మీద పెట్టుకున్నవారు ముట్టుకోకూడదు. ముట్టుకుంటే మయిలపడ్డట్టే. యిప్పుడో! అవసరమయితే యింటికాకలి [illegible] పంక్తిని [illegible] పెట్టి పోవడానికి అధికారం కలిగివుంది. యిదంతే, యిదే కావడంలోంచి. [illegible] మా సంతానం [illegible] పూర్తి[illegible] కాని [illegible] మనం సంతోషించవలసినది [illegible] వుండి యిప్పటినాగరికత. [illegible] ఆలాటి ప్రాధాన్యాలు లేకపోలేదు కాని ఆ [illegible] జరిగేది. యెందుకోసం? [illegible]

వదుల్చుకోవడాని. "ఘటా శ్రాద్ధం" అంటే? మనిషి జీవించి వుండగానే జరిగే ఉత్తర క్రియ. యిప్పు డెవడేనా చాదస్తుడు అలాంటి క్రియకు వుపక్రమిస్తే అది 'లీగల్' గా శిష్టాచారంకూడా అవుతుందేమో? అనుకుంటాను. యిప్పుడు "లీగల్" దెబ్బ, చాలిసదెబ్బ యేదీ లేదు. అన్నిటిమీదా దీనికి అధికారం వుంది. రెండోది వుపవాసదీక్ష. యిది కూడా "సిడుక్కి బియ్యానికి" కూడా వుపకరిస్తూ వుంది. మనదేశంలో పూర్వం జ్వరాల్లో కటికలంఘనాలు వుండేవి. యిప్పుడు ఆ లంఘనాలు తగ్గించారు. కాని మళ్లా యీ స్వరూపంతో అవతరిస్తూ వున్నాయి. యింకా జరగలేదు గాని యిక ముందు దీన్ని వివాహాల్లోకూడా వుపయోగిస్తారని తోస్తుంది. యేకన్యకమీదనో యేవరుడికో అనురాగం పుట్టడం, ఆకన్యకు ఆవరుడిమీద యిష్టం లేకపోవడం, అప్పుడు కర్తవ్యమేమిటి? వుపవాసదీక్ష. దానితోటి పదిమందీ ఆకన్యక మెడ విరిచి "ప్రాణదానంబు కన్నను వ్రతము కలదె? యెఱుంగవే."

అని ఒప్పించడం జరుగుతుందేమో? అవతు. దాన్ని అలా వుంచుదాం. వాటంతట అవి జరిగిపోతూనే వున్నాయి. వీట్ని సమర్థించడానికి శాస్త్రసహకరణ వుండనే అక్కరలేదు. యెందుకోసం పెద్దలు ప్రయత్నిస్తూ వున్నారో గోచరించడం లేదు. పోనీ, ఆ జరిగేసందర్భాలను సమర్థించిన ట్లవుతుందని ఆచారపరివర్తనతోపాటు శాస్త్ర పరివర్తనానికి కొందరు మహామహులు పూనవలసివచ్చిం దనుకుంటే, 'దాన్ని కాదం'టూ మళ్లా కొందరు వుపక్రమించారు గదా! యీ వుపక్రమణానికి ఫలితమేమిటో? వారివారికి గలశాస్త్రాభిజ్ఞత ప్రకటించడం తప్ప అన్యం వుండదనుకోవాలి.—శ్లో. శ్రోత్రియః స్థాపితుం ధర్మము శేషాం నరు తే నరః, సో౽సిపత్రవనంనామ నరకం ప్రతిపద్యతే. అనే దోషాన్ని నివర్తింప చేసుకోవడం కూడా పకకలితం అనుకోవాలి. నా మట్టుకు యిందులో రెండోవారి ప్రవృత్తికన్న మొదటి వారి ప్రవృత్తే అభినందనీయంగా కనపడుతూ వుంది. కాంగ్రెస్సులో, వోట్లు పడ్డైతే మొదటివారి ధర్మపరివర్తనానికే వోట్లు యెన్నో పడతాయి. శిరిపెట్టెలు అయ్యవార్లంగారి పెట్టెల్లో అవుతాయి. లక్ష్యం లేని శాస్త్రం వుండేమి లాభం? లేకేమి నష్టం? "వితి యనుగాక? లక్షణవివేకము లక్ష్యమెఱుంగకుండినన్." యెక్కడేనా వకలక్ష్యం వుండకపోతుందా? అంటే, వుండనివ్వండి "నహ్యేకం లక్ష్యం యోగాంతం ప్రయోజయతి" కదా! ఆలాటివారిదివరకే యేలాగో శీలున్నంతలో వారివారి సదాచారాలు జరుపుకుంటూనే వున్నారు. కొలందినాళ్ల క్రిందట వొకవింటికి విందుకు వెళ్లను. యింటిల్లిపాదీ పూర్వాచారంగానే కనపడ్డారు. మళ్లా కోర్టు కెళ్లడానికి మోటారెక్కేటప్పటికో! అచ్చంగా దొరగా తయారైనాడు యింటి యజమాని. యీలాటి పరివర్తనం అయితే యేలాగో సరిపెట్టుకోవచ్చు. యీకాలానికి యిదివరకే అలవాటుపడింది మన దేశం. అంతేనేకాని కొడుకు యే యీస్టిండియన్ కోడలినో అంగీకరించినా, కూతురికి యే అరబ్బీనో అంగీకరించినా (శాస్త్రసమ్మతి కల్పించే అనుకుందాం) యేలా సరిపెట్టుకోవడం? యీ మాత్రానికే కాదు! పాపం! రాజపుత్రస్థానం అంతా పాతమయింది గత కాలంలోను. తుదకి విధిలేక హతశేషులు "ప్రాణములు నీపని ముగ్ విననే, బృహన్నలా!" అన్నట్టు అందుకు వొడంబడి ఆ కొత్త జాతిగౌరవాన్ని మంటగలుపుకున్నారు. అష్టకష్టాలూ అనుభవించి వొక్క ప్రతాపసింహుడు గౌరవాన్ని నిలబెడితే యిటీవల అవసరమైనప్పుడల్లా ఆయనపేరు చెప్పకొని బ్రతికేవారు ఆ జాతివారు. యెవళ్లకి యీలోకమే కాదు; యేలోకమేనా శాశ్వతం కాదు. రైల్లో టిక్కెట్టెంత పని చేస్తుందో యిదీ అంతే. నామమాత్రం చరిత్రలో నిలిచిపోతుంది. కాని, అలాంటి మంచి పేరు తెచ్చుకోవడం చాలా కష్టం. దాన్ని భంగించే అంతరాయాలు చాలా వుంటాయి. బుద్ధిబద్ధులు కొంటానని బెదిరించినప్పుడే అలాంటి సీతతో పోలిక సంపాదించడం కష్టం గాని సూర్పణఖతో పోలిక తెచ్చుకోవడం కష్టంకాదు. పేరు నిలుపుకోవచ్చును గాని మెత్తగా దురాచారాలలోకి దించేటప్పుడు నిలుపుకోవడం మహా కష్టం. యిప్పుడు సంఘాలు చేస్తూ వున్న పని బుఱ్ఱ బద్దలుకొట్టడం వంటిది కాదు. యీవిప్లవంలోనుంచి యెందరెన్ని ప్రయత్నాలు చేసినా తప్పించుకోవడం దుర్ఘటం. వకవేదపండితుడు సదాచారసంపన్నుడు వకపల్లెటూళ్లో వుండేవాడు. ఆయనకు అయిదారుగురు కొడుకులు. అంతా విద్వాంసులు. వారయితే అనాచారులు కారు గాని యేవో తండ్రిగారితో అకటాకికట వ్యాఖ్యానాలుగా మాట్లాడడంమాత్రం వుండేది. దానికి ఆయన కోప్పడక వకమాదిరిగా వూరుకునేవారు. ఆకొడుకులలో రెండవ కొడుకు సంస్కృతంలో పెద్ద పండితుడు. అతనికి ఆయన 'ఆపస్తంబులు' అని కొత్తనామకరణం చేశారు. నీవు ధర్మశాస్త్రం మార్చడానికి ఆపస్తంబుడవా? యేమి అని ఆయన తాత్పర్యం. ఆయన నిన్నమొన్న గతించారు. ఆయన సదాచారసంపత్తి చేలోటున్నా కలగలేదు. ఆ కుటుంబంలోనుంచి వచ్చిన నాలుగోతరం ఆడపిల్లలకి యిప్పుడు శారదా బిల్లు ప్రకారంకూడా వివాహం కాదేమో? యమ్. యే. ప్యాసుదాకా వుండవలసివస్తుందేమో? అన్నట్లుంది. యివన్నీ శాస్త్రపరివర్తనద్వారా సమర్థించే యెడల ఆలాటి శాస్త్రం వుండేమి? మండేమి? అందుచేత ఆపరివర్తనం నిష్ప్రయోజనమే. ఆనిష్ప్రయోజన ప్రయత్నాన్ని అరికట్టడానికి పెక్కు మహానుభావులు బ్రహ్మాస్త్రబ్రహ్మంగా చేసే ప్రయత్నమున్నూ నిష్ప్రయోజనమే అనుకోవాలి. యీపూర్వాచారాలవారికి యీనవీనాచారాలు యేవంగానే వుంటాయి. వుండవూ పాపం! అల్లుడు యే జాత్యంతరుడో అయితే చీమూ నెత్తురూ వున్న యే ప్రాచీనాచార పరాయణుడు ఆమోదిస్తాడు? ప్రాచీనాచారపరాయణుడే కాడు నవీనాచారుడే అనుకుందాం, పైకి యేలా సహించినట్టు నటించినా అంతరాత్మలో కొంత దుఃఖిస్తూనే వుంటాడు అనుకోక తప్పదు. యెంత తీసి పారేసుకున్నా తరతరాలనుంచి ప్రతి నాడిలోనూ ప్రవహిస్తూ వున్న పరమపవిత్రమైన భారతీయరక్తం బాధించదని చెప్పగా

విని వీలు లేదు. యీబాధ కొద్దికాలంలో అందటికీ వస్తుందనియ్యేవే ప్రస్తుత వాతావరణంవల్ల గోచరిస్తూ వుంది. యీఅవమానాన్ని చూస్తూ చూస్తూ యేలా భరించేదిరా, అనే దుఃఖం వున్నవారు, బ్రహ్మచారులుగా వుండి జీవయాత్రగడుపుకోవడమో; లేదా, గార్హస్థ్యం అవలంబించినా సంతాననిరోధానికి సిద్ధపడమో కర్తవ్యంగా తోస్తుంది, కాని ఆదేశం—"భ్రూణహత్య"గా భావిస్తారు వారని యెఱుఁగుదురు. ఆపక్షంలో అవమానానికి తల వొగ్గవలసిందే! గత్యంతరం లేదు. లేనే లేదు. యెంత వ్రాసినా యింతే—

శా. "వ్యాసాదుల్ ఋషులై నిజమ్ములయి త
ద్వాక్యాల్ ధరిత్రివ్యక్తిగతిన్,
బూనక ప్రచ్ఛిన్నరీతిం జెప్ప టదియుక్త
బోదుండి, యాజ్ఞాన! వీ
రేసారజ్ఞులు? వీరి కయ్యెశల లే
నేలేదు విశ్వాస మీ
యీ సత్లై నెటు లుండు ద్రష్టు లగువా
రే తత్వతో ధ్యానకుల్."



ఏక్ పైసా మహారాజ్		— గుర్గం వు.

ఆధునికాంధ్రవాఙ్మయము:

[శ్రీ విశ్వనాథసత్యనారాయణగారు] వేంకటేశ్వర్లు

ఇదివరలో శ్రీ సత్యనారాయణగారి సత్కావ్యములను గూర్చి, ఆంధ్రప్రశస్తిని గూర్చి ఒకటి రెండుమాటలు ఆంధ్రలోకమునకు మనవి చేసుకొని ఉంటిని. ఇప్పుడు "ఏకవీరాదేవి త్వగింద్రియములోని స్వచ్ఛత్వము, కోమలత్వము"ను గూర్చి ఒకటి రెండు మాటలు చెప్పవలచితిని.

అసలు భగవంతుడు తనకు కావలసినవారిని తానే ఎన్నుకొనుచున్నట్లు శ్రీ సత్యనారాయణగారి కావ్యములు తమ కృతిభర్తలను తామే ఎన్నుకొనుచున్నవి. ఏకవీరలోని రసము భాష మిశ్రస్పర్శ కల్గి అనుక్షణము చదువరిని తెలియుకొని పోవుచున్నవి. ఇది ఒక విలక్షణత. నవల మొదటినుంచి తుదవరకు నాటకములోవలె, మహాపురుషుని జీవితములోవలె ముందుకథ సూచింపబడుచుండి ఉండును.

కథలో చరిత్రను జోడించిరి, సర్వము ఊహించిరి. నాటి రాచగృహములు, మరియాదలు, అనుభవములు, విద్యావ్యాప్తి, నాగరికత, శిల్పనైపుణ్యము, ఆంధ్రుల ప్రతిభ, పరిపాలనావిధానము, అన్నియు కన్నులకట్టినట్లుగా వర్ణించిరి. కుట్టాన్ వీరభూపతుల స్నేహము వారివారి మానసిక పరిణామములు చిత్రముగ రమ్యముగ చిత్రించిరి. కూచిపూడివారి భామకలాపము, గొల్లకలాపము శ్రీ సుందరేశ్వరస్వామివారి కళ్యాణ సందర్భమున అంత సమంజసముగా చొప్పించుట వారి అసమానమైన ప్రతిభను తెలుపుచున్నది. ఇది చాలమందికి కుదురదు. ప్రేమలేని భార్య నొకవంక, ప్రేమలేని భర్త నొకవంక సృష్టించుటలో సృష్టివిచిత్రముగూడ కనబడుచున్నది. కామందకుడు, కౌటిల్యుడు మొదలగువారి ప్రశంస శ్రీ సత్యనారాయణగారి సర్వతోముఖప్రజ్ఞను చెప్పుచున్నది. ఇది అంతయు ఒక ఎత్తు.

శ్రీ సత్యనారాయణగారు "ఏకవీరాదేవిత్వగింద్రియములోని స్వచ్ఛత్వము కోమలత్వము ఈ కావ్యమునందు రెండు ఉద్దిష్టార్థము"లని భారతిలో ప్రచురించునపుడు వ్రాసిరి. ఇది ఏమిటి అన్నది ఒక సందేహము. ఈ నవలను పలువురు పలువిధములుగా విమర్శించిరి. ఈ వాక్యమును గూర్చి ఎందుచేతనో ముచ్చటించలేదు. ఈ నవలకు అంతయు ఈ వాక్యము ప్రధానసూత్రమని విశ్వసించుటచేతనున్ను మిగతవిషయములు కూలంకషముగా ఇతరులు చర్చించి ఉండుటచేతనున్ను, పై వాక్యమును గూర్చి ఒకటి రెండుమాటలు చెప్పి విరమింతును.

త్వక్కు, చక్షుస్సు, శ్రోత్రము, జిహ్వ, ఘ్రాణము ఇవి పంచేంద్రియములు. సృష్టిలో ఒక చిత్రము ఉన్నది. అది ఏమన జీవరాశిలో కొన్నిటికి కొన్ని ఇంద్రియములు మాత్రమే స్ఫుటముగా ఉండుటయు, వానిచేతనే మడియుటయు కనుపించుచున్నది. ఉదాహరణకు పామును గైకొనవచ్చును.

కాని మానవుని నిర్మాణములో పంచేంద్రియములు ఇమిడియున్నవి. మానవులలో గూడ కొంతకొంత మందిలో కొన్ని ఇంద్రియములు మిక్కిలి నిశితములై ఉంటవి. నలుగురు కలసిపోవుచున్నపుడు ఎవనికి వినిపించనిది ఒకనికే వినిపించును. ఎవనికి కనుపించనిది ఒకనికే కనుపించును. అనగా ఆయా ప్రకృతులయందు ఆయా ఇంద్రియములు మాత్రమే నిశితములైనవి. ఈ ప్రధానసూత్రముమీదనే ఈ కథ అంతయు ఉల్లేఖింపబడినది. ఈ విషయము శ్రీ సత్యనారాయణగారి అద్వితీయమైన అగాధమైన, అనూహ్యమైన, అనుపమానమైన మేధాసంపత్తిని సూచించుచున్నది. కథాసంవిధాన రచనావైదగ్ధ్యులందు గ్రంథకర్తగారు అందెవేసినచేయి. రసము ప్రవాహము కట్టినది.

ఏకవీరాదేవి త్వగింద్రియములో స్వచ్ఛత్వము, కోమలత్వము ఉన్నవి. సామాన్యముగా ఈ రెండును కలసియే ఉండును. స్వచ్ఛత్వమును కోమలత్వమును స్నిగ్ధతయని అనవచ్చును. ఈ స్వచ్ఛత కోమలత తామరతూడులో, మంచి సబ్బులో, భూతద్దములో, పారతేసిన పచ్చిఅరటి పట్టాలో కనుపించును. అరటి పైభాగము మిక్కిలి స్నిగ్ధముగా నుండును. ఒక పొరతీయగా లోనిభాగము ఇన్ని

యు తెరలోనుంచి కనుపించును. గిల్లి గల్ల మధ్యనున్న భాగములలో కోమల ప్రదేశము కనుపించును. హెచ్చు చైతన్యము కనుపించును. స్వచ్ఛతతోగూడి కోమలత మంచి సబ్బునందు చూడదగును. అదిచాల మృదువుగాను Tran sparent గాను ఉంటుంది. ఏకవీరాదేవి త్వగింద్రియములోని కోమలత్వముతో గూడిన స్వచ్ఛత్వ మెట్టిదనిన ఆమె మంచినీరు త్రాగునపుడు, ఆహరు లోనికి పోవునపుడు బయటికి వచ్చి పోవు మార్గము, పోవుచున్న అనుభూతి వ్యక్తమగుచుండును.

ఆస్వచ్ఛత, కోమలత ఉండుటచేతనే ఆమెశరీరము ఒక శీతోష్ణస్థితిని కొలచుయంత్రము పగిది అయినది. త్వచ గాచే స్పర్శతలోని నిశితత్వములోనికి పెరుగుచున్నది. కోమలతచే నిశితానుభూతి, భూతద్దమునకు వెనుకభాగమందు మెత్తని దూదనిపెట్టి సూర్యున కెదురుగాపెట్టినట్లు, కలుగుచున్నది. మొత్తముమీద ఆమెత్వగింద్రియము మిక్కిలి సున్నితము, నిశితము అయినది. ఈ విషయములను మనము బోధచేసుకొనుటకు [illegible]ములో ఎప్పటికప్పుడు [illegible] కాశములుసూచి కూర్చబడినవి. ఈ విషయమును కవి మొదటినుంచియు సందర్భానుసారముగా సూచించుచునే యున్నాడు. నాటి వస్త్రాసమయమందు "ఆమె త్వగింద్రియము రక్తప్రవాహ దగ్ధముగా చల్లనిగాలిని కోల్పుచున్నది" "త్వగింద్రియముయొక్క స్పర్శగుణ వ్యాప్తి చర్మము దాటి లోని గోరు వెచ్చని ప్రవాహముదాటి శల్యముల తాకెనని తోచిన దామెకు" నని రానురాను కవి బాగుగా నిరూపించినాడు. ఎట్లన శరభూపతి ఏకవీరాదేవిని ముట్టుకొనినప్పుడు క్రమశః ఇచ్చిన వర్ణన అదేతనువునుకుట్టాన్ ప్రభువు ముట్టుకొనినప్పుడు క్రమశః ఇచ్చినవర్ణన పైవిషయమును బాగుగా నిరూపించును. శరభూపతి తాకినప్పుడు ఆమె త్వగింద్రియము "చర్మ దఘ్నముగా శిశిరాతిశీర మయ్యెనట—భూమధ్య రేఖాప్రాంతస్థుని ఉత్తరధ్రువ సమీపమునకు ఒక్కసారి గొనిపోయి నట్లయ్యెనట" అదే తనువును ఇనుమడించినప్రేమతో కుట్టాన్ స్పృశించినపుడు "ఆమె త్వగింద్రియము చైతన్య రహితమయ్యెనట........ఆమె రక్తమంతయు మృత్యు స్పర్శవల్ల కలుగుశైత్య మలవరించుకొన్నదట." అసలు ఈ రెండుఘట్టములు రచించునపుడు కవిజూపిన నైపుణ్యము, జాగ్రత్త మిక్కిలి ప్రశంసార్హములు. ఒకదానిప్రక్క ఒకటిఉంచి వ్రాసెనా అనిపించును. చదువరులు రెండు ఘట్టములు ఒకదానిప్రక్క ఒకటి పెట్టి చదివిన ఏకవీరాదేవిత్వగింద్రియములోని స్వచ్ఛత్వకోమలత్వము చక్కగా బోధయగును. స్వచ్ఛతనికోమలత గాజుముక్క వెనుక దూది ఉంచి సూర్యున కెదురుగా నుంచినట్లగును. కనుకనే "స్వచ్ఛత" ముందుఉంచి తరువాత "కోమలత" శబ్దము ఉంచబడినది. ఇట్టి రచన సామాన్యులు చేయలేరు.

శ్రీ సత్యనారాయణగారు కీచకవధాభాగమునకు సంబంధించక పోయినను ముందునకథలోని ఉత్తరపాత్రను వెనుకకు లాగి చొప్పించినారు. ఆటలాడే గుజ్జెనపువాళ్లపిల్ల అపూర్వమును ఏకసారిలో సృష్టించినారు. ఈ రెండు సృష్టులును శ్రీ సత్యనారాయణగారు మహాకవి అని సూచించుటకు చాలును. షేక్స్పియరు తన నాటకములలో అందరు సూ[illegible] యస్సును ప్రవేశపెట్టెను. కాని అది యొకత్రోవ; ఇది యొకత్రోవ. భారతములో అశ్వత్థామ ఉపపాండవుల గొంతులు కోయుటకు పూర్వము, నాటిరాత్రి గుడ్లగూబ......కథఒకటి ప్రవేశపెట్టబడినది True to feil కూడ అవసరమేగా ?

నర్తనశాల పుస్తకమంతలో రెండుచోట్లనుమాత్రమే అరసున్నలు గమనింపబడినవి. వాటిలో ప్రయోజన మున్నది:—

"ద్రౌపది :—పురుషులకుఁ బ్రవేశింపరాని యీ యంతఃపురమున నితడెట్లు ప్రవేశించినాడు? భూ[illegible] దిరాకుమారులే ప్రవేశింపరాదే.

పరిచారిక:—ఆయనకు సుధేష్ణాదేవియెడల గలచనువట్టిది. అదియుఁగాక ఆయన భుజాబలమే మత్స్యధాత్రీతలమునకు రక్ష"

"నర్తనశాల"

పై రెండు వాక్యములు అంతఃపుర విషయమునుగూర్చి మాట్లాడు సందర్భములోనివి. అరసున్నలుంచుటచే వాక్యోచ్చారణమున నాసల్ సౌండ్ కలుగుచున్నది. తద్ద్వారా కొంచెము రహస్యము కొంచెము అస్పష్టత ఏర్పడుచున్నది. అంతఃపురివిషయము గనుక ఈ రెండును అవసరమే అగుచున్నవి. వేదంవారి 'అక్షరవిలువ'ను [illegible] పోయినది. కీచకవధలో అంతఃపుర మంతనుము ఉత్తర, ఏకవీరలో [illegible]


అమృతము ఒకవిధమగు ఆవేశమును కలిగించి ఒక విచిత్ర సన్నివేశమును కల్పించినది. గట్టుపువాళ్ల పిల్ల అమ్మ నాను ఎదురుగానున్న కుడ్యముపై ఎర్రగచే "అరండేవిహంబు" అని వ్రాయుటచే ఏకవీరా మనఃపరిణామము ముందువెనుకగా నడచినది. నడచినది శ్రీ సత్యనారాయణ గారిని నిర్దాక్షిణ్య రచయితగా చేసి వైచినది.

నన్నెచోడుని వృషభకన్యల కట్టిన స్థానమును. పాత్రపోషణలోని వై చిత్రి క్షేమేంద్రుని కిరుచించుచున్నది. 'స్థానాంతి! క్షమించలేకపోతిని' అన్న మన్నార్వాక్యము మారు మ్రోగు చున్నది. గ్రామవర్ణన నూతనతేజమును కలిగించుచున్నది. 'హైమసీమ' కూడ సరిపోవుచున్నది. ప్రకృతి అన్నిచోటులను! సాధారణముగా చరిత్రాత్మకమైన నవలలో చరిత్రను చరిత్రగాను, కథను కథగాను విడదీసి చదువుకొనుట తటస్థించదు. ఎందుచేత ననగా హెచ్చు భాగము చరిత్రపాత్రలలో తొంగి చూచుచుండును. ఔచితిచెడక దేని కదిగా చదువుకొను పద్ధతిమీద నవల వ్రాయుటకు వేరే ప్రథము లేమో!

ప్రతిభావ్యుత్పత్తులలో ప్రతిభ గరీయసి అన్నను శ్రీ సత్యనారాయణగారి విషయములో మాత్రము అనుపదము అనులోమ విలోమ సంప్రసారణము జరుగుచున్నది.

భాసమహాకవి నాటకములవలె ఏకవీర అంతయు ఒక్కసారిగా ఊహ చేసి వ్రాయబడినదివలె కాన్పించుచున్నది. నిర్మితన మంచియు ఆవేశము నిర్మించుటలోనే ఉన్నది. వెనకటికి సాహితిపత్రికలో వ్యాఖ్య చేసినట్లు ఆవేశశక్తిపేరుగా, కేవలపేరుగా సుందరాతి సుందరముగా ఉన్నది. ఏకవీర నవలమాత్రమేగాక...... కావ్యముగూడానట. ఏదిచేయలేదు...... అనార్కలిలో ఛందస్సే లొంగిపోయి నది...... వేనరాజులో భగవంతుడు ...ప్రభావము...ఇచ్చు అజ్ఞాతశిక్ష ...చక్కగా వ్యక్తమైనది.

ఏ గుణవిశేషముచేత మానవుడు తెలియబడుచున్నాడో, ఆ గుణవిశేషముచేతనే మడియుచున్నాడు. అదే విధంగా, అనంతసృష్టివోలె, ఏవైనైసికతాతలముల, ఏవేళ ఈకథ ప్రారంభమైనదో, ఆవైనైసికతాతలములందే, ఆవేళయందే, ఈకథ అంత్యమైనది. అంతే. ఏదో "As many heads as many wits there been" అన్నాడు. Chaucer.



నాదిర్ షా

★ అంకత్రయి ★

మల్లాది అవధాని

పాత్రలు :

నాదిర్ షా—మొదట సామాన్య సేనా నాయకుడు, తరువాత పెరిష్యాకు చక్రవర్తి అయినాడు.

తామాస్ప—పెరిష్యా చక్రవర్తి.

మిరాజ్—నాదిర్ షా మిత్రుడు.

మీర్జా—నాదిర్ షా కుమారుడు.

రిజా—నాదిర్ షా రెండవకుమారుడు.

ముల్లాబక్ షీ—మతగురువు.

ఖామినీ—తామాస్ప తల్లి.

హీరా—ఢిల్లీ సుల్తాన్ అయిన మహమ్మద్ షా కుమార్తె.

ప్రజలు, ముల్లాలు, సైనికులు, నౌకరులు.

అంకము—౧. దేశము : పెర్షియా.

కాలము : ౧౭౩౬.

దృశ్యము—౧.

(రాత్రి. గ్రుడ్డివెన్నెల. ఇసాఫాన్ పట్టణంలో ఒక వీధి. తామాస్ప, మిరాజ్ మట్లాడుకుంటూ వస్తున్నారు. తామాస్ప ముప్పైఏండ్లవాడు. మిరాజ్ అతనికంటె పాతికసంవత్సరాలు పెద్ద.)

తామాస్ప—మిరాజ్ !

మిరాజ్—(తలవంచి) జహాపనా !

తామాస్ప—(నవ్వి) నాకీగౌరవ మెందుకు ?

మిరాజ్—తమరు యీ సకలపెరిష్యాకూ చక్రవర్తిగదా.

తామాస్ప—ఒకప్పుడు ?

మిరాజ్—ఎప్పుడూ తమరే చక్రవర్తి.

తామాస్ప—కాదు. నన్ను సింహాసనం నుంచి కిందకు తోసి ఫాత్ అలీ తాను చక్రవర్తి కాలేదా ?

మిరాజ్—ఫాత్ ఆలీని నుంచె పెకలించి ఆ ద్రోహిని చంపి నాదిర్ తిరిగి తమ్ము సింహాసనంమీద కూర్చుండబెట్టలేదా ?

తామాస్ప—నాదిర్ చేసిన వుపకారం నేనెన్నటికీ మరువలేను.

మిరాజ్—నాదిర్ చేసింది వుపకారం కాదు జనాబ్! ప్రభుసేవ. నాదిర్ తను సేనానాయకుడు; అంటే భృత్యుడు.

తామాస్ప—కాని మిరాజ్ ! నాకీ సింహాసనం శాశ్వతంకాదుసుమా. నాబోటి దుర్బలుడు ఈసింహాసనంమీద కూర్చుండడానికి తగడు. మహామహులు, నా వంశపూర్వులు కూర్చున్న సింహాసనంమీద నాబోటి నిక్కృష్టుడు కూర్చోవడానికి అర్హతలేదు.

మిరాజ్—తమ మాటలు నాకు విచారం కలిగిస్తున్నాయి.

తామాస్ప—ఈ ఇసాఫాన్ నగరం నా తాతలకాలంలో, మా నాయనగారి కాలంలో ఎంత వైభవంగా వుండేది. కాని నాకాలంలో నశించి ఎలాగ నయిపోయిందో చూశావా ? మహాభవనాలు, ఉద్యానవనాలు, శిలాప్రతిమలూ అన్నీ కూలిపోయినాయి. ఫాత్ అలీ నాతండ్రి తాతలు ఏలిన యీ నగరాన్ని ఫిరంగిగుండ్లతో బ్రద్దలుచేస్తూవుంటే చూస్తూ కన్నుల్లో నీరుగ్రుక్కుకొంటూ నోరుమూసుకుని వూరుకున్న నేను చక్రవర్తిగా వుండ తగినవాడనా ?

మిరాజ్—నాదిర్ తిరిగి యీ ఇసాఫాన్ నగరాన్ని పునర్నిర్మిస్తే బాగుంటుందని హుజూరువారితో మనవిచేసుకుంటానని నాతో చెప్పినాడు. తమ హుకుము అయితే వారంరోజులలో యిక్కడనే యీ పాడుపడిన పట్టణం తన పూర్వశోభతో కలకలనవ్వుతుంది.

తామాస్ప—ఒక విషయంవిను మిరాజ్ ! ఈ పట్టణం నశించిపోయిందంటే మా వంశంకూడా నశిస్తుందని తెలుసుకో.

మిరాజ్—ఎన్నటికీ కాదు జనాబ్.

తామాస్ప—మా నాయనగారు నాతో ఆవిధంగా చెప్పినారు. ఎంత కష్టించిఅయినా యీపట్టణం పాడుకాకుండా నిలబెట్టవలసిందని కోరినారు. కాని నేను దుర్బలుణ్ణి నా తండ్రిగారి కోర్కెను చెల్లింపలేకపోయినాను.

మిరాజ్—చక్రవర్తిగద్గదస్వరం వినలేను. (పాడుపడిన భవనంలోనుంచి తామాస్ప తల్లి అయిన ఖామినా వచ్చి తొందరగా తామాస్పను కౌగలించుకొంటూ ఉన్నది)

ఖామినా—నాయనా ! తామాస్ప ! నా తండ్రీ ! బ్రదికివచ్చినావా ?

తామాస్ప—ఎవరమ్మా నువ్వు ? నీ గొంతుక ఎక్కడో విన్నట్టుంది.

ఖామినా—నన్ను పోల్చుకోలేదా తండ్రీ! ఈ నిర్భాగ్యురాలిని ఇంకా పోల్చుకోలేదూ ?

తామాస్ప—అమ్మా! అమ్మా! నువ్వా! నువ్వేనా ?

ఖామినా—నేనే నేను నా కన్నతండ్రి ! ఆ ఫాత్ ఆలీ నిన్నింకా యేమిచేసినాడోనని ఎంతో బెంగపెట్టుకొని యేడుస్తున్నాను.

మిరాజ్—ఫాత్ ఆలీ ప్రభువువారిని ఖైదులో వుంచాడు. గాని మన నాదిర్ ఆలీని చంపి చక్రవర్తి వారిని విడిపించాడు.

తామాస్ప—అమ్మా! నేనా ఖైదులోనే చనిపోతే యెంత బాగుండేది.

థామినా—అశుభం మాటలాడి నా మనస్సు బెదరగొట్టకుమా!

తామాస్ప్—నేను బ్రతికి యీ దుఃఖం భరించుకోలేను. నా తండ్రిగారి ఆఖరుకోరిక యీ యిసాఫాన్ పాడుపడకుండా చూడడం నాచేత గాకపోయింది. సరి. నాతో సరి. ఈ పవిత్రవంశం నాతో నశిస్తుంది.

థామినా—ఈ ఆనందసమయంలో కన్నీ రెందుకు నాయనా?

తామాస్ప్—కన్నీరు...ఇవి దుఃఖ బాష్పాలు కావమ్మా! నిన్ను కలకాలానికి చూసినందు కానందానికి తట్టుకోలేక అశ్రువులు రాలుస్తున్నాను.

దృశ్యము—౨.

(వెన్నెలరాత్రి. పునర్నిర్మితమయిన ఇసాఫాన్ పట్టణంలో చక్రవర్తిభవనం. శయన మందిరం సుందరంగా సజ్జితమై ఉన్నది. దీపికలు వెలుగుతున్నవి. గవాక్షందగ్గర తామాస్ప్ హర్మ్యంపడి బయట పట్టణసౌంచ ర్యం చూస్తున్నాడు. థామినా నిలుచున్నది.)

థామినా—నాయనా!

తామాస్ప్—ఎందుకమ్మా!

థామినా—పాడుపడిపోయిన పట్టణాన్ని చూసి ఎంతో విచారించావు. చూడు వొక వారంరోజులలో నాదిర్ ఎంత చక్కటి పట్ణం కట్టించాడో.

తామాస్ప్—నాదిర్! బలవంతుడమ్మా.

థామినా—ఎంతో మంచివాడుకూడా. నిన్ను ఘాత్ఆలీనుంచి రక్షించాడు. నిన్ను తిరిగి ఈ పెరిష్యాసింహాసనంమీద కూర్చుండ పెట్టాడు. నీకోసమని యీ నగరం తిరిగి నిర్మించాడు.

తామాస్ప్—నాదిర్ మేధావి.

థామినా—నువ్వంటే అతనికి యెంతో భక్తి. ఇంత సామ్రాజ్యంలోనూ నిన్ను నాదిర్‌వలె ప్రేమించే వ్యక్తి యింకొకడు లేడనుకుంటాను. ఏమంటావు తామాస్ప్.

తామాస్ప్—కావచ్చును.

థామినా—నువ్వేదో పరధ్యానంగా ఆలోచిస్తున్నట్టున్నావు. నామాటలకు సరిగా సమాధానమివ్వడంలేదు.

తామాస్ప్—వెన్నెలలో యీ పట్టణవీధు లెంత సొగసుగావున్నాయో చూసి ఆశ్చర్య పోతున్నాను.

థామినా—ఆ మసీదులుచూడు, మసీదు శిఖరాలు చూడు. 'షానామా' లోని కథల్లో మాత్రమే యిటువంటిపట్నాలను వొక్క రాత్రిలో కట్టేశినట్టు వింటాము. కాని కథలు కూడా జరగడాని కవకాశం వుందని తోస్తుంది.

తామాస్ప్—మనిషితలలో తోచే ప్రతీ ఆలోచనాకూడా జరగడానికి అవకాశం వుందమ్మా.

థామినా—చాలారాత్రయింది. పండుకో తండ్రీ!

తామాస్ప్—(విచిత్రంగా నవ్వి) నా పట్ణం...నేనూ...

థామినా—నీలో నువ్వే నవ్వుకుంటున్నా వెందుకు?

తామాస్ప్—నే నెటువంటి చక్రవర్తినో నా పట్టణంకూడా అటువంటిదే.

థామినా—తామాస్ప్!

తామాస్ప్—అమ్మా!

థామినా—ఈరోజు విచిత్రంగా మాట్లాడుతున్నావే.

తామాస్ప్—లేదు. లేదు.

థామినా—నీ వెటువంటి చక్రవర్తివో యీ పట్టణంకూడా అటువంటిదే. నువ్వు నూరేళ్లు బ్రతుకుతావు. నీ పట్టణంకూడా నీ పాలనలో చక్కగా వర్ధిల్లుతుంది.

తామాస్ప్—రెండూ అసంభవమే.

థామినా—ఏమిటి?

తామాస్ప్—ఈ నూతన యిసాఫాన్‌నగరం పదేళ్లలో తిరిగి పాడుపడిపోయి భూమ ట్టమయిపోతుంది.

థామినా—అశుభం మాటలాడకు.

తామాస్ప్—ఈ పట్టణంకట్టిన పదిరోజులలో నేను చనిపోతాను.

థామినా—(భీతితో) నాయనా!

తామాస్ప్—అమ్మా! భయపడకు.

థామినా—నీమాటలు వింటే నాగుండె అదిరిపోతూంది.

తామాస్ప్—నాకు గూడాను.

థా—ఎవరు చెప్పినారు అలా జరుగుతుం దని.

తామా—మానాయనగారు చాలాకాలం క్రిందట.

థా—హా! భగవంతుడా!

తామా—అమ్మా! ఎందుకలాగ కంపించి పోతున్నావు.

థా—నే నెంత నిర్భాగ్యురాలను.

తామా—మళ్లా యీ నూతననగరం నశించడం నేను చూడనుకదా!

థా—నాయనా పోయి పండుకో! నేను అల్లాను ప్రార్థించుతాను.

తామా—నాకు నిద్ర అంటే భయం వేస్తుందమ్మా.

థా—ఎందుచేత?

తామా—నిద్ర మృత్యుమాత అని కావ్యాల్లో చదివాను.

థా—కావ్యాలూ కథలూ కల్పనలు. పోయి పండుకో.

తామా—జీవితాలూ లోకం కూడా కల్పనే. నిద్ర మృతి యీ రెండూ రెండు కత్తులవంటివి. నాకు మృత్యువంటే ఎందుకు చెప్మాయింత భయం. అమ్మా! నీపిరికితనం నా రక్తనాళాల్లో ప్రవహిస్తూంది. కాని నాన్నగారి ధైర్యసాహసాలు నారక్తంలో నీరైపోయి నాయి.

(అర్ధరాత్రి నగారా వినబడుతూ ఉన్నది.)

థా—అదుగో నగారాధ్వని.

తామా—నువ్వుపోయి పండుకోఅమ్మా

థా—నువ్వో?

తామా—నేనుకూడా నిద్రపోతానుకే (పో యిపండుకున్నాడు.)

ఖా—(కన్నీరు తుడుచుకొని క్షణంనిలచి వెళ్లిపోయినది.)

తామా—(లేచి పర్యంకముపై కూర్చున్నాడు.)

(మిరాజ్ మరిద్దరుఘాతకులు నెమ్మదిగా వచ్చినారు.)

మిరాజ్—(మెల్లగా) మేలుకునే వున్నాడు.

ఒకఘాతకుడు—(కత్తి తీసి) ఇక మీరు వెళ్లండి.

రెండవఘాతకుడు—కదిలినాడా పొడిచానే!

మిరాజ్—జహాపనా!

తా—ఓహో! మిరాజ్! అర్ధరాత్రి ఎందుకు వచ్చినావు?

మిరాజ్—(తనచేతులలో నున్న బంగారు శృంఖలాలు చూపుతూ) ఇందుకు జనాబ్!

తామా—నీచేతులలోని వేమిటి?

మిరాజ్—బంగారపు శృంఖలాలు.

తామా—నాకు కానుకలుగా తెచ్చావు కామా?

మి—అవును జనాబ్!

తా—ఎవరు పంపించినారు.

మి—(సంశయించి) నాకు తెలీదుజనాబ్!

తా—నాకు తెలుసును. నాదిర్ పంపినాడు కామా?

మి—నాదిర్ పంపలేదు జనాబ్!

తా—అబద్ధ మాడుతున్నావు. నే నెరుగుదును. చక్రవర్తి యింకొకరయితే యినపసంకెళ్లే పంపుతారు. బంగారపు శృంఖలాలు పంపాలెననే వుద్దేశం యీ సకల పెర్షియాలోనూ నాదిర్‌కితప్ప యింకెవనికీ కలగదు. మిరాజ్! సంకెలలు నాచేతికి తగిలించు.

ఒకఘాతకుడు—అరవలేదు.

రెండవవాడు—కత్తి తీసె పోరలేదు.

ఒకటవవాడు—తనంతట తానే సంకెళ్లు తగుల్చుకుంటున్నాడు.

మిరాజ్—(తామాస్ప చేతులకు సంకెలలు తగిల్చి) రండి జనాబ్.

తామా—ఎక్కడికి?

మిరాజ్—కైద్ ఖానాలోనికి.

తామా—(నవ్వుతూ) కాదు; మృత్యు గర్భంలోనికి. పద!

మిరాజ్—(ఘాతకులతో) నడవండి.

తామా—మా నాయనగారి రెండువాక్యాలలోనూ ఒకటి జరిగింది. రెండోది జరిగితీరుతుంది మిరాజ్!

మిరాజ్—జనాబ్?

తామా—నాదిర్‌కు నా ఆఖర్వచనం చెప్పు.

మిరాజ్—ఖుదాబంద్!

తామా—నా అమ్మకు నాకథ చెప్పవద్దు.

మిరాజ్—ఖుదాబంద్.

తామా—మరొకటి. ఈనూతన ఇస్పాహాన్ మహానగరం పదిగా పశేళ్లు నాను కూలిపోయి నేలమట్టమయి పోతుందని నాదిర్‌తో చెప్పు!

మిరాజ్—ఆఁ?

దృశ్యము—౩.

(సూర్యోదయం అవుతున్నది. మొహాన్ మైదానము. సైనికులు తుపాకులు పట్టుకొని వరుసలువరుసలుగా ఉన్నారు. వారికి దగ్గరగా మిరాజ్ మహ్దో. అతనిచేతులలో ముశిమకుట మున్నది. ఎదురుగా వేలకొలది జనము న్నారు.)

మిరాజ్—(ఉపన్యాస ధోరణిలో) మా పెర్షియా పరమపవిత్రమైన దేశం. మహావీరులను గన్న పుణ్యభూమి యిది. ఈ దేశాన్ని పాలించిన 'షాల' కీర్తి లోకంలో మూలమూలలకు వెంటనే ప్రాకిపోయింది. తైమూర్ వారి పాలనలో పెర్షియాఘనత హిందూదేశానికికూడా తెలిసింది. అటువంటి యీ వీరభూమిని తామాస్ప చేతులలో మన మందరమూ కొన్నాళ్లక్రిందట వుంచాము. తామాస్ప పరమపిరికివాడని మీరందరూ గ్రహించేవుంటారు. ఆఫ్ఘన్లు ఇస్పాహాన్ నగరాన్ని ధ్వంసంచేస్తూవుంటే యేమీ అనలేక వూరుకున్నాడు. ఆఖర్లో పోరలేక అరిగి ఖైదీ అయినాడు.

(జనంలోనుంచి ముల్లాబక్షీ మిరాజ్ వద్దకు వచ్చినాడు. ముల్లా ఏడుబదివత్సరాలు నిండిన వృద్ధుడు. అతనినడుము వంగినది. పొడవైన గడ్డము. నల్లని దుస్తులు...అతని ముఖము లోని సౌమ్యత ముల్లా పవిత్రతను తెలుపుతూ ఉన్నవి.)

ముల్లా—(వార్ధక్యంచే వణుకుతున్న స్వరంతో) నాయనా! నువ్వు చక్రవర్తినిగురించి చెడుగను మాటాడుతున్నావు. ఇది రాజద్రోహం కాదా?

మి—(అతనిమాటల సరకుచేయక) ఖైదులోపడి దుఃఖించి విలపించుచున్న తామాస్పను నాదిర్ కూడ విడిపించినాడు. ఘాతుకం చేసినాడు. నాదిర్ మన సేనానాయకుడు మహావీరుడు. అతని వీరత్వమే ప్రస్తుతం మన దేశాన్ని మరల్ని రక్షించింది. ఏమంటారు?

జనం—(ఒక్కుమ్మడిగా) అవునవును.

మి—దేశాన్ని పాలించే చక్రవర్తి ప్రజలకు రక్షకుడుగా వుండాలి. అతనిచేతులలో కోట్లకొలది జీవుల క్షేమం వుంటుంది. అటువంటి చక్రవర్తి పిరికివాడై దుర్బలుడై వుంటే శత్రువులు లేకుండావుంటే ప్రజలు తిరుగు బిరుచుగా నానాకష్టాలపాలు అవుతూ వుంటారు.

జనం—అవునవును! నిజం.

మిరాజ్—మీరందరూ పెర్షియాసంతానం. మీరక్తనాళాలలో రుస్తుంవీరునిరక్తం ప్రవహిస్తూంది. మీకు తామాస్ప తగిన చక్రవర్తి అవునో కాదో మీరే ఆలోచించుకొనండి!

ముల్లా—నాయనా! భగవంతుని ప్రతినిధి చక్రవర్తి. చక్రవర్తి యోగ్యతను చర్చించవలసినవారు ఆపరమాత్ముడు. నీవూ నేనూ కాదు.

మిరాజ్—ఆలోచించండి. రేపే ఆఫ్ఘనులు యీ దేశంమీదకు వస్తున్నారు. ఆసమయంలో మనలను యీతామాస్ప రక్షించగలడా?

ముల్లా—నాయనా! చక్రవర్తిని ధిక్కరించకు. మహాపాపం అది సహించదు.

మిరాజ్—అయ్యా! మీరు అనవసరంగా మాటాడవద్దు. నేను ప్రజలను ప్రశ్నిస్తున్నాను. మిమ్మల్ని కాదు.

ముల్లా—నేను కూడా ప్రజలలో ఒకడనే.

(గుర్రపుడెక్కలచప్పుడు వినబడుతున్నది.)

మిరాజ్—అదుగో వీరాధివీరులు నాదిర్ కులీవారు వస్తున్నారు.

(సైనికులు బాకాలు ఊదుతున్నారు.)

(నాదిర్‌కులీ అశ్వారూఢుడై వచ్చినాడు. బలిష్ఠకాయుడు. పతకుడు. ఆరడుగులమనిషి. గంభీరమైన ముఖము. నీలికన్నులు. చిన్న పెదవుల పెదవులు. చిరునవ్వు. సేనానాయకుని దుస్తులు ధరించినాడు.)

మిరాజ్—(జనంతో) వీరే మనల్ని యుద్ధరించినారు. మనల్ని ఆపదలనుండి రక్షించినారు. కాని తామాస్ప మన కేమీ సహాయం చేయలేకపోయినాడు. ఇపుడు తామాస్పను ఏమి చేస్తే బాగుంటుందో మీరే ఆలోచించి చెప్పండి.

నా—(నిర్భయంగా) చక్రవర్తిని ఖైదీ చేసినాను.

ముల్లా—(గగ్గోలుపడుతూ) చక్రవర్తినా? చక్రవర్తినా? తామాస్పనా?

ద్రోహం...పాపం...భగవంతుడు సహించడు, నీవు షైతాన్ అవతారానివా?...

నాదిర్—మిరాజ్!

మి—జనాబ్.

నా—ఆ 'దేవదూత' గొంతునులిపివెయ్యి.

మి—జనాబ్ (సంశయించుతున్నాడు.)

నా—(కన్నులెర్రజేసి) మిరాజ్!

(మిరాజ్ వృద్ధముల్లా గొంతుకు పిసుకుతున్నాడు. జనంలో గోల.)

నా—(సైనికులవైపు తిరిగి) హుఁ!

(సైనికులు తుపాకులెత్తి జనానికి గురిచేసినారు ముల్లా నెత్తురుకక్కుకుని చచ్చి నేలకుపడిపోయినాడు. మిరాజ్ చేతులు రక్తమయంగా ఉన్నవి.)

మి—(కిరీటం తీసినాడు. కిరీటమునకు నెత్తురుమరకలు అంటుకున్నవి) ఓ ప్రజలారా! మీ అందరితరఫునా యీకిరీటాన్ని నేను నాదిర్ కులీవారికి సమర్పించుకొంటున్నాను.

(నాదిర్ చేతుల్లో కిరీటాన్ని ఉంచినాడు.)

నా—(స్వీకరించి) దేశంకోసం ప్రజలకోసం మతంకోసం నాజీవితం వినియోగించగలను. అల్లా నామాటలు వినుగాక!!

(సైనికులు బాకాలు ఊదుతున్నారు.)

(నాదిర్ అశ్వారూఢుడై వెళ్లిపోతున్నాడు.)

దృశ్యము—౩

(సాయంకాలము. ఖురాసాన్‌లో ఖైదీఖానా. లోపల తామాస్ప. చిన్నదీపిక వెలుగుతూ ఉన్నది. ఒకనాఖరు ఆహారసామగ్రి పట్టుకుని వచ్చినాడు. తామాస్ప నేలను కూర్చుండి ఆలోచిస్తున్నాడు.)

తామా—(ఉల్లిపడిచూచి) అబ్బాయీ! ఒకగడియ నిలుచుండి నాతో మాటాడవు?

నాఖరు—మీతో మాట్లాడుతూ కూచుండుకు నాకు తీరుబాటు లేదండి.

తామా—వుదయం నువ్వు చెప్పినమాట నిజమేనా?

నాఖరు—ఏమాటండి?

తామా—నాదిర్ 'షా' అయిన సంగతి.

నాఖరు—నిజంకాకపోతే అబద్ధమా మరి. నాదిర్ షావారు పట్టాభిషేకం చేసుకున్నారు. మా గొప్పవైభవంగా జరిగింది. మా అందరకూ డబ్బు పంచిపెట్టారు.

తామా—ఇసాఫాన్ నగరం ఒకసారి కూలిపోతే దానితో మావంశమూ కూలిపోతుంది. తిరిగి నిర్మించితే అది పదిసంవత్సరాలకుపైగా నిలవదు. దాన్ని నిర్మించిన పదిరోజులలో నిర్మించిన చక్రవర్తి చనిపోతాడు. ఇసాఫాన్‌నునిర్మించి నేటికి సరిగా పదిరోజులయింది కాదూ?

నాఖరు—ఏమోనండి. నాకా లెక్కలన్నీ ఏం తెలుస్తాయండి?

తామాస్ప—చక్రవర్తితో మాటాడడమంటే అంత విసుగా?

నాఖరు—మీరు చక్రవర్తా అండి.

తామాస్ప—ఒకప్పుడు.

నాఖరు—(వికావిక నవ్వి) నీకు వెర్రెత్తింది. నన్ను కరుస్తావో యేమో! నేపోతా.

తామాస్ప—ఇదుగో, ఆగు. ఉదయం నుంచి నాతో మాటాడేజీవి లేక ఒంటరిగా వున్నాను. చూడు. రేపు తెల్లవారేలోగా నేనో నాదిర్‌కులీయో చనిపోవక తప్పదు.

నాఖరు—(వెర్రివాడి మాటలు వింటున్నట్టుగా విని) ఎందుచేత?

తామాస్ప—ఇసాఫాన్‌ను కట్టించడానికి డబ్బిచ్చింది నేను. కట్టించింది నాదిర్. నేను ఆనాడు చక్రవర్తిని. నాదిర్ నేడు చక్రవర్తి. ఇసాఫాన్ తిరిగి కట్టించిన చక్రవర్తి పదిరోజులలో చనిపోతాడని మా నాన్నగారు చెప్పినారు. తప్పదు. యీరాత్రి నేనో నాదిర్‌షావో...నా వంశం ఎప్పుడు నాశనమైపోతుంది?

తా—తామాస్ప ఒకప్పుడు చక్రవర్తి, ఇపుడు ఖైదీ.

నా—అయితే తమ రొక్క దొంగ అని మిరాజ్ సెలవిచ్చినా దెందుచేత?

తా—(వినిపించుకోకుండ) ఇసాఫాన్ పట్టణం పదిమందిముల్లాల గోరీలమీద మొదట నిర్మించినారట. ఎన్నోమంత్రాలు చదివి నిర్మించినారు...విచిత్రనగరం...మానవజీవి తాలమీద దాని కెంత అధికారం వుంది!

(మిరాజ్ వచ్చినాడు.)

తా—సరి, సరి, సరి.

మి—ఏమిటి?

తా—నావంశం సరి. నేటితో సరి. నాదిర్ బ్రతికిపోయినాడు.

మి—జనాబ్! తమ వుద్దేశ మేమిటి? (నాఖరుతో) బయటకు పో.

నా—(పోయినాడు.)

తా—మిరాజ్! నాదిర్ 'షా' అయినాడా?

మి—అవును.

తా—నిన్నిక్కడకు పంపినాడా?

మి—అవును.

తా—తుపాకి తెచ్చినావా? కత్తి తెచ్చినావా?

మి—ఎందుకు?

తా—నన్ను చంపడానికి. నీ వంటకే కదూ వచ్చినావు?

మి—బాగా గ్రహించినారు. (కైజారు తీసి) ఇదుగో కైజారు. అల్లాను తలుచుకోనండి.

తా—కైజారు, మృత్యువు నాలిక జాచినట్టుంది. దాన్ని నా గుండెలోనికి పొడుస్తావా? అబ్బా! మిరాజ్! చనిపోయినతరువాత నేనెక్కడకు వెళ్లుతాను?

మి—నేను చనిపోయి బ్రదికినవాణ్ణి కాను.

తా—నాగోరీలో వుంటానుకాబోలు.

మి—మీరు భగవంతుని పుత్రులుకదా?

తా—మిరాజ్! అల్లా అనేవాడు నిజంగా వున్నాడా?

మి—వున్నాడు.

తా—ఎక్కడ?

మి—ఖొరాన్‌లో.

తా—అంతే అంతే. ఈ లోకంలోనూ ఇంకేవయినా లోకాలుంటే ఆ లోకాల్లోనూ కూడా లేడు.

మి—(కైజారును తామాస్ప గుండెమీద నుంచినాడు.)

తా—నాశరీరం జలదరిస్తూంది. మృత్యువును నాకిచ్చి నువ్వీరోజు వివాహం చేస్తున్నావు. మంచివాడవు.

మి—(ఒక్కపోటు పొడిచినాడు.)

తా—(నేల గూలిపోయి) ఫరవాలేదు నాదిర్‌షా...ఇంకా పదేళ్లు...తరవాత అతడూ...అతని వంశం...నశింపక తప్పదు...నా మార్గమే...మా నాయనగారి మాటలు జరిగితీరుతాయి...ప దే ళ్లు...ఇసాఫాన్...(మృతి)...

అంకము—౨. దృశ్యము—౧

దేశము: భారతవర్షము. కాలము: ౧౭౩౯.

(అర్ధరాత్రి. అంధకారము. ఢిల్లీలోని మహమ్మద్‌షా సుల్తాన్‌కోటను నాదిర్‌షా ముట్టడించుతున్నాడు. మొగలాయీ సైనికులూ, పెరిష్యన్ సైనికులూ పోరుతున్నారు. తుపాకు లెడతెగక ప్రేలుతున్నవి. సైనికులు కూలిపోతున్నారు. కాగడాలు పట్టుకొని కొందరు సైనికులు పరుగెత్తుతున్నారు. ఉరుదుండె బయటనుండి ఫిరంగిధ్వనులు వినబడుతున్నవి. చీకటిలో నాదిర్‌షా కుమారుడయిన నాశ్రిఉల్లా మిర్జా తుపాకి పట్టుకొని వచ్చినాడు.)

మిర్జా—ఎవ రది?

(నిశ్శబ్దం.)

మిర్జా—(తుపాకి తీసి) మిత్రులా? శత్రువులా?

సన్ననిగొంతు—మిత్రులమూ కాము, శత్రువులమూ కాము.

మిర్జా—(ముందుకు పోయి చీకటిలో పోబోతున్న ఆ వ్యక్తిచేయి పట్టుకొని నిలిపి) ఆస్! ఎవరు నువ్వు? స్త్రీవా? నీచేతికి గాజులున్నాయి.

సన్ననిగొంతు—అవును. నన్ను వదలివెయ్యండి.

మీ—వీలు లేదు. నీపేరు?

సన్ననిగొంతు—హీరా!

మీ—నువ్వెవరు?

హీరా—నేనా? నేనొక బానిసకన్యకను.

మీ—ఈ యుద్ధరంగంలోనికెందుకు వచ్చినావు?

హీ—జనానాను ఆ నాదిర్‌షా సైనికులు ముట్టడించినారు.

మీ—అయితే?

హీ—నాదిర్‌షావలెనే వారు కూడా హృదయంలేనివారు.

మీ—నాదిర్‌షా నాతండ్రి. ఆయనను తూలనాడవద్దు.

హీ—నేను తూలనాడడం లేదు. మీరు నాదిర్‌షావారి కుమారులుగదా. ఒక మానవంతురాలయిన ఒక అపరిచితకన్యక చేతిని పట్టుకొనడం బాగుందా?

మీ—ఈ యుద్ధసమయంలో మేము ధర్మాధర్మాలు విచారిస్తూ కూర్చుండడానికి వీలుపడదు. శత్రుపక్షములోని ప్రతిజీవినీ మేము దొరికితే చంపడమో, ఖైదుచెయ్యడమో చెయ్యవలసివుంటుంది. నువ్వు యిపుడు మా ఖైదీవి.

హీరా—నన్ను ఖైదుచెయ్యవద్దు. తుపాకితో పేల్చి చంపివెయ్యండి.

మీ—ఎందుకు?

హీ—(గద్గదస్వరముతో) పురుషస్పర్శ యిన్నదూ ఎరగని నాచేతిని మీరు పట్టుకున్నారు. ఈ అవమానం సహించుకోలేను. దయచేసి నన్ను కాల్చి చంపండి.

మీ—నువ్వు బానిసవు కావా?

హీ—బానిసనే.

మీ—బానిసకన్యవుకదా?

హీ—అవును.

మీ—బానిసకన్యలకు యింత నీతినియమాలా?

హీ—బానిసలూ మనుష్యులే.

మీ—ఇంతవరకూ నేను నిన్నేమీ అవమానించలేదు. నువ్వు తప్పించుకొనిపోకుండా నీచేయి పట్టుకున్నాను.

హీ—మీకు అక్కలూ చెల్లెళ్లూ లేరా?

మీ—లేరు.

హీ—కనకనే మీకు తెలియదు. మీరు స్పృశించిన యీచేతిని తెగనరికినా యింకా అవమానవిషం నా హృదయాన్ని కాల్చివేస్తూనే వుంటుంది.

మీ—నీమాటలు వింతగావున్నాయి.

(కాగడా పట్టుకొని సైనికుడొకడు వచ్చినాడు.)

మీ—(వెలుగులో ఆమెమోమును పరీకించి ఆమెచేతిని వదలి) మీ రెవరు? మొగలాయీ జనానాలోనివారా?

హీ—అవును.

మీ—క్షమించండి. క్షమించండి. తలవంచి నేను తమసన్నిధిని క్షమాభిక్ష యాచించుచున్నాను. మీరు బానిసనని చెప్పడంచేత......

హీ—నేను బానిసనే.

మీ—నేను నమ్మలేను. మీ దుస్తులు బానిసలుధరించే దుస్తులేగాని మీ ముఖకళ... మొగలాయీ...

హీ—నా తండ్రి మహమ్మద్‌షా.

మీ—(ఆశ్చర్యముతో) సుల్తానువారా?

హీ—యావద్భారతవర్షాన్నీ ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలించిన చక్రవర్తి 'ఔరంగజేబ్' మా తాతగారు. కాని మా తండ్రి నేడు ఒక బానిస అయిపోయినాడు.

హీ—అదేమిటి?

హీరా—నాదిర్‌షాకు తలవంచి దోసిల్లొగ్గి లోబడిపోయినాడు. కనక అతడు బానిస. అతనికుమార్తెను నేను బానిసకన్యను.

మీ—నాదిర్‌షాకు దోసిలి యొగ్గినవారు రాజాధిరాజులే కాని బానిసలెంతమాత్రమూ కారు. ఈ లోకంలో గల సమస్తరాజులూ నాదిర్‌షాకు తలవంచి నమస్కరించినవారే. అతడు దిగ్విజయి.

హీరా—నాదిర్‌షా ప్రశంస వినడానికి నేను రాలేదు.

మీ—మీచేతిని స్పృశించి నే నపరాధం చేసినాను. మీరు యిక వెళ్లిపోవచ్చును.

హీ—మీరు నన్ను స్పృశించినారు. నా శరీరం కళంకితమైనది. ఇక నే నెక్కడకు వెళ్లుతాను. మీ తుపాకితో నన్ను పేల్చి చంపండి.

మీ—మీమాటలు నా కర్థంకాలేదు.

హీ—మొగలాయీ స్త్రీలకు మానమే ప్రాణమని తమకు తెలిసేవుంటుంది.

మీ—మీరు నిజంగా అంటున్నారా?

హీ—మీ రాతుపాకిని నా కిచ్చినా సరే, నన్ను నేను కాల్చుకోగలను.

మీ—వద్దు. వద్దు. (ఆలోచించి) నే నెంత అపరాధంచేసినాను! మీ పేరు?

హీ—హీరా! ఇదివరకే చెప్పినాను.

మీ—సామాన్యంగా మీ ప్రాణానికి హాని రాదు.

(మిరాజ్ మహిడి వస్తున్నాడు.)

మిరాజ్—ఎవరది? ఎవరది?

మీ—నేను మీర్జాను.

మి—(దగ్గరకు వచ్చి) మీర్జా యేం చేస్తున్నా విక్కడ? మహమద్‌షా జోహుకుమయినాడు. కోట లోబడిపోయింది. దిగ్విజయం మనది. నాదిర్‌షావారి తలమీద కిరీటం పెట్టింది మనుషులు కాదు అల్లా!... మీర్జా! ఆమె ఎవరు?

మీ—ఈమె మొగలాయి కన్య.

మి—శేభ్‌శేభ్ నాదిర్‌వారికి కానుక.

మీ—కాదు.

మి—కాదూ?

మీ—నీ వామెనుగురించి అసందర్భంగా మాటాడరాదు.

మి—అలాగునా? చక్రవర్తికుమారుడవు యుద్ధం జరిగినంతసేపూ యిక్కడ ప్రణయమా చేస్తున్నావు?

మీ—మిరాజ్! నాన్నగారి ఆదరణ గలదని నువ్వు నన్నవమానించడం బాగులేదు.

మి—అవమానించింది నేనే? సరే, ఆ అమ్మాయితో మాట్లాడుతూవుండు. నే 'షా' వారిని కలుసుకుంటాను.

(మిరాజ్ వెళ్లిపోయినాడు.)

మీ—హీరా! నా కొక్కమార్గం కనబడుతూంది.

హీ—చెప్పండి.

మీ—నువ్వన్యథా తలంచవద్దు. నేను నీ పాణిగ్రహణం చేసినాను. అదే యుక్తమేమో?

హీరా—(చిరునవ్వుతో తల వంచుకొన్నది.)

మీ—నీ కంగీకారమని నీ చిరునవ్వే చెబుతూంది హీరా. (ఆమెచేతిని స్పృశించుతున్నాడు.)

(నాదిర్‌షా చిన్నకుమారుడు రిజాకులీ వచ్చినాడు. అతని వయస్సు యిరువదిరెండు సంవత్సరాలు.)

రిజా—అన్నా!

మీ—ఏమి?

రిజా—మిరాజ్ నీపైని నేరాలు నాన్నగారితో చెపుతున్నాడు... నేను మిరాజ్‌ను ఎదిరించినాను. మిరాజ్‌కు నాపైని కోపం వచ్చింది. నాన్నగారు నన్ను వారించినారు. లేకుంటే యీరాత్రి మిరాజ్‌ను తుపాకితో పేల్చివేసి వుందును. (సంశయించి హీరాను చూపుతూ) వా రెవరు?

మీ—(నవ్వుతూ) వీరా? వీరు మీ వదినగారు.

రిజా—(తలవంచి హీరాకు నమస్కరించుతూ) ఖుదా బంద్.

దృశ్యము—౨.

(సాయంకాలము. సూర్యాస్తమయ మవుతూవున్నది. ఢిల్లీకోటలో సుందరమయిన మసీదు. మసీదు శిఖరాలు బంగరు సూర్యరశ్మిలో ధగధగ మెరుస్తున్నది. మసీదుదగ్గరకు మీర్జా, రిజా, హీరా వచ్చి మెట్లెక్కుతున్నారు. మిరాజ్ మెట్లు దిగుతున్నాడు.)

రిజా—(వెటకారముగ) ఓహో! మిరాజ్! నేడు అల్లా ధన్యుడయినాడు.

మిరాజ్—ఎందుకు?

రిజా—తమరు ప్రార్థనకు మసీదుకు రావడంవలన.

మిరాజ్—నేను ప్రార్థన చెయ్యడానికి క్కడకు రాలేదు. నిజానికి కోసరమై వచ్చాను!

రిజా—అచ్చా! అలాగ చెప్పండి. లేకుంటే యిదేమిటీ వింత మిరాజ్‌వా రీరోజు యిక్కడకు రావడమేమని మేమందరమూ ఆశ్చర్యపోతున్నాము.

(మీర్జా, హీరా కిలకిల నవ్వినారు.)

మిరాజ్—(కోపంగా) అవును నానడత మీకు ఆశ్చర్యంగానే వుంటుంది.

రిజా—కోపగించకండి మిరాజ్! అవును గాని మరి ఆరోజు మామీర్జాదాదామీదనూ, మావదినగారి మీదనూ నాన్నగారితో ఏవో రహస్యాలు చెప్పినారే వాటిసంగతి ఏమయినట్టు?

మిరాజ్—రిజా! నన్నవమానించుతున్నావు.

రిజా—అచ్చే! లేదండి. విషయం అడుగుతున్నాను. అంతే.

మిరాజ్—(ఉగ్రంగా) తెలుసుకుంటువు గాని, తెలుసుకుందువు గాని (చరచర వెళ్లిపోయినాడు.)

మీర్జా—రిజా! వాడితో విరోధంమంచిది కాదు నాయనా!

రిజా—ఎప్పుడో వొకప్పుడు యీపరమ నాస్తికుణ్ణి పేల్చి చంపకపోతానా ?

హీరా—అతనంత క్రూరుడా ?

రిజా-వాడు వనమృగం. అరబ్బీరాత్రులు కథలు చదివినారా వదినగారూ మీరు.

హీరా-చదివినానండి. ఎందు కావిషయం?

రిజా—ఆకథల్లో వస్తారు చూశారూ రాక్షసులు వాళ్లు యీమిరాజ్ కంటె వెయ్యి రెట్లు నయం.

మీర్జా—పరమ దుర్మార్గుడు వాడు.

హీరా—అటువంటిమనిషిని షావా రెందుకు చేరదీసినారో !

రిజా—మా నాన్నగారి దనొక విచిత్ర స్వభావం. ఈ మిరాజ్ మీద ఆయన కమిత విశ్వాసం. వాడివాక్యమే ఆయనకు ఖొరాన్ సిద్ధాంతం.

హీరా-పోనియ్యండి మరదిగారూ ! ప్రార్థనకువెళ్లుతూ నాస్తికులనుగురించి మాటాడడ మెందుకూ.

మీర్జా—నిజమే.

రిజా—వదినగారూ ! రేపుకదా మా ప్రయాణం. మాతో మీరుకూడా వచ్చేస్తారు గదూ మాపెరిష్యా.

మీర్జా—(హాస్యం) రారు రిజా, ఇక్కడ వుండిపోతారు.

హీరా—నన్ను విడిచి వెళ్లిపోదా మనుకుంటున్నారు కాబోలు.

మీర్జా—అల్లాఎదుట మిమ్మల్ని వివాహం చేసుకొన్నానుకదా మిమ్మెలాగ విడిచివెళ్లిపోగలను ?

రిజా—ఈ భారతవర్షం కంటె మాపెరిష్యా ఎన్నివేలరెట్లు సుందరంగా వుంటుందో చూదురుగాని.

రిజా—రేపటిరాత్రి మనం బయలుదేరాలని నాన్నగారి హుకుం. ఒంటెలమీద కూర్చుండి హాయిగా రాత్రి నక్షత్రాలక్రింద ప్రయాణం చెయ్యడం ఎంత చక్కగావుంటుంది. ఏమంటావు అన్నా?

మీర్జా—మీ వదినగారికి మంచిమంచికథలు చెప్పేదువుగాని.

రిజా—చూడండి వదినగారూ హిమాలయ పర్వతాల సందులలోనుంచి మనం వెళ్లేటప్పు డెంతవిచిత్రంగా వుంటుందనుకున్నారు.

హీరా—రెక్కలుకట్టుకుని యెంతవేగం పెరిష్యాలోనికి ఎగిరిపడదామా అని వుంది నాకు. సాదీ, నిజామీ, కవుల గ్రంథాలు చదువుతూ మునుపు పెరిష్యాగులాబితోటల సౌందర్యాన్ని వూహించుకునేదానను.

మీర్జా—గులాబి తోటలు. ద్రాక్షపొదలు...చక్కటి బుల్బుల్ పక్షులు...

రిజా—తోటల్లో తిరుగుతూ బుల్బుల్ పక్షితో కలసి వదినెగారుకూడా పాడవాలి.

మీర్జా—(నవ్వుతున్నాడు.)

(మసీదులోనుండి ప్రార్థనధ్వని 'అల్లా' అని వినబడుతున్నది.)

హీరా—ప్రార్థనవేళ అయింది.

రిజా—అల్లా దగ్గర సెలవుపుచ్చుకుందాము.

మీర్జా—వద్దువద్దు. ఏ దేశంలోనయినా సరే యెక్కడనయినాసరే అల్లా మనతోనే వుంటాడు.

దృశ్యము-3.

(ఉషస్సు, షల్లిమాలుపల షాలిమార్ ఉద్యానంలో నాదిర్ షా మిరాజ్ తో కలసి తిరుగుతున్నాడు. నాదిర్ షా ప్రార్థనాసమయపు దుస్తులు ధరించి చేతులో జపమాల త్రిప్పుతున్నాడు.)

మిరాజ్—జహాపనా !

నాదిర్ షా—(వినిపించుకోనడు.)

(ఎదురుగా పొగ, పొగలో 'తామాస్ప' ఆకృతి.)

మి—(భయపడి) జహాపనా! జహాపనా!

నా-(ఆకృతినిచూచి) మిరాజ్ ! తుపాకి.

మి-(తుపాకిని యిచ్చినాడు) తామాస్ప.

నా—(తామాస్ప ఆకృతికిగురిచేసి తుపాకిని పేల్చినాడు.)

తా. ఆకృతి—ఏమి నాదిర్ ! నీతుపాకి గుండు ఏమయింది?

నా—నువ్వు చావలేదా ?

తా. ఆ.—నామానవదేహాన్ని మిరాజ్ చేత నువ్వు చంపించినావు.

మి—తామాస్ప దెయ్యమయినాడు జహాపనా! ఇది తామాస్ప దెయ్యం.

తా. ఆ.—మిరాజ్ ! నేను మిమ్మల్ని హింసించడానికి రాలేదు.

నా—మరెందుకు వచ్చినావు ?

తా. ఆ.—మిరాజ్ ! మీరు యిద్దరూ... మీ సైన్యాలూ కూడా యిప్పుడు నన్ను హింసించలేవు.

మి—ముందు షావారి ప్రశ్నకు జవాబు చెప్పు !

తా. ఆకృతి—అతడు మీకు 'షా', నాకు కాదు. నా'షా' ఆదయామయుడు 'అల్లా'.

మిరాజ్—అల్లా అంటూ వొకడున్నాడా. అతన్ని నువ్వు చూశావా ?

తా. ఆకృతి—అల్లా వొక్కడే వున్నాడు. నేనతన్ని యింకా చూడలేదు. ఇసాఫాన్ యింకా కూలిపోలేదు. నాదిర్ షా యింకా నాశనంకాలేదు. ఆ తరవాత అల్లాను చూస్తాను.

నాదిర్—(ఉగ్రంగా) పిశాచీ! ఫిరంగి పేల్చి నిన్ను...

తా. ఆకృతి— నీ ఫిరంగులు నన్నేమీ చెయ్యలేవు నాదిర్, నామీద ఆగ్రహమెందుకు, ఇసాఫాన్ పునర్నిర్మించి పదేళ్లునిండిన పదోరోజున నువ్వూ ఆ పట్టణమూ ఒకేసారి ఒకేసారి...నాశనం తప్పదు...

మిరాజ్—దెయ్యాలమాటలు నమ్మతగ్గవి కావు జహాపనా !

నాదిర్ షా—తామాస్ప ! నువ్వు రాజద్రోహంగా మాటాడుతున్నావు.

తామాస్పఆకృతి—(వికావికనవ్వి) రాజవరు.. ఓ దిగ్విజయా ! అనేకదేశాలు జయించిన నువ్వు రాజువా చక్రవర్తివా? పైనున్నవాడు వాడూ రాజు...నీకు జ్ఞాపకం చేస్తున్నాను...సరిగా ఇసాఫాన్ కట్టించిన పదోయేట పదోరోజున, మరిచిపోవకుమా ఇసాఫాన్ను పూర్వం సుల్తానులగోరీలమీద మంత్రాలతో కట్టించినారని మా నాయనగారు చెప్పే

వారు. ఈ పిశాచలోకంలోనుంచి ఎంతపైకి పైలోకాలకు చూచిన మాతండ్రిగారూ తాతగారూ కనబడరు కాని వారిమాటలు ఇసాఫాన్‌తో నాదిర్‌షా సరిసరి అని వినబడుతూనే వున్నాయి. జాగ్రత్త! నాదిర్ మనమంతా సర్వనాశనమైనాక ఒక్క లోకంలో కలుసుకొందాము.

(తామాస్పఆకృతి పొగలో కలిసిపోయి మాయమైపోయినది.)

నా—మిరాజ్! తుపాకిలో గుండు మంచిది కాదా?

మి—మంచిదే జహాపనా. కాని దెయ్యాలకి దెబ్బలుతగలవు.

నా—దెయ్యాలు మూర్ఖత్వం.

మి—మరి మనం కళ్లారా చూశాంకదా!

నా—ఇది యీమహమ్మదీషా చేయించిన కుట్రయేమో!

మి—దెయ్యా లున్నాయనే నమ్మకం నాకు కుదిరింది జహాపనా! అల్లాకూడా వొకసారి కనబడితే అతనుకూడా వున్నాడనినమ్మి రోజూ నమాజ్ చేస్తాను.

నా—ఈదేశంలో బ్రాహ్మణులని ఒక తెగ వున్నారట. వాళ్లు మాయలూ మంత్రాలూ చేసి యిటువంటివాటిని సృష్టించి మోసగించుతారని విన్నాను.

(గాలిలో పొగలు. ఆపొగలలో వేలకొలది ఆకృతులు,పురుషులూ,స్త్రీలూకూడా. ఆ ఆకృతులలో వృద్ధుడు ముల్లాబక్షీ ఆకృతి కూడా గలదు)

నా—ఎవరు మీరు?

ఆకృతులు—'షా' వారి ప్రజలం.

మి—నాదిర్‌షా వారి ప్రజలా?

ఆకృతులు—కాదు తామాస్పషావారి అనుచరులం.

మి—పెరిష్యానుంచి వచ్చినారా?

ఆ—బ్రదికివున్నప్పుడు మాదేశం పెరిష్యా ఇప్పు డన్ని దేశాలూ మావే.

మి—ఎందుకు వచ్చినారు మీరు.

ఆ—నాశనం! నాశనం నాదిర్‌కులీ నాశనం!

(పాడుతూపాడుతూ పొగలో కలిసి కరిగి మాయ మైపోయినవి.)

అంకము-3. దేశము: పెర్ష్యా

దృశ్యము-౧. కాలము: ౧౭౪౬

(రాత్రి ఇసాఫాన్‌పట్టణంలో 'షా' భవనములలో శయనమందిరములో నాదిర్‌షా నిద్రబోతున్నాడు. దీపాలు వెలుగుతున్నవి. ఇద్దరుఘాతకులు తుపాకులు పట్టుకొనివచ్చినారు.)

ఒకఘాతకుడు—షా నిద్రబోతున్నాడు.

రెండవవాడు—మెల్లగా మాటాడు.

ఒకటవవాడు—ఇదే మంచి అదను.

(తుపాకులు సరిచేసుకొంటున్నారు.)

రెండవవాడు—బయట ఎవరిదో అడుగుల చప్పుడు.

ఒకటవవాడు—(బయటికి చూచి) త్వరగా పని కానియ్యాలి. 'షా'చిన్నకుమారుడు రిజాకులీ యిటే వస్తున్నాడు.

(ఇద్దరూ ఒక్కసారిగా నాదిర్‌షాకి గురిచేసి తుపాకులుపేల్చి పారిపోయినారు.)

నా—(దిగ్గన లేచినాడు. అతని భుజములోనికి గుండు పోయినది.)

ఎవ రది! మిరాజ్! మిరాజ్!

నౌఖరు—జహాపనా!

నా—మిరాజ్‌ను పిలుచుకురా.

నౌఖరు—ఖుదాబంద్ (పోయినాడు.)

(మిరాజ్ రిజాకులీ వచ్చినారు.)

రిజా—(తండ్రిభుజమునుండి కారుతున్న రక్తం చూచి) నాన్నగారూ! ఇదేమి టిదీ? రక్తం...

మి—పాపం...రిజా...నీవేమి యెరగవు కమా?

రిజా—మిరాజ్ నీ అభిప్రాయమేమిటి?

మి—ఎవ రక్కడ?

నా—జో హుకుం.

మి—ఆదర్వాజాదగ్గర పడివున్న తుపాకి తీసుకురా?

నౌ—(వెళ్లిపోయినాడు.)

మి—ఎవ రక్కడ?

(మరొకనౌఖరు వచ్చినాడు.)

మి—వైద్యులను రావించు.

నాదిర్‌షా—వద్దు.ముం దీద్రోహియెవరో తెలియవలె. (నౌఖరుతో) నువ్వు పో!

నౌ—ఖుదాబంద్(నిష్క్రమించినాడు.)

(మొదటినౌఖరు తుపాకి పట్టుకొని వచ్చినాడు.)

మి—(తుపాకితీసుకొని) జహాపనా! దీని మీద యీ పేరెవరిదో చిత్తగించండి.

నా—(తుపాకిమీద పేరు జూచి) 'రిజాకులీ' రిజా! ఏమంటావు?

రిజా—ఈతుపాకి నాదే.

నా—నీదేనా? నువ్వు ద్రోహివికావా?

మి—ప్రజలకుట్ర జహాపనాయిది. వారంతా మొఘాన్ మైదానంలో సమావేశమై తమ్ము చంపడానికి కుట్రలుచేస్తున్నట్టు వార్త వచ్చింది. తమదర్శనం కోసమని వస్తున్నాను. ఇంతలో తుపాకిధ్వని. చేతులో తుపాకిపట్టుకొని రిజా. నాకళ్లను నేనే నమ్మలేక పోయినాను. కన్నతండ్రిని చంపడానికి సాహసించే కొడుకు లోకంలో ఎక్కడయినా వుంటాడా?

నా—ఎవ రది?

నౌ—ఖుదాబంద్.

నా—రెండు యినపకమ్ములు బాగా కాల్చి తీసుకురా పో!

నౌ—ఖుదాబంద్(నిష్క్రమించినాడు.)

మిరాజ్—జహాపనా! రాజద్రోహులు ఎక్కువయిపోతున్నారు. వారిని కఠినంగా శిక్షిస్తేనేగాని దేశంలో శాంతి వుండదు.

రిజా—మిరాజ్! ఇదంతా నీకుట్ర. నా తుపాకి దొంగిలించి నువ్వే ఎవరిచేతనో నాయనగారిని చంపించే యేర్పాటులు చేశావు.

మిరాజ్—(నవ్వి) అవును రిజా! నీకు పితృభక్తి ఎక్కువ. నాకు ప్రభుభక్తి లేదు.

(సాఖరు భగభగమండుతూ ఎర్రగా కాలి పోయిన రెండు యినపకమ్ములు పట్టుకువచ్చి నాడు.)

నాదిర్ షా—రిజా! నువ్వు చేసిన రాజ ద్రోహానికి శిక్షగా నీకళ్లు కాల్పించివేస్తున్నాను.

రిజా—నాన్నగారూ! నాన్నగారూ! నేను ద్రోహినికాను...తొందరపడకండి...

నా—(సాఖరుతో) ఆ యినపకమ్ములు రిజాకన్నులలో ఫుంచండి...

సాఖరు—(సంశయించుతున్నాడు.)

రిజా—నేను ద్రోహినికాను. అల్లా సాక్షిగా చెబుతున్నాను. ఈ కుట్ర నే నెరగను.

నా—నే నెరుగుదును. నువ్వు ద్రోహివి. నీ కీశిక్ష తప్పదు. (సాఖరుతో) కానియ్యి!

రిజా—(కాలుతున్న యినపకమ్ములను చూస్తూ) అబ్బా! ఆ కాలి భగభగమంటున్న యినపకమ్ములతో నా కన్నులు పొడిచివేస్తారా?

మి—ఈదేశంలో రాజద్రోహులక దేశిక్ష!

రిజా—రాజద్రోహులను శిక్షించండి. కాని అనపరాధులను శిక్షించడమా? నాన్నగారూ! (దీనంగా పిలిచినాడు.)

నా—నేను రాజును నీవు ద్రోహివి. కాని నేను నీకిప్పుడు తండ్రినిగాను. ఈ శిక్షను నీ వనుభవించి తీరవలసిందే.

రిజా—నాకు తప్పదా?

నా—తప్పదు.

రిజా—సరే. నాకు రెండురోజులు గడువివ్వండి. ఈలోగా అమ్మనూ అన్ననూ వదినగారినీ వారి రూపాలు దృఢంగా నామనస్సునాటుకుపొయ్యేటట్లు చూసివేస్తాను. గులాబితోటలనూ ప్రభాత సాయంప్రకృతినీ రాత్రి శోభనూ నక్షత్రాలకాంతినీ చంద్రునివెన్నెలనూ కడసారి తుదిసారి చూచివేస్తాను. ఆ తరువాత యీ రెండుకన్నులూ పొడిపించే యండి. శాశ్వతాంధకారంలో కూలి పోతాను.

నా—వీలులేదు.

మి—పావాదు ధర్మసూత్రాలు.

రిజా—పోనీయండి కేవటి వుదయంవరకయినా...

నా—వీలులేదు.

రిజా—అయితే అమ్మనూ అన్ననూ చూచివస్తాను.

నా—వెంటనే. (సాఖరుతో) కానియ్యి!

(సాఖరు కాలుతున్న యినపకమ్ములను రిజాకులీకన్నులలో పొడుస్తున్నాడు.)

రిజా—అల్లా! అల్లా! అల్లా.

(మరణబాధలోవలె గావుకేకలువైచుచుండును. కాలే యినపకమ్ములు అతనికళ్లల్లోనికి దూసుకుపోయినవి.)

దృశ్యము-౨.

(అర్ధరాత్రే గులాబితోట, గులాబిపొదలు విరియబూచినవి. హీరా మీర్జా తోటలో తిరుగుతున్నారు.)

హీరా—నాకీరాత్రి యీ తోటలో తిరగాలనిలేదు.

మీర్జా—ఎందుచేత?

హీరా—ఎందుచేతనో చెప్పలేను, కాని మనస్సంతా ఆందోళనగావుంది. మాతమ్ముడు నాలుగు సంవత్సరాలకిందట చచ్చిపోయినాడు. ఆ చచ్చిపోయిన రాత్రికూడా నా మనస్సిలాగునే వుంది.

మీర్జా—నా హృదయాన్ని నీమాటలు ప్రతిధ్వనిస్తున్నాయి. చెప్పలేని బాధ యీ వుదయంనుంచి నామనస్సులో ప్రారంభమయింది. ఈరాత్రి తుపానుగాలివలె విజృంభించింది.

(అంధుడు రిజాకులీ ఒకబానిసచేతిని పట్టుకొని తోటలోకి వస్తున్నాడు.)

రిజా—అన్నా! అన్నా! ఎక్కడున్నావు?

హీరా—ఎవరది! రిజా!

మీర్జా—నాయనా, రిజా!

రిజా—అన్నా! ఎక్కడున్నావు. ఈ అంధుడు నిన్ను చూడలేడు.

హీరా—రిజా! రిజా!

మీర్జా—నాయనా రిజా!

(హీరా మీర్జా రిజాను కౌగలించుకొన్నారు.)

రిజా—వదినగారూ! మరి నేను మీకు పెరిస్యా శోభను చూపించలేను. నాకంతా చీకటి. లోకమంతా అంధకారం.

మీర్జా—ఏమిటీ ఘోరం? ఏమిటీదౌర్జన్యం? నీకన్నులు పొడిచిన పరమపాతకి ఎవడు.

రిజా—మననాన్నగారు.

హీరా—మీనాన్నగారా!

రిజా—నేను రాజద్రోహినట.

మీర్జా—అమిరాజ్ కల్పనే కదూ...

రిజా—అవునన్నా...అన్నా! అమ్మను కూడా వొకసారి చూస్తాను...లేదులేదు...నేనిక చూసేదేమిటి. అమ్మదగ్గరకు నన్ను తీసుకు వెళ్లవూ?

మీర్జా—నాన్నగారేనా?...అతనికి మతిపోయింది. హృదయం చచ్చింది. రాక్షసుడై పోయినాడు...

హీరా—(వెక్కి వెక్కి యేడుస్తూ ఉన్నది.)

రిజా—ఎవరో యేడుస్తున్నట్టుంది. ఈ నిర్భాగ్యుడికోసం ఎవరుమాత్రం కంటతడి యెందుకు పెట్టాలి?

హీరా—(ఇంకా యేడుస్తున్నది.)

రిజా—వదినగారి గొంతుకవలెవుంది, వదినగారూ! ఊరుకోనండి.

మీర్జా—రిజా! నేనింతకాలం యెందుకు బ్రతికివున్నానా అని విచారిస్తున్నాను. ఈ ఘోరాలు చూడకముందే చనిపోతే యెంత బాగుండును.

రిజా—ఇంకెందుకు అన్నా! నన్ను అమ్మదగ్గరకు తీసుకు వెళ్లు!

(రిజాకుడిచేతిని హీరాఎడమచేతిని మిర్జా పట్టుకొని అతనిని తీసుకువెళ్లు తున్నారు. చెట్టుమీద బుల్బుల్ ఏడుస్తున్నది)

దృశ్యము—౩.

(రాత్రి. చీకటి. ముందుఫిరంగిబండ్లు వాటి వెనక ప్రజా నడుస్తున్నారు. ప్రజలకు ముల్లాలు నాయకులుగా ఉన్నారు.)

ఒకముల్లా— ఈ నాదిర్ షా ఘోరాలు యీ రాత్రితో సరి.

మరొకముల్లా—ముల్లాబక్షీని చంపినపాతకి యీ రాత్రి చావాలి. వాడిరాజ్యం కూలి పోవాలి.

ప్రజలు—(గగ్గోలుగా) కూలిపోవాలి!

ఒకముల్లా—గోలచెయ్యకండి! నిదానంగా నిశ్శబ్దంగా పనికావాలి. ఈ నరహంతకుడయిన నాదిర్ కి యీ రాత్రి సర్వనాశనం తప్పదు.

మరొకముల్లా — ఆ 'షా'గొంతు కోరికి రక్తం పీల్చి తాగాలని వుంది నాకు.

ఒకముల్లా—ఆ పండి! ఫిరంగిబండ్లు!! అవుగో నరకద్వారాలు.

వేరొకముల్లా—'షా' భవనా లవుగో.

దృశ్యము—౪.

(నాదిర్ షా శయనమందిరంలో జానుపత్తుడై ధ్యానం చేసుకొంటున్నాడు...ఆరాత్రే...నలుగురుముల్లాలు ఛురికలు పట్టుకొని లోపలికి వచ్చినారు.)

ఒకముల్లా—ఓ రక్తపాయీ!

ఇంకొకముల్లా—ఓ సైతాన్!

మరొకముల్లా—ఓ పిశాచీ!

నా—(కళ్లు తెరచి) ఎవరు మీరు?

ముల్లాలు—అల్లాదూతలం.

ఒకముల్లా—నేను యీపాతకి నెత్తురు త్రాగుతాను.

(నలుగురు ముల్లాలూ నాదిర్ షాను నాలుగు పోట్లు పొడిచినారు.)

నాదిర్ షా--మీరెవరు? నాదిర్ షాపవిత్ర దేహంలో కత్తితో పొడవదలచినవారు మహా పవిత్రులై వుండాలి. నను స్పృశించడానికే అర్హతలేని సామాన్య లీకార్యం చెయ్యలేరు.

ముల్లాలు— మేము అల్లాదూతలం. నీకోసమని వచ్చాము.

నా-మీకందరకూ తలవంచి నమస్కరించు తున్నాను. అల్లా దయామయుడు. పరమ పావనులైన ముల్లాల హస్తాలలో నాకు మృత్యువును ప్రసాదించినాడు. ఓముల్లా! ఇంకా యిసాఫాన్ కూలిపోలేదు.

ఒకముల్లా—లేదు. ఇక కూలిపోతుంది.

నా—నాదిర్ షాతో పునర్నిర్మిత నగరం యిసాఫాన్ దానితో నాదిర్ షావంశం... సర్వనాశనం...తామాస్ప్! నేను నీమాటలు నమ్ముతున్నాను.

ఒకముల్లా—తామాస్ప్‌ను చంపించింది నువ్వేకదా!

నా—అవు నవును. దిగ్విజయి నాదిర్ షా యీ సకల ప్రపంచాన్ని జయించినాడు. స్వర్గలోకాన్ని జయించడానికి వెళ్లిపోతున్నాడు. (మృతి.)

దృశ్యము-౫

(ఆరాత్రే భవనాలు కూలిపోతున్నవి. ఉండుండి మహోగ్రంగా ఫిరంగిధ్వనులు వినబడుతూ ఉన్నవి. భవనంలో మిర్జా హీరా, రిజా నిలుచున్నారు.)

మిర్జా—అదుగో మళ్లా ఫిరంగి!

హీ—ఆభవనం ఎలాగ కూలిపోతూందో!

రిజా—మనముగ్గురమూకూడా క్షణంలో చనిపోతాముకదూ?

మిర్జా—చావునుండి తప్పుకొనే మార్గం కనబడదు.

రిజా—అన్నా! మనతండ్రిచేసిన పాతకాలఫలాలన్నీ మనం అనుభవించవలసివచ్చింది.

మిర్జా—మనతండ్రి ఋణాలు మనం తీర్చుకోవాలి. మనతండ్రి ఆస్తిని మన మనుభవించాలికదా!

హీరా—నేను హాయిగా చనిపోతాను. అబ్బ! అవ్వగో అగ్నిపిడుగులు.

రిజా—నాతండ్రిచేసిన పాపాలే ఆరూపాలు దాల్చి అగ్గిపిడుగులై మనమందిరాల మీద ఉరుకుతున్నాయి.

(ఫిరంగిధ్వని వినబడుతూ ఉన్నది.)

మిర్జా—ఫిరంగులగుండ్లిక యిటువైపే వస్తున్నాయి.

రిజా—మరికొంతకాలం బ్రదికివుంటే మీరిద్దరూ గులాబితోటలు సాయంసౌందర్యాలూ చూతురుగదా! అన్నా నాబోటి అంధులంతా బ్రదికివుండడంకంటె చనిపోవడమే మంచిదికాదూ?

మిర్జా—పాతకి రక్తానికి వారసులైన ప్రతివారూ కూడా చనిపోవడమే మంచిది.

హీరా—ఇంతచక్కటి ఛకరదృశ్యాలు నేనెక్కడా చూడలేదు.

మిర్జా—మృత్యునర్తనంలోని సౌందర్యాన్ని చూస్తున్నావా హీరా?

హీరా—హిమాలయాలు సుందరప్రభాతాలు జ్యోత్స్నానిశలు గులాబితోటలు... ఏవీకూడా యీ భయంకరరాత్రి అంతసొగసుగా లేవు. ఇక మన మెలాగూ చనిపోతాము గనుక హాయిగా భగవంతుని గురించి గానమూ నృత్యమూ చేస్తూ చనిపోదాము.

(ముగ్గురూ ఒకరిచేతు లొకరు పట్టుకొని చక్రాకృతిలో ఉన్నారు.)

ముగ్గురూ

(పాట)

దయాసాగరా
త్రిలోకనాధా
అఖిలాధారా
అల్లా! అల్లా!

(ఆనందంగా పైపాట పాడుతూ నృత్యం చేస్తున్నారు. ఫిరంగిధ్వని, అగ్గిపిడుగులు వచ్చి పడినవి. భవనము కూలిపోయినది. రాతిపలకలు పైనపడి ముగ్గురూ చచ్చిపడిపోయినారు అక్కడ భవనము లేదు. నల్లనిఆకాశము తెల్లని నక్షత్రాలూ కనబడుతూ ఉన్నవి.)

దృశ్యము—౬.

(రాత్రి శుద్ధవెన్నెల. పాడుపడిన ఇసాఫాన్‌పట్టణంలో ఒకవీధి. నిర్జనంగా ఉన్నది,

నిశ్శబ్దము. పాకుపడినయింటిలో నుండి వృద్ధురాలు ఫామినా వచ్చినది. ఎదురుగాపోగ, పొగలో తామాస్ప ఆకృతి)

తా-ఆ—నాతండ్రితాతలమాట ఘోరాన్ సిద్ధాంతం. షా ఇస్ఫాహాన్ కూలిపోయింది. నాదిర్ నశించాడు. నావంశం నాదిర్ వంశం నాశనమైనాయి.

ఫామినా—నాయనా తామాస్ప! నువ్వేనా మాటాడుతూన్నావు. నాకు దృష్టి సరిగా కన్పించదు.

తామాస్ప ఆకృతి—నేనేనమ్మా.

ఫామినా—నాతండ్రీ! నానాయనా! రా నన్ను కౌగిలించుకో!

తా-ఆ...నీగు మానవుడు. మిమ్మల్ని నేను ముట్టుకోలేనమ్మా!

ఫా—నాయనా! నిన్ను నాదిర్ చంపించి వెయ్యలేదుగా?

తా-ఆ—చంపించివేసినాడు.

ఫా—మరి నువ్వెలాగ మాటాడుతున్నావు?

తా-ఆ—ఇంకో లోకంలో నుంచి మాటాడుతున్నాను.

ఫా—నాదిర్ కూడా నీలోకంలోనికే వచ్చినాడా?

తా-ఆ—లేదమ్మా.

ఫా—వాడు ఘోరమైన నరకంలోనికి పోయి వుంటాడు.

తా-ఆ—నరకంలోనికి వెళ్ళలేదు. అతడు అల్లాదగ్గరకు రెక్కలు కట్టుకొని యెగిరిపోయినాడు. నేనూ అక్కడికే పోతున్నాను.

ఫా—నాయనా! నాదిర్ వంటి పాపాత్ములు కూడా అల్లాదగ్గరికే వెళ్తారా?

తా-ఆ—అల్లాసృష్టిలో పాపాత్ములంటూ ఎవ్వరూ లేరమ్మా! సకలజీవులూ అల్లా చేతులో యంత్రమాత్రులు. వెడుతున్నాను అమ్మా సెలవుతున్నాను.

(తామాస్ప ఆకృతి మాయమైపోయింది. "తామాస్ప! తామాస్ప!" అని గట్టిగా పిలుస్తూ ఫామినా అరిష్టమైన పొగలో తిరుగుతూ ఉన్నది.)

సీతయ్య

ఒక ఆలాపన

దారిచెయ్యండి. కథానాయకుడికి దారి చెయ్యండి. సీతయ్య వస్తున్నాడు. దారి చెయ్యండి. అమ్మయ్య! ఇక ప్రపంచం తనకు సీతయ్యకథ తెలియదని మూలగడానికి వీలులేదు. అనేకప్రయాసల కోర్చి, ఎన్నో సంవత్సరాలు ఏకాగ్రతగా సీతయ్యచరిత్రం గురించి పరిశోధనలు చేసి తుదకు అసలుకథ చెప్పగలుగుతున్నాను. ఇదివరకు పుకారుగా, చూచాయగా ఇక్కడో చిన్నసంగతీ, అక్కడో చిన్నరహస్యం, ఎవరో అనుకున్న మాటలూ, ఎక్కడో చదివిన వార్తలూ మాత్రమే లోకానికి తెలుసును. ఇక మరి భయం లేదు. సీతయ్యను గురించిన భోగట్టాయావత్తూ బాగుచేశాను. సరే. కొంత కష్టపడవలసి వస్తేనేం? అదో లెక్కలోనిది కాదు. లోకానికి నిజం తెలియచెయ్యగలుగుతున్నాను కదా! అందుకు లోకం హర్షిస్తే అదే నాబహుమానం.

ఈ సీతయ్య! ఇతగాడి సంగతి నాకు తప్ప మరెవ్వరికీ పూర్తిగా తెలియదన్న కారణంవల్ల నాకు కాస్త గర్వం కలగడం సహజమే. ఇన్నాళ్లకు నేనొక విషయంగురించి పరిపూర్ణజ్ఞానంతో మాట్లాడగలుగుతున్నాను. దీన్నెవరూ కాదనలేరు. నామాట శిలాక్షరం; వేదవాక్యం. సీతయ్యసంగతి మాట్లాడుతున్నంతసేపు నే నొక్కణ్ణే జ్ఞానిని. మిగిలినవాళ్లంతా నాదగ్గరకు రావాలి.

సీతయ్యగురించి నాకంటెఎక్కువ తెలిసినవాళ్లెవరూ లేకపోవడంచేత నే నేమిచెప్పినా కిక్కురుమనకుండా మీరు నమ్మితీరాలి. అయితే మీరు నమ్మరుకదా అని నాయిష్టంవచ్చినన్ని అబద్ధాలు గుచ్చెత్తి మీముందు పొయ్యవలసినవాణ్ణి కాను. నేను వ్రాస్తున్నదానిలో కాస్తైనా అబద్ధం ఉన్నట్లు మీకు ఆచోకీ దొరికిందంటే నాశిల్పమే భగ్నమయిపోయిందన్నమాట. శిల్పంవిషయమై నేను చాలాజాగ్రత్త తీసుకుంటానని మీకు వేరేచెప్పాలా? అందువల్ల నేను తాటిమీద నడుస్తున్న

శ్రీరంగం శ్రీనివాసరావు

ట్లుగా, అసిధారావ్రతంగా సంచరించాలి.

ఈ సీతయ్య! వీడి పరిపూర్ణచిత్రం మీముందు ఉంచాలనే ఈ వ్రాతకు ఉపక్రమించాను. నేను చిత్రకారుణ్ణి. అయితే వర్ణలేపనంతో కాదు నాప్రసక్తి. 'వర్ణ' లేపనంతో. అనవసరంగా ఒక్కరేఖగాని ఒక్క ఊర్పుగాని వ్యయంచేస్తే నాశిల్పం ధ్వంసం అవుతుందని నాకు తెలుసు. కాని పాటగాడు సంగీతం అందుకునేముందు రసావస్థపొలిమేరలలో కూనిరాగంతో తచ్చాడుతూ ఉంటాడు. ఆత్మహత్య చేసుకునేవాడు నీళ్లలో పడడానికి ముందు ఒడ్డున పచారు చేస్తాడు. ప్రేయసీప్రియులు... పగే. ఉదాహరణలతో మిమ్మల్ని విసిగించను. అన్నీ మీకు తెలిసినవేకదా!

సీతయ్య సంగతి ఒక్కటే మీకు తెలియదు. నే నంతా చెప్పిన తర్వాత మాత్రం 'ఓ, మాకు తెలుసు. ఫలానా చోట చూశాం. వీడు మాకు పరిచితుడే!' అంటారు. కాని నికరంగా ఏదీ నేను చెప్పనంతసేపు మీఆమర్దా అరికట్టుకొంటున్నాను. అదీ కాక సీరియస్‌గా కథ చెప్పుతున్నానను కొంటూ పాఠకుణ్ణి మరిచిపోయే కథకుడు ఎన్నటికీ క్షంతవ్యుడు కాడు. ఎంతసేపూ తనపాత్రల వ్యవహారాలలో మునిగిపోయి ఇతడు తనకు కొందరు పాఠకు లుంటారని వారిని కొంచెం గిలిగింతపరచడం అవసరమనీ మరిచిపోతాడు. అదే నా కిష్టం లేదు. అవసరమైతే ఎంత ముఖ్యపాత్రనైనా వదలి పాఠకుని ఔత్సుక్యాన్ని ఆకర్షించుకోవాలి.

ఇప్పుడు సీతయ్యగురించి నిజం మీకు తెలిసిందా? స్వయంగా చెప్పడానికేమీ లేనప్పుడూ, బహుశా ఇష్టం లేనప్పుడూ నేనుచేసే తంత్రం. సీతయ్య నాచేతిలో యంత్రం. సంభాషణ తిరగడానికి 'కీ' సీతయ్య. సీతయ్య నా హార్మోనియం పెట్టె. కేరమ్ బల్ల.

ఇంకా స్పష్టంగా చెప్పాలంటే సీతయ్యంటూ ఎవరూ ఒకవ్యక్తి లేడండీ! ఇందాకా పరిశోధనలనీ ప్రయాసలనీ అన్నానే అవన్నీ కథారచనకు నేను పడ్డ పాట్లుమాత్రమే. ఓ గొప్ప కథానాయకుణ్ణి సృష్టించు

దామని నేను చాలా యత్నించిన మాట వాస్తవమే. ఇంతసేపూ సీతయ్య ఒక యధార్థవ్యక్తి అనీ వాడిగురించి యావత్తూ నాకు తెలుసుననీ మీలో ఒక అభిప్రాయం కలిగించాను. మరి నేను సృష్టించే పాత్రగురించి నాకంటె ఎక్కువ ఎవరికి తెలుస్తుంది చెప్పండి? ఇక వ్యక్తుల యాధార్థ్యం! దీనివిషయమై మీరు అట్టే పట్టింపుచేస్తే మీలో వేదాంతం చాలా తక్కువని బుజువై పోతుంది.

ఇది కేవలం మోసం అని మీరు తిరగబడవచ్చును. పైగా 'సీతయ్య'ను గురించి తెలుసుకుందామని మే మీపూట త్రిప్పాముగాని నీ ఉపన్యాసం వినడానికా? అని మీ రడగవచ్చు. సీతయ్య గురించి తెలుసుకోకపోతే మీకేం లోపం వచ్చిం దని నే నడుగుతే?

కేవలం కుతంత్రాలతో మిమ్మల్ని నిలబెడుతున్నానుకామా? పాపం! మీ అమూల్యమైనకాలం వ్యర్థ పుచ్చుతున్నాను. లేకుంటే ఈ లోపున మీరు మరేదో చదువుకొని ఉందురు. పద్యాం, విమర్శ, తమాషాలు, వార్తలు, ఏవో! ఏవో! ఇప్పటికే మీకు కొంత విసుగుపుట్టి తటాలున తర్వాతిపుటలకు పోదామని ఉంటుందికాని 'సీతయ్యగురించి పూర్తిగా తెలుసుకొని మరీపోదాం, ఎలాగూ రానే వచ్చాం' అనే అర్థ పీకుతూ ఉంటుంది. కల్పితవ్యక్తి అయితేనేం? కథ బాగుంటే చాలునని నిలబడతారు.

కాని ఇంతట్లో సీతయ్య గురించి చెబుతానని మీ రనుకుంటే చాలా పొరపాటుపడ్డవా ళ్లవుతారు. నిజానికి నేను సీతయ్య వ్యవహారం వెనక పెడుతున్నానంటే దానికి కొంత కారణం లేకపోలేదు. కథంతా నాలుగుముక్కల్లో తెమిల్చి 'అయిపోయింది' అని నేను ఆఫీసు మూసి వెయ్యవచ్చును. అదో కష్టమైన పని కాదుకూడా! కాని నే నలా చెయ్యను. నా కథకు నాయకపదవికి నోచుకున్న వాడు చాలా అదృష్టవంతుడు. ఒకంతకుగాని బైటపడడు. అలా, అలా, నాపాఠకులలో ఔత్సుక్యం పెంపొందించి తంటాలు పెడతాడు. ఈ ఔత్సుక్యం విసుగుదలగా మారి కొందరు పాఠకులు నన్ను తిట్టుకుంటున్నా కొంతమందిమాత్రం తెల్లవార్లూ జాగరంచేసినా ఈసంగతేదో తేల్చుకుందామని కూర్చుంటారు. వార్లూ అసలైన ఆంధ్రులు! అలాంటివాళ్లే దేశానికి కావాలి.

మూశారా, మరినే నెలాగ మిమ్మల్ని నిలుపగలుగుతున్నానో? ఈమారు మీ దేశాభిమానం రెచ్చగొట్టుతున్నాను. ఇవన్నీ మామూలు పద్ధతులే అనుకోండి. కాని వీటికి మీరు లోబడిపోవడం మాత్రం ఆశ్చర్యం కాదూ?

ఇక నట్టే శాఖాచంక్రమణం చెయ్యక సీతయ్యమాట మొదలుపెడదామా అని ఉంది. కాని ఆతనికి ఆకారం ఇయ్యడంతోనే శాశ్వతంగా ఒక పోతవిగ్రహం అయిపోతాడు. అటువంటప్పుడు అన్నివిధాలా యోజించి సృష్టించబోయే బొమ్మకు రూపం కల్పించి ప్రాణం పొయ్యాలి. ఇతగాడు సాహిత్యంలో ప్రసిద్ధిపొందిన మహావ్యక్తులతో తులతూగాలంటే అశ్రద్ధగా వెళ్లకూడదు. Falstaff, Don Quixote మొదలైనవాళ్లలాగు మనసీతయ్యను హాస్యవ్యక్తిని చేదామా అని ఒక ఆలోచన చేసినా చెయ్యొచ్చు. అదేమీ కష్టంలోని పనికాదు. అయితే తీరా ప్రారంభించివేస్తే తర్వాత మనస్సు మారిపోయి Hamlet, Othello మొదలైనవాళ్లలాగు వీడినొక Tragichero గా చేశానుకానే అని కించ కలుగుతుంది. అందువల్ల ఎంతమాత్రమూ తొందరపడిపోకూడదు.

మరోవిశేషం. చెప్పకేంగాని నేను వచనం వ్రాస్తున్నా నా హృదయాంతరంలో మట్టుకు కవిత్వం అంటే మహా అభిమానం. అందువల్ల ఈ సీతయ్యను Byronలో లాగ ఒక కావ్యనాయకుణ్ణిచేస్తే ఎలా ఉంటుందో అనిపించుతోంది. Don yuan, Childe Harold, Giaourల్లాగ, కాళిదాసు యక్షుడూ, మిల్టన్ సైతానూ, పెద్దన్నగారి ప్రవరుడూ, పాండురంగకవి నిగమశర్మా వీళ్లలో యెవరిలాగైనా బతికిపోయిఉండును. కాని సీతయ్య అని మగపేరు పెట్టకపోతే 'చింతామణి' 'సక్కుబాయి' 'బాలయోగిని' అంటూ మొకకల్పన కవ

కాశం ఉండును! తీరా ఇక విచారిస్తే లాభ మేమిటి? స్త్రీవాచకం అయిందా మరి. తిర్యగ్లోకంలోకీ, జడపదార్థాలలోకీకూడా భావనావిహారంచేస్తే మనం తేలడ మెలాగు?

అయితే సీతయ్య చాలా మొగమాటపు మనిషి. గొప్పగొప్పవాళ్ల పక్క కూచోడానికి తాను అర్హుణ్ణి కానని ఎరుగును. అలాకాక వాళ్లంత వాళ్లు వాళ్లు, నా అంతవాణ్ణి నేను అనే స్వాభిమానం ఉన్నవాడు కూడాను. మరిన్నీ తాను పూనుకుంటే సులువుగా గొప్పవాణ్ణే కాగలననే రకంలోవాడు. ముఖ్యంగా ఎవడైనా గ్రంథకర్తకు తనజీవితం అప్పగించి నన్ను గొప్పవాణ్ణి చెయ్యవయ్యా అంటే అతనే చేస్తాడు తగుమాత్రం ఫీజుతో. గొప్పవాళ్లు కావడానికి ఈ కాలంలో అట్టే శ్రమపడవలసిన అవసరంకూడా లేదు. ఓపత్రికకు ఫోటో పంపించడం, మరోపత్రికకు వ్యాసం వ్రాయడం, ఓ ఊళ్లో ఉపన్యాసం ఇవ్వడం ఒక సమావేశానికి వెళ్లకపోతే జయం కోరుతూ సందేశం పంపడం, వెళితే సభకు వచ్చిన వారిలో ముఖ్యులు అనిపించుకోవడం ఎన్నో చవకపద్ధతు లున్నాయి. సీతయ్య కివేమీ ఇష్టం లేకపోబట్టి కాని లేకపోతే అబ్బో, ఇంకా మీకు సీతయ్యసంగతి తెలియదు.

ఇక వాఙ్మయంలో శాశ్వతంగా జ్ఞాపకం ఉండవలసిన వ్యక్తికి ఫలానా లక్షణాలు ఉండాలని యెవ్వరూ నిర్దేశించలేదు. నాయకుల గురించిన విభాగాలలో మనవాళ్లు ధీరోదాత్తుడూ, ధీరలలితుడూ అంటూ కొన్ని లక్షణాలు చేసినా Victor Hugo సృష్టించిన Quasimodo అందానికీ, Dostoievski సృజించిన Idiot తెలివికీ క్రొత్త జాబితాలు వేసుకోవాలి. నాలుగు రోజులు భూమిమీద ఉండి పేరు లేకుండా పోయిన వాళ్లందరి కన్నా వీరిని మనం జ్ఞాపకం ఉంచుకుంటామా, లేదా?

అందువల్ల సీతయ్యకు గొప్ప గుణాలున్నాయనీ, గొప్ప కార్యాలు చేశాడనీ మీరు వాడిని స్మరించనక్కరలేదు. ఎవరెస్టు ఎక్కడం, సముద్రాలు దాటడం, భూప్రదక్షిణం చెయ్యడం గొప్ప కార్యాలే. పద్యాలు వ్రాయడం, సినిమాలో నటించడం, విషవాయువులు కనిపెట్టడం గొప్పకార్యాలే. ఇవన్నీ మన సీతయ్య చేశాడంటే వెంటనే నేనబద్ధాలు వ్రాస్తున్నానని మీరు పోల్చేస్తారు. సీతయ్య కివేమీ చేతకావని మీకు తెలుసును.

అయితే 'ఎవరయ్యా ఈ సీతయ్య? వీడిని మేమెందుకు తెలుసుకోవాలి?' అని మీ రడుగుతారు. మీ రడుగుతున్నకొద్దీ నాలో డబ్బిల్లీ హెచ్చి ఏమి చెప్పడానికీ ఇష్టం కలగదు. ఈ ఆలోచనలో ఇంకా ఎన్నో సంగతులు పడతాయి.

ఈసీతయ్యతో నేను ఎంతపనైనా చెయ్యగలను. వీడు నాసృష్టి. పూర్తిగా నాచెప్పు చేతలలో మెలగవలసినవాడు. 'సీతయ్యా! నువ్వు ఫలానా కారకం వ్యక్తివి' అంటే సరేనని ఒప్పుకుంటాడు. 'నిన్ను ఫలానా పరిస్థితులలో పెడుతున్నాను; ఎలా సంచరిస్తావ్' అంటే 'సయిష్టం!' అంటాడు. సీతయ్యను ఎలక్షన్‌కి నిలబెట్టి గెలిపిస్తాను. టైఫాయిడుజ్వరం వచ్చిందని ఆసుపత్రిలో ప్రవేశపెడతాను. 'సీతయ్యా! నువ్వు పదిరూపాయల టిక్కెట్టు కొనుక్కొని ఆంధ్రదేశమంతా తిరగా'లంటే 'సరే' అంటాడు. అయితే వీటివల్ల సీతయ్యకు వచ్చిన ప్రత్యేకత నేమిటి? ఓ అదా! ప్రత్యేకత కూడా కలిగించే సన్నివేశాలు దొర్లించవచ్చు. అదో కష్టంలోపని కాదు.

ఏ మాత్రం నేను సీతయ్య గురించి స్పష్టంగా చెప్పినా నా ప్రయత్నం పాడయిపోతుంది. ఇప్పటికే చాలాసంగతులలో సీతయ్య వ్యక్తిత్వం కనబడిపోతున్నది. ఇంకా స్ఫుటవర్ణాలు ఉపయోగించి వీడిని చట్రంలోకి దింపడం అన్యాయం. ఒక నీడగా, మబ్బుగా, దోబూచిగా సీతయ్యను వదిలేస్తున్నాను. వీడికి రూపం ఇచ్చి, గుణాదులు కల్పించి, సంఘటనలలో నిలిపి కథ నడిపించాలన్నా నడిపించవచ్చు. అదో కష్టమైనపని కాదుకూడా!

ఆంధ్రులు - ఆయుర్వేదము

విశ్వాత్మ - ఆరాధ్య

ఆంధ్రదేశము, ఆంధ్రజాతి అతి ప్రాచీనమను అంశము అందరికీ అవగతమే. ఆంధ్రదేశ మన్నివిధముల పేరెన్నికగన్నదే. అందు కవు లున్నారు, గాయకు లున్నారు. పండితులు, జ్యోతిష్కులు, గ్రంథకర్తలు, ప్రాణదాతలు, ప్రభుమాన్యులు, అన్నిటా ప్రముఖు లున్నారు. వారే దేశమువారికిని తీసిపోయిన వారు కారు; తీసిపోరు.

ఆంధ్రుల ప్రతిభ, విజ్ఞానము, అన్నిటా ప్రసరించినవి. అట్లే ఆయుర్వేదమునకూడ ఔన్నత్యమునే పొందెను. ఆంధ్రౌన్నత్యము యొక్క యితర వివిధరూపములను ఆంధ్రప్రముఖులచే రచించబడిన యీ సంచికయందలి యితర వ్యాసరాజములచే తెలియనగును. ఆంధ్రుల ఆరోగ్య వైద్యవిజ్ఞానములను గూర్చిమాత్రమే నేనిచట ప్రస్తుతించెద.

ఏజాతియైనను, ఏదేశమైనను ఎంత ప్రాచీనమో అందలి విజ్ఞానముగూడ అంత ప్రాచీనమే. అట్లే ఆంధ్రుల వైద్యవిజ్ఞానమున్ను. అసలు విజ్ఞానము సహజము. ఏజాతికైనను క్రమముగా అనుభవ మెక్కువైనకొలది దాని నుండి కలుగు ఫలస్వరూపమే విజ్ఞానము. హితాహిత వివేచనజ్ఞానమేగదా విజ్ఞానము. అట్టి స్థితిలో ఆరోగ్యవిజ్ఞాన మత్యంతసహజము.

ప్రాణిసంతతికి బాధ సహజము. బాధానివారణకై ప్రాకులాడుట అంతకంటెను సహజము. అట్టిచో విశేషజ్ఞానము లేని జంతుసంతతియే ఏ ఆకో, అలమో తినిగాని, ఉపవసించిగాని, లేక ఆ ప్రదేశమును నాకియో యింక నెన్నెన్ని అవస్థలలో పడిగాని తనకున్న స్వల్పజ్ఞానమును సాధనముగా చేసుకొని, తనచుట్టు నున్న స్వల్పసాధనసంపత్తితో తన స్వాస్థ్యమును తాను చేకూర్చుకొనుచుండగా, ఎంతో విజ్ఞానముకలిగి చెప్పచేతలలో వుండి, యిష్టమువచ్చినట్టు ఉపయోగించుకొనదగిన కరచరణాద్యంగములు, బుద్ధి, మనస్సు కలిగియుండి తనచుట్టునున్న వస్తుజాలమున కంతటికిని ఏకైకప్రభువగు మానవుడు ఆరోగ్యవిజ్ఞానమును సంపాదించుకొనుటలోగాని, దాపున అందుబాటులో ఉన్న అన్ని వస్తువులను అనుభవించి, పరిశోధించి చూచి యాయా సాధనలచే యాయా (రోగముల) బాధల నివారించుకొనగల నను (చికిత్సాప్రావీణ్యము) విజ్ఞానమును సంపాదించుకొనగల్గుటలో నాశ్చర్య మేమిగలదు?

అట్టి ఆరోగ్యవిజ్ఞానమే ఆయుర్వేదము.

అది ఆర్యుల దన్నను, అనార్యుల దన్నను, ప్రాచ్యుల దన్నను, అప్రాచ్యుల దన్నను, చివరకు మిశ్రమమన్నను ఆయుర్విజ్ఞానము గాన ఆయుర్వేదమే. ఆయుర్వేద మనుటలో ఏమియు తప్పులేదు. అది సంస్కృతపు పేరు — అంతే. అన్నిజాతులూ, అన్నిదేశాలూ ఉపయోగించుకొనవచ్చును.

ఏజాతి కాజాతి ప్రత్యేకంగా సంపాదించుకొన్న ఆయుర్వేదం ఉండనే ఉంది. అట్లే ఆంధ్రజాతికిన్ని కొంత ప్రత్యేక సహజపరిశ్రమానుభవజన్యమైన ఆయుర్వేదం ఉండనే ఉన్నది. అట్లు అన్నిజాతులయొక్క ప్రత్యేక పరిశ్రమజనిత ఫలముయొక్క సమిష్టిస్వరూపమే ఈనాటి ఆయుర్వేదముగాని లేక యే యితర రోగనివారణశాస్త్రమైనను.

అట్టి ఆయుర్వేదాభివృద్ధికి ఆంధ్రదేశము, ఆంధ్రులు ఎంతవరకు తోడుపడినారో, పరిశ్రమించి పరిశోధించారో, త్యాగంచేశారో, సోదరజీవకోటి కెంత సేవచేశారో, లోకకల్యాణాని కెంతవరకు సాయపడ్డారో, ఎంత ఫలితమును తాము పొంది, తమ తోడిమానవులను పొందించి కృతకృత్యులైనారో విమర్శించి ప్రకటించడమే ఈ వ్యాసరచనోద్దేశ్యము.

అన్నిదేశాలు, అన్నిజాతులలోవలె ఆంధ్రజాతిలోను, ఆంధ్రదేశంలోనూ ప్రాచీనకాలం నుంచీ ఆయుర్వేదాభివృద్ధికై జీవితముల ధారవోసి పరిశోధనలాచరించిన మహాపురుషులున్నారు. అన్నాహారముల సరకుగొనక ఆతురుల ప్రాణరక్షణ చేసిన అపరధన్వంతరులున్నారు. ఆయుర్వేద విజ్ఞానసాగరమును తరచి ఆయుర్వేదామృతమును పంచిపెట్టిన గ్రంథకర్తలున్నారు. అట్టివారి నాదరించిన ప్రభుసత్తములున్నారు. అట్టితరి ఆంధ్రులును ముందుకే నడచిరి. మనం వద్దనుకున్నా నిరాటంకంగా ముందుకి నడవటం, అభివృద్ధిచెందటం అన్నిటికీ ప్రకృతిసహజం. అలాగే శాస్త్రాలకు, ఆయుర్వేదానికీగూడా. వారును వారి ప్రత్యేకతను సార్థకము చేసుకొనిరి. వారివంతును వారుగూడ పూర్తిగనే చెల్లించిరి.

ఈనాటివరకు ఆ చరిత్రంతయు మనకు దొరకుట అసంభవము. ఎంతవరకు పురాణములుగానీ, చరిత్రలుగాని, రాజులు, రాజ్యాలు, వారి విజయపరంపరలు, వారి యుద్ధవార్తలు, భాగ్యభోగములు, రాణివాసములు, అందలి రహస్యములనేగాని, ఆకాలమందలి శాస్త్రములు, కళలు, వాటి నిర్మాతలు, వారినిగూర్చిన గొడవ ఏమాత్రమూ ఎత్తుకోవు. ఏమైనను కొందెమున్న కాలగర్భమున లీనమై యుండవచ్చును. ఆధునికచరిత్రకారులైనను అంత శ్రద్ధ తీసుకొనలేదు. ప్రత్యేకముగా యిట్టి చరిత్రల ప్రకటించుటకు అయినను వారి పరిశోధనలమధ్య అడ్డము వచ్చినపంక్తుల నొకచో చేర్చినను యీపాటికి శాస్త్రజ్ఞుల జీవితములుగూడ తయారుగనే యుండెడివి. ఇకనైనను ఆంధ్రచరిత్ర చతురాననులు, ఆంధ్ర చరిత్రశేఖరులు తమ హృదయమున నొకమూల కొంచెము తావుంచిననో మన కనతికాలములో గావలసినంత చరిత్రగ్రంథ మమరు నని విన్నవింతును.

పోనిండు, యింతమందిభిషగ్వరులున్నను ఇందు చెయిచేసికొనకుండుటయు చింతించదగినదే. ప్రాచీన గ్రంథకర్తలు ఆత్మస్తుతి యగునేమో యను భయమున వారి సంగతి బయల్పడనీయకుండుటకు మనము సంతసించవలయునో, చింతించవలయునో తెలియదు. కవులను చూచియైనను నేర్వకపోయిరే. ఇ

ముందైనను ఉన్నయులు శ్రమచేసి యథాశక్తి శాస్త్రజ్ఞుల, శాస్త్రముల చరిత్రలుకూడ ఆంధ్ర దేశమున కందింప ప్రార్థన.

ఉన్న చరిత్రలనుండి దొరకిన కొలదియంశ ములనుమాత్ర మిందు వ్రాయదలచితిని.

అజ్ఞాతయుగము

ఈకాలమందలి చరిత్రగాని, స్థితిగతులు గాని అప్పటి రాజులు, రాజ్యములు, ప్రజలు మున్నగువారి పరిచయమే మనకు తిన్నగా లేనపుడు ఆయుర్వేదము, వైద్యులు, వారిని గూర్చి మనకు తెలియుట అసంభవముగాదా? అది మన కజ్ఞాతయుగముకూడా, సందేహము లేదు, కాని విశ్వామిత్రుని, అతని పుత్రుడును, ధన్వంతరి శిష్యుడును, సుశ్రుతసంహితా కర్తయు నగు శల్యశాస్త్రనిపుణుడు, ప్రవర్త కుడు సుశ్రుతాచార్యునిమాత్రము కాంచగలము.

విశ్వామిత్రమహర్షి — సుశ్రుతుడు

ఈమహర్షి చరిత్ర మన్ని పురాణములయం దును చూడనగును. ప్రతిసృష్టిచేసిన యీమహ నీయునికి ఆయుర్వేదవిజ్ఞానము కొరవడునా? విశ్వామిత్రసంహితను రచించెను. ఇది చాల పురాతన గ్రంథము. అందు బాటులో లేదు. ఐనను చాల పురాతన కాలముననే చరక, సుశ్రుతవ్యాఖ్యాకారులగు చక్రపాణిదత్త, శివ దాసు సేనులు తమవ్యాఖ్యానములయం దుదా హరించిరి. ఈసంహిత కాయచికిత్సా ప్రధాన మైన గ్రంథము. దాదాపు ఈతనిపుత్రులలో చాలమంది ఆయుర్వేదవేత్తలు. అందు సుశ్రు తుడు ప్రముఖుడు.

సుశ్రుతాచార్యులు

విశ్వామిత్రమహర్షిపుత్రుడు సోదరులతో బయల్వెడలి (సోదరమానవులు పడు దురవస్థ లకు వగచి) వైద్యవిద్యను అందు శల్యశాస్త్ర ప్రధానముగా విద్య నభ్యసించి ప్రజాసేవచేసిన సత్పురుషుడు. దివోదాస ధన్వంతరివద్ద విద్య నభ్యసించెను. సుశ్రుతసంహితను రచించి దేశ మున కర్పించెను మనదేశమునసేమి ఖండఖం డాంతరముల ప్రసిద్ధికొందిన శస్త్రవైద్యుడు. ఈకాలమందలి గొప్పగొప్ప పాశ్చాత్య వైద్యులవలనగూడ పొగడ్తలందుట యేసా ధ్యము. యీమహనీయుని శల్యతంత్ర విజ్ఞా నమును గుర్తెరిగియే ఆయుర్వేదముకూడ నొక విద్యయే యని యంగీకరించునంతటి దురవస్థ పట్టినది స్వాభిమానపూరితులగు పాశ్చాత్యు లకుగూడ. ఇప్పుడీతని సుశ్రుతము (వృద్ధ సుశ్రుతము) దొరకుటలేదు; నాగార్జున ప్రతిసం స్కృతమగు సుశ్రుతమే యీరోజు దొరకునది.

పూర్వయుగము

ఈ యుగప్రారంభముకూడా ఆంధ్రచరిత్ర, ఆంధ్రశకము, ఆంధ్రసామ్రాజ్యములతోనే ప్రారంభించినది. యిది దివ్యమైనయుగము. ఆంధ్రప్రతిభ, ప్రాభవము దీనికి తోడైనవి. ఇట్టి ప్రశాంతసమయమే ఆంధ్రాయుర్వే దాభివృద్ధికికూడా తోడుపడినది.

ఇట్టి ఆయుర్వేద విజృంభణమునకు కార కుడు ఆంధ్రశకకర్తయగు శాలివాహనుని తరు వాత అంతటి అద్వితీయపరాక్రమముతో ఆంధ్ర సామ్రాజ్యమునేలిన చక్రవర్తియు, ఆంధ్రుల ప్రతిభ ఖండఖండాంతరముల వ్యాపింపచేసిన ఆంధ్రచక్రవర్తియునగు గోతమీపుత్ర యజ్ఞ శ్రీశాతకర్ణి (క్రీ. శ. ౧౬౭—౧—౨౦౫.)

ఈ చక్రవర్తి బహుకాలము రాజ్యమేలు టేగాక కవులకల్లజొల్లుమాటల కుబ్బి తబ్బి బ్బులగుచు రాన పొగడ్తలకు తాను సంత సించిన యితరరాజులవంటివాడుగాడు. రాజ్య రక్షణకు సైన్య మెంత యవసరమో యితర శాస్త్రములుకూడ యంతయవసర మని ఎరిగి పోషించిన మహామేధావి.

కావుననే, రసవాదమున, ఆయుర్వేదమున, యోగశాస్త్రమున ఇంక ననేకశాస్త్రముల నిధియైన నాగార్జున సిద్ధుని జేరదీసి యావ రించి ఆయుర్వేదపరిశ్రమ కెంతయో వసతి కల్పించి ఆయుర్వేదము నుద్ధరించినాడు. ఒక టేమి? రసశాలలు, విహారములు, విశ్వవిద్యాల యములు ఎన్నిగా అమరిచినాడు.

సిద్ధనాగార్జునుడు

(క్రీ. శ. ౧౬౫-౨౦౨)

మహాయోగి, సిద్ధిపొందిన రసవాది, మొట్ట మొదట రసవాద పరిశోధనలచేసి సిద్ధిపొందిన వాడు. తొలుతటి రసగ్రంథనిర్మాత. నరతత్వ మునకు, రసప్రభావము నెరిగించిన సిద్ధుడు ఆంధ్రుడేయగుట ఆంధ్రజాతి హర్షించతగినది.

ఈయన వైద్యమాత్రుడేగాడు, గ్రంథముల రచించిన మహాకవిశేఖరుడు, మహాయాన మత (బౌద్ధమతశాఖ) ప్రవర్తకుడైన మతాచా ర్యుడు, దార్శనికుడు, కాయసిద్ధిని బడసిన సిద్ధుడు, అష్టసిద్ధు లుండినయోగి.

రసప్రభావమును రసవాదమునకే బోధించి తృప్తిచెందలేదు. అనేకరసౌషధయోగములను మూలికాయోగములనుగూడ నిర్మించి మానవుల జరామరణక్లేశవర్జితులనుగా జేసినశ్రేష్ఠ పుణ్యపురుషుడు.

యోగశాస్త్రమున, రతిశాస్త్రమున, ఇంక ననేక శాస్త్రముల కృషిసల్పి గ్రంథరాజముల రచించి మన కర్పించిన గ్రంథకర్త. విశ్వవిద్యాలయముల శిష్యకోటిని సృష్టించిన ఆచార్యుడు.

ఆంధ్రచక్రవర్తి యగు యజ్ఞశ్రీ శాతకర్ణి పను కాలికుడే కాక తదాస్థానపోషితుడు. ఆ యన ఆదరణముననే పరిశోధనల సాగించినది శ్రీశైలమందు. ధాన్యకటక విశ్వవిద్యాలయ మున కాచార్యుడు; శ్రీశైలవిహారమున కధిపతి.

ప్రస్తుతము 'బీరార్' అనబడు 'విదర్భదేశ మున' మహాకోసలయందు ఒక బ్రాహ్మణ కుటుంబమున ఇతడు జన్మించెను. బాల్యము ననేబయలుదేరివెళ్లి నలందవిశ్వవిద్యాలయమున విద్యాభ్యాస మొనర్చెను. అచటనే తరువాత ఆచార్యుడుగా నుండెను. బౌద్ధమతమును స్వీక రించి మహాయానమతమను నొకశాఖను క్రొత్త గా స్థాపించి ఆ శాఖకు ఆచార్యుడై ప్రచార మొనర్చెను. మహారాజులకు కూడ బౌద్ధమత దీక్ష యిచ్చెను. టిబెట్‌దేశమున స్వయముగనే మహాయానమతమునకు బహుళప్రచార మొన ర్చెను.

అనేకశాస్త్రములయం దనేక గ్రంథముల రచించెను. మొత్తము ౨౫ గ్రంథములు రచిం చినట్లు బౌద్ధగ్రంథములవలన తేటపడుచున్న ను అవి అన్నియు నమ్మకటకు వలనుగాదని పరిశోధకులు అనుచున్నారు. అందు ఆయు ర్వేదగ్రంథములు మాత్రము.

౧. లోహశాస్త్రము
౨. రసరత్నాకరం
౩. ఆరోగ్యమంజరి
౪. రసకచ్ఛపుటము
౫. సిద్ధనాగార్జునీయము
౬. సుశ్రుతము (సంస్కరించెను.)

ఇంకనేమేని గ్రంథము లున్నవేమో గాని అవి మన కపరూపములు. ఇంక ననేకౌషధయోగములు గూడ యీ మహనీయుని నామముతో యితరగ్రంథములలో గూడ ప్రసిద్ధములు.

అందరికి అందుబాటులో ఉండుటకు బహుళ ప్రచార మివ్వదలచి 'పాటలిపుత్రము' న 'నాగార్జునవర్తి' యను నేత్రరోగహరౌషధయోగమును ఒక శిలాస్తంభమున చెక్కించెను.

కొందరిమతము నాగార్జునాచార్యు డాంధ్రుడు కాదని.

ఈ మహనీయుని జన్మ ఆంధ్రదేశమునందైనను కాకపోయినను, జన్మతః ఆంధ్రుడైనను కాకపోయినను, సేవించినది కృష్ణాస్రవంతీ పవిత్రోదకము. విహరించినది శ్రీశైల అమరావతీ పుణ్యభూముల. జీవితము ధారవోసినది ఆంధ్రరాజ్యపురోభివృద్ధికి, ఆంధ్రవైద్యపరిశోధనమునకు, ఆంధ్రవిద్యాభివృద్ధికి. ఆదరింపబడినది ఆంధ్రచక్రవర్తిచేత. కలసి తిరిగినది ఆంధ్రసోదరులతో. భుజించినది ఆంధ్రసోదరుల కరకమలము లర్పించిన ఆంధ్రమాత ఓగిరము. వేయేల? ఎచట పుట్టి ఎచట గిట్టినను నాగార్జునసూరి జీవితము ఆంధ్రదేశమునకే అర్పితము. పుట్టినది, పెరిగినది, గిట్టినది ఆంధ్రదేశమునందే గాన నిస్సంశయముగా సిద్ధు డాంధ్రుడుగానే చిరస్మరణీయుడు.

ఈయుగచరిత్రమం దింతకంటె ఎక్కువగా నేమియు యింతవరకు తెలియజాలకుండుట మన దురదృష్టము.

మధ్యయుగము

ఈయుగమందును రాజపోషణము బాగుగనే యుండెను. వైద్యులు వైద్యగ్రంథకర్తలు కూడ కొలదిగనె కన్పించెదరు. ఈ యుగమున రాజులు తమ సంస్థానముల వైద్యుల నుంచి ఆదరించుటేగాక వారిపోషణకై అగ్రహారాదికముల నొసగి బహూకరించుటగూడ కాననగును. అయినను మనకు దొరకిన ఆధారములమీద చెప్పదగినంత అభివృద్ధి లేదనియే తలంచ ననువగును.

హరిహర బుక్కరాయలు
(క్రీ. శ. 1336—1377)

ఈకాలమున ఆయుర్వేదము నాదరించి యుద్ధరించినవారిలో వీరును ప్రధానులే. అరివీరభయంకరులై దక్షిణదేశమంతటను మ్లేచ్ఛుల నుక్కడచి భారతధర్మమును కాచి నూతన్న కర్ణాటరాజ్యస్థాపన మొనర్చి శాంతి నొడగూర్చుటేగాక విద్యారణ్యస్వామి నాదరించుటచేతనేగదా కొన్ని ఆయుర్వేద గ్రంథము లమరినవి. వీరిచే శాంతి స్థాపించబడినసమయముననే భరతదేశమున యితరప్రాంతమున కూడ కొందరు (శార్ఙ్గధరాదులు) శార్ఙ్గధరాది గ్రంథముల రచించిరి, భరతదేశమునే గాక భరతదేశవైద్యమునుగూడ ఉద్ధరించిరి.

మాధవవిద్యారణ్యస్వామి
(క్రీ. శ. ౧౨౬౭—౧౩౮౬.)

మధ్యయుగమున మనకు కనబడు గ్రంథకర్త యింతవరకు యీమహనీయుడొక్కడే. ఈ మహనీయుడు శతాధికగ్రంథకర్త, కాని ఆయుర్వేదమునమాత్రము ఒక్కటే గ్రంథము వీరిపేరుతో నున్నది. ఇతడే కర్ణాటరాజ్యమును స్థాపించి, విజయనగర నిర్మాణమును చేసి వైదికధర్మము నుద్ధరించినఘనుడు.

ఇతడు పవిత్ర తుంగభద్రాతీరమున బంపాక్షేత్రమున జన్మించెను. తండ్రి మాయణుడు, తల్లి శ్రీమతి, సాయన, భోగనాథు లనువారు తమ్ములు, పేరు మాధవభట్టు. యజుశ్శాఖీయుడు, భారద్వాజసగోత్రుడు, బోధాయన సూత్రుడు.

అన్ని శాస్త్రములందును అసమానప్రతిభాశాలి. రాజకీయధురంధరు డనుటకు మొదటి హరిహరరాయలకును బుక్కరాయలకును మంత్రియు, హితబోధకుడునై విద్యానగర నిర్మాణమునకు, విజయనగర (కర్ణాట) రాజ్యస్థాపకుడై యుండుటే నిదర్శనము.

తదుపరి సన్యసించి శంకరపీఠ మధిష్ఠించి విద్యారణ్యస్వామి యయ్యెను. అద్వైతగ్రంథములను, వేదభాష్యములను, వేదాంతగ్రంథముల నెన్నిటినో రచించి మతప్రచార మొనర్చెను. విద్యానగరరాజులకును గురువయ్యెను. హైందవధర్మము నుద్ధరించెను.

ఇతడు శతాధికవర్షజీవి. ఇంతకాల మిట్టి ఘనకార్యముల నెన్నో చేసి క్రీ. శ. ౧౩౮౬ సంవత్సరమున బ్రహ్మైక్య మొందెను.

ఈయనరచించిన గ్రంథము లసంఖ్యాకములు. వేదవేదాంగములయందును, సమస్త శాస్త్రములయందును పెక్కింటిని రచించెను. అందుననే "సర్వజ్ఞస్సహిమాధవః" యనియు, విద్యారణ్యుడనియు ప్రసిద్ధి. ఐనను ఆయుర్వేదమునమాత్ర మొక్కటే గ్రంథమే ఉన్నటుల వినికిడి. మఱిరచించనేలేదో, రచించిన నశించెనో తెలియుటలేదు.

ఇదియైనను మనకందుబాటులోగాని అచ్చులోగాని లేదు. ప్రస్తుతము మనకుదొరకు మాధవనిదానమిదిగాదు, "విద్యారణ్య కృతమాధవనిదాన" మొకటి రాజపుత్రస్థానమందలి ఉదయపుర సరస్వతీభాండారమున నున్నట్లు 'పాటర్‌సన్' గారు వ్రాసిరట.

ఇది మన కందుబాటులో లేకుండుటచే వీరిరచననుగూర్చి సమగ్రముగా తెలియునవకాశములేదు. కాని ఆంధ్రదేశమున ఆంధ్రునిచే రచించబడిన యిట్టి ఉద్గ్రంథము, మాతృభూమినివదలి పరభూముల ప్రవాసమొనరించుటేలకో దురూహముగ నున్నది.

ఇది బసవరాజుకాలమువరకు ఆంధ్రదేశమును వీడినటుల తోచదు. తరువాతిప్రబుద్ధులే యీగతి పట్టించిరి. బసవరాజీయమున కన్పడు నౌషధయోగములు "మాధవనిదానే" యని యుండుటచే నీ గ్రంథమునుండి యుద్ధృతములేమో యనుశంక కలుగును. ప్రస్తుతము ప్రచారముననున్న మాధవ కరమాధవనిదానమున యోగములు లేమిచే, ఇకనైనను ఈ గ్రంథమును ఆంధ్రభూమికి చేర్ప ప్రయత్నించుట ఆంధ్రప్రముఖులకు వైద్యశేఖరులవిధి.

అనితల్లి శాసనము

ఈ యుగచరిత్ర బయల్పడలించుటలో గాని, యీ కాలమందలి ఆయుర్వేదపండితులను, భిషగ్మణులను కొందరిని లోకమున కెరిగించుటలోగాని సాయపడుచున్నది.

ఈ శాసనము శాలివాహనశకము ౧౩౨౫ (క్రీ. శ. ౧౪౦౩) శోభకృద్వర్ష శ్రావణ కృష్ణైకాదశీదినమున, మార్కండేయేశ్వర స్వామిసన్నిధిని పరహితాచార్యుడను వైద్య శేఖరునికి కృతజ్ఞతతో (ఆయన పరహిత చింతకు సంతసించి) కలువచేరను గ్రామమును అన్నవరమను పేరిట (ఈగ్రామ మిప్పుడు గోదావరీ మండలమందలి రామచంద్రపురం తాలూకాలోని కలవచెర్ల) బహూకరించి చెక్కింపబడెను.

వీరభద్రభూపాలుడు—అనితల్లీ దేవి

వీరభద్రభూపాలుడు ఆంధ్రరాజులలో ప్రసిద్ధిగన్నవారిలోనొకడు. ఆకాలమున విద్యలను, విద్యాధికులను గౌరవించి పోషించినవారిలో నొకడు. వేమభూపాలుని సోదరుడు. రాజమహేంద్రపురరాజ్యము నేలినరాజు. శ్రీనాథునంతటి కవిసార్వభౌముని పొగడ్తలందిన ట్టి. పతిహితయగు అనితల్లీ దేవియే యిట్లు దానధర్మములచేత విద్యలపోషింప ఈ ప్రభుని గూర్చి వేరుగ చెప్పనేల ?

పరహితాచార్యుడు

ఈతని వంశమే ప్రసిద్ధమైన వైద్యవంశము. అత్రిమహర్షిగోత్రము (ఆత్రేయమహర్షి సంతతిగూడను). కొన్నితరములు ఆ వైద్యవృత్తి యందు పేరొందుటయేగాక 'పరహితు' లనే పేరుకూడా సార్థకపరుచుకొన్నాడు.

ఈశాసనములోనే ఒక యితిహాసముకూడా కలదు. ఒక రోగగ్రస్తమైన సర్పము నోరుతెరచుకొని పుట్టప్రక్కన పడిఉండటే చూచి యీ పరహితాచార్యుడు తన ప్రాణభీతినికూడా వదలి దాని బాధానివారణ చేసినాడు.

ఇట్టివానినామము సార్థకము గాదా? అట్టి వానిని పరహితు డనుటలో ఆశ్చర్యమేమి?

ఇతడు ఆయుర్వేదము, యజుర్వేదముల నభ్యసించిన వైదికబ్రాహ్మణుడు, శాంతుడు, సర్వకళాకోవిదుడు దీనజనులపాలిటి బంధువు, శివభక్తుడు వైద్యశిఖామణి.

ఈతనితాతపేరుగూడ పరహితుడే, తండ్రి కాశీనాథుడు, సోదరులు దేవనార్య, వరదార్య లనువారు. అందరును ప్రసిద్ధినొందిన వైద్యశేఖరులే.

పినతండ్రులు పరహిత, దేవనార్యులును భిషగ్వరులే. తాతతండ్రియగు రామనాథుడును వైద్యుడే. (ప్రసిద్ధ) రామనాథునితండ్రి గూడ పరహితుడే. సర్పచికిత్సచేసిన దీపరహితాచార్యుడే. అన్నిశాస్త్రముల నారితేరిన విద్వాంసుడు. ఈపరహితునితండ్రి మల్లినాథుడును భిషగ్వరుడే. ఆయనతండ్రియు పరహితుడే, వైద్యముఖ్యుడే.

ఇట్టి వంశమంతయు వైద్యవంశమైనను వీరిచే రచించబడినగ్రంథములేమైన నున్నటులగాని, రచించినటులగాని శాసనమున చెప్పబడలేదు. మనకు ప్రస్తుతము ఎచటనేని యున్నటులుగూడ తెలియుటలేదు.

ఉత్తరయుగము

ఈకాలమున శాస్త్రజ్ఞుల పోషణ అంతగా కనుపించదు. అట్లు పోషించిన రాజచంద్రులు గూడ నెందుచు అంతగా గాన్పింపరు. కల్లబొల్లి పద్యములల్లు కవితల్లజుల పొగడ్తల నుబ్బి లబ్బిబ్బులైన రాజులే యెక్కువ. వారి ప్రబంధములు, చాటుధారల గడబిడయేగాని మరేమియు అంతగా గానరాదు.

ఐనను బాధలు, రోగములు పద్యములతో పోవునవి కావు గాన, ప్రతిరాజునకును, ప్రతి గ్రామమునను ఎవరో కొందరు వైద్యు లుండక తీరదు.

అదిగాక వైద్యము స్వయంపోషకమైన వృత్తి. కావున స్వయముగనే వైద్యశాస్త్ర మభివృద్ధి చెందినది.

అభివృద్ధి యనుటేగాదు, యీకాలముననే తెలుగుభూమిని మంచి పరిశోధనగూడ సాగినదనవచ్చును. అట్టి పరిశోధనఫలితమే వైద్యచింతామణి, బసవరాజీయాదుల ప్రాదుర్భావము.

ఈ కాలముననే యింకను కొందరు వైద్యప్రకాండులు గ్రంథరచన చేసినదికూడ.

అట్టి గ్రంథకర్తలలోను, వైద్యశేఖరుల లోను ముఖ్యులు యింద్రకంటి వల్లభాచార్యులు.

ఈ వైద్యశేఖరుడు మంచి కవికూడను. కవిత్వము మృదుమధురము. తండ్రి అమరేశ్వరభట్టు. ఇంటిపేరు యింద్రకంటివారు. శ్రీవత్సగోత్రము, ఆపస్తంబసూత్రము. సకల విద్యాప్రవీణ, భైషజ్యవిద్యాపారీణ, సకల పాండిత్యప్రవీణ అని గుండె నిబ్బరముగా తన గద్యమున వ్రాసుకొన్న మేటి.

ప్రస్తుతము గోదావరీ మండలమున యింద్రకంటివారు వైదికులు ఉన్నారు గావున యీయనవాసస్థలము గోదావరీమండల మనియు, వారు వీరి వంశీకులని ఊహించనగునేమో! కాలనిర్ణయమునకేమియు నింతవరకాధారము లభ్యపడదు.

ఈయన రచించిన యితరగ్రంథములేమియు దొరుకుటలేదు. వైద్యచింతామణి యొక్కటే వారిపరిశ్రమఫలము మనఅదృష్టఫలము ను. ఇది యితర గ్రంథములనుండి సేకరించి వ్రాసినది మాత్రమేగాదు. అటులైన యింతకంటెను గొప్పది యగును. తాను స్వయముగా శోధించి స్వానుభవమును లోకహితార్థమై యర్పించిన పరిశోధక శిరోమణి యితడు.

"ఆయుర్వేదానికి కదలికలేదు, మురిగిపోతున్నది" అని యితరులనుట వారి అసహనమే గాని వేరుగాదు. ప్రతినిమిషం అభివృద్ధినొందటం అన్నిశాస్త్రాలకు సహజం. అట్లే వైద్యశాస్త్రమునగూడ జరిగెను; జరుగుచున్నది. దానిని గ్రంథస్థముచేయుచునే యున్నారు. అది వలదన్నను జరుగును.

అభివృద్ధియన తమతమ స్వానుభవముచే గన్గొన్న ఫలితముల జోడించుటేగదా! అట్లే చేసినాడు వల్లభాచార్యుడును. యీరోజు శాస్త్రము విపరీతవేగముతో జరుగుటేగాక రోగములసంఖ్యయు నామములును, ఔషధోపయోగములును నెట్లుపెరిగెనో ఆకాల మందును అట్లే పెరిగెను. వాటిని తనవివేచనా

శక్తితో పరిశోధించి వల్లభుడును ఆంధ్రుల నుద్ధరించినాడు.

అట్టి నూతనవిషయములలో :—

'మహాజ్వరములు' అను పేరుతో క్రొత్త విభాగముచేయుట, క్షయలు క్రొత్తవి లక్షణ విభాగముతో నింక నిరువదియున్నటులు నిరూపించుట, కాసలలో బంగాళీకాస, మందార కాసలు మున్నగునవి నిరూపించుట. ఇట్లే యింక కొన్నివ్యాధులకును ప్రత్యేకవిషయముల వివరించుట.

ద్రవ్యపరిశోధన :—క్రొత్త ద్రవ్యముల యొక్క ఉపయోగవిధానమును, వాటి ప్రత్యేక ఉపయోగములను, పూర్వములేని అనుభవముల నిరూపించి (శాస్త్రీయ పరిశోధనచే) బోధించుట.

మూత్రపరీక్షయందు మూత్రమును కాచి పరీక్షించు విధానమేర్పరచుట మున్నగునవి.

బసవరాజు

ఈ మహనీయుడుకూడ ఆంధ్ర వైద్యశేఖరులలో ముఖ్యుడు. ఈదేశమున నీతనినామము స్మరింపని వైద్యుడుగాని, ఈతనిగ్రంథము జదువని వైద్యుడుగాని లేడు.

నీలకంఠ కొట్టూరు బసవరాజు ; తండ్రి నమశ్శివాయ ; గురువు ఆరాధ్యరామదేశికుడు; శైవుడు. (జంగముడు కావచ్చును) కవితా చాతురీధురీణ, వైద్యజనశిరోభూషణ అని తన బసవరాజీయగద్యలో ధైర్యముతో వ్రాసుకొన్నాడు. అందు సందేహమావంతయు లేదు. యోగ్యుడే. ఆత్మస్తుతి గాదు. సత్యముగనే సార్థకము చేసుకొన్నాడు.

బసవరాజీయము

ఈతని యితరగ్రంథము లేవియు గాన్పింపవుగాని బసవరాజీయముమాత్ర మాంధ్రదేశ వైద్యులకు ఏకైకదివ్యజ్యోతి, అందరి హృదయవేదికలయందును స్థిరముగా నున్నదే.

స్వయముగనే తనగ్రంథ మితరగ్రంథముల నుండి సంగ్రహించి వ్రాసితినని చెప్పినాడు. పైగా వాటినామములనుగూడ యిచ్చినాడు. అనగా ప్రతిలోఉన్నటుల గీతనిగాదు తాను స్వయముగా అనుభవమునీయవను, పరిశోధనలచేతను మాన్యములని తలచినంతవరకే సేకరించెనని. అంతియగాక తాను క్రొత్తగా కనుగొనిన రహస్యములగూడ నందుప్రకటించి మనకు బోధించెను.

అనేకౌషధములను గూర్చి నూతనయోగముల ననేకము విశదీకరించెను. అన్నికరస్తు మున్నగునవి అనుభవముతో వివరించినాడు. చివరకు శస్త్రకర్మగూడ బాగుగా బోధించినాడు.

నిజముగా రాజ్యములు, రాజులు తల్లక్రిందులై, రాజ్యతంత్రములు తారుమారై తిరిగింకి కట్టుబడ్డలేక ఆరోగ్యవిధాన మనదేమియో ప్రజలకును, వైద్యులకునుగూడ తెలియక అజ్ఞానాంధకారమున విద్యావిహీనులైయున్న యీ మధ్యకాలమున ఆంధ్రదేశము నుద్ధరించినది యిద్దరు మహాత్ములయొక్క జ్ఞానమే, పవిత్రమదే, త్యాగమే. వీరిగ్రంథములవలన గల్గిన జ్ఞానతేజమే.

అప్పటి వైద్యులకు వేరొక గ్రంథమున్నటుల నేమైన తెలియునా? చరకసుశ్రుతాదులున్నట్టుగాని, ఉన్న వీరి కందుదాటునగాని కలవా? కంఠస్థమైన చింతామణి, బసవరాజీయములేగా ఆంధ్రుల నుస్థబాలతోపాటు రక్షించినవి.

ఆంధ్రులకొరకు ఆంధ్రుల శరీర మనస్తత్వముల నెరిగిన ఆంధ్రఋషిపుంగవులచే రచించబడినవి కనుకనే ఆంధ్రులచే ఆదరించబడినవి. అంతగా సాయపడినవి.

తరువాత నింకను కొందరు వైద్యమహాశయులు కలరు. వారందరు ఆంధ్రభాషయందే గ్రంథరచన మొనర్చిరి. అది యంతయు పద్యమయము. కొందరు స్వతంత్రగ్రంథముల రచించిరి. (ఇతర గ్రంథములనుండి సంగ్రహించి) కొందరు అనువాదములనే చేసిరి ఆంధ్రపద్యములతో. అట్టివారు-

తుమ్మలూరు శరభరాజు

పండితుడు, కవి, జ్యోతిష్కుడు, మంత్రశాస్త్రజ్ఞుడు, గణితవేత్త, వైద్యశేఖరుడు, శైవుడు, శివపూజాధురంధరుడు. ఇతర దేవతాభక్తిలేని వాడు. కలవాడని 'వేణుగోపాల వరప్రసాదము'చేతను, 'ఆంజనేయానుగ్రహముల'చేతను గ్రంథరచన చేసితినని గద్యమం దుండుటచేత తెలియుచున్నది.

కొమిరపూడి (గుంటూరుమండల) నివాసి కొమిరపూడి ఆంజనేయస్వామికే తనగ్రంథ మంకితముచేసెను.

శ్రీవత్సగోత్రం. ఓరుగల్లు ప్రతాపరుద్రుని ప్రధానమంత్రి యగు శివదేవయోగి వంశకర్త. తండ్రి వీరనారాయ్యుడు, తల్లి బాపమ్మ. ప్రతాపరుద్రునిచే నివ్వబడిన 9 అగ్రహారములలో నొకటగు తుమ్మలూరు మిరాసిదారు లగుటచే తుమ్మలూరువా రని యింటిపేరు.

అనేకమంది గురువులవద్ద అనేకశాస్త్రముల నభ్యసించిన శాస్త్రవేత్త.

ఇతడు అనేకశతకాలు ప్రబంధాలు రచించెను. కాని ఆయుర్వేదమునమాత్రము 'సర్వవైద్య గ్రంథసారం' లేక 'శరభరాజీయ' మనబడు గ్రంథముమాత్రమే మనకు దొరకుచున్నది. అనేక ఉత్తమయోగములు గల గ్రంథరాజము మన దేశమున ప్రసిద్ధిగాంచినవాటిలో నొకటి.

దేవులపల్లి వెంకటనరసయ్య

ఈవైద్యశేఖరుడు శ్రీనివాసమంత్రి మనుమడు. "ఆంధ్రవైద్య చింతామణి" యను పేరుతో వల్లభాచార్యవిరచిత మగు "వైద్య చింతామణి"ని ఆంధ్రీకరించినాడు. గ్రంథము సమగ్రముగా దొరకుటలేదు.

ముడుంబి వెంకటాచార్యులు

ఇతడు గోదావరిమండలనివాసి ఒకశతాబ్దిలోపలివాడు. రసప్రదీపికను ఆంధ్రభాషలోనికి పరివర్తనము చేసినాడు. ఇది ఆంధ్రభాషలోని రసగ్రంథములలో మొదటిది. దీనికి గోపాలాచార్యులవారు 'ప్రభ' యను వ్యాఖ్యాన మొనర్చినారు.

ఇన్నపాటి పేరయామాత్యుడు

ఇతడు 'వైద్యసార'మను పేరుగల "నవనాథసిద్ధ ప్రదీపికను" తెనుగున పరివర్తనముచేసెను. గ్రంథ మసమగ్రముగా నున్నది.

మున విశేషముగ ధనము, ఏనుగులు, గుఱ్ఱములు లభించినవి. ఇట్లు ఆడంబరముతో వచ్చిన గజపతి నోడించి రాయలు సేనాపతివృతుడై తిమ్మరుసునకు సహాయార్థము కొండవీటి కరిగెను. తిమ్మరుసు మోఘాగ్రేసరుడు. రెండుమూడు మాసములు కొండవీడు ముట్టడించి క్రీ. శ. ౧౫౧౫ వ సంవత్సరం జూన్ 23 వ తేదీని (అనగా శా.శ ౧౪౩౭ ఆషాఢశుక్ల యేకాదశి శనివారం) స్వాధీనము చేసికొనినట్లు ఆదుర్గమువిూదగల శాసనము వలన తెలియుచున్నది.[1] ఆదుర్గమునందు గల ప్రతాపరుద్రగజపతికుమారుడు వీరభద్ర గజపతి, కుమారహంవీరమహాపాత్రుని కుమారుడు వీరమహాపాత్రుడు, రామారిమల్లాఖానుడు, ఉద్దండఖానుడు, పూసపాటి రాచిరాజు, శ్రీనాథరాజులక్ష్మీపతిరాజు, జన్యాల కసవాపాత్రుడు, పశ్చిమబాలచంద్ర మహాపాత్రుడు మొదలగు పాత్రసామంతులను మన్నె వారిని జీవగ్రాహముగా పట్టుకొని వారికి అభయదానమిచ్చి వారినందరను విజయనగరమునకు పంపించెను.[2] కృష్ణరాయల శౌర్యప్రతాపాన్కి కోర్వజాలక కొండవీడు రాయలస్వాధీనమయ్యెను. కటకాధిపతి రాయలతో సంధిచేసికొనినపిదప రాయలు పైవారిని విడిచిపెట్టెను.[3] కొండవీటి విజయానంతరము రాయలు కొండవీటిని మహామంత్రిశేఖరుడును, పితృసమానుడును, గురువును నగు తిమ్మరుసుమంత్రిసత్తమునికి జాగీరొసంగెను. ఈదుర్గమునకు తిమ్మరుసు మేనల్లుడగు నాదెండ్ల అప్పయామాత్యుని ప్రతినిధిగా వుంచెను. కృష్ణరాయలు యాత్రార్థము వెళ్లినపుడు తిమ్మరుసు ప్రధాని ప్రభుత్వముయొక్క సివిల్, మిలిటరీ పనులన్నియు చూచుచుండెడివాడు.[4]

కొండవీటియుద్ధమున రాయలవెంట కవులు మాత్రమేగాక రాణులగు చిన్నాదేవి, తిరుమలదేవులుగూడ కలరు. కొండవీటి విజయానంతరము రాయలు భార్యలిరువురితో ధరణికోటకు జని యచట అమరేశ్వరుని సేవించెను. అమరావతియందు రాయలు స్వామిని దర్శించి తాను సువర్ణతులాభారము తూగి బ్రాహ్మణుల కొసంగెను. రాణి చిన్నాదేవి రత్నధేను దానమును, రాణి తిరుమలదేవి సప్తసముద్ర దానమును చేసిరి. కృష్ణరాయలు తనతండ్రి పేర 'పెద్దముద్దూరు' అను గ్రామము దేవునికిని, తనతల్లి పేర 'నిడుమానూరు' 'వల్లూరు' అను గ్రామములు వేదపారాయణము చేయుటకు నూటయెనిమిది (౧౦౮) మంది బ్రాహ్మణులకును దానము చేసెను. నూతనముగా జయించినవానిలో రెండుగ్రామములు పురోహితుడగు రంగనాథదీక్షితునకు యిచ్చెను. కొండవీటి విజయానంతరము సుమారు పదునైదు దినములకు శా. శ. ౧౪౩౭ ఆషాఢ బహుళ ౧౨ న యిచ్చినట్లు తెలియుచున్నది.[5]

కృష్ణరాయలు కొండవీటిని జయించుటకు పూర్వము నిర్ణయింపబడిన యజమాని పెత్తనదార్లందరు రాయలవిజయానంతరము ఆయనను దర్శించి వారివారి పెత్తనములు వారికే యుండునట్లనుగ్రహింపవలసినదిగా కోరగా రాయ లట్లు నియమించుట కంగీకరించి వారి కానందము కలుగజేసెను. కొండవీటి రాజ్యము క్రిందగల వివిధగ్రామములకు నియమించిన పెత్తనదార్లను యీ క్రింద వ్రాయుచున్నాను.

గ్రామముపేరు	పెత్తనదార్లు
కొల్లిపర...	(౧) మాచర్లవారు (౨) మహంకాళివారు.
మున్నంగి, దంతలూరు	శేతనభొట్లవారు.
ఈమని......	నగరంవారు
ఆతుమూడి............	శిష్టువారు
తెనాలి	(౧) పిల్లలమఱ్ఱివారు (౨) నందులవారు
మంచాల	శిష్టువారు
సుద్దపల్లి	దంటువారు
జంపని	రంగవీటివారు
కుంచవరం	అత్తోటవారు
పడమటి జొన్నలగడ్డ, పోతవరము	రూపాకులవారు
అన్నవరం	మాగంటివారు
గోడవర్రు	పిసపాటివారు
నందివెలుగు, కటివరం	పన్నాలవారు
కరిలేరు	వంగలవారు
పెదపలకలూరు	బొడ్డుపల్లివారు
దుగ్గిరేలపూడి	మెట్టువారు
నల్లూరు, కొమరాజుగడ్డ, చాట్రగడ్డ	కొత్తపల్లివారు
వెల్లటూరు	తంగిరేలవారు
చినతాళ్లూరు	గుండెపూడివారు
పాలడుగు	వేదాలవారు

౧. Epigraphia Indica Vol. VI, Page 117-233 or No 53 & 25 of 1889 Epigraphic collections.


౨. A. S. R. 1908, 9 page 178

౩. A H. R. Vol. II, page 212

౪. Nos. 18 and 64 of 1915, Madras, Epi. Coll.

౫. Nos. 266, 272 of 1897, Madras Epi. Coll.

ఆంధ్రుల గోత్రపరంపర



క్రొత్త భావయ్య చౌదరి

ఆర్యమతానుసారులైన హిందూదేశ వాస్తవ్యుల కందరికిని, యేదేశములో, యే భాషలో నుండినవారికైనను గోత్రములును, ప్రవరలును, సూత్రములును గలవు. గోత్రములన్ని వర్ణములవారిలో చెప్పగలరుగాని బ్రాహ్మణులలో మాత్రమే ప్రవరలు, సూత్రములు చెప్పెదరు. ఇవి యార్యులకెట్లు వచ్చినదియు దెలుసుకొనుటకు ముందుగ నార్యులకు నాంధ్రులకు గలభేదమును గమనింతము.

వేదకాలమున నార్యులు వేరుగ ఆంధ్రులు వేరుగ నుండిరి. ఆర్యు లాంధ్రులను దస్యులుగా బరిగణించినట్లును, వీరు విశ్వామిత్ర సంతతి యనియు నైతరేయ బ్రాహ్మణములోని యీక్రిందివాక్యము వచించుచున్నది.

"తస్య హ విశ్వామిత్రస్యైకశతం పుత్రా ఆసుః. పంచాశత్ ఏకజ్యాయాంసో మధుచ్ఛందసః, పంచాశత్ కనీయాంసః. తద్యే జ్యాయాంసో నతే కుశలం మేనిరే. తాన్ అను వ్యాజహార తాన్ వః ప్రజాభక్షీష్టేతి త ఏతేంధ్రాః, పుండ్రాః, శబరాః, పుళిందా మూతిబా ఇత్యుదంత్యా బహవో భవంతి వైశ్వామిత్రా దస్యూనాం భూయిష్ఠాః"

ఈయాంధ్రులు వైదేహులనియు, గ్రామముల బయటనుండువా రనియు మనుస్మృతి తెలుపుచున్నది. ఇట్లు మొట్టమొదట నార్యులకన్న తక్కువదశలో నున్నను, ఆంధ్రు లత్యంతప్రాచీను లైయుండి క్రమముగా నార్యులతో సంబంధము లొనర్చి వారిమతములో గలిసిపోయి వారివలెనే గోత్రసూత్రాదుల నేర్పరచుకొనిరి. బ్రాహ్మణులలో దశవిధబ్రాహ్మణు లుండుటయు నం దాంధ్ర, ద్రావిడ, మహారాష్ట్ర, ఉత్కళ, గౌడ, కన్యాకుబ్జ, కేరళాది దేశముల వా రుండుటయు నెల్లరెఱిగినదే. ఆంధ్రు లార్యులలో గలిసినతర్వాత వా రేర్పరచిన చతుర్వర్ణములలో జేరి వారిమతానుసారమే యజ్ఞయాగాది క్రతువుల నొనర్చుచువచ్చిరి. ఇక వారి గోత్రసూత్రములను గురించి చర్చింతము.

గోత్ర మనగా పశువులమందస్థలము లేక మంద యని యొకయర్థము చెప్పవా రార్యులు వేదకాలమున పశుధనము మాత్రమే గల్గియుండి యచ్చటచ్చట మందలుగా నుండువారనియు, నాయామందలలోని పెద్దలపేళ్లే గోత్రములనియు నామందలో దర్వాతవచ్చిన ప్రముఖులపేళ్లే ప్రవర లనియు జెప్పెదురు. గోత్రమనగా మూలపురుషుడు లేక మూలస్థుడని సాధారణముగా జనులు వాడుకొనుచున్నారు గాని యీయర్థ మాపదమునకు లేదు. గోత్ర మనగా స్వర్గమును రక్షించునది లేక యిచ్చునదని యర్థమని కొందఱు చెప్పెదురు. ఈవిషయమై సుప్రసిద్ధ విద్వాంసులగు తాతా సుబ్బరాయశాస్త్రిగారి యభిప్రాయము గమనింపదగియున్నది. దాని నీక్రింద వివరించెదను.

"గోత్ర మనగా—వంశములో గోత్రవంశ శబ్దములు పర్యాయములు. పురాణములలో ఋషులను గోత్రకరులని కొన్నిచోట్లను వంశకరులని కొన్నిచోట్లను వాడిరి. మరియు అపత్యము గోత్రమని ఋషులవాడుకలో కన్పడుచున్నది. అపత్య మనగా ఉత్తమలోకము నుండి పతనము లేకుండ చేయునది. గోత్ర మనగా స్వర్గమును రక్షించునది. అచట గోత్ర శబ్దమునకు స్వర్గమనియర్థము. కావున గోత్రాపత్యశబ్దములు పర్యాయములు. కొందఱు మన ప్రాచీన గ్రంథసంప్రదాయము నెఱుగక గోశబ్దమునకు ఆవు లను అర్థమునుమాత్రము సంగ్రహించి గోత్రశబ్దమునకు విపరీతార్థములను వ్రాసిరి. వంశాభివృద్ధి కలిగినగాని పితృదేవతల కుత్తమలోకము లుండవని యార్యుల యభిప్రాయము. ఈ యంశము భారతమునందలి జరత్కారుచరిత్రమువల్ల స్పష్టమగును. వంశములకు అందలి ప్రసిద్ధపురుషుల పేళ్లు పెట్టుటవాడుకైయున్నది." గోత్ర పదములో మూలస్థుడను నర్థము లేకున్నను నీరియభిప్రాయము ప్రకారము గోత్రపురుషులు మూలపురుషులే యని తేలుచున్నను క్రింద వివరింపబోయెడి కారణములను బట్టి గోత్రపురుషు లన్నికులములవారికిని మూలపురుషులు కారనియు వా రొకవేళ కొన్నికుటుంబములవారి కట్లుండినను గోత్రపురుషులు మతాచార్యులనియు మతాచార్యులకు సహాయులుగా దర్వాత నేర్పడినవారే ప్రవరఋషులనియు, వానిపై మతకర్తలే సూత్రర్షు లనియు జెప్పుటకు సాహసించుచున్నాను.

బ్రాహ్మణులలో రాజవంశములలో జనించిన విశ్వామిత్ర, ముద్గల, శునక, మిత్రయు, కణ్వ, విష్ణువర్ధన, హరీత, రథీతర, వీతహవ్యాదులు గోత్రపురుషులుగా నున్నట్లు ద్రావిడ బ్రాహ్మణవంశచరిత్రవల్ల తెలియుచున్నది. ఇంతేకాక మాంధాతృ, అంబరీషమహారాజులు కుత్సస, హరితస గోత్రీకులునైన ద్రావిడబ్రాహ్మణ వంశములకు ప్రవరఋషులుగా నున్నట్లు తెలియుచున్నది. ఈ రాజగోత్రములనుగురించి ద్రావిడచరిత్రకారు డిట్లు వ్రాయుచున్నాడు.

"విశ్వామిత్ర, శునక, మిత్రయు, ముద్గల, కణ్వ, విష్ణువర్ధన, హరీత, రథీతర, వీతహవ్యాదులను కొందఱు క్షత్రియులుకూడ గోత్రకర్తలుగ నున్నారు. వీరు క్షత్రియులుగ నున్నంతకాలము గోత్రప్రవర్తకులు గారు. వీరు తపస్సామర్థ్యముచే బ్రాహ్మణ్యమును బొంది గోత్రకర్తలయిరి." దీనినిబట్టి యీతడు పుట్టుకతో బ్రాహ్మణ్యము రాని కొందరు రాజులు బ్రాహ్మణత్వము స్వీకరించి బ్రాహ్మణ వంశములకు మూలపురుషు లైనట్లు భావించినట్లు కనుపడుచున్నది. విశ్వామిత్రగోత్రము లేక ప్రవర బ్రాహ్మణులలోనే గాక, క్షత్రి

యులలోను, వైశ్యులలోను, శూద్రులలోను స్పష్టముగ గన్పడుచున్నందున నీవర్ణములవారి కందఱకిని కౌశికుడు మూలపురుషు డనుటకు వీలులేదు. పైన నుడివినరీతి నీత డాయావర్ణములలోనివారికి మతాచార్యుడుమాత్రమే యైయుండెను. విశ్వామిత్రు డాంధ్రుడని యైతరేయబ్రాహ్మణము వచింపుచుండగా నాతడు ద్రావిడబ్రాహ్మణులకు మూలపురుషు డని చెప్పుటగూడ భావ్యముగా గన్పడదు. కోట శ్రీరామకవి సానందోపాఖ్యాన మను గ్రంథము రచించి యందు తాను కౌశికగోత్రజుడనని వ్రాసుకొనెను. ఈకవి శూద్రుడు. ఇంతేగాక వైశ్యులప్రవరలలో వసిష్ఠకుల గోత్రీకులకు వసిష్ఠు డనియు, కదంబకులగోత్రీకులకు కౌత్సు డనియు, క్రమశిష్టగోత్రీకులకు శరభంగుడనియు, ఘనకులగోత్రీకులకు కృష్ణుడనియు, భీమశిష్ఠగోత్రీకులకు జాబాలి యనియు, ఇక్ష్వాకగోత్రీకులకు మహాతేజస్సు డనియు, గణముఖకులగోత్రజులకు కశ్యపు డనియు, ముష్టికకులగోత్రజులకు ముచికుందు డనియు, శౌనకకులగోత్రీకులకు శౌనకుడనియు, మన్యకులగోత్రీకులకు మాండవ్యు డనియు, కణ్ణాంకకులగోత్రీకులకు కణ్వు డనియు, ఘంటకులగోత్రీకులకు పల్లవఋషి యనియు, జానుకులగోత్రీకులకు జహ్ను డనియు, విక్రమశిష్ఠగోత్రీకులకు విశ్వామిత్రు డనియు, సాంతాలకులగోత్రీకులకు వాల్మీకి యనియు, తుప్పాలకులగోత్రీకులకు తుంబురు డనియు, కుమారశిష్టగోత్రీకులకు ఉగ్రసేను డనియు, అనంతకులగోత్రీకులకు ఋష్యశృంగుడనియు, అగ్నిమంచకులగోత్రీకులకు యాజ్ఞవల్క్యుడును నిట్లే మరికొందఱుగూడ నున్నట్లు కన్యకాపురాణము వచించుచున్నది. ఇందలివారలలో నన్ని కులములవా రుండుటయు, బ్రాహ్మణ, క్షత్రియ, శూద్రవర్ణములలో గూడ నీ ఋషు లుండుటయు జూచినను వీరు మూలపురుషులుగాని, వంశములోనివారుగాని కారనియు, మతాచార్యులకు సహాయులుగా నేర్పరుపబడిన ఋషులే యనియు తోపకమానదు. ఋషిగోత్రములు అన్నికులములలో నున్నట్లిక్రింది యాధారములు గలవు. విశ్వామిత్ర, కౌండిన్య, భరద్వాజ, ఆత్రేయ, కాశ్యప, మానవ్యస, వసిష్ఠ గోత్రములు నేటికిని బ్రాహ్మణులలోను, క్షత్రియు లనువారిలోను గలవు. మత్స్యవంశ బ్రాహ్మణులకుగూడ కాశ్యపాదిగోత్రములే ఉన్నట్లు శాసనముల వల్లగూడ తెలియుచున్నది. (S. I.I. Vol.V, పుటలు ౪౨౭)

ప్రాచీనశాసనములను నిష్పాక్షికబుద్ధితో విమర్శించిచూడగా పూర్వకాలమున నీఋషిగోత్రము లన్ని కులములవారికి నున్నట్లు దృష్టాంతములు లభించుచున్నవి. నాగవంశ క్షత్రియులగు మన్నేరు పంక్యరాజును (శా.శ ౧౧౨౫ ప్రాంతీయుడు) సోమేశ్వరుడును (క్రీ. శ. ౧౧౧౪ ప్రాంతమువాడు) కాశ్యప గోత్రీకులని కుమారారామచాళుక్య భీమేశ్వరాలయశాసనమువల్లను, కృష్ణపురశాసనము వల్లను తెలియుచున్నది. పల్లవరాజులలోని రాజసింహ పల్లవేశ్వరుని కాంచీపురమునందలి కైలాసనాథస్వామి యాలయ శాసనమువల్లను, రెండవ సింహవర్మ అమరావతి శాసనమువల్లను మరికొన్ని యితర పల్లవరాజుల శాసనముల వల్లను(S. I. I. Vol. I, పుటలు ౧౨,౨౮) పల్లవులు భారద్వాజగోత్రీకు లనియు, అశ్వత్థామసంతతివా రనియుగూడ తెలియవచ్చుచున్నది. వీ రాకాలమున వృత్తినిబట్టి (ఆరవశతాబ్దము) క్షత్రియులుగా పరిగణింపబడినట్లు హరివంశమున్నగు పురాణములవల్ల తెలుసుకొనుచున్నాము. గంజాంజిల్లాలోని శ్రీకరణములకును, పాత్రులనువారికిని ఋషిగోత్రము లున్నట్లు ప్రత్యక్షానుభవమే గాక ప్రాచీనశాసనములు గూడ కలవు. శ్రీకరణమహాసేనాపతి కాశ్యప గోత్రజు డనియు, బచ్చిసేనాపతి పౌలస్త్య గోత్రజు డనియు, గోవిందదేవమహాపాత్రుడు భారద్వాజగోత్రజు డనియు వారి శా. శ. ౧౧౪౭, ౧౨౦౧, ౧౩౩౮ సం. లనాటి శ్రీకూర్మనాథదేవాలయ శాసనములవల్ల తెలియుచున్నది.

(S. I. I. Vol, V.)

పర్లాకిమిడిప్రాంతస్థులగు కాయస్థులకును, కాపులకును ఋషిగోత్రములే శాసనములలో గలవు. బుడుమూరి దామినాయకునికొడుకు చోడగంగదేవర (శా. శ. ౧౦౭౮ ప్రాంతీయుడు) ఆత్రేయగోత్రు డనియు, పంచాది నారదనాయడు భారద్వాజగోత్రీకుడనియు (ఇతడు ౧౩౯౩ శకమునాటివాడు) ఉరలాన కూర్మినాయకుడు (శా. శ. ౧౧౯౫ ప్రాంతీయుడు) హరిగోత్రజుడనియు, సూరునాయకునికొడుకు కాపుమేగాపనునతడు (శా. శ. ౧౧౯౭ ప్రాంతపురుషుడు) పారాశర్య గోత్రీకుడనియు శ్రీ కూర్మములోని కూర్మనాథాలయ శాసనములవల్ల తెలియుచున్నది. (S. I. I. Vol. V, పుటలు ౩౯౭, ౪౫౮,౪౭౪)

చంద్రవంశరాజులలోని వాతాపిచాళుక్యులు మానవ్యసగోత్రీకు లనియు, హారీతపుత్రు లనియు రెండవకీర్తివర్మశాసనము మొదలైనవి తెలుపుచున్నవి.

(భారతి. శ్రీముఖ సం.)

వైశ్యులప్రవరలలోనేగాక గోత్రములలో గూడ ఋషిగోత్రములు శాసనములలో నున్నవి. శా. శ. ౧౧౨౩ సం. నాటి భీమేశ్వరాలయశాసన మొకటి మాండవ్యగోత్రీకుడను ప్రోలిశెట్టి వ్రాయించినది కానవచ్చుచున్నది. (S. I. I. Vol. IV, పుట ౪౪౫) ఇతడొకవేళ వైశ్యుడుగాక నేశెట్టియో యనగా సాలిశెట్టి, బలిజశెట్టిలలోని వాడైనను వారికి ఋషిగోత్రము లున్నట్లు కనుపడుచున్నదిగదా. ఇదిగాక యాదవరాజులలోని కాటమరాజు తాత వల్లురాజు ఆత్రేయగోత్రోద్భవుడని దశకుమారచరిత్రలో గలదు. బోయలను బిరుదనామముగల్గిన యాదవులు కొందఱు బ్రాహ్మణులైనట్లును, వారిది కౌండిన్యగోత్రమనియు క్రీ. శ. ౬౭౩ సం. నాటి సర్వలోకాశ్రయమహారాజు శాసనము (ఎపిగ్రాఫియా ఇండికా సం. ౮, పుట ౨౩౬) వచించుచున్నది.

భట్రాజులు (వీ రిప్పటిశూద్రులలో జేరినవారు) గూడ నేటికిని కాశ్యప, భారద్వాజాది ఋషిగోత్రీకులుగనే యున్నారు. బ్రాహ్మణులుగా నుండి, భారద్వాజగోత్రీకులగు

కమ్మకులజులనుగురించి క్రీ. శ. ౧౧౦౦ సం. నాటి రెండవ అమ్మరాజవిజయాదిత్యుని కొర నాటి శాసనమును, అమరావతిలోని మరియొక శాసనమును వచింపుచున్నవి. వ్యాసవిస్తరభీతి నవి యుదాహరింపబడుటలేదు. పురాణములలో భార్గవుడు కొన్నికులముల వారిని బ్రాహ్మణులుగా నొనర్చెనని వ్రాసియుండుట నెల్లరెఱిగినదే. కమ్మవారికిఁగూడ మొదట ఋషిగోత్రము లుండెననియు, బౌద్ధ జైన మతాంతరులై తిరిగి బ్రాహ్మణమతమున జేరినప్పుడు గ్రామగోత్రము లేర్పడినట్లును ప్రాచ్య శాసనములవల్లను, యిప్పటి అనుభవమును బట్టియు తెలియుచున్నది.

వీనినిబట్టి చూడగా నార్యులు మొదట తమమతములో జేరినవారి కెల్లరికిని అనగా ఆంధ్ర, ద్రవిడ, మహారాష్ట్ర, ఉత్కళ, ఘూర్జర, కర్ణాటాదిదేశములలోని పలుతెగల వారికిని ఋషిగోత్రములనే యేర్పరచినట్లును, ఆఋషులే యాతెగల లేక కులములవా రందరికిని మతాచార్యులుగా నుండి గోత్రపురుషులు (అనగా వర్గ మేర్పరచువారు)గా నెంచుకొనిరనియు, వారికి మతవిషయములలో దర్వాత సహాయులుగా నుండినవారే ప్రవర ఋషు లనియు తెలుసుకొనవలసియున్నది.

ఆర్య లాకాలమున నొకకులములోనుండి మరియొకకులములోనికి బోవుచున్నట్లు మతానుసారముగా వివర కన్నికులములవారిలోను ప్రముఖులు ఋషు లగుచుండి మతబోధకులగుచుండినట్లుకూడ పైవిషయములనుబట్టి నూహింపవచ్చును. కౌణ్యశతపథ బ్రాహ్మణమునందున్న యీక్రిందివాక్యముకూడ దీనినే ప్రకటపరచుచున్నది.

“సో యజ్ఞాయ చ్ఛందోభ్య స్తస్మా ద్యద్యత్ర బ్రాహ్మణో దీక్షతే రాజన్యోవా వైశ్యోవా బ్రాహ్మణ ఇత్యేవ నవాహూ కేతర్హి, బ్రాహ్మణో జాయతే.”

బ్రాహ్మణుడైనగాని వైశ్యునిగాని క్షత్రియునిగాని వేదదీక్ష యిచ్చి క్షత్రియునిగాని యజ్ఞదీక్షనిచ్చి బ్రాహ్మణునిగాను చేయవచ్చునని యీవాక్యార్థము. ఆర్యులు త్రాగు లిట్లే బ్రాహ్మణులై యుండిరి. పైవిషయములనుబట్టి నేటిబ్రాహ్మణులలో నన్నివర్ణములవారును గలరనియు వారందరు వృత్తివల్లనే బ్రాహ్మణులై తమతమ మతాచార్యులై యన్నివర్ణములకును స్వర్గము గల్పించు గోత్రపురుషులును, ప్రవరపురుషులును, వీరి పై ముఖ్యాంశములను సమర్థించునట్టి కొందఱు సూత్రపురుషులును నైరని దీనివల్ల స్పష్టమగుచున్నది.

ఇట్లార్యులు తమ మతానుసారముగ సూత్రాదుల నేర్పరచి, తమమతము నన్నిదేశములలోను (ఆంధ్ర, ద్రావిడ, మహారాష్ట్ర, ఘూర్జర, కర్ణాట, ఉత్కళాదులు) వ్యాపింప జేసుకొనుచువచ్చిరి. దీనినే యాంధ్రులవలంబించి వారిలో నేకమైపోయిరి. ఇదియే గోత్ర సూత్ర ప్రవరల రహస్యము.

కుబేర పుష్పకం

పూ. వెంకటరమణయ్య

శుద్ధస్ఫటికంలా ఉంటుంది; ఆ నైర్మల్యాని కవధి లేదేమో అనిపిస్తుం దామెను చూస్తే; చలవమల్లు పంచ ముసుగూ, మారుపైటా, తెల్లని శరీరచ్ఛాయా, అడవిమల్లెలాంటి యౌవనశరీరసౌష్ఠవం, నొసట విభూతి పుండ్రం, — పాపం! ఆవిభూతిజాడను తీర్చుకొని మరీ నిలువునా పరుగెను తూంది - మరకతరేఖలాగు పచ్చబొట్టు తిలకం - వేలికో ఉంగరం ఉంది. దానిలో ఏదో చిత్రరచనకూడా ఉంది - శ్రీరామపంచాయతనమో ఏమో. మిలమిలలాడుతూన్న. ఇత్తడి పూజాపాత్ర చేతపట్టుకొని అనుదినమూ వస్తుం దామె సుందరంగారిపెరట్లోకి. ఆమె శుద్ధతా, ఆ శ్రద్ధా, ఆ శరీర సౌష్ఠవం అన్నీ వింతగా చూచేది సుందరం "రా! జానకీ, చూం డొసంది పద్మా లన్నీ నీకోసమే విడిపెట్టున్నాయి, ఎలా పలుకరిస్తున్నాయో నిన్ను? కోసుకో! నీ కష్టమిటి?"

"అక్కా, ఆ చిన్న మొక్కను పూచినపూలు నీపూజకు పనిలేస్తా; నాకెందుకవి కోసుకొనిపోతా" అన్నాది చిల్లిమొలకగుత్తిగా జానకి.

పోయిష్టమే. నీకు కావలసినన్ని పూలే కోసుకొనిపో. నమ్ముతావో నమ్మవో నీకోసమే పూలమొక్క లింత జాగ్రత్తగా పెంచుతున్నాను. లేకపోతే నాకెలా? ఆచారమా? పూజా? పునస్కారాలా? ఆఁ! అలా వెళ్లకు జానకీ! ముళ్లకంచె నూట్లు పెట్టేడు, నాడు-మాలీవాడు.

ఆ ఉదయపునీరెండలో ఆ తెల్ల పంచ పైటముసుగులోనుండి తెల తెల్లని ముంజేయి ఆ తెల్లని పూల మీదికి చాచి ముత్తెపుచిప్పలలాంటి గోళ్లతో ఆపూలు చిదుముతూ ఉంటే జానకిని వింతదృశ్యంలాగు చూచింది సుందరం-ఏదో నైర్మల్యం- ఏదో దేవత్వం-ఆపరిసరాలంతా నిండి కనిపించేది. పూలతో సజ్జ నింపుతూ ఉంటే సుందరిహృదయం నిండిపోయి నట్టనుకునేది-పూలన్నీ కోసి ఉంగరపువేలితో ముసుగు చెవులంట సవరించుకుంటూ, వాల్గన్నులలో నుండి దృష్టి పూలసజ్జమీదికి జాలుగా విడిచి కాస్తకాలాని నిలిచి, "సుందరమ్మక్కా, వెళ్లదునా?" అని జాలిగా అంది జానకి.

"ఆఁ వెళతావా?"

ఏమో ఆలోచిస్తూంది సుందరం- అంత శ్రద్ధగా ఆమెకు జవాబు చెప్పకుండా ఆమెముఖం చూస్తూ నిలబడిపోయింది. "ఆఁ! అయితే, జానకీ, సరేగాని చెక్కిలచెమట గాబోలు! తుడిచేసుకో! వెళతావు మరీ. ఇంకా వండుకోవాలి కాబోలు!"

"లేదు, ఈరోజు ఏకాదశి కాదూ? భోజనం చేయను గదూ. వడపప్పు కలుపుకుంటా సాయంకాలం."

"ఔనుకాదూ? ఆమాటేమరచిపోయాను, సరే వెళ్లు మరి పూజా విధానం ఉందిగా!"

సజ్జలో పూలుసర్దుకుంటూ నేల చూచి తాపీగా అడుగులు పెడుతూ జానకి వెళ్లిపోయింది. ఆమెవేపే అలా చూస్తూ నిలబడి సుందరి, ఆమె ఇల్లు దాటేక, అలసటగా నిట్టూర్చింది. జాలిచేత ఆమె నిలువునా ఝల్లనకదిలింది. "పాపం చిక్కతే పాలుగారే చిన్నారివయసు! ఆ నిర్మలశరీరసౌష్ఠవం - ఆనిర్మలహృదయం, ఆనిర్మల భక్తి, ఆనిర్మలాచారం పాపం! ఉపవాసంతో దినమంతా శుష్కించాలి కాబోలు! వడపప్పు..."

* * *

"ఏమేవ్ - ఇవేళ పదిగంటలకే కచేరీకి వెళ్లాలి. ఏం; ఇంకా వంట ప్రయత్నమే చేసినట్టు లేదు.

"ఇదిగో! చేసేస్తాను"

త్రిపురాంతకం - కలక్టరుకచేరీలో గుమాస్తా, సుందరిపెనిమిటి, ముప్పదేండ్లలోపు వయసువాడు. ఎప్పుడూ ఉత్సాహంతో కాలంగడిపే సంతుష్ట హృదయుడు, సుందరిమీద మంచి ప్రేమ. సుందరానికీ వానిమీద మంచి ప్రేమా, చనువూను. తూచాలు తప్పకుండా గడియారంలాగు సంసారం త్రిప్పుకుంటూంది. సుందరి కాపురానికి వచ్చి నాలుగయిదేళ్లవుతుంది. ఆమెకూడా సంసారం అంటే సవిలాసంగా త్రిప్పుకుంటూంది గానీ,

అదో భాగంగానూ, బాధ్యతగానూ ఆలోచించేదికాదు. పిల్లామేకా లేదు; పెద్దాపిన్నా బంపటం లేదు. త్రిపురాంతకంరాబడి తామతినా, ఒకరికి పెట్టటానికా చాలును.

"ఏమిటే అలావిచారంగా ఆలోచిస్తూ బియ్యంగడుగుబుట్ట కదపకుండా నిలబడిపోయావు నూతిదగ్గర?"

మెల్లగా ఊగుతూన్న నడకతో త్రిపురాంతకం వచ్చి నిలచేడామెను వింతగా చూస్తూ.

"ఆఁ! ఏమీ లేదండీ!" బుట్ట రెండుమూడుసార్లు కుదిపి నిట్టూర్చింది. నీరువంచుతూ ఆనీటిధారవైపే అలా వంగి చూస్తూంది. త్రిపురాంతకం కత్తిపీట ముందు వేసుకొని కూరలసజ్జా మూతయెత్తి కూరలెంచుతూ, ఎన్నో వంటవిషయమయిన ప్రశ్నలడుగుతున్నాడు సుందరాన్ని.

"అబ్బ! ఏదో ఒకటండీ. ఈ పాడుపొట్టకేం తిన్నాపాయ తెస్తేరూ. ఏమి టూరికే స్వయంవరోత్సవం సాగిస్తున్నారేమిటి?"

దడదడా వంటయింట్లోకి వెళ్లి సన్నగిల్లిన ప్రొయ్యి రగిల్చింది సుందరి. ఆమె కేం తోచలేదు. ఆలోచిస్తూంది, తొట్రుపడుతూంది.

"ఏమిటో! సుందరివేళ అలాగుం"దన్నాడు త్రిపురాంతకం, తరిగిన కూర వంటయింటి పొదిగట్టున వంగి పెడుతూ. అతని చూపులు సుందరి మీదే ఉన్నాయి.

ఎసరు మరుగుతూంది. సుందరి హృదయమూ మరుగుతూంది, కుతకుతా ఉడుకుతూందికూడాను. త్రిపురాంతకానికి జవాబు లేదు. ఏదో నిరాశతో, నిస్త్రాణతో నిస్పృహతో కనబడుతూంది సుందరం. భర్తకు వడ్డనచేసింది. భోజనానంతరం ఆకులు మడిచియిచ్చింది. కచేరీకట్ట అందించింది. ఆతని నంచకం పెట్టి వీధితలుపు గడియ వేసుకొని వంటయింట్లోకి వెళ్లి భర్తవిస్తర్లో నాలుగూ వడ్డించుకొని ఆ పీటమీద కూర్చుంది. యంత్రంలాగే కదుల్తూంది గాని ఆమె నేదో ఆలోచన కళవళ పెట్టేస్తూంది.

తలపులు వారించుకోబోతూంది, తట్టుకోలేకుండా ఉంది. అన్నం కలుపుకొని అభిఘారం చేసికొని కడి ఒకటెత్తి నోటిలో పెట్టుకొంది. ఆమె కేమీ రుచి పట్టినట్టు లేదు. కడి నోట నమలకుండా మ్రింగబోయింది. దిగలేదు. చెంబెత్తి మంచినీళ్లు త్రాగింది. అన్నం దిగిపోయినా ఆమె గొంతుకలో ఏదో పచారు చేస్తూంది [illegible] బిగిసి భారంగా.

ఆమె కడుపునిండా అన్నం తిన్నదో లేదో ఆమె గుర్తించలేదు. వాలాయతగా, అయిందనుకొని ఆకు మడిచి అవతల పారవేసింది.

ఏదో దుఃఖం, ఏదో అనుతాపం, ఏదో ఆక్రోశం అలా తరంగాలుగా ఆమెను నిలువునా కలతపెట్టి పోతూ పాకుతూంది. [illegible]

తివాసీవేసికొని ఆకులకట్టముందుంచుకొని చెక్క నోట నవలిస్తూంది. చెక్క నమలేదు; ఆకులకు సారమే లేదు.

ఈనెతీసిన ఆకు ఇట్టె తీసి నేలను జారవిడిచేసింది. పరిసరాలే చూస్తూందిగాని ఆమెదృష్టిమాత్రం అక్కడ లేదు. ఎవరో వీపువిూద పట్టినట్టు త్రుళ్లిపడి లేచింది. గబగబా వెళ్లి వసారగదితలుపు తెరచి బల్లమీదనున్న అరటిపళ్లపెటక చేతపట్టుకొని ఈవలకు వచ్చింది. వీధితలుపు చేరవెట్టనేనా చేరవెట్టకుండా ఆ అరటిపండ్లనే అపురూపంగా చూస్తూ క్రొత్తహెచ్చరికతో [illegible] నుండే జానకియింటికి వెళ్లింది.

జానకి చిన్న సీమవెండిగిన్నెలో కొంతెడు పెసరపప్పుపోసి కడుగుతూంది నడుంవంచి నేల చూస్తూ.

అరటిపళ్లపెటక పైటకొంగులో దాచి "జానకీ!" అంది వెనుకపాటున నిలిచి సుందరి.

జానకి త్రుళ్లిపడి వెనుదిరిగి చూచి విస్మయంగా "ఏమక్కా? ఏం కావాలి?"

"నీవే కావాలి."

"నేనిప్పుడిదాకా నీదాననేగా? నాకిం కేలంపట ముందిగనకా?"

సుందరికన్నులలో నీరు తిరిగినట్టయింది. చేతిలో అరటిపళ్లు పట్టుకొని చిన్నబోయింది. ఆ హృద్వ్యథలనే గమనిస్తూన్న జానకి, కొంగి పోయిందీ అరటిపండ్లపూచి. సుందరి [illegible]

జానకీహృదయం కొలతపాత్ర కాజాలిందికాబోలు.

రెండుచేతులూ ముందుకు జాచి "నాకేనా?" అంది జానకి. ఆమె అమాయికత్వానికి మతిపోయింది సుందరికి. అప్పట్లే ఆమెచేతిలో పడేసి వస్తానంటూ గిర్రున తిరిగి తనయింటి లోనికి వెళ్ళిపోయింది సుందరి. తలుపు చేరజొట్టి లోపల కెలా వెళ్ళిందో — పడుకగదిలో మంచంమీద మెత్తని దిండులో తలదాచికొని వెక్కి-వెక్కి-ఏడువ నారంభించింది.

"జానకి, పాపం సృష్టిలో నున్నది. సృష్టే ఆమెకు ఉత్తచేయి చూపింది. సహాయ మపేక్షిస్తూ చేమోడ్చని కాబోలు మొండిచేయే చూపింది." ఆమె ఎంతసేపలా తలచుకుంటూ వెక్కి-వెక్కి- యేడ్చిందో తలగడా మూసువంపులదాకా కన్నీటితో తడిసిపోయింది. ఆమె గొంతు వారిపోయినట్టు పొడిపొడిగాఅయిపోయింది. అలసటతో ప్రక్క-లెగిరి యెగిరి ఊపిరులు తొట్రుపడుతున్నాయి. వణికి వణికి పెదవులు వేడిగా తోస్తున్నాయి. ఆమె అంతరంగం గాలివాన వెలిసిన అకాశంలాగు తేపకొంటోంది. ఆమె దిగ్గన లేచి మంచం నడుమ కూర్చుంది; పడుక్కుంది. నిద్రలో కాస్త విశ్రాంతి పొందుదా మనుకుంది. నిద్ర పట్టక లేచి కూర్చుంది. పైటచెరగుతో కనులొత్తుకుంది. ఏదో సమస్య ఆమెలో రేగింది, ఏదో ప్రత్యేకసత్వం, తనలో ప్రవేశించిన ట్టనుకుంది.

"పాపం! 'వేరులంపటం లే' దని ఎంత జాలిగా అంది జానకి. ఔను, ఏదీ! అయ్యో!" నిట్టూర్చింది సుందరి. కూర్చుంది దిటవుగా మంచం నడుమ. గోడనున్న గడియారం గంటలు కొట్టింది మూడో నాలుగో. కన్నులు విశాలంగా విప్పి పడుకగది అంతా కలయచూచింది. ఏదో సహాయంకోసం, క్రొత్తగా ఆగది చూస్తూన్నట్టు, గోడను పటాలు, అద్దాలు, నేలను మేజా. మెత్తని పరుపులు దిండ్లు, పూలు, అగరువత్తులు, పచ్చిచందనం, ఫలాహారాలు...ఏమిటిది ?...పడుకగది ! ...ఆఁ! ఇది నాది...ఎల్లా - తెచ్చినానా? ఎక్కడనుంచి? అయ్యో - జానకి...పాపం జానకికుటీరం! ఆనాటి జానకి పర్ణకుటీరాన్ని జ్ఞాపకంతెస్తూంది అన్నీఅక్కడే 'వేరులంపట మేముంది?' అంది! అబ్బ ఆమెచూపూ, ఆమాటలధ్వనీ తలుచుకుంటే నాకు ప్రేవులు నులుచుకున్న ట్టవుతూంది పాపం! జానకి - ఏంపాపం చేసింది? ఏంద్రోహం ఎవరికి చేసింది? ఎందు కింతశిక్ష? ఎవరు విధించేరు?" దిగ్గన మంచం దిగి పైట సవరించి దిద్దుకుంటూ అద్దంలో నీడ అప్రయత్నంగా చూచుకొంది. ఆమె కానీడలో జానకి కనబడింది. జాలిగా తలవంచుకొని బల్లమీదికి చూపులు పరపింది. గాజుపళ్లెంలో గంధంపొద్ద.

జానకినిర్మలముఖంయిన చెక్కు-లా రెండిటా కదలుతూన్న ట్టనిపించింది. గాఢంగా నిట్టూర్చింది సుందరి. ఏమిటి చేయడం? ఏమీ తోచదు! ఏపని మీదికీ బుద్ధి వెళ్లదు. ఎవరిసహాయం అపేక్షించడమో తెలీదు. ఎందు కీనేరంలేనిశిక్ష? ఎవరు విధించేరు? ఎలా తలబడ్డ దీవిధి? కిరకిరలాడి గిజుకొనిపోయింది సుందరి. ఆఅవస్థలో ఇక నొక అరనిముషమయినా నిలువలేనంతకటకటంపడ్డది... "ఆఁ! సంఘం! ఇదా! సంఘమంటే ఎవరు? ఎవరు? నేనూ నువ్వూ!" భర్త ఆమె కన్నులయెదుట నిలిచిన ట్టనుకుంది. "సంఘం మీరూ నేనూనా? - ఔను మనమే - ఈ ఉసురు- ఈ అమాయికపుదుఃఖం, ఈచిత్తక్షోభ, ఈ ఎడతెగని కలతవడ్డ సముద్రఘోష, వినిపించుకోదూ సంఘం? సంఘం ఎవరు? నేనూ ఆయనానూ. ఏదీ ఆయన? కచేరీ, గంటలనియమం! ఎవరి ఘోష వారిది. లోకం తన సందడిలో చెవుడువోయింది. అబ్బ! ఎంత ఘోష! మేమే సంఘం - సంఘం- సంఘీభావం." గోడ నున్న వాచీ చూచింది, "అయిదు! ఇంకా పావుగంటకి ఆయన వస్తే సంఘ మవతాను. సంఘాని కింత నెత్తికెల్లా? తన కనురెప్పల నీడలో మల్లెపువ్వు విడబారుతూ నలిగిపోతూంది. ఇనుపరెప్పలు నిప్పులు చూస్తూంది. చల్లాన్నే కరుణ! ఒక చిన్న తుపారం! ఒక చిన్న జల్లు! ఒక ప్రవాహం. ఎందుకు కూడదూ?" అంది సుందరి గట్టిగా.

తలుపు తెరచికొని వస్తూన్న త్రిపురాంతకం ఆమాట విని "ఏం

దుకు కూడదుగా! కూడునే" అన్నాడు తనకు సహజమయిన సంతోష ధోరణిలో, ధ్వనితో.

త్రుళ్ళిపడి వాని కెదురుగా వెళ్లబోయి జానకి గడగుమ్మంలో ఆగిపోయింది. ముందువెనుకల కొట్టాడుతూంది ఆమె హృదయం.

"సుందరీ!" పిలుస్తూ ముఖం చూచి త్రుళ్ళిపడి తెల్లబోయి నిలబడిపోయాడు, త్రిపురాంతకం.

"కళ్లూ మొగమూ ఏమంత ఎర్రగా ఉన్నాయి? ఇంతసేపూ ఏడుస్తున్నావా? జుట్టమీ అంత చింకిరయిపోయింది," (చేరబోయి) ఏమిటి చెప్పు. నిన్ను నేనేమన్నా అన్నానా?"

"అయితే నేను నొచ్చుకుంటానా?"

"మరేమిటి?"

"ఏం లేదూ. ద్రోహం చేసిన హృదయానికి శాంతి ఉండదుగా?"

"ఏమిటో నీమాట నాకు బోధపడలేదు."

"సంఘు మంచు మనమేనా?"

"మనమూ, ప్రకృతికొంచమూను."

"మనం అనుకోకుండా చేస్తున్న ద్రోహం మీరెప్పుడేనా గుర్తించారా?"

"ఏమిటో?" నవ్వబోయాడు త్రిపురాంతకం.

"నవ్వుతాలుగాదు. నేనిలా ఏడుస్తూఉంటే మీకు నవ్వొలానస్తూంది?"

"సారపాటు! అది ఎలా గురించి అసలు సంగ ఏమిటో చెప్పు"

"జానకి - పాపం!... నాకు మాటలు తేమలకుండా ఉన్నాయి."

"ఏమిటో కొంచెం చెప్పు నేను మిగిలింది గ్రహిస్తాను."

"జానకి, సృష్టికే దూరమయిపోయి ఎలా ఉసురువానపలసినదేనా? త్రోపలేమా? ఆమెకు...ఏదేమిటో నాకు చెప్పడం వచ్చిందికాదు; కొంత చరియలో వాగులాగు నాకు దుఃఖం పొంగిపొరలివచ్చింది."


"సరే, పోనీ, నీకు దుఃఖం ఉపశమించాలంటే మన మేంచెయ్యాలో? నే నేంచెయ్యాలి?"

"ఆమెను మనయింట్లో ఉంచుకొనికనురెప్పలలో పెట్టకూలేమూ? చేసిన అపచారానికి ఉపశాంతి—"

"ఓ! రాణి, ఇందుకేనా ఇంత ఏడిపోతున్నావు - ఇదో పెద్దకార్యమా?"

* * *

"సుందరీ! మగవాని మనస్సు కుబేరపుష్పకం! తెలిసిందా."



మంచుపాట

కుందుర్తి నరసింహారావు

వ్రాసినపద్యముల్ జెరిపివైచితి నీ దరహాసచంద్రికల్
లేశము దానిలో ప్రతిఫలింపమి; ఈ మధుమాసపర్వతో
ల్లాసము నీనిరంతరవిలాసమనోజ్ఞగరుచిన్ వహించి నా
కోష మఱి కఠానిపలుకుల్ కురిపించెడి తానె కావ్యమై ?

ఈమధుమాస శోభ ద్విగుణీకృతమైనది మంచుకొండపై
ఘూర్ణిన కర్పూరమ్మున గుబులొ్కను వాసనవోలె సుగంధ ధా
త్వామృత సేచనార్ద్రి కుసుమాగ్ర నట ద్ధిమబిందు మౌక్తిక
స్తోమ మినాంశుకుందనరుచుల్ శతధా విరజిమ్మ నేర్చునన్.

కంటికి మంటి కేకనదిగా విలపించెడి నా యెడందకున్
జంటగ నిల్చి యేడ్చు హిమశైల సుహృద్వ్యథ యంచు కావ్యమం
దంటిని గాని మున్నది యథార్థము గాదు; రసార్ద్రమూర్తు ల
న్నింటి సమాహ్య హాస్యమయలే యొనరించు నితం ధకేయుడై.

తెమ్మెర మాటలన్ జెరిపితిన్ మును వ్రాసిన పద్యముల్ సమ
స్తమ్ము నసత్యపుం దోసగుదాక, భవద్దరహాస రూప స
త్యమ్మొక డీ యనంత జామిధామమునన్ జనియించి సర్వలో
క మ్మెగ బ్రాకు చే డమృతకావ్య మనోజ్ఞకళాప్రసన్నమై.

నే నిక నెన్నడుం బలుక నీ కమనీయ హిమావనీధర
ప్రాణసఖుండు పాడు మని యాజ్ఞ సమీరునిచేత బంపనం
గాని, విషాద గద్గద వికంపిత కంఠ నిశాంత ముక్తమై
ప్రాణము పోయినన్, దిశలు బ్రద్దలుగా నెద యార్చి వ్రచ్చినన్.

[illegible]

తెనుఁగు వ్యాకరణము - కొన్నివిశేషములు

చిట్టి సాంబమూర్తిశాస్త్రి

వ్యాకరణములయొక్క ప్రయోజనమును గూర్చి పలువురు పలువిధములగు నభిప్రాయములు గలిగియున్నారు. ప్రజలవ్యవహారము ననుసరించి పదములు క్షణక్షణము విపరీతములగు మార్పులు బొందకుండ నెల్లప్పుడు నొక్కరీతిగానే యుండునట్లు నియమించుట వ్యాకరణముల ప్రయోజనమని ప్రాచీను లందురు. నవీనులు వ్యాకరణములు భాషను నియమింప నెంతమాత్రమును సమర్థములు గావు. భాష ప్రవాహమువంటిది. దేశకాలపాత్రభేదములవలన నయ్యది మాఱుచునేయుండును. ఆయాకాలములందు దేశములందును భాషకు సంభవించినమార్పులను గన్నుల కగపడునట్లు ప్రదర్శించుటయే వ్యాకరణముల ప్రయోజనమని యందురు. ఈ రెండుపక్షములవారికిని భాష నుపయోగించుటలో గొంతయభిప్రాయభేదమున్నను పదముల వ్యాకరించు విషయమున మాత్రము మార్గ మొక్కటిగానేయుండును. ఇరువురును బద ముచ్చరించినంతనే దానికి ప్రకృతి యేది, ప్రత్యయ మేది, యనియే చూచెదరు. రచించుపట్ల నందరు నేకాభిప్రాయము గలిగియే యుందురనుట వాస్తవము.

పదములకు సమగ్రముగ వ్యుత్పత్తిని దెలుపు వ్యాకరణములన్నింటిలోను సంస్కృతభాషకు సంబంధించినపాణినీయము మిన్నగానున్నది. ఆభాష చిరకాలముక్రిందటనే వ్యవహారభ్రంశమొందుటచే నందలి వ్యుత్పత్తులను చక్కజెలుపుట కవకాశము లభించినది. దేశభాషలన్నియో యింకను మార్పులనేకములు పొందుచున్నవి, పొందనున్నవి. కావున వానికట్టిసమగ్రవ్యాకరణము సమకూడనేరదు. ఆంధ్రవ్యాకరణముల విషయమున నభిప్రాయభేదము లధికముగానున్నవి. ఎవ్వడో కవిరాక్షసుడట! నన్నయభారతము తొలి మూడుపర్వములందు ప్రయోగించినపదములు దక్క నితరములు ప్రయోగింపరాదని నియమించివేసినాడట! ఆంధ్రశబ్దచింతామణి, అథర్వణకారికావళి, మొదలగునవి ప్రాచీనులు రచించినవ్యాకరణములు. వానిరచించినవారు కేవలము సంస్కృతపండితులు, వైయాకరణులు నగుటచే దమకృతులను గేవలము సంస్కృత వ్యాకరణమర్యాద ననుసరించియే రచించిరి. నవీనులగు శ్రీమాన్ పరవస్తుచిన్నయ్యసూరిగారుగూడ తమ బాలవ్యాకరణమును గేవలము సంస్కృత వ్యాకరణమర్యాదనే రచించిరి. సూరిగా రంతకుముందటివారికంటె గూడ నెక్కుడుగా బాణినీయపరిభాషలను సంజ్ఞలను దమగ్రంథమున నుపయోగించిరి. వర్తమానకాలమున నాంధ్రభాషాపండితుల కెల్లరకును గొప్పప్రామాణికులు శ్రీ చిన్నయ్యసూరిగారే. శ్రీమాన్ బ. సీతారామాచార్యులుగారు సూరిగారి గ్రంథమునందలి లోపములు బూరించి దానిని సంపూర్ణ మనదగునట్లు త్రిలింగలక్షణశేషము రచించినను ప్రామాణికత్వమున సూరిగారి కించుకతక్కువగానే చూడబడుచున్నారు. వారెల్లరును రచించినవ్యాకరణములన్నియు గేవలము నిరంకుశముగా భాషను శాసించుటకే యుపకరించునుగాని దేశకాలాదిభేదములచే బదములపరిణామమును దెలిసికొనుట కంతగా నుపకరింపవు. ఇప్పుడిప్పుడు కొందఱు ఆంగ్లభాషాపండితులు ఆంధ్రభాషలో సహితము కొంతపరిశ్రమము గావించి భాషాపరిణామము దెలుపుచుండుట శుభసూచకము. పాణిన్యాచార్యుడు తనకు వశపడినంతవఱకు ప్రకృతిప్రత్యయవిభాగము గావించి శక్యముగానివాని నవ్యుత్పన్నప్రాతిపదికలుగా వదలివేసినాడు. ఎవరియిచ్చ కుస్ఫురించినరీతిని వారు రూపకల్పనముచేసికొనుటకు వివిధములగుగణములసృజించినాడు. ఉణాదులు, పృషోదరాదులు, శకంధ్వాదులు, మొదలగుగణములు వక్తలబుద్ధివిశేషమువలన గామ్నాయప్రాయములగు శబ్దముల గురియుచున్నవి. ప్రస్తుతము ఆంగ్లాంధ్రపండితులు గూడ దమతమబుద్ధివిశేషముల్ల వినియోగించి శబ్దముల తత్త్వము లోకమున కెఱింగించుచున్నారు. పండితులు గమనింపవలసిన కొన్ని విశేషములు నాకు స్ఫురించుటచే వాని నీక్రింద బ్రకటించుచున్నాను. పండితులు వానియాథార్థ్యము విమర్శించి లోకమున కుపకరింతురుగాక!

విభక్తిప్రత్యయములు

ప్రాచీనకాలమున బదములకు బరస్పర సంబంధము దెలుపుటకు కొన్నిపదములనే యుపయోగించెడివారనియు, కాలక్రమమున శీఘ్రోచ్చారణాదికారణములచే నాసంబంధము దెలుపుపదములు క్షీణించినవనియు, లుప్తశేషములే యిప్పుడు ప్రత్యయములని వ్యవహరింపబడుచున్నవనియు పండితులు చెప్పుచున్నారు. ఈవిషయము మన ఆంధ్రవైయాకరణులుగూడ నెఱింగినట్లే యగపడుచున్నది. వారు కంఠోక్తిగా నీవిషయము చెప్పకున్నను వారు గ్రహించినప్రత్యయములవలన దెల్లమగుచున్నది. స్పష్టముగా నిర్ధారణము చేయవలయునుగాని డు, ము, వు, లు మొదలగు వానిని ప్రత్యయములుగా గ్రహించినారు. ఉండు, కూడు ధాతువులక్త్వార్థరూపములగు ఉండి, కూర్చి మొదలగువానిని గ్రహించినారు. కావున వైయాకరణులు వాని బాగుగా నెఱింగినదియే యని చెప్పవచ్చును. విభక్తిప్రత్యయము లన్నింటిలోను "లు"వర్ణకము మాత్రము బహువచనమని యందరు చెప్పినారు. అది కేవలము ప్రథమావిభక్తియందే వచ్చునని గూడ జెప్పిరి. ద్వితీయాదిబహువచనములందు లడాగమమని వేఱుగా నొకలకారాగమముగా విధించిరి. "లు"కారము అన్నివిభక్తులందును బహుత్వద్యోతకముగా నుండుననియు దాని కితరవిభక్తులు పరముగునపుడు ఉకారమున కకారము దేశమగుననియు విధించుట సమంజసముగా నుండునని నా తలంపు.

వ్యావహారికభాషలలో "వృక్షములుచేత" "జన ములయొక్క" మొదల కొన్ని ప్రయోగములు సామాన్యముగా నున్నవి. ఎప్పుడే నక్కడ "లు" వర్ణ ముండియుండకున్న నట్టివ్యవహార మెట్లు సంభవించును? ఎట్టిమయిట "లు"వ ర్ణముగానే యుండి కాలక్రమమున నాఉకార ముకారముగా మారియుండును. అప్పుడు లాక్షణికులు అలకారము నాగమముగా విధించి యుందురు. వారు సాగమముగా చేర్కొ నుట కొక్క హేతువుకూడ గలదు. ప్రత్యయాంతమునకు ప్రాతిపదికసంజ్ఞ లేదని సంస్కృతవ్యాకరణములసిద్ధాంతము. దానినే యాంధ్రవ్యాకరణములు నంగీకరించిరి. కాని ఇట్టి విభక్త్యాగమములు పెక్కు మొదలు ప్రయోగము లనేకము లున్నవి. అట్టిసమములం దెల్ల నాగమములు పెక్కింటిని విధించియు న్నారు. ఇట్లు పెక్కు ఆగమముల విధించుట కంటె విభక్త్యంతమునకంటె విభక్తిమాత్రము మన ఆంధ్రభాషలోని ప్రత్యేకసంప్రదాయా మని యంగీకరించుట సమంజసముగా దోచు చున్నది.

కూర్చి: ఇది ద్వితీయావిభక్తి ప్రత్యయ మని యిప్పటివ్యాకరణపుస్తకములు పెక్కింటి యందుండును. కాని చిన్నయ్యసూరిగారును, సీతారామాచార్యులవారును, దానిని విభక్తి ప్రత్యయముగా చేర్కొనలేదు. కూర్చియను నది కూడనాయనకు [illegible] ప్రయోగంబన జొక్కు పరంబు లనప్పుడు "ఆకోడుకూకలుపు కొరంబునకున్ జక్కుపరంబు లగునప్పుడు రేఫంబునొనర్చు మాత్రముచే రేఫము రాగానైన రూపమనికాని కూర్చుధాతుజమైనరూపమని కాని వారియాశయ మైయుండును ప్రౌఢ వ్యాకరణమున, "ఉద్దేశార్థంబ నందు కూర్చి యను నప్రయుక్తంబ గానె సూత్రింపబడినది. ఇందలి "యు"అను నక్షరమువలన గ్రహిం పబడునది కూర్చియా లేక యుండి యనునదియు ముక్తరూపమా? యని సందియము కలుగు చున్నది. కూర్చియు, ఉండియు కూడ ద్వి తీయావిభక్తిప్రత్యయము లేయని యిప్పటివా రనుచున్నారు [illegible] యున సూత్రమునందలి సముచ్చయముచే [illegible] నని గ్రహింపవలెను?

రంటని గ్రహించుట కవకాశము గలదేమో? సూత్రమున నుంచి యని నిర్బంధకముగా విధించి యప్రయుక్తమనని విధించిరేకాని యయ్యది ప్రత్యయమో, నాతుజరూపమో చె ప్పలేదు. నుండి చూచి ఆగమపదములు శబ్దపల్లవ మర్యాదచే "మా" లోపింప నుండి అనురూప మేర్పడును. నుండి ఉండి అనుపదములుకూడ నామర్యాదచే ఉకారము లోపింప నుండి యనురూపమేర్పడును.

చేత చేన్: తృతీయావిభక్తి ప్రత్యయ ములుగా చేత తోడ వర్ణకములు విధింప బడినవి. చేయిశబ్దమున కొస విభక్తిక ము "త"వర్ణకము చేర్చి యిత్వమున కత్వము చేయగా చేతన్ అనురూపమును తివర్ణము చేర్పకున్న చేన్ అనురూపమును సిద్ధించును. కావున చేతన్ చేన్ అనునవి చేయిశబ్ద రూపములుగాని ప్రత్యయములు గానేరవు. తృతీయావిభక్తిప్రత్యయమును కేవల నువర్ణక ముగామాత్రమే అగపడుచున్నది. ఇదియేకాక సాధారణముగా నన్నివిభక్తులందును నువర్ణ కమే ప్రత్యయముగాను ఇతరపదములు పూ ర్వానుప్రయుక్తములుగాను నగపడుచున్నవి.

తోడన్ తోన్: ఇట తోడు శబ్దము నువర్ణకమునకు పూర్వానుప్రయోగమును ఉత్వంబున కత్వంబును చేయగా తోడన్ అనురూప మగును. తోడులోని డువర్ణము వై కల్పికముగా లోపింప తోన్ అని సిద్ధించును.

కొఱకు: ఇది కొఱ శబ్దమునకు షష్ఠీవిభక్తి ప్రత్యయమును "కు"వర్ణకము చేర్చగా నైన రూపము. సాధారణముగా షష్ఠి,చతుర్థీవిభ క్తులు సమానార్థములవిగానే యున్నవి. నసు వందనము, నీకొఱకువందనము ననిరెండు విధములగు ప్రయోగములు నగపడుచున్నవి. సం స్కృతభాషయందు నిట్టివ్యవహారము గలదు. కావుననే యుష్మదస్మచ్ఛబ్దములకు తే, మే అనురూపములు రెండువిభక్తులందును గనబడు చున్నవి.

మఱియు "కై"అనునది షష్ఠీప్రత్యయ మగు కు వర్ణకమునకంటె ఐ అను అంధాతువు యొక్క క్త్వార్థకరూపము యొక్క [illegible] రూపమునకు "ఐ" చేర్చుటచే సిద్ధించినరూపమే

కాని ప్రత్యయముగాదని తెలియవలెను. కా గా, చతుర్థీవిభక్తియందును "ను" వర్ణకమొక్క టి, మాత్రమే ప్రత్యయమని తేలుచున్నది.

వలనన్ పంచమి. వలనుశబ్దమునకు దిక్కు అని అర్థముకదా! దానికి నువర్ణకము చేర్చి యుత్వమున కత్వము చయగా వలనన్ అని రూపనిష్పత్తి యగును. కాగా పంచమీ విభక్తియందును, నువర్ణకమే ప్రత్యయమనియు దానికి పూర్వానుప్రయోగము"వలన" అనియు తెలియనగునది.

కంటెన్: ఇది నువర్ణకమునకు పూర్వార్థ కమయిన కనుధాతుజన్య మగు కంటె (చూచితివా అనిఅర్థము) అనుపదము అనుప్ర యుక్తమై దీర్ఘమునకు హ్రస్వము రాగా నైనరూపము. "రామునికంటె నన్యుండు ధాను ష్కుండు లేడు"ఇత్యాదిస్థలములందు రాముని చూచితివా; తదితరుండు ధానుష్కుండు లేడు అనియర్థము, "కంటెవర్ణకం బన్యార్థాదియోగ జంబగుపంచమి కగు" ననుసూత్రముకూడ నీయర్థమును సమర్థించుచున్నది.

ఉండి: ఇయ్యది ప్రత్యయము గాదనియు పంచమి కనుప్రయుక్తమగు పదమనియు బాల వ్యాకరణమున కంఠోక్తిగానే చేర్కొన బడినది. ఇది ఉండుధాతువుక్త్వార్థకరూపము. ఇది యింతవఱకున్న చెప్పిన అనుప్రయోగముల వలెవిభక్తికి పూర్వమునగాక పరమున నను ప్రయుక్తమగును.

పట్టి: ఇది యు ప్రత్యయముగాదు. పట్టు ధాతువుక్త్వార్థకరూపము. ఇదియు విభక్తి బరానుప్రయోగమే. ఉండిని అనుప్రయుక్త మాని చిన్నయసూరిగారు పట్టిని వర్ణకముగా నేల చేర్కొనిరో తెలియదు. ఉండిపదము సాధారణముగాశబ్దములన్నిటిపైని గనబడును. పట్టిశబ్దము హేతువులగు క్రియలపైని మాత్రమే అగపడును. ఇంతమాత్రమున నొకి దానిని పద మనియు, నొకదానిని వర్ణక మని యు జెప్పుటకు హేతువేమో యని సందే హము గలుగుచున్నది. కాని న్యాయముగా రెండును పదములే యనుట యుక్తము.

యొక్క: "కేవలషష్ఠి యొక్కయు నగు" (బాలవ్యాకరణము). కేవలంబగుగా సంబంధ

ము, స్వస్వామిభావము మొదలగునది. ఇదియు విభక్తిప్రత్యయము గాదు; ఇతరవ్యావర్తకమగు ఒక్క శబ్దము. రామునియొక్క భృత్యుడనగా రామున కొక్కనికిమాత్రము భృత్యుడనియు నితరులకు గాడనియు నర్థము. ఇది ఒక్క అని అజాదియైనను సంధ్యభావవశమున వచ్చిన యడాగమవిశిష్టమై యొక్క అని హలాదిగా వ్యవహరింపబడుచున్నది.

లోపలన్: లోపలవర్ణకము యొక్క లుప్తశేషము "లోన్" అని అందఱు నంగీకరించిరి. ఇదియును ప్రత్యయము గాదు. లోపల అనునది యొక్క సమస్తపదము. విభక్తిప్రత్యయమగు "ను" వర్ణకమునకు బూర్వానుప్రయోగముగా నెలుంగునది. పల అనుశబ్దమొక్కటి పూర్వకాలమున వ్యవహరింపబడుచుండెడిదనియు, లో, వెలు, డా, వల శబ్దములతో దానికి సమాసము చేయగా లోపల, వెలుపల, డాపల వలపల అనురూపము లేర్పడినవనియు, సమస్తరూపము లిప్పు డగపడుచున్నను దదవయవమగు పలశబ్దముమాత్రము వ్యవహారభ్రష్టమైనదనియు దోచుచున్నది. ఇట్లే వ్యవహారభ్రష్టమైనశబ్దము లింకను గొన్ని యగపడుచున్నవి. వాకిలి, ముంగిలి, లోగిలి, అంగిలి. ఈశబ్దములందలి "కిలి" అనునది గృహ మను నర్థము గలది వ్యవహారభ్రష్టమైనది. వాయి + కిలి= వాకిలి, ఇంటిముఖభాగము; ముందు+కిలి ముంగిలి, ఇంటిముందటిభాగము; లోను + కిలి=లోగిలి, ఇంటిలోపలిభాగము; అంచు × కిలి=అంగిలి, ఇంటి అంచుభాగము---అని అర్థములు. సమస్తపదము లిప్పుడున్నను అవయవమగు కిలిశబ్దము ప్రత్యేకవ్యవహారము లేక భ్రష్టమైనది. ఈవిషయ మిట్లుంచి ప్రకృతమునకు వత్తము. లోపలవర్ణకము నిర్ధారణషష్ఠి కగునదనియు కొన్నివస్తువులనుండి యొకవస్తువును వేఱుపఱచుట నిర్ధారణమనియు బూర్వవ్యాకరణములందు గలదు. కాని యీకాలపువ్యాకరణములందుమాత్ర మాకీతి పాటింపక యది లోన్, వనములోపలన్, మొదలగునవి యుదాహరణముగా నీయబడుచున్నవి. ఇది ఎంత పొరపాటో ప్రాజ్ఞు లూహింతురుగాక. మఱియు నీప్రత్యయమువిషయమున సూరిగారు నించుక ప్రమాదపడి రన సాహసింతును. వారు విభక్తిప్రత్యయముల ఏకత్వ,బహుత్వ వచననిరూపణమున, డు, ము, వు,న లేకవచనములు, లువర్ణము బహువచన మనియు నొక్కనవి యుభయము లనియు జెప్పిరి. కావున లోపలవర్ణక ముభయవచనమని వారితాత్పర్యమైనట్లు స్పష్టము. నిర్ధారణ మనగానే అనేకవస్తువులలో నేకవస్తువును వేఱుపఱచుటగదా? అప్పుడు అనేకవస్తువులను ఏకవచన మెట్లు తెలుపగలదు? న్యాయమున లోపలవర్ణకము బహుత్వమందేకాని ఏకత్వమందెన్నడు నుండదు. కావున నది యుభయము గాదు. వారు విభక్తిప్రత్యయముల దెల్పునప్పుడు బహువచనమని చెప్పకున్నను లువర్ణము బహువచనమని లోపలివర్ణకమును వ్యావర్తించినను కారకప్రకరణమున నిర్ధారణషష్ఠికి లోపలవర్ణకంబగు ననుసూత్రముకడ జేర్కొన్న వాక్యములవలననే లోపలవర్ణకము బహువచనమాత్రమేయని సిద్ధాంతముగా దెలియుచున్నది. మఱియుఁ గొందఱు ఇంటిలోపలన్, వనములోపలన్ అను నిత్యాదిస్థలములందు షష్ఠీవిభక్తిగా బొరపడుచున్నారు. అది సరికాదు. అట్టిస్థలములందు సప్తమ్యర్థకమగు(ఇంతకుముందు చెప్పిన)లోపల శబ్దముగాని లోపలన్ అనునేకవిభక్తిప్రతిరూపకమగు అవ్యయ మనికాని తెలియనగును. "నూతిలో వెలువడఁ గోమలిన్ దిగిచె" నిత్యాది ప్రయోగములందు నిట్లే తెలియనగును.

అందున్ ఇందున్-ఎందున్: వీనిలో మొదటిదానిని సప్తమీవిభక్తి ప్రత్యయముగా గొందఱును,మఱికొందఱు ఇందున్ అనుదానినిగూడ వర్ణకముగాను చేర్చుకొందురు. కాని యివి ప్రత్యయము లనుకంటె ప్రత్యయవిశిష్టము లనుట సమంజసము. కేవలప్రత్యయములకంటె ప్రత్యయములు చేర్చునవియు కేవల ప్రత్యయములకు స్వతంత్రప్రయోగమును, సంస్కృతవ్యాకరణ విరుద్ధములు.

ఆంధ్రవైయాకరణులు గ్రహించిన యీ ప్రత్యయములం దన్నియో పూర్వపదానుప్రయోగరూపమున ప్రత్యయముల నొందుటయు స్వతంత్రప్రయోగమునుగూడ నగపడుచున్నది. "ఒకానొకచో నామంబు సంశ్లిష్టబహువచనాంతములయ్యుం బయి బహువచనంబు నొనయునని బాలవ్యాకరణమున గోడవంతులు మొదలగునుదాహరణము లీయబడినవి. ప్రౌఢవ్యాకరణమం దన్నదో "ద్వైయంబునం గొన్నియెడల మహన్మహత్యర్థకబహువచనాంతంబులపై మరల బహువచనంబులు చూపట్టెడు" అను సూత్రమున బెక్కండ్రుదురు, చూపఱులు, వేలకాండ్రుదులు మొదలగునుదాహరణములు పెక్కు లీయబడినవి. మఱియు, "అజ్ఞానుండు దన్ను నర్థితో గుతెచి యజింపంగఁగోరి సృజించె సురల," "స్తంభగతలన్న పుత్రిక తనదుబోటి యని విలోకించి తోడ మాటాడకునికి" మొదలగుస్వతంత్రప్రయోగము లగపడుచున్నవి. "దాంగవులయుఁ దమ్ముల యుతోడన్," "తమ్ములుఁ దమవస్త్రముల యుఁ దమశస్త్రవరూధమ్ములతోడను" అను నిత్యాది స్థలములఁ బెక్కు పదములపై నొక్కటే తోడన్ అనునది యగపడుచున్నది. అందలివారు, ఎందలివారుఁ, ఇందలివారు అనియు స్వతంత్రప్రయోగము లున్నవికదా? ఇందులకు, అందులకు, ఎందులకుననికూడ గలవు. వీనిని విమర్శించుచో అందుమొదలగునవి శబ్దములనియు వానికి "కు"వర్ణకము చేర్చఁగా లడాగమవిశిష్టమై అందులకు మొదలగురూపములును, సమాసమున లడాగమలకారమునకిత్వము చేయగా అందలి మొదలగురూపములును సిద్ధించిన వనియు "ను"వర్ణకమే సప్తమీవిభక్తిప్రత్యయ మనియు,దానికిత్వము చేయగా నన్ అనురూప మేర్పడెనదనియు నూహించుట కవకాశము కలుగుచున్నది.

ఈ వ్రాసినవిషయమువలన డు, ము, వు, లును, కున్ అనునవిమాత్రమే విభక్తిప్రత్యయము లనియుఁ, దక్కినవి శబ్దములో అనుప్రయుక్తము లగుచున్న వనియు దేలుచున్నది. పరిశీలించిన నింకను ననేకములు వింతలు బయలుపడవచ్చును.

సంఖ్యావాచకములు

"ఏక ద్వి త్రిచతుః" వెందలగు సంఖ్యావాచకములు సర్వనామములందు గణముగ సంస్కృతవైయాకరణులు పఠించిరి. వానికి

రూపనిష్పత్తిప్రక్రియగూడ వారు చేసిరి. ఒకటి, రెండు, మూడు, మొదలగు సంఖ్యావాచకములను గణముగ పరిగణించి బాలవ్యాకరణమున ఏకవచనములకు బహువచనములును, మహదమహదర్థకాది భేదజన్యరూపములును పట్టికగా నుదాహరింపబడినవి. ప్రౌఢవ్యాకరణమున నంతకంటెం గొంచెము విశేషముగాం బ్రక్రియ సాధింపంబడినది. కాని యీ రెండు గ్రంథములందును సమగ్రమగు ప్రక్రియ లేదు. వాని కన్నింటికిని సమగ్రమగు ప్రక్రియ సాధించుటయు సుకరము గాదు.

ఒకండు, రెండు, మూండు అను శబ్దములు ప్రక్రియాసాధితములా? లేక అవ్యుత్పన్నములా? యని విచారింప "ఒక, ఇరు, మూ" అను ప్రాతిపదికములపై డుజ్వర్ణకము చేర్పంగా నేర్పడినరూపము లని తోంచుచున్నది. ఒక శబ్దమునకు మహత్త్వవివక్షయందు ఒకనిని, ఒకనిచేతను, ఒకనియందు నిత్యాదిదుమంతవిభు లన్నియు నగపడుచున్నవి. సామాన్యముగా సంఖ్యావాచకము లౌపవిభక్తికము లనుటంజేసి ఇటి వర్ణకంబులును గానవచ్చుచున్నవి. కేవలార్థకమయిన ఏకశబ్దమునకు ప్రాకృతమునందు ఏక్కమ్ అనియు, దానికి ఆంధ్రమున ఒక్క అనియు, దాని కృత్తరూపము ఒక అనియు, ఇంకను కృత్తపఱుపంగా 'ఒ' అనియు ప్రాతిపదికము లేర్పడినవి. వానిపైని మహత్త్వామహత్త్వవివక్షలందు డుప్రత్యయము రాగా ఒక్కండు, ఒకండు ఒండు అనురూపము లైనవి. వీనికి ద్వితీయాదులందు టి వర్ణకము రా ఒక్కటిని, ఒకట, ఒంటి అనురూపము లగును. ఒక్కటి ఇత్యాదులు అమహదర్థంబున ప్రథమైకవచనము లని బాలవ్యాకరణమున గలదు. అది సరికాదేమో యని సంశయించుచున్నాను. టి ప్రత్యయాంతము ప్రథమాంతమే యనుటకు దృఢమైన ప్రమాణము లగపడకున్నవి.

రెండుశబ్దమున ఇరు ప్రాతిపదికము. దానికి డువర్ణకము చేర్పగా ఇరుండు అను నవస్థయందు వర్ణవ్యత్యయముచే రేఫమునకు అదినున్న ఇకారమును, పైనున్న ఉకారమును సంఘర్షణవశమున ఎకారముగా పరిణమించి రెండనురూపము సిద్ధించినది. ద్రావిడభాషలందు ఇరెండు అనురూపము గలదు. ఇరువురు, ఇరుగేల ఇత్యాదులందు ఇరుశబ్దము మనభాషయందు నున్నది. ప్రౌఢవ్యాకరణమున "ఇరు రెండున కాదేశం బగు" అని సూత్రింపబడుట సరికాదని తలంతును. ఏడు + పది యనునవస్థయందు వర్ణవ్యత్యయమున డెబ్బది యనురూపము సిద్ధించునని యందఱు నంగీకరించినదే కదా!

మూండు శబ్దమున 'మూ' అనునది ప్రాతిపదికము. డుజ్వర్ణకము రాగా మూండు అనురూప మగును. ఔపవిభక్తికము గావున మూంటిని ఇత్యాదిరూపంబులు సిద్ధించును. ఆంధ్రవ్యాకరణకారులు 'మూ' ప్రాతిపదికమని యభిప్రాయపడినట్లే కనబడుచున్నది. "సమానాధికరణంబగు నుత్తరపదంబు పరంబగునపుడు మూండు డుజ్వర్ణకంబునకు లోపంబును మీఁదిహల్లునకు ద్విత్వంబు నగు." (బా. వ్యా. సమా. ౧౪.) ఒక్కొకాదులకు డువర్ణకంబు." "టి వర్ణం బమహదర్థనంబు నొక్కండాదుల డువర్ణకంబునకు విభాషనగు." (ప్రౌ. వ్యా. శబ్ద.)

బాలవ్యాకరణమున డువర్ణకమని ప్రత్యేకముగ జెప్పకున్నను, డిత్వానుబంధవిశిష్టముగ నుదాహరించుటచే నది ప్రత్యయమే యని తెలియుచున్నది. ప్రౌఢవ్యాకరణమున డువర్ణక మని స్పష్టముగా జెప్పబడియున్నది. కావుం మన లాక్షణికులు ఒకండు, మూండు ఇత్యాదులందు ఒక, మూ ఇత్యాదులు ప్రాతిపదికము లని యంగీకరించి రనుట స్పష్టము.

నాలుగు: ఇందు "నాలు" ప్రాతిపదికము. మహత్త్వవివక్షను నాలు + అగు + వారు అను పదములకు సమాసముచేసి అగులోని అకారమునకు వారులోని వాకును లోపము చేయగా నాలుగురు అనురూపము సిద్ధించును అమహత్త్వమున అగుమాత్రము చేర్చి అకారలోపము చేయంగా నాలుగు అనియగుచున్నది. మహత్త్వమున నాలుగురు రూపాంతర మగు నలుగురు అనునదియు, అమహత్త్వంబున నాలుగు అనురూపమునుమాత్రమే మన కగపడుచున్నవి. ద్రావిడభాషయందు నాలు అనురూపము అగపడుచున్నది. ఆంధ్రభాషయందును నలుమోములు, నలువ, నలుదిక్కులు మొదలగురూపము లగపడుచున్నవి. ఏగురు, ఐదుగురు, ఆఱుగురు, ఏడుగురు, పదుగురు, నూఱుగురు మొదలగుతావులందు ఏను, ఐదు మొదలగుశబ్దములకు 'అగు, వారు' శబ్దములతో సమాసమును అ, వాలకు లోపము నెఱుంగునది.

సర్వనామములు

బాలవ్యాకరణమున సర్వనామములు గణపాఠముగా జూపబడినవి. వానికి మహత్త్వామహత్త్వములందును, ఏకత్వబహుత్వములందును రూపభేదములు చూపంబడినవి. ప్రక్రియమాత్రము చూపబడలేదు. ప్రౌఢవ్యాకరణమునం బ్రక్రియ కొంతవఱకు జూపబడినది.

ఆ, ఈ, ఏ అను త్రికమును ప్రాతిపదికముగా గ్రహించి వాని కాగమాదేశాదికల్పనమున బహురూపములు సాధింపబడినవి. "ఆ" శబ్దమువలన వాండు, అతండు, అందఱు, అది, ఆమె, అంత, అన్ని మొదలగురూపములును, "ఈ" శబ్దమువలన వీండు, ఇతండు, ఇందఱు, ఈమె, ఇది, ఇన్ని ఇత్యాదులును, "ఏ" శబ్దమువలన ఎవండు, ఎతండు, ఎందఱు, ఎవతె, ఎన్ని, ఏది మొదలగురూపములును, ఒక శబ్దమువలన ఒకండు, కొంత, కొన్ని, కొందఱు మొదలగురూపములును నిష్పత్తి చేయబడినవి. ప్రక్రియాకల్పనమున వైయాకరణసాధారణమైన లాఘవము చక్కంగా బాటింపబడినది. కాని యది వాస్తవికపరిణామమునకు దూరముగా నున్నదేమో యని తోంచుచున్నది. వాండు, వీండు, ఎవండు అనుశబ్దములు మూటను వకారముగలదు. ఈ వకారము పూర్వాగమమని ఆచార్యుల అభిప్రాయము. కాని వాండు అనుశబ్దమునకు ఆ, ఈ, ఏ వర్ణములు పూర్వపదములుగా జేర్చి వర్ణపతిచే వాండు, వీండు, ఏండు, ఎవండిత్యాదిరూపముల నిరూపించుటవలన పరిణామము కొంతవఱకు తెలియును. ప్రక్రియాలాఘవము రెండుపక్షములందును సమానముగానే యుండును. మఱియు నిట్లు గ్రహించుటవలన ద్రావిడభాషలసంబంధము తేటపడును. అఱవభాషయందు అవన్,

ఇతన్, ఎవన్ అనురూపములు గలవు. ఆ పదములకే వర్ణవ్యత్యయదీర్ఘములు గల్పించిన వాఁడు, వీఁడు, వేఁడు, మొదలగురూపములు సిద్ధించును.

అంత, ఇంత, ఎంత, కొంత, అతఁడు, ఇతఁడు, ఎతఁడు, ఎవతె అను లాక్షణికరూపములందును, అతను, ఇతను, మొదలగు వ్యావహారికరూపములందును, తాను, తన్ను, తనచేత, తాము, తమరు, తారు మొదలగుశబ్దములందును తకారము సామాన్యముగా నగపడుచున్నది. అందలు, ఇందలు, ఎందలు, కొందలు మొదలగుచోట్ల గూడ బిందుపూర్వకమై సారళ్యమునొందిన తకార మగపడుచున్నది. అది, ఇది, ఏది, అవి, ఇవి, ఏవి అను స్థలములందు ది, వి, వర్ణములు సాధారణముగా నున్నవి. ఈ రూపములన్నింటను త్రికము ప్రాతిపదముగా నంగీకరించి తకార, దకార, వకారము లాగమాదేశములుగా నంగీకరించుట న్యాయమా ? లేక తకారాదులనే మూలముగా గ్రహించి త్రికమున కాగమాదేశవ్యత్యయాదికర్మము లంగీకరించుట సుకరమా యని యాలోచింపవలసియున్నది. తాను, తాము, తారు, తమరు మొదలగు రూపములందు త్రికసంబంధవిరహితముగ తకారము గనబడుచున్నది కాని, తకారాదుల సంబంధములేని కేవల త్రికములరూపము లెందు నగపడవు. నిర్దేశమునందు విశేషణమాత్రమై ప్రత్యయరహితముగమాత్ర మగపడుచున్నది. కావున త్రికమును ప్రాతిపదికముగా గ్రహించుటకంటె తకారవకారాదులనే ప్రాతిపదికములుగా గ్రహించుట సమంజసము.

అది యనుమహద్వాచకమునకు ద్వితీయాద్యేకవచనములందు దానిన్, దానిచేతన్, దానన్ మొదలగురూపము లున్నవికదా ? త్రికమునకు పరాగమంబులుగా దివులు చేయుటయు, వర్ణస్థితిచే దాని నీత్యాదిరూపములు సాధించుటయు ప్రౌఢవ్యాకరణమున గలదు. కాని యీకల్పనము సమంజసముగాదు. మన భాషలో నొకప్పుడు "దాయి" అనుశబ్దము స్త్రీసామాన్యవాచకముగా వ్యవహారములో నుండెడిది. గంజాము మండలమందును, విశాఖపట్టణమండలమున గొన్ని ప్రాంతములందును ఆశబ్ద మిప్పుడును వ్యవహారమున నున్నది. వృత్తీయం దాలుశబ్దము స్త్రీమాత్రపరమైనట్లే యీ దాయిశబ్దమును స్త్రీమాత్రవాచకముగా కూలిదాయి, బాపనదాయి, చాకలిదాయి, మంగలిదాయి మొదలగురూపములతో నున్నది. ఆడది అనుటకు బదులు ఆడదాయి యనియు వ్యవహారము గలదు. ఈ వ్యవహారము కేవలము పామరజనవ్యవహారమేయైనను నిరాకరించుటకుమాత్రము వలనులేదు. ఒకప్పుడు బ్రాహ్మణాదివర్ణములవారుగూడ నా శబ్దము నుపయోగించెడువారు. ఆంధ్రులు పితృతర్పణమున స్త్రీలనామములచివర నీ శబ్దము సూరపదాయీం, వెంకపదాయీం ఇత్యాదిగ నిప్పుడు నుపయోగించుచున్నారు. ఆబ్దికమంత్రమునందు సూరపదాయై, వెంకపదాయై మొదలగురూపము లుపయోగింపబడుచున్నవి. సంబోధనమునందు వెంకపదాయి అనియు వ్యవహరింపబడుచున్నది. మఱియు గొందఱు సూరపదాం, వెంకపదాం, సూరపదాయై, వెంకపదాయై, సూరపదే, వెంకపదే యనియు వ్యవహరించుచున్నవారు. దీనివలన నొకప్పుడు దాయీ, దా శబ్దములు రెండును వ్యవహారమున నున్నట్లు తెలియుచున్నది. ఈ దాయీశబ్దభవమే అఱవములోని తాయీ శబ్దము కానోపును. మఱియు పాఱుత, చాకిత, ఒకత, ఒకర్తె, ముట్టుత, మింటెత, సబ్బెత మొదలగుశబ్దములందు స్త్రీత్వద్యోతకము తవర్ణకమునకు నీదాయీ, దా శబ్దములే మూల మని తోచుచున్నది. ఈ శబ్దములు సంస్కృతములని యెవ్వరు నంగీకరింపరు గదా ? ఈ దాయీశబ్దమునకు బ్రహ్మాంత రూపమిప్పుడు గ్రంథములం దగపడదు. వానికి ద్వితీయాదులందు నివర్ణకము పరమగునపుడు యకారము లోపించును. అప్పుడు దాని నీత్యాదిరూపములగును. దా శబ్దమే గ్రహించినపుడు లోపప్రసక్తియే లేదు.

ఇంకను అగి, ఇగి, ఏది యనురూపము లందును అందలు, ఇందలు, కొందలు, ఎందలు, అనురూపములందును నగపడుచున్న దకారమునకును, నీ దాయీ, దాశబ్దములకును సంబంధ ముండునేమో ప్రాజ్ఞులు విమర్శింప వలసియున్నది. దాయీదాశబ్దములవలన దాని నీత్యాదిరూపములు నిష్పన్నము లగునని మన మంగీకరించునెడల ఈ+దానిన్, ఏ+దానిన్ అను స్థలములందు వర్ణస్థితిచే దీనిని, ఏని నీత్యాదిరూపములు సిద్ధించు నని యంగీకరింతుము. ఆ+దాయి, ఏ+దాయి అను తావులయందు శీఘ్రోచ్చారణ వశమున పూర్వాచ్చు దీర్ఘమునకు హ్రస్వమును, దకారోపరి ఆకారమునకును యకారమునకును లోపము రాఁగా, అది, ఇది, ఏది అనురూపము లేర్పడును. కాని యీ శబ్దములందును అతఁడు, ఇతఁడు మొదలగుచోటులందును సంస్కృతమునందలి అదస్, ఇదమ్ శబ్దముల సంబంధము సన్నిహితముగా నున్నట్లగపడుచున్నది. విజ్ఞులు విమర్శించిన నింకను విశేషములు బయల్పడెడలవు. నీవు-ఈవు, మీరు-ఈరు, నేను-ఏను, మేము-ఏము, వాఁడు-వారు, తాను-తాము, తాగు మొదలగు సర్వనామములందు సాధారణముగా సుబంతముల కేర్పడిన డు, ము, వు, లు ప్రత్యయములు చేర్చుట సరియగుపద్ధతి కానేరదు. ఈ సర్వనామములు ప్రథమావిభక్తి ప్రత్యయములకును, క్రియావిభక్తి ప్రత్యయములగు డున్, రు, వు, రు, ను, ము, లకును బోలిక విశేషముగా నగపడుచున్నది. వాఁడు, వీఁడు, అతఁడు మొదలగుతావులందు డు వర్ణకమును, తారు, తమరు, వారు, వీరు, మొదలగుతావులందు రువర్ణకమును, తాను, నేను (అతను, ఇతను గ్రామ్యములు) శబ్దములందు నువర్ణకమును, నీవు అనుచో వువర్ణకమును, తాము, మేము లందు మువర్ణకము నగపడుచున్నవి. కావున వీనిని సాధారణసుబంతములుగా పరిగణించి సుబ్లోపము నంగీకరించుటకంటె తిఙంతనియతములగు డుమ్మలే వీనికిని విధించుట సుకరము, న్యాయము నైయుండును. ఇంతకు ముందు విభక్తిప్రత్యయము లన్నియు గొన్ని శబ్దముల లుప్తశేషరూపములే యని వ్రాసితిని గదా ? క్రియావిభక్తిప్రత్యయములుమాత్రము అట్లేల కాగూడదు ? ఈ సర్వనామముల లుప్తశేషములే క్రియావిభక్తిప్రత్యయములు

గా వ్యవహరింపబడుచున్నవి అని సందేహించుటకు నవకాశము లేకపోలేదు. ఇందలి తత్త్వ మింకను బాగుగ విమర్శించిన గాని తేలదు.

నీవు, నేను శబ్దములందు నకారమును, మీరు, మేము శబ్దములందు మకారమును సామాన్యముగా నున్నది. వీనియందలి హల్లులు ప్రథమావిభక్తియందు లోపింపగా ఈవు, ఈరు, ఏను, ఏము అనురూపము లేర్పడుచున్నవి. తక్కిన యన్నివిభక్తులందును నకారమకారము లగపడుచునేయున్నవి. నే, మే, అనురూపములుకూడ ప్రథమావిభక్తియందే కలవు. తక్కిన విభక్తులందు నా, మా, యను రూపములే యుండును. ఒక్క ఈశబ్దము షష్ఠీవిభక్తియందు "ఈకు" అనురూప మొక్కచో గలదు.

నా, మా, శబ్దములకు ప్రథమావిభక్తిప్రత్యయములగు ను, ము, వర్ణకములు చేర్పగా నవి పరమగునెడ అకార మేకారముగా బరిణమించుటచే నేను, మేము అనురూపములు సిద్ధించును. గ్రామ్యభాషయందు నాను, మాము అను ప్రథమాంతరూపములు గలవు. ద్రావిడభాషయందు నేను అనుటకు నాన్ అనురూపము గలదు. ఈ రూపమునకును సంస్కృతభాషయందు అస్మచ్ఛబ్దరూపము లగు మాన్, మా, మే, నౌ, నః అను రూపములకును గల సంబంధమును పరిశీలింపవలెను. ఇట్టివిషయము లింకను గ్రంథపరిశీలనమువలన తెలియవచ్చును. వీనిని పండితులు విమర్శింతురుగాక!

కోమరాలు: "పేదాదిశబ్దముల కాలు శబ్దము పరమగునపుడు కర్మధారయమునందు రుగాగమం బగును. పేదరాలు. పేద, బీద, ముద్ద, బాలెంత, కోమ, ఐదువ, జవ ఇత్యాదులు పేదాదులు" బా. వ్యా.

విశేషణవిశేష్యములకు జేయుసమాసమే కర్మధారయమగుగాని రెండును విశేష్యములగునపుడుగాని, రెండును సామాన్యవాచకములగునపుడుగాని కర్మధారయము రాదు. కోమరాలు అనుసమాసమున కొమ్మశబ్దము రూపాంతరమగు కోమశబ్దమును, స్త్రీమాత్రపరమగు ఆలుశబ్దమును రెండును విశేష్యములే యగుటం జేసి వీనికి కర్మధారయసమాసముగాని, రుగాగమముగాని దుర్ఘటములే యగును. కావున నిందు బూర్వపదము కొమ్మశబ్దరూపాంతరమనుట పొసగదు. కుమారీశబ్దభవమగు కొమిరెశబ్దముతో నాలుశబ్దమునకు సమాసము గావించినచో విశేషణము పూర్వపదముగ, విశేష్యముత్తరపదముగ నుండి కర్మధారయము సుకరమై యుండును.

ఇట్టి విషయము లింకను గ్రంథపరిశీలనము వలన తెలియవచ్చును. దీనిని పండితులు విమర్శింతురు గాక.

మహాప్రస్థానము

శేషాద్రి రమణ కవులు

మహాశయాత్ముఁడు నందికేశ్వరుఁడు ధర్మస్థాపనానూనధూ
ర్వహుఁడై బిజ్జలరాయమంత్రిపదవిన్ బాలించుచున్నాఁడు త
న్మహితాత్మున్ బసవేశ్వరున్ గనుట, యస్మజ్జీవితాదర్శ ని
ర్వహణం బంచును వీరశైవమణి చేరంబోయెఁ గల్యాణమున్.

శ్రీమత్పండిత మల్లికార్జునగురు శ్రేయోర్థులై ఛాత్రు ల
త్యామోదంబున వెంట రా, మహితచైత్రారంభచండాతప
శ్యామీభూతదురంతదుర్గమవనచ్ఛాయాప్రదేశంబులం
దామాన్యుండు పరిభ్రమించె నలకల్యాణంబు దర్శింపఁగన్.

పలనాటివోడభూవిభునిధర్మస్థాని పరశివశర్మ ముపన్యసించి
హతశేషమైనపండితనికాయము నోర్చి రథార్థమై శివదీప యొసఁగి
శివకవితామృతశీకరలబ్ధచే నాత్మీయభక్తుల నాదరించి
ఉదయచోడునికటాక్షోగ్రకాలానలజ్వాలలచేత నాశన మొనర్చి
మహితకల్యాణనగరసామ్రాజ్యకలిత - భవ్యసింహాసనాధ్యాసి బసవనాథు
దర్శనము గోరనడిచె నుత్తమతపస్వి - పండితారాధ్యమణి యాంధ్రభాగమెల్ల.

బసవేశా! మహాశయభవ్యకరుణాపాథోనిధానా! మహా
రసికాగ్రేసర! వీరశైవమణి కన్నాటాంధ్రభాషాద్వయీ
రసవత్కావ్యకృదగ్రణీ యని స్తుతిప్రారంభసంరంభుఁడై
వెసఁ గల్యాణపుత్రోవఁ బట్టె మహితోద్వేగంబు నింపారఁగన్.

ఆకాశంబు మహోత్కధూమమునఁ జెల్వై మించెఁ, గల్యాణరా
జ్యాకీర్ణోత్కటధూమసంగతమహోర్వీజ్యోతి యమ్మూర్తిలో
నేకంబయ్యెను పండితుంపు మది నూహించెన్ "దయాసత్యస
ఝాకల్పున్ బసవేశ్వరుం గనెడిభాగ్యం బింక లేదో కదో.

అత్యంతసాహసస్థు బసవేశుండు బిజ్జలుమదిని నొప్పించుచుండె
పితృతమహోద్రేకవిప్రసుతులై వీరశైవులు ప్రభుభక్తి సాటపైచి
జైనులు ప్రభుబలసంపన్నులై పరశివతత్త్వమును నిందసేయుచుండ్రు
మతులమహోద్రేకయుతులచేయూఁతచే నోఁగి రాజ్యపట్టపాత్ర లూఁగ నగ
ఇట్టిసందిగ్ధతరుణమం దపుడు పుట్టె - వార్త వింతనో బసవేశపాదయుగము
జూచుభాగ్యంబు భూదేవి నోఁచ లేదో - యనుచు నారాధ్యమణి నిహ్వాలాత్ముఁడయ్యె.


పడఁగొట్టించెను జైనమందిరములన్, పాషండులన్ జంపె నే
ర్పడరన్ గన్నడమందు శైవమతకావ్యశ్రేణి గల్పించెఁ బే
రడవుల్ శైవనికేతనంబులుగఁ జేయంగల్గె నే ధన్యుఁ డా
తఁడు శ్రీమద్బసవేశ్వరుండు శివచింతాలోలుఁ డేమయ్యెనో.

జైనుల్ శైవులు ధర్మబంధములు త్రెంచన్ జూచుచున్నార ల
జ్ఞానావేశముతోడ సంగర మటన్ సన్నద్ధమైయుండె, నం
దేనుం బ్రాణము విడుటో శివమతం బిప్పించి వేదేతర
స్థానాధీశుల జైనులన్ గెలుచుటో సాధింతుఁ గల్యాణిలోన్.

శివతత్త్వబోధకుని పర - శివధర్మవినోద సకలశివకవిలోక
స్తవనీయుని బసవేశ్వరు - నవలోకించుటకు హృదయ మకట తపించెన్.

కల్యాణనగరరంగంబునఁ బ్రవహించె జైనశైవాసృక్ప్రచండనదులు,
కలచుర్యభూపాలకంకాళములతోడ నిఖిలదిక్తటములు నిండిపోయె
వీరశైవకుమారవిలయఘోషంబుగా సమరంబు సర్వత్ర సంఘటిల్లె
జైనశైవాన్యోన్యసంగరంబులతోడ నుభయపక్షంబు లుద్భ్రాంత లూఁగె.
జైనధర్మంబుకొఱకు బిజ్జలవిభుండు - పరమశివధర్మమునకయి బసవమంత్రి
కాలగతు లైరి యీవార్త నాలకించి - మల్లికార్జునపండితమణి కలంగె.

అనితరపుణ్యమూర్తి బసవన్నను జూడఁగ నోఁచుకున్న యీ
కనులును వానికౌఁగిలియుఁ గల్గనియీతను వేల యంచుఁ బా
వనమతి పండితార్యుఁడు పల్కుచు శ్రీగిరిమల్లికార్జునున్
మనమునఁ జేర్చి తచ్ఛిఖరమార్గమునం బడి వీడెఁ బ్రాణముల్.



జిడ్డు కృష్ణమూర్తి

జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి

మనుష్యహృదయము నొకపరి గంభీరసింధువునకును, వేఱొకపర్యాయము నభోమండలమునకును, ఇంకొకతూరి భూగర్భమునకును, మఱొకమా రెత్తుకొండకును పోల్చవచ్చును. కొండ నెక్కినకొలది క్రొంగ్రొత్తదృశ్యములు పొడకట్టును. క్లిష్టమైననేలను పగులగొట్టినకొలది పాతాళగంగ పొడసూపును. వెండి బంగారములును, వజ్రనివహమును భూగర్భమందేకదా చేకుఱును! సింధువు రత్నాకరమే యందురు. ఇం దెన్ని రతనము లున్నవో! జలరాశి హృదయమందలి అనంతశాంతిలో గ్రుంకులిడినకొలది ఎట్టియద్భుతములు కానంబడునో! దూరదర్శినితో ఖగోళమును పరిశీలించినపు డెన్నెన్ని వింతలు దృష్టిబడవు? కాలము గడచినకొలది కనివినియెఱుగని దృశ్యము లనంతశూన్యమున తళ్కొత్తుచున్నవి. సూర్యునికంటె నెన్నివేలమడుగులో పెద్దదియైన నక్షత్రమును (Epsilson Aurigae) ఇటీవల Dr. Otto Struve కనుగొనెనుకదా!

మానవహృదయమున ప్రవేశించినకొలది ఊహాకందనిఅద్భుతదృశ్యములు గోచరించును. బంగారుగనిని త్రవ్వినచో కనులబడునది మట్టిదిబ్బయే! ఖననముకానిమానసము దిబ్బ కెనయైనదే! పుట్టినచోటున, పెరిగినతావున, పఠసినశాస్త్రమున, అందిన ఉపదేశమున, కాంచిన దృష్టాంతమున, పీల్చిన భావవాతూలమున రాజిలుశక్తులే అంతరంగికమైన ప్రజ్ఞ నీవలబెట్టును.

నేలపై తలయెత్తినంతన మొక్క పడయు నీరును, వెలుంగును, గాలియును దానిభావివృద్ధికి తోడగువడువున, శైశవమున మానవుడందు శిక్షణప్రోత్సాహము లాతని పురోభివృద్ధికి హేతువు లగును. చరిత్రగ్రథనమునకు Environment వేయివిధముల చేయూత నొసగును. అనుకూల వాతావరణ మున్నగాని ప్రతిభ ప్రజ్వరిల్ల నేరదు. ఖగేంద్రుడు పెద్ద రెక్కలు కలవాడే; అమరేంద్రుని గెలువంజాలినవాడే! వాయువులేనిచో నీతని రెక్కలేమి చేసెడివి? ఈతనిశక్తి ఎందులకు పనికివచ్చెడిది?

రెక్కని ప్రాకారములుకల కృష్ణమూర్తి జీవితమును పరీక్షింపుడు. ఈ యంశములకు రూఢిచేయుదృష్టాంతమును తొలిసమ్మమందే వీక్షింతురు.

నారాయణయ్యయొద్దనే ఈతడు పెరిగియుండినయెడల, నీతని సుందెలోనిశక్తి మన్నులో నిదురించుమానికముమాడ్కి, అందే యడగిమణగి యుండెడిది. కృష్ణమూర్తిని బెసెంటువంటి మహాశక్తిసంపన్నయైన వ్యక్తి చేతులందు జగదీశుడు న్యస్తమొనరించినాడు. ఇంగ్లాండువఱకు (House of Lords) దనుక) ప్రాకినకేసున దైవసంకల్ప మున్నదని భావింపవచ్చును. దురంతదుస్థితితో పోరిపోరి విజయకేతనమును చేబూనినవీరవిదుషి ఈయాంధ్రబాలకునకు పెంపుడుతల్లి కావలెనని యుద్దేశించిన దేవుడే నాడుతండ్రియుల్లమును చల్లపఱచినాడు. ఆదరానురాగములకు చేదోడైన విజ్ఞానానుభవములందే జిడ్డుసోదరులను నిలిపినాడు.

పాడుపుగొండకెదుట నిలిచినవ్యక్తి స్వర్గాలోకమున చిత్తమువచ్చినతెఱగున నీదులాడగలడు. ఏమురంపులను తనసందియలో నిడికొనిన స్వర్ణమరీచి హృదయస్థసౌందర్యమును, వింతవసంతమున గ్లౌతనిపై నెంతో సంతసమున నల్లదా? తమ్మునితో*గూడి కృష్ణమూర్తి పెంపుడుతల్లి చెంగట నిలిచినంతన నీతనిజీవితమాలోకసముద్భాసితమాయెను. బాలకుని సందెలోని బంగారును బయటబెట్టుటకై బెసెంటుసతి బహుళములైన సేవలను రోసెను.

కూలి, క్రుంగియున్నజాతులను పునరుద్ధరించి, విశ్వమానవకల్యాణమహోత్సవమును జరపుట బెసెంటువిదుషి జీవితపరమావధియాయెను. ౧౯౨౯ లో భారతభూమిలో నడుగుపెట్టుటకును నీమె ఐర్లాండుమున్నగు నేలలం గీయుత్కృష్టాశయసిద్ధికై శ్రమించెను.

గతభవమున నీమె భారతదుహితయై, ప్రాచీవిజ్ఞానమున రాజహంసియై వరలెనేమో! భావిభవమునగూడ భారతపుత్రికయై పుట్టెదనంచు వాకొనుచు, భారతభూమి నాయేటినుండి వాసస్థానము గావించుకొనినది. ఐదుఖండము లందును మాఱుమ్రోగిన ఈమె ప్రతిభాషాణింపము కృష్ణమూర్తిహృదయకుహరమున నెట్టి ప్రతిధ్వనులను లేపెనో యూహింపుడు.

సుందెలో ననురాగ బ్రహ్మాండము నిడికొనిన సీమంతినీచూడామణిస్పర్శకతన (ఇది కిరణస్పర్శకనయైనదంటినిగదా) కృష్ణమూర్తి హృదయము ప్రఫుల్లమాయెను. గంగోత్రినుండి వెలాగు పూతపూరమట్లందుండి యవిరళముగ సౌరభము వెడలదొడగెను. ఇరుఖండములందు విద్య నభ్యసించి ప్రాచీప్రతీచీవిజ్ఞానములం దీతడు గ్రుంకులిడినాడు. ఉంగనీవనమున పంచెకీకములపై నడుగులు వేసి, చరచర సాగిపోయిన దివ్యడింభకునివడువున ప్రాక్పశ్చిమార్ధగోళములందు పలుమా రడుగులువేయు భాగ్యము కృష్ణమూర్తికి కలిగెను. భూభ్రమణము వైజ్ఞానికరాజసూయ మని వచింతును. దీనికటన నెంతవిభూతి, ఎట్టిభావసామగ్రి హృదయసామ్రాజ్యమున, నాత్మ సముకమున జేరదు? గిరగిర సూర్యునిచుట్టు తిరిగికదా భూమి అనుదిన మాలోకమునందుచు అశేషాభ్యుదయము నందుచున్నది. పరిభ్రమణ మొనరించుమానవు డెట్టి వెలుగు నందడు?

బెసెంటుసతిప్రభృతులు కృష్ణమూర్తివాక్కున నీశ్వరవాక్కును వినిరి. జగదీశు డెన్నుకొనిన నిమిత్తమాత్రు డని విశ్వసించిరి. సల్యంకల వసుమతి పంకిలసంకులమై యుండుట విలోకించిరి; కాలపరిస్థితులు కలుషితములై యుంట గాంచిరి. ఉద్ధారకమగ్రాం డుదయించువేళ "ఇది"యని గ్రహించిరి.

* ఈతడు పదపడి పరమపదించినాడు.

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతామ్, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే."

"యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత!, అభ్యుత్థాన మధర్మస్య తదా ఽఽత్మానం సృజామ్యహమ్."

అను పవిత్రవాక్కులు వీరిమానసదివ్యాలయమును సదాశచే సందీప్త మొనరించెను.

ఈశ్వరపునరవతరణమును హిందువులే కాదు అన్యమతస్థులును విశ్వసించిరి. మైత్రేయుం డవతరించు ననియు, ఏసు మరల పుడమిపై దోచు ననియు, జోరాష్ట్రిక్ మతలోకమాతు వసుమతిపై జనించు ననియు నమ్మువార లనవరతము విలోకించుచునేయుంటిమి.

సర్వమతకేంద్రస్థానము దివ్యజ్ఞానసమాజము. ఈకేంద్రస్థానమున మానవోద్ధరణమునకై అవతరించిన జగద్గురువు కృష్ణమూర్తి యని డెసెంటమ్మ మున్నగువారు హృదయపూర్వకముగ నమ్మిరి. విశ్వవిఖ్యాతమైన మహాసంస్థను ఏడపు మహారక్షకులు వీరు. వీరెల్లరు జగతిలో నద్భుతమైన ప్రచారము సాగించిరి. కృష్ణమూర్తిచుట్టును జయభేరిని మ్రోగించిరి. ఈతని చూచుటకై, ఈతనివాక్కులు వినుటకై వసుంధరలోని విజ్ఞానులు మక్కువపడిరి. తూరుపున చుక్కతోచినంతనె మువ్వురువిజ్ఞాను లొకప్పుడు బెత్లెహేము దిశకు పయనమైరి. మరల ప్రాచీనాచార్యుడు తోచె నని విశ్వసించిన అసంఖ్యాకులు కృష్ణమూర్తి ఉన్నయెడకు బయనమైరి. అనేకుల చూడ్కులు అడయారుపై వ్రాలినవి. ఎల్లరుగూడి The order of the star ను నెలకొలిపిరి. అచిరములో భూగోళమున ననేకశాఖలు తలసూపినవి. అసంఖ్యాకములైన సభలు జరిగెనవి. మహోపన్యాసములు కుంభవృష్టిగ వెడలినవి.

ఇట్లు కొన్నేండ్లు కడచెను. ఐదుఖండములనుండి అష్టదిక్కులనుండి అవిరళముగ రాలు పూలవానకు తలయొగ్గి అవనీతలమున నారాధ్యదేవతగా నిచ్చగింపబడి మానవు డెవండు? అవలీలగ అపూర్వమగు లక్ష్యము అనిర్వచనీయమైన పూజను తనయుత్తమాంగము నొడ్డ నిరాకరించిన మహాపురుషుడు కృష్ణమూర్తి. పూజార్హులైన మహామేధావుల నందఱ నొక్కడక్కన నిలిపి, పూలకుప్పకు పడియామడల దూరమున వేఱొకదెశ దాను నిలిచినాడు. ఎదుటివ్యక్తిపై పూలుచల్లి, ఎదుటిసంస్థకు దండ మిడి, ఎదుటిపీఠమునకు ప్రణమిల్లి, ఎదుటినుండి వెడలునుడువులకు బారుగ చెవులొగ్గి, చూడ్కి నెదుటివాని నోరులున కప్పగించి నిలుచుట మానవప్రజ్ఞకు తలవంపులు తెచ్చుటనియు, మనుష్యత్వమును మన్నుపాలుచేయుటనియు, దాస్యమును నెత్తికి గట్టుకొనుటనియు, అభివృద్ధిమార్గమున నసహ్యములైన గట్టులను నిలుపుటనియు కృష్ణమూర్తి విశ్వసించినాడు. విచక్షణసామర్థ్యమును పురస్కరించుకొని, స్వయంకృషి నేడుగడ గావించుకొని, సత్యము నన్వేషించి, వర్తమానకాలమందే మనుజుడు పరిపూర్ణత్వమునంది, ఆత్మజీవితమును సార్థకము గావించుకొనవలెనని ఈతడు ప్రబోధింప గడంగినాడు. స్వీయభావమును స్వీయజీవితమున ననుష్ఠించినాడు. అనేకులు ప్రతిష్ఠించిన ఉత్కృష్టపీఠమునుండి సభాలున నేలపై లంఘించినాడు. Order of the Star ను రద్దు చేసినాడు. మనుష్యసంఘమున భావస్వాతంత్ర్యమును నెలకొలుప నిశ్చయించినాడు.

ఈతనిజీవితమును, ఈతనియోచనమును ప్రత్యేకములు. నిర్దిష్టమైనపంథనుండి నడచువాడు పుంతలోపోవు మేకకంటె అధికుడు కాడని ఎంచువారిలో నీతడు మొదటివాడు. ఇతడు నాస్తికుడని తెలుపుట తప్పు. కాని దేవునిగుఱించి, మతమునుగుఱించి, భక్తిని గుఱించి, ప్రార్థనమునుగుఱించి, ముక్తిని గుఱించి, గతమునుగుఱించి, భావికాలమును గుఱించి కృష్ణమూర్తి ప్రత్యేకమైన యూహలుకలవాడు. సంప్రదాయము నుత్తరధ్రువమునై నిలిపి ఈతడు దక్షిణధ్రువమున విడియ నిచ్చగించును. మెడలు వంచి కూర్చుండబెట్టినను, గతకాలశిఖరమునుండి పాఱవచ్చు భావముల కీతడు మానసాంజలి నొడ్డడు. ఏ విషయమునుగాని మానవుడు తనంతదాను యోచించుకొనవలెనని, ఎట్టి ప్రమాణమునకు నీత డంజలి ఘటింపరాదని పలుమాఱు కృష్ణమూర్తి పలుకుచుండును. తలమానికములు దాల్చిన తాతముత్తాతలకడనుండి దొరలివచ్చినతలపులు తనవి గావని ఈతడు దూరముగ తరలిపోవును. పరాభిప్రాయమునకు (అదెట్టిదైనను, తనవారిదైనను, లాతివారిదైనను) తలయొగ్గువాతడు భావదాస్యము ననుష్ఠించు అభాగ్యుడని, తన చుట్టు నడ్డుగోడలను నిర్మించుకొని, తనంత దాను ఖైదీయై, జ్ఞానాలోకము నాలోకింప నేరడని సంశయరహితచిత్తుడై ఈతడు పలుకుచుండును. సంప్రదాయమును కట్టుదాడుగ జూచు కృష్ణమూర్తి ఉత్తమాశయములను సడలించినఘోష వినవచ్చినంతన చెవులుమూసికొనును. సరుగంభీరమైన ఈ ఘోష ఈతనికి తలనొప్పి గలిగించును. కఠోరమైనవర్తమానస్థితినుండి తప్పించుకొనుటకు మానవుడు వేయు పన్నుగడ ఈ ఘోషకు సంబంధించిన దని ఈతడు యోజించును. నిష్ఠురానుభవమునుండి మనుష్యుడు పాఱిపోరాదని, ఎట్టిరక్షణమును కోరరా దని కృష్ణమూర్తితలంపు. ఇట్టి యనుభవమందు, తీవ్ర సంఘటనమునందు నిలిచి, మానవుడు సత్యము నెఱుగవలెనని ఈతని యభిప్రాయము. దుఃఖమం దుండి, దుఃఖకారణ మరసి, ఈతడు దుఃఖవిమోచనము నందవలెనని కృష్ణమూర్తియుద్దేశము.

కృష్ణమూర్తిభావములను నిశితబుద్ధితో, నిష్పాక్షికదృష్టితో పరికించుట పాడి. కన్నులకు గంతలు కట్టుకొని పరిశీలనాశక్తిని చంపివేసి, తనయడుగులకు మడుగు లొత్తువారిని, తనపదముల కెరలువారిని జూచి కృష్ణమూర్తి "ధిక్" అనును. ఈతని యుద్దేశములను పుంఖానుపుంఖముగ పరిశీలించుట మన పవిత్ర కర్తవ్యము.

కృష్ణమూర్తి ప్రబోధమునకు తన నెంతేని మేలు చేకుఱుట నిక్కమే! కాని, అందు కొంతలోపము లేదని తెలుపజెల్లదు.

తర్కశాస్త్ర తత్త్వశాస్త్రములను పరికించితి మేని, విజ్ఞానార్జనమునకు అక్కరైన పంథాలలో ప్రమాణ మొక్కటియని గ్రహింతుము. ఏవ్యక్తినుండి, ఏపీఠమునుండి ఏజనవ్యవస్థలనుండి, ఏ సందర్భమునుండి ప్రమాణ మవతరించెనో రెప్ప వాల్పక పరిశీలించి, శక్తి

సహితమైన దానిని (స్వీయభావమును బలవత్తరము గావించుట కనుక, ఉత్కృష్ట పంథను ప్రవేశించుటకే మేలుబంతి చేసికొనుట కనుక) గ్రహించి, శక్తిరహితమైన దానిని దూరముగ నెట్టివేతుము. ప్రమాణ మనినంతనే కనుబొమ్మలు ముడివేసి, చిడిముడిపాటుతో తరలిపోతివేని మానికముల ప్రోవువలె చిర సంచితమైన భావసామగ్రికి దూరస్థలమయ్యెదవు. చరిత్రలును, ఆప్తవాక్యములును చేకూర్చు విజ్ఞానమునకు విరోధుల మగుదుము. శ్రుతులును, స్మృతులును, శాస్త్రములును, ఉపనిషత్తులును, పురాణములును మనవికానివే యగును. ప్రమాణగ్రహణము విశ్వాసముపై నాధారపడియున్నదికదా!

మనస్స్వాంతరంగమున నొక్క హేతుశక్తిమాత్రమే పెత్తనాధిపతియై యుండలేదు. హేతుశక్తి మహత్తరమైనదే! కాని పరిమితిరహితములైన స్థలకాలములందు, అనంత విశ్వమున నిరంతరాయముగ సాగిపోగలదా? హృదయమున విశ్వాసమునకుకూడ చోటు కలదు. నన్నడిగితిరా, హేతువిశ్వాసములు పార్వతీ పరమేశులని వాకొందును. రెండింటియందు భేదము కొలువడినను, హృదయము కైలాసము కానేరదు. హేతువు నెఱుగని విశ్వాసము గ్రుడ్డిదగును. విశ్వాసము నెఱుగని హేతువు ఆధ్యాత్మికవృద్ధిని తొంగియైన చూడనేరదు.

హేతువుపై నాధారపడు భౌతికశాస్త్రములుకూడ తత్త్వశాస్త్రమునుండి కొన్ని సత్యములను (Self-evident truths taken from metaphysics) గైకొనియే తమ పరిశీలనమునకును, అన్వేషణమునకును దొడరును. మీమాంస కొనసత్యములు మూలబంధములగును.

మతమున విశేషముగ పనిచేయునది విశ్వాసము. షెల్లీకవీంద్రుడు పలిన Owl-winged Calculation మతవృష్టిలోని దురూహ్య విహాయసమున నెగయలేదు. మతాంగణమందలి జ్ఞానయోగ, కర్మయోగ, భక్తియోగములలో కడపటిదే అశేషజనములచే ననుష్ఠింపబడుచుండెను. "పక్వాలే పాయిదే కృష్ణకో" అనువాక్య వంగభూమిలో విశేషప్రశస్తి నందినది. సంపూర్ణముగ నారాధ్యదేవత కాత్మార్పణ మొనరించుకొనువాడు మహాభక్తు డనబరగుచున్నాడు.

అంతవఱకుని విమర్శనమునకును, విశ్వాసమునకును చుట్టఱికమేది? నిత్యవిమర్శనము కలిగిన దాస్యముతోపాటు భక్తిహృదయ ముక్కలగును. ఛేదనముచే జీవితపరమావధి గావించుకొనువాడు ఉద్యానమున ప్రవేశింపవచ్చునా? కలుపును, కంటకములను మాత్రము తొలగించి ఈతడు వెలికి వచ్చునా? చక్కని చుక్కలబోలు పూవులనుగూడ కత్తిమొన కప్పగించి, ఘోరపాపము నొడిగట్టుకొనడా? కేవలము భౌతికశాస్త్రమున కంజలెత్తువారు, కేవలము హేతుశక్తినే ప్రయోగించువారు చేయజాలని దుష్కృత్య మున్నదా? తమ సుందరమునుండి దూరముగ తరలిపోయి, మేఘశిఖరములపై నిలిచి ఉత్తమాశయములపై వాడితూపులను విడుతురు. ఇటలీ స్పెయిన్ మున్నగు ప్రతీచీసీమలును, పాశ్చాత్యప్రభను సైనికదైవము గావించుకొనిన జపానును, హృదయశక్తిని గోల్పోయి, హేతుమాత్రమే మనుష్యజీవితమునకు నక్కరైన పరమసూత్రమని యూహించి, భౌతికశాస్త్రపరిజ్ఞానమును సంపూర్ణముగ దుర్వినియోగము గావించుచు, సౌందర్యసందీప్తమైన ఈశ్వరసృష్టిపై విషవాయువులను, కారుపొగలను పుక్కిలుపుట లేదా? తమశ్శిరంబులచే పిశాచగణమును క్రక్కించుటలేదా? భక్తివిశ్వాసములు హృదయస్థసంపదలు. మతమున విశేషముగ చెలామణియగున వివియే! నిరంతరవిమర్శచే వీనిని వీక్షించి, వీనివిలువ నెఱుగదలచుట ఈశ్వరుని కొలబద్దతో కొలుచుటవంటిదె. సర్వాంతర్యామియైన భగవంతుడు కొలబద్దలకును, కొలబద్దలకును లొంగునా? అనంతశక్తిగలభక్తి మారలకును, బారలకును లొంగునా?

భక్తి భావదాస్యమేయని యెంచువారనేకు లాధునికవిద్యాధికులందు గోచరించుటచే, అవమానితుడై అతిథివలె పల్వురమేధావుల హృదయములనుండి భక్తి తరలిపోయినది! మనుష్యసంఘమున మనసు తొత్రిల్లుచున్నది! దురంతములైనదురముల నటు నిలుపుడు; ప్రచ్ఛన్నవేషము దాల్చినదౌష్ట్యము మతచ్యుతులైన మనుజులందు (వీరిలో కొందఱు మహామేధావులుసుడీ!) నిత్యపూజల నందుచున్నది. నుడితేనియలను వీనులందు బోసి, నిష్కపటంపుమాటల వంచనమున నికృష్టచారిత్రుల బహుశ్రేయువిద్యాధికు లున్నారు. మోములను పైడిపూతలచే తళుకొత్తించి, నిరంతరాయముగ పాడుచేతలొనరించి, గడుసరులనుడు పట్టుపడక, పలుతెర నవలీలగ మొఱకులకేసి, పేరుప్రతిష్ఠలను పడయుమేధావులును ఉన్నారు. దశముఖముల గలిగి బహువిధముల విజృంభించు వీరిదౌరాత్మ్యమును వర్ణించుట నా ప్రస్తుతాశయముకాదు. హేతువును, బుద్ధిబలమును మాత్రమే పాటించి, ఆధ్యాత్మికచింతనమున కలవాటుపడని విద్యాధికులు నిజరూపులందు గోచరింపక ప్రత్యేకదస్యులు చూచి నెఱచుజఘన్యకృత్యములకు చేయి చేసికొని, సంఘజీవితమును కలుషిత మొనరించుచున్నారని తెలుపుట నా ప్రస్తుతోద్దేశము. భక్తిస్పర్శ నెఱుగనిహృదయము అనుకంపకుగాని, అనురాగమునకుగాని అవగతము కాదు. ఇది మనుజు నెట్టిదెట్టపై కూలద్రోయునో గ్రహించితిరికదా!

ఆకాశమునకును పాతాళమునకును నడుమ నెంతదో టున్నదో భక్తికిని దాస్యమునకును మధ్య నంతతావల మున్నది. ఆంతరంగికశక్తులను మట్టుమాయము చేయునది దాస్యము. బ్రదికియున్న వానిని చచ్చినవారిలో జమచేయునది దాస్యమే! మనుష్యహృదయము ననవరతము భయసంశయములకు సంకొనబెట్టునదియు నిదియే! మానవుని మానాభిమానములను దూరముగ నిలుపునది ఇదియేసుడీ! మానవత్వమును ముక్కదాసులతో నడపి, స్వాతంత్ర్యసముద్భవ గుణములను అంచలను తటిమిట్టు పలుగాకివలె తిరిమివేసి, మనుష్యత్వమును పశుత్వములోనికి దింపునది దాస్యమేయని నమ్ముడు.

మనుష్యత్వమును దేవత్వమున చేర్చునది భక్తి!

దాస్య మహాత్మ్యములును చెప్పినట్టు పడియుండనిచ్చును. నిష్కృష్యముకతన వానిపై

నివురు చేరనిచ్చును. భాస్వంతమైన ఎఱుటి శక్తి సమకరించి భక్తిలోనిశక్తిని కదపుచు ప్రజ్వరిలజేయును. దాస్యమును తలపైవాల్చిన వాడును భక్తుండును ఒకేతీగ తోచినను భక్తునిమానసము ఇంజనులోని మరవలె నుండె లోనిస్పందమట్లు పనిచేయుచునే యుండును. ఎఱుటికో నేటిపై కన్నుంచి జలయంత్రము మూలమున దానిని వెనుకగల కేదారములోనికి వలసిననీటి నాకర్షించుకొను కృషీవలుని చందమున భక్తు డెదుటి భావపూరములోనికి చూడ్కులనుగొట్టములను చొప్పించి దానిని హృదయక్షేత్రములోనికి పట్టించును. దృష్టి చెదరినపుడు భావము చెల్లాచెదరగును. ఇటునటు పర్వులెత్తు చూడ్కులు చెరువుకట్టలందు తోచిన గండెలు పోలునవి. గండెలగుండా నీరవ్వలికి పోవును. భావగ్రహణ సమయమున దృష్టి చెదరనేని భావపూరము మనది కాకుండ పోవును. పెద్ద రంధ్రముగల పాత్రలో పడిననీ రేమగును? పరధ్యానము హృదయపాత్రమందలి రంధ్రమే యగును. ఇట్టిరంధ్రమున కెడమీయక చూడ్కి నెఱుటి భావశైవలినికి లగించి (నదినుండి కాల్వలను పొలములోనికి పారించునట్లు) మనసులోని కల్లనల్లన నాపూరమును ప్రవహింపజేసి తోడ్తోడనే ఆంతరంగిక సేద్యమును సాగించి, అపూర్వభావములను బవనికలయట్లందు నాటి, భక్తుడు నిజహృదయమును రెండవనందనము గావించుకొనగలడు. ఆంతరంగికసౌందర్య సముద్భవ భావోద్వేగమే పట్టరాని ఆనందము. సింధు హృదయమున నుద్భవించిన ఉత్తాలతరంగములు తమయుద్వేగము నరికట్టజాలక మింటిమీది కెగయుచుండునుగదా! ఉద్వేగభరిత హృదయుడు పరమహంసయై తన్మయనృత్యము సలుపును. ఈతడు మహాభక్తుడు. దాస్యమును కొండభారమట్లు వీపుపై వహించినవ్యక్తి జడమట్లు పడియుండును. భక్తుడో? నటరాజువలె దివ్యనృత్యము సలిపి, దిక్కామినుల మేనులగూడ పులకలు లేపును. చూపఱులను కూడ పరవశులను జేసి, వారిచే భావబంగుర నృత్యము చేయించును.

భక్తునిమాడ్కి అవ్వలను, అంతరంగమునందునుగూడ పనిచేయుచుండునని పాఠకులు గ్రహించియేయుందురు. శమంతకమణిపోలు సుమణిపై నవ్వలిమూపు వ్రాలును. దానిని గ్రహించి తోడనె ఇది లోనిమూడ్కి కందించును. ఈమణి ఆ మానసకోశాగారమున నిడును. ఈ దృక్కులను గృహమున కివ్వలను అవ్వలనుగల ఎలక్ట్రిక్ తీగలకు పోల్చవచ్చును. ఆవలి తీగకు స్విచ్ లగింపబడియున్నదనుకొనుడు. పవర్‌హౌసునకును దీనికిని సంబంధమున్నది. స్విచ్ నవ్వలవేసినంతన గృహాంతర్భాగమాలోకితమగునుగదా! అవ్వలిమూడ్కి కొండొక సుందరదృశ్యమందలి మహితగుణమునకు లగింపబడెనని యూహింపుడు. ఈ మహితగుణమే ఈ ఘనభావమే అద్భుతమైన పవర్‌హౌస్! ఈ మాడ్కితీవకు సహజమైనస్విచ్ కలదు. బుద్ధిప్రేరణమున నిది కదలును. తోడన హృదయాగారము మహితగుణాలోకముచే నుద్భాసితమగును!

"ఎద్దానిని ధ్యానింతువో నీవదియ అయ్యెదవు. కావున బ్రహ్మమును దలపుము." అని కదా ఈశోపనిషత్తు వాకొనుచున్నది. బ్రహ్మముపై, ఉత్కృష్టాశయములపై దృష్టి నిబద్ధమొనరించువాడు భక్తుడు. సత్యముపై, సౌందర్యముపై, శివముపై ధర్మపథముపై నేకాగ్రదృష్టి నీతడు నిలుపును. తోడన నీతనిహృదయ మీపరమాశయములకు కేంద్రస్థానమగును. ఏకాగ్రదృష్టియందును మహితగుణగ్రహణమందును, బంగారున మణులను చెక్కిన ట్లీగుణముల నాత్మహృదయమున, నాత్మచరిత్రమున, నాత్మజీవితమున స్థాపించునేరిమియందును ఆతితేజీనవాడే అద్భుతమైన ఆంతరంగిక ఆధ్యాత్మిక అభివృద్ధినంది కాలక్రమమున "సోఽహమ్" అనజాలును.

మహితగుణము ప్రాణభరితము. ఇది భవ్యభావమునకు రూపాంతరము. ఇది జీవసంచారము కలపనుట విదితమేకదా! ఆత్మప్రకాశము గావించుకొనుట దీని సహజలక్షణము. గురుగుణపూరితమైన హృదయమనుడు, భవ్యభావబంధురమానస మనుడు అనవరత మాత్మప్రకాశమునకై ఆతురంపడును. ఈ ప్రకాశమందే యుత్కృష్టసృష్టి దృగ్గోచరమగును. తనగుండెకు సీళ్లువేసికొనుట జగదీసునకే సాధ్యముకాలేదు. హృదయకవాటమును తెఱచి, సృష్టికర్తయై "అమ్మయ్యా!" అనుకొని ఈతడెసంతానందమున నోలలాడినాడు. భావమయమనస్కుడైన కవియును కావించుకస్జు మిదియేకదా! భక్తు డీతనిసైసో డని పైన దెలుపబడిన ఉదంతమువలన విదితమైయుండును. సృష్టికర్తకును, కవిచంద్రునకును, భక్తవరేణ్యునకును అవినాభావసంబంధము కలదని రూఢిచేయగలను. ఇట్టిచుట్టఱికము నెఱుగనికవి కవి కాడు, భక్తుడు భక్తుడు కాడు. దివ్యసంబంధమును వీరు ఫుటుక్కున త్రెంచుకొనగలరు. ఇది తెగినముహూర్తమున మనకు ప్రత్యక్షమగువారు కుకవియును, మృషాభక్తుడును. ఆతని వ్రాతలోని చెత్తయే ఆతని నిజరూపమును, ఈతనినడతలోని మచ్చయే ఈతనినికృష్టంపు స్వరూపమును బయటబెట్టును. భవ్యసంబంధమున నచలుడై నిలిచినకవియును,భక్తుడును సృష్టికర్తతో నేకాసనమున నాసీనులై తమవాక్కులనుండి అనంతములైన స్థలకాలములలోనికి భావబ్రహ్మాండములను దొరలించుచు, అశేషయుగముల జోహారుల నందుచుందురు.

సహజమైన ఆత్మవ్యక్తీకరణము మహోత్కృష్టసృష్టికెట్లు కన్నతల్లి యగుచున్నదో గ్రహించితిరా? గంభీర వాక్కులందును మధుర గానమందును, మహితనృత్యమందును లోని దివ్యసామగ్రి ఆత్మప్రకాశము గావించుకొనును. ప్రేమవ్యక్తీకరణమును, భక్తివ్యక్తీకరణమును, ఆత్మప్రకాశములోని వసుడు మనుష్యహృదయమునకు నైసర్గికములు. ఎవరెట్టిహుకుమును జారీచేసినను, ఎట్టి దుర్విమర్శనమును గావించినను, ఎట్టి యధికారమును చెలాయించినను, నైసర్గికగుణము కట్టుత్రాళ్లకు లొంగదు. కడలికెరటాలకు ..డ్డిల్లు చెప్పగలవారెందఱు? వాతూలమును నుప్పిటబట్టువారెవరు? పూవునోరు మూసి సౌరభమును పుష్పహృదయమున ఖైదీ గావించువారెవ్వరు? దుద్దుకర్రలతో బాది గంగోత్రినెవ్వరైన కొండనెత్తములందు బంధించి ఈవల నీళ్లువేయగలవారెవరు? హృదయమున వసించువాడీశ్వరుడు, సన్నిహిత సంపర్కముకలన నిజ ఈశ్వరగుణము నలవఱచుకొనుచుండును. ఈశ్వరుని చీకటికొట్టులో పెట్టి

నెగ్గినకంటు డెవ్వండును లేడు. హృదయరుణమును పట్టి బంధింపగల రక్కసి ఎవ్వండును లేడు. ఇదెట్టులైన నాత్మప్రకాశము గావించుకొని, ఆత్మానందము నందటేఖును. హృదయరుణమైనశక్తి ఇట్టిదనుట చర్వితచర్వణమగును. భౌతికశాస్త్రభజనలో నీశ్వరభజనను మఱచిన పాశ్చాత్యులు నేడు వ్యక్తిభజనకు గడంగినారనియు జర్మనులును ఇటాలియనులును హిట్లరు ముసోలినీలను దైవమట్లు కొలుచుచున్నారనియు తెలుపుచు ఆసీమవాసుల వాక్కులనుండి ఇటీవల సుప్రసిద్ధ పాశ్చాత్యతాత్వికుడు జోడ్ కొన్ని దృష్టాంతములను చేర్కొనినాడు (Vide: C. E. M. Joad's article in the current issue of "The Aryan Path") హృదయ మారాధనమునకై మక్కువపడునటుల స్పష్టాంశమేకదా! హేతుశక్తినే గణించు భౌతికశాస్త్రము ఆత్మకు స్తుతు దీర్చలేదని స్వానుభవమువలన నెఱిగి ఈయాకలిని దీర్చగల విజ్ఞానకబళమునకై ప్రతీచీవిద్వాంసులు ప్రాచీదిక్కుగ నేడు హృదయాంజలుల నొగ్గుచున్నారు. జోడ్ మహాశయుని వాక్కులను గమనింపుడు:—

"Many thoughtful Occidents are looking for the Eastern mystical discipline of life......Not philological but philosophical, not speculative but practical ideas are required; the soul-satisfying teachings of the Aryans are needed now."

భక్తిప్రభావమును ప్రార్థనమహత్త్వమును పల్వురు పాశ్చాత్య విజ్ఞానులుకూడ బహుధం గుల నగ్గడించిరి. "More things are wrought by prayer than this world dreams of" అని టెన్నిసన్ మహాకవి పలికినాడుకదా! (Vide! Mortede Arthur in "The Idylls of the King.")

ప్రార్థన మాంతరంగికశక్తిని గాక ఆంతరంగిక దౌర్బల్యమును బుట్టించునని కృష్ణమూర్తి పలుకుచుండును. ఈ తెలినిమావులను విలోకింపుడు.

"Isn't it the fundamental idea of prayer to seek aid and understanding beyond ourselves? If that is soon we are depending, something, which makes us weaker in our own intelligence?" (Vide: Authentic Report of Twenty-five talks given by J. Krishnamurti in Latin America.)

మనుష్యహృదయము మొకమూరాగ్యముపతిమునకై పోరాటపడునదేయయ్యు, నీవైవమును గుర్తింపక, తాను నందవలయు గుణములను స్వీయచింతనమున రంగరింపక ఆంతరంగికముగ బ్రోలరాదు. బుష్పపట్టిన సంప్రదాయము త్రోసివేయుటొప్పు. ప్రస్తితియేటుగ నట్టి సంప్రదాయమును గ్రహింపరాదు. సచలమై, ప్రాణయుతమై, భావబంధురమైన సంప్రదాయమును పాటించి క్రియాంగణమున మానవుడు మేలునందజాలును. అంతియేకాదు ఆత్మ దేట్టిప్రమాణమును గైకొనినను తెలుపుడు తలపిాదికి తెచ్చుకొనును.

విచక్షణశక్తి విడాకులు సమర్పింపరి విశ్వాసము హృదయమున నే యుంచవలెను. ఇట్టి హృదయమున మాత్రశక్తి తొలగమే యుండెను.

విచక్షణశక్తియే మూలనిర్మాణని విశ్వసించు కృష్ణమూర్తి భ్రమరటక, మర్కటకిశోర, మార్జాలకిశోరన్యాయములు ఒక తుమ్మెదకును, ఒక కోతికిని, ఒక పిల్లికిని తగునుగాని మనుష్యునకు కావని స్పష్టవాక్కులందు తెలుపుచున్నను, ఆతనియుద్బోధనములందలి సారాంశమిట్లని చెప్పకయే చెప్పును. ఐక్యయందు, ప్రజ్ఞయందు, స్వాతంత్ర్యచింతయందు, అవగాహనసామర్థ్యమందు కిశోరమైయున్న వాడీ కిశోరన్యాయముల నవలంబింపవచ్చును. ఏకాగ్రదృష్టికి ప్రధానప్రాముఖ్యము నొసగు భ్రమరటకన్యాయమును త్రోసిరాజనరాదు. ఆదృష్టినెక్కడెంతేని యవగాహనశక్తి నికి కొనియే మనుష్యుడీన్యాయమును పాటింపవలె నంగును.

హేతు విమర్శనమువలన నవగాహనశక్తి వృద్ధినొందును. హేతు పరిశీలనమును, స్వాతంత్ర్యమునకయును మహత్తరము లనుట నిస్సంశయము. కారణాన్వేషణము సత్యాన్వేషణమునకు మార్గదర్శకము. హేయాన్వేషణమునకై నిర్దిష్టమైనబుద్ధి ప్రయోగింపక, కనులుమూసికొని, చేతులు ముడుచుకొని, నడచునాతడు తనబుద్ధికి త్రుప్పుపట్టించును. తనమనుష్యత్వమునకు కళంకములు తెచ్చును. తాను మోక్షమునకు మాఱువేరగును; పగవే యగును.

మోక్షము నారాధించువారు నేడనేకులున్నారు. అనంతశక్తిసమన్వితుడైన యీశ్వరుని, పరిమితశక్తిగల మానవుడు సంపూర్ణభావమున నూహింపజాలకపోవుట నిక్కమే! కాని, తనశక్తిని ప్రయోగింపక వెనుకనిలుచునాతడు ఈశ్వర సమీపమునుండి మారస్థుడగును. ఇగదీసుడు పూర్ణాలోకమేకదా! ఆతనిశక్తి వెలుంగేకదా! వెలుంగును వీడి దివ్యజ్యోతిని గను టెట్లు? పరంజ్యోతిని సుఖించు టెట్లు?

తా దలచినదానిని మానవుడు తనమాడ్కి నున్నదానితలకు గట్టును. తన తెలుపును వీడి తాను మూగదైనవాడు మోక్షమునే ఆరాధించును. కావున మోక్షము నారాధించునది భగవంతుని గాదు, ఆ మోక్షమను పెద్దదిబ్బను. ఈదిబ్బ నాతడు (వలువురు పిలుచుచుండిరని) "దేవా!"యని పిలిచిన నేమిగాక.

భావమును పరిశీలింపనితఱి, మానవ్యమునే విలోకింతుము. భావము ప్రాణము; మోక్షము జడముగదా! భావమును స్మరింపక, కట్టెరుట కానంబడు జడమును పూజించితిమేని, మొద్దుకులమే యగుదుముకదా!

జగతియందు నేడు విశేషముగ జడమునకు సంబంధించిన ఆరాధనమే విజృంభించుచున్నది. మతమునేరిట గొన్నికర్మ లొనరించువారును, ఆచారముల నవలంబించువారును నేడన్ని దేశములందును గలరు. ఈ యాచారములును, కర్మలును నిమిత్తములుమాత్రమే!— ఇవి యంతర్లుప్త భావములయొక్క బాహ్యవ్యక్తీకరణములు. భావములు మనసునుండి

జాగరూకుండుటపై, భావోపాసనమున కక్కుఱైన ఏకాగ్రదృష్టిని, నిశ్చలచిత్తమును, వ్రతదీక్షలు నిలుపుటపై ప్రాచీనులు భావములను కొన్నియాచారములకు, కొంత కర్మకాండకు లగించిరి. నిలుకడగ, భావమననము కర్మకాండ ననుష్ఠించుసమయమందే జరుగజాలు నని వీరు విశ్వసించిరి. మన తత్త్వమునకును పూజావిధికిని ఆంతరంగికమైన సంబంధమున్నపుడే పూజ పూజ యగును. మిగనువలెగాక బుద్ధిగల మానవునివలెనే కర్మకాండననుష్ఠించు నాతని మానసికసృష్టినుండి భావములు వెలుపల కెగసిపోవు. ఏమటిపూజాపీఠమున కద్దబడిన నక్షత్రముల ట్లివి (హృదయపూర్వకమైనకర్మానుష్ఠానమున) మనశ్చక్షుస్సమక్షమున నిలుకడగ దోచుచుండును. నిలిచినభావవిద్యుత్తు ఉపాసకుని మనసున నెట్టిద్యుతులను తళుక్కుత్తింపదు? పూజావిధానమున నాచారానుష్ఠానమున దృష్టి నిబద్ధమై యుండవలసినది భావములవిూదనే! మననినిదిధ్యాసనముల నెఱుగక భావములపై మనసు నిలుపక భావములను గ్రహింపక గ్రహింపవలె ననియే యెఱుగక నిమిత్తములైన ఆచారములనే అనుష్ఠించు నాతడు మాధ్యమునే ఆరాధించు నన వచ్చును. పీఠమందలి దేవుని స్మరింపక పీఠమునే "దేవ దేవా!" యని పిలుచుట కోష్ఠమును సంబోధించి, కోష్ఠమును ప్రస్తుతించుట కాదా? కాని యిట్టిక్రియ పెక్కుతావులందు నేడు మతానుష్ఠాన మనబరగుచున్నది. దీనికి సంబంధించిన ప్రార్థనమును, ధ్యానమును ఎట్టిదై యుండునో యూహింపుడు. ఇట్టిప్రార్థనమును, ఇట్టిమతానుష్ఠానమును గర్హించుటకు కృష్ణమూర్తికి నిండుహక్కు కలదు. యూరపుఖండములకు నాగరికపులను గట్టినట్లు మానవమానసములను భావరహిత కర్మానుష్ఠానములకు గట్టి ఘనబలములవలన, ప్రచారశక్తికతన, సంఖ్యాబలము మూలమున (Organisation)కు సంబంధించిన సామర్థ్యము కతన చిత్తమువచ్చిన తీరున ప్రపంచమున విజృంభించుచు పరమతముల ధిక్కరించుచు రగులుచున్న అంతఃకలహములం దాజ్యము వోయుచు, మాధ్యమును దాస్యమును క్రౌర్యమును పిచ్చికుక్కలట్లు విచ్చలవిడిగ మానవ సంఘమున వదలు మతబోధకులను ప్రతిఘటించుటకు కృష్ణమూర్తికి సంపూర్ణాధికారము కలదు.

ధమనీస్నాయువులందు, సిరాశాఖములందు రక్తము ప్రవహించునపుడే శరీరమున ప్రాణసంచారము కల దని స్మరింతుము. మనసున భావసంచారమున్నపుడే అది ప్రాణయుతమైనదని క్రమాభివృద్ధి నందు నని గ్రహింతుము. విచక్షణతో విజ్ఞానముతో గూడిన అనుభవమే అంతరంగదిగ్వలయమును క్రమక్రమముగ విశాల మొనరించి అం దీశ్వరసామ్రాజ్యమునకు వలసినచో టొసగును.

జగదీశుడు సర్వాంతర్యామియనియు, అంతరంగవాసి యనియు నెఱుంగుదుము. (God is Omnipresent. He is immanent and transcendent) భావానుభవమున ప్రవీణుడు కాగోరుమనుజు డీయంశములు పలుమాఱు మననము గావించుకొనవలెను. ఎల్లెడల విరాజిల్లు దివ్యభావము నిజమానసమందలిభావమునకు వేఱు కా దని స్మరించినమహాత్ముడు నీత డాంతరంగికముగ జగతితో తనకు దగ్గఱచుట్టఱికము కలదని గ్రహించును. సన్నిహితసంబంధమందే పరస్పరగుణగ్రహణము సుసాధ్యము. మహాకవులును, మహాభక్తులును నీచుట్టఱికమును పురస్కరించుకొని ఆతురపాటున తమ మనసుల నెదుటిదృశ్యములపై వ్రాలనిచ్చి, వీని యంతరంగములందు వానిని ప్రవేశపెట్టి అందు వెలయుభావముల నవలీలగ గ్రహించిరి. వర్డ్సువర్త్ కవీంద్రుడు కొండచరియలందు జరుగుచు ప్రకృతిచిత్రములం దేల విడియువాడో ఎఱుగమా?

పైన నుల్లేఖింపబడిన బాంధవ్యముకతన, మనసు కదలినపు డెదుటి వస్తుహృదయము కూడ చలించును. దీనిచలనము స్మరింపగల వానిమనసు చలించుననికూడ తెలుపవచ్చును. భావబంధురములైన దృశ్యములును, అసామాన్యసంఘటనములును, అపూర్వానుభవములును, నిశితమైన ఆత్మపరిశీలనమును ఆంతరంగిక చలనమునకు హేతువులై, మనసును విజ్ఞానాన్వేషణమునకై పుత్తెంచును.

ఆత్మపరిశీలనము నెఱుగనివాడు వస్తుహృదయము నెట్లు విలోకించును? వస్తుతత్త్వము నరయ గాంక్షింపనిమనస్సు, ప్రాణబంధువునుండి విడిపోయినవ్యక్తివలె నేకాకియై వ్యర్థజీవియై అల్లాడును.

వస్తుహృదయపరిశీలనముకంటె వ్యక్తిహృదయపరిశీలనము సులకనయే! హావభావములును, ప్రసంగధోరణియు, జీవితవిధానమును హృదయస్థితిని వ్యక్తీకరించును. కాని కవియును, భక్తుడును, ప్రణయియును, జిజ్ఞాసువును, తపస్వియును ఎవటియెడందయందు (జలధిలో జలించుచేపవలె) మునుగుచు, తేలుచు భావాన్వేషణము సలుపుచునేయుందురు. భక్తియును, అనురాగమును ఉద్వేగసంభరితములు. ఆంతరంగికచలనముతోబాటివి బాహ్యవ్యక్తీకరణము నందితీఱును. ప్రేమసంశ్లేషమందును, పూజయందును, భజనయందును, తన్మయనృత్యమందును ఈ వ్యక్తీకరణమును గాంతుము. గోపిగోపాలు రాంబొరుల సుందెలందు జలక్రీడలు సలుపునపుడే రాసక్రీడల దేలిరి! పరస్పరహృదయపరిశీలనమున పససిన పట్టరానిపరితోషమును రాధాకృష్ణులు ప్రణయపరిష్వంగమున ప్రకాశ మొనరించుకొనుట ముముక్షువు లెఱుంగుదురు. ఆంతరంగికముగ నారాధ్యదేవత హృదయనందనమున నానందపురస్సరముగ విహరించుచు, అందలి ననల నొక్కటొక్కటిగ నైకొనుమధుమయముహూర్తమందె సగుణోపాసకు డావేల్పు తలపై నొక్కొక్కపూవు నిడుట మన మెఱుంగమా? పట్టరానియానందమున బిడ్డను ముద్దిడుకొను కన్నతల్లియును, భజనసేయుచు తా జాచు భగవంతుని పస బర్వెత్తు భక్తుండును, నిజసృష్టిసముద్భవపాత్రలతో నాంతరంగికముగ పరమప్రమోదమున సయ్యాటలాడు కవిచంద్రుడును వారివర్గములోనివారే యని గ్రహించు కాలసింతుమా?

ఉత్కృష్టాశయమహత్త్వమును గ్రహింపక మనుగడచింతనమున మసలక ఉన్నతభావాంబరవీథియందు విహరింపని మానసము మధోగతిపా లగును.

చిత్తమున కొంకపంక జగదీశుడు విడియుచున్నను, సుందరరూపు దాల్చి ప్రణయము నభినయించుచు వేఱొకదిక్కునుండి పిశాచము దాని నాకర్షింప యత్నించుచునేయుండును. దృష్టి ఈశ్వరునిపై నిబద్ధముకానిచో, పిశాచము దీనిని తనవంకకు త్రిప్పుకొని (త్రాడునుబట్టి పశువు నీడ్చినట్లు) వానిచూడ్కి-త్రాటిచే తనసమీపమునకు వానినీడ్చి ఇష్టము వచ్చినట్లు వానిపై స్వారిచేయును. భావమును గ్రహింపక జడమును పూజించునాతడు జగదీశునకు దూరమందే నిలుచును కావున పిశాచముయొక్క పట్టునకు వశ్యుడగుచుండును. కావున దృష్టి ననుసరించియే, అంతరంగికమైనచలనము ననుసరించియే, మానసగమనము ననుసరించియే, అవగాహనసామర్థ్యము ననుసరించియే మనుష్యజీవితము (అటునాకంపుదిశకో, ఇటు నరకంపుదిక్కునకో) నడచును.

భావపూజనమునకు బహుమార్గములున్నవని చదువరు లెఱుంగుదురు. వీనిలో (ఏకాగ్రదృష్టి, ప్రార్థన మున్నగునవి) నాటితేఱుటకై మానవుడు తొలుత నాత్మసంయమమును, నియమబద్ధజీవితమున సిద్ధహస్తుడు కావలెను. శరీరమానసముల నాత్మకు భృత్యులగావింపజాలినవాడే. బహుభావవిభూతి నంది అంతరంగికోన్నతిని పడయగలడు.

ఆత్మసంయమ మలవడినపుడు మనసు నిర్మలమైయుండును. కమలముపోలు ప్రఫుల్లహృదయమును సృష్టికర్త నిజాసనముగావించుకొని, నాల్గువేదముల బఠించును. అంతరంగగర్భాలయమున నవి ప్రతిధ్వనించును. నిర్మలాత్ముడైన విజ్ఞానివాక్కులకు చెవులొగ్గినపుడు వానియందీప్రతిధ్వనియుంట గ్రహింతుము.

కమలము నిర్మలమైనదే కాదు; కడుంగడు సుందరమైనది, సుధాబంధురమైనది. నిర్మలహృదయము సౌందర్యసంశోభితమై, అనురాగామృతముతో తొలుకాడుచు, ఆనందము చేకూర్చును. కావుననే చతుర్ముఖు నాకర్షించునంటిని.

జిజ్ఞాసువులలో మొదటివాడు చతురాననుడే! వాణిని రాణి గావించుకొని, నాల్గునోర్లతో నాల్గువేదములు చదువుచు, భావమయ హృదయమును సత్యలోకము గావించుకొని, అందు విడియును. భావపూజకు లీతని దృష్టాంతము ననుకరించుట పాడి. పవిత్ర వాతావరణమున విడిసి, పవిత్రపఠనము గావించి పవిత్ర సంసర్గమున మనిరేని, వీరు పవిత్ర భావములను తమవి కావించుకొని సృష్టికర్తలై పవిత్రాత్ములై, అవిరళానందమంది, సత్యమున వసింతురు.

భావపఠనము, జిజ్ఞాస, అనురాగము, సౌందర్యము, భక్తి, ఆనందము, సత్యసందీప్తజీవితము అవినాభావసంబంధము గలవని పరితలు గ్రహించియేయుందురు.

హృదయస్థ భావనాల బంధముపై నాధారపడు క్రియయే హృదయపూర్వకమై మహత్తరమైయుండును. దీనికి వ్యతిరేకమైన వెయువు ఆడంబరమును, అసత్యమును ప్రకాశము గావించును. కాలక్రమమున నిది చెప్పరాని చెఱుపునకు దారితీయును. పండుగలందును, పబ్బములందును పూజ లొనరించి, అన్యదినములందు దుర్నీతిక్రియలు సలుపు హిందువు లెందఱు లేరు? ఆదివారములందు తప్పక చర్చి కరిగి, అన్యసమయములం దేసునదికి దురంతసంతాపము నొదవించు చెట్టలకు చేయిచేసికొను క్రైస్తవు లెందఱు లేరు? పులితోళ్లపై గూర్చుని, యొడళ్లకు దట్టముగ బూడిద బూసికొనినవా రెందఱెందఱో కను లెఱ్ఱజేసి దురుక్తు లుచ్చరించు టెఱుగమా? పెక్కు దేవాలయములందు శంఖములను పూరించుచు, నొకచేతితో గంట మ్రోగించుచు రెండవచేతితో వర్తకము చేయువారిని నేడు విలోకించుచుంటిమికదా! ఆరాధన మాంతరంగికము కానపుడు పెక్కుదుష్క్రియలకు బురఖా కాగలదు. పూజను పురస్కరించుకొని కొంపలుకూలందఱు చేయుపనులను పరిశీలింపుడు. నిజము మీకే తెలియును. భావవిహీనం బొక్కొకపుడు బంగరుపోటునకంటె భయంకరము దగునని మీరే గ్రహింతురు. ఈ రీతివ్యక్తులు హేతువునకును, విశ్వాసమునకును గూడ దూరస్థులే! హేతుశక్తినే పాటించువారి క్రియలు—అనైతికమైనను—అంతరంగికములు. వీరిచర్యలకంటె వారిక్రియలు అధమములు. హేతువిశ్వాసము లంతర్ధానమైన ముహూర్తమందే భక్తియును, భవ్యభావమును అంతర్ధానమగును. పాడుపడిన కొంపలలో దయ్యము లుండునని విందుము. పాడుపడిన గుండెలో నుండునవి ఇవియే సుమా!

ఆచార్యుడు వ్యక్తీకరించు భావమును హృదయంగమ మొనరించుకొనక ఆచార్యు నారాధించువారు మతాంగణమందే కాదు వివిధ జీవిత రంగములందును నేడు గోచరించుచున్నారు. వాక్కులోని భావమును గ్రహింపజాలనివారు, వాక్కు నుచ్చరించు వాని యంతరంగము నెట్లు స్తుతింపగలరు? స్తుతిగ కాక చేయుపను లెంతకు దెచ్చునో తెలిసియే యుంటిని.

మిడుతలవలెను, బూసలవలెను పనులొనరించువారిని, పవిత్రనామముల నుచ్చరించుచు, వక్రక్రియలకు గడంగుచు, నిరంకుశత్వమును చెలాయించుచు, మానవసంఘమున కెనలేని యరిష్టము దెచ్చువారిని ఎందఱెందఱినో కృష్ణమూర్తి చూచియుండును. భగవద్గీతను, ఖొరానును, బైబిలును చేబూని దురంతదుష్క్రియ లాచరించువారిని పల్వురను పరికించియుండును. దేవుని పే రుచ్చరించి, పైశాచిక కృత్యములు గావించువారిని విలోకించి యుండును. కావున తన నిశితవిమర్శనలచే మనుష్య విశ్వాసములను మాఱ్కొనుచున్నాడు. అక్కరైన అనుభవమునుండి తప్పించుకొన జూచువారిని పిడికిట బట్టి, "To a man in a prison, freedom can be only in imaginative flight, your search for reality, for God, is but an escape from actuality." అని కృష్ణమూర్తి జలదగంభీరస్వరమున బలుకుచున్నాడు.

అనవరతము సాంకపరిశీలనమును, పూర్ణావగాహనము నుద్ఘోషించిన ఆధునికులలో అగ్రగణ్యుడు కృష్ణమూర్తి. "నీ వెవ్వరవో గుర్తించుకొనుము" ("Know thyself") అని బహుళశతాబ్దములనుండి ప్రాచీప్రతీచీమతము లేకగ్రీవముగ బలుకుచునేయున్నవి. కావా

క్కు కృష్ణమూర్తిచెవిలో నశ్రాంతము ఘంటారవము సలుపుచున్నదేమో! ఇందలినిక్కమును గ్రహించి, నిరుపహక్కుతో నీవాక్కును తనదికావించుకొని, కష్టమైనటిజఘన్యదృశ్యమునను మిక్కిలికననై, సకలారిష్టములకు భావదాస్యము హేతువని నమ్మి దీనిని మాపుచేయనీతడు యత్నించుచున్నాడు. ఈతని యుద్దేశమందలి మహత్త్వమును హృదయంగమము నొనరించుకొని, ఈ యుద్దేశమును మనయది గావించుకొని, దీనికి మనయాశయములను, మనయభిప్రాయములను సహకరించుట పాడియని వచింతును.

తానెవ్వరో ఎఱింగినమనుష్యు డొరులకు దాసుడు కానేరడు. కాని, "నీవెవ్వరవో ఎఱుంగు"మని ఘోషించుమతము లెవ్వియు మానవు నొంటరిగ విడువలేదు. ఆచార్యులను లెక్కకొట్టలేము.

స్వకీయమైన పరిశీలనమువలన, గంభీరమైన పర్యాలోచనముకతన, తీవ్రమైన అనుభవమువలన చేకుఱుమేళ్లు బహుళములైనను, పరప్రబోధము, పరదృష్టాంతము పనికిరావనజాలదు. అలవడికొనిన పరిశీలనాశక్తి చల్లగనున్నంతసేపు ఇవి యొప్పుచేయజాలవు. కనులకు గంతలుకట్టుకొనక ఒరులచేకట్టించుకొనక తన చూడ్కిని వాడిగావించుకొని, తనమనుష్యత్వమును మేరుశిఖరాగ్రమున నిలుపుశక్తిమంతుని ఏ మాయగాని, ఏ ప్రలోభముగాని ఏమిచేయగలదు? హిమగిరిపై నిలిచిన ప్రవరాఖ్యునిమోల వరూధినిపస్సు ఉడికినదా? మంచులో నదిచల్లబడిపోలేదా? శారీరకముగనే కాదు మానసికముగను, ఆధ్యాత్మికముగను ప్రవరాఖ్యుడు మహోన్నతస్థానమున నిలిచినాడు. ఈతని పరిశీలనము చల్లగనుండుటచే వరూధిని యత్నము చల్లబడిపోయినది. వంచనము విజయకేతన మెత్తజాలకపోయినది.

విజ్ఞాన మనంతమైనదికదా! అనేక యుగములనుండి యనేకమానసములు నిరంతరపరిశోధనమువలన, చిరతపస్సు కతన సమధికజ్ఞానము నంది భావికాలమునకు పంపుచుండెను. నవ్యాన్వేషణమునకును, నూతనసృష్టికిని వానిపూనికలు చేయుచూనే కొనసాగ నొసగవచ్చును. ఈ నాతన మన జీవనప్రవృత్తికకు కోత యని అనలరాదు, సంశయింపరాదు. ఇట్టి యనుమానములును సంశయమును స్వకీయ పరిశీలనాశక్తికి తలవంపులు తెచ్చును. ఎదుట కోటివస్తువులు జ్వలించుచు, కనులపండు వొనరించుచుండ, వీని నెవ్వరో వెలిగించిరని పలికియో, ఇవి కొఱవివయ్యాములని యులికిపడియో దూరముగ తరలిపోవుటుచితమా? కన్నులు తెఱచి కూడ చీకటినుండి వెడలనంతవరకు గోతులందు కూలబడుచుందుము కదా! మనదీపమును మనము వెలిగించుకొనుట మంచిదే. కాని చిరప్రదీప్తములైన ఉత్తమాశయములు నక్షత్రములై వెలుగుచుండ, అద్భుతదృష్టాంతమెండు పూర్ణచంద్రునివలె కాలగగనమున కాంతిలుచు విజ్ఞానాలోకమును జగతిపై కలువడించుచుండ నిది సొంతసృష్టి కాదని, ఇది మనలను ముట్టరాదని మన బ్రతుకులను నాలుగుగోడల నడుమ నక్కించుట పాడియా? ఎదుటి వెన్నెలనుండి తరలిపోక, మనతపసును పరిత్యజింపక, దానిని క్రమగతిని బంధించుకొనుచు, పండువెన్నెలకు ప్రతివచ్చునట్లొనరించుకొనుట మనకెంతో శ్రేయస్కరముకదా! ఉత్తమాశయము లొక్కనాటివి కావు; అనంతకాలమున గాంచినవి. వీనికి ప్రాతక్రొత్తలు లేవు. మనసృష్టికాదని వీనిని త్రోసిరాజన వెల్లునా? కొనిపై దుర్బరించుచు కొందఱు వక్రక్రియలకు గడంగుచున్నారని, "Ideals really give you the opportunity not to face the present corruption and exploitation in which you are taking part" అని చెప్పివేయవచ్చునా? ప్రాణప్రదీప్తమైన సంప్రదాయమును హృదయద్వారమున ప్రవేశింపనీయక, అవ్వయొద్దకను తాతకడకను వెలిమివేయవలెనా? భగవద్గీతను, కొరానును, బైబిలును, జెండావెస్తాను, గ్రంథము తలపై నిడికొని ఎవ్వరో అబద్ధపుసాక్ష్యములు చెప్పిరని, వీనిని నిషిద్ధములు గావించుకొనకుండుట మనకు కూడివచ్చునా? బుద్ధ, ఏసుప్రభృతులనుండి తరలిపోక, మహత్తరమైన ప్రాచీన విజ్ఞానమునుండి పారిపోక, వీనికడ నిలిచి ప్రవక్తల చేతులందలి ప్రదీపముపై కన్నిడి మనదివ్వెల నందు ముట్టించుట ఉచితముకాదా? కాలముచుట్టు కట్టికంచెయుము లేదు. ఇది యనంతమైనది. క్రొత్తబాకల నిందు వాటి క్రొత్తపూల నిందు పూయించుట మనకర్తవ్యమే! సర్వదిక్కులను ముంచెంచు శాఖలతో నొప్పు మఱ్ఱిచెట్లిందు వెలయుట గాంచి, ఇవి తొల్లింటివికావున వీనినీడ సోకరాదని ఎంచి వీనిని గొడ్డలిపెట్లులకు గుఱిచేయుట చెప్పరానిచేటుకాదా? పనికిమాలిన దెద్దియో తనంత దానే చచ్చును. స్వీయశక్తికతన, చిరమైనదానిని చంపదలచినను, నెగ్గవా రెవ్వరు? నెగ్గక నెత్తినిమాదికి నెగ్గదెచ్చుకొనువా రెంద ఱుండరు? సంజీవిని దెచ్చి, ప్రాయిల్లో బెట్టి పులగమును వండుకొనగలవా రెవ్వరైన నుందురా?

క్రమయత్నమువలనగాని మానవుడు తన దృష్టిని తీక్ష్ణ మొనరించుకొనజాలడు; నిశితపరిశీలనము నందలేడు. పామరులందు పల్వురును, పండితులందుకొందఱును పరిశీలనాశక్తియందు కొరవడియుండుట తెలుగుదుము. విచక్షణశక్తి ప్రత్యేకమైనది కాదు. దండెములను బస్కీలను దీసి కండలను గట్టిపఱచుకొనుటవంటిదికాదే శక్తినలవఱచుకొనుట. వివిధమనుష్యప్రకృతులను గమనించి, బహుళసంఘర్షములందు దెబ్బలు తినితిని, ఎంతో స్వానుభవము నంది, ఆంతరంగికపరిపక్వమును పడసినయనంతరమే మనుజు డీశక్తిని కొంతవఱకు నలవఱచుకొనగలడు. ఉద్వేగము నరికట్టి, సందేహమను చెప్పచేతలందుంచి అద్భుతమైనసహనమునవలంబించి, మెదడుచే పని చేయించుకొనగల సామర్థ్యము మానవునకు కాలక్రమముననగాని కలుగదు... కారణాన్వేషణమునకు సంబంధించినదికదా పరిశీలనశక్తి! కారణమును కనుగొనుట సామాన్యక్రియ కాదు. ఒకేసంఘటనమునకు పెక్కుకారణము లుండును. ఇవి యనేకములైన అన్యవిషయములతో మిళితమైయుండవచ్చును. వివిధఫలితములును కలిసియుండును. ఏ హేతువుకతన నేఫలము పొడసూపెనో కనుగొనుట, కారణకార్యముల నడుమగల సూత్రమును గ్రహించుట సులకనైనపని కాదు. ఎంతో తార్కికపరిజ్ఞానమును పడసి, మానవుడు మానసికకృషి [illegible]

ను. ఇది యొక్క నాటితో నలకపడదు. కావున సర్వసమగ్రుండును, అనుభవశాలియును, విశాల హృదయుండునునైన ఆచార్యుని మానవులు, - విశేషముగ పామరులు ప్రపంచమున నెమకుచుందురు. విపదవస్థలం దొక నాయకుని చేయూత నంద నాతురంపడుచుందురు. మనస్తత్వమునకు సంపూర్ణముగ నవగతులై, పూర్వులు మతమునకు సంబంధించిన జీవితమున తరగతుల నేర్పఱచిరి. నిర్గుణోపాసనము సర్వోత్కృష్టమైనదని తెలిపి, క్రమమైన ఆంతరంగికోన్నతివలనగాని యది అలవడదని ఎఱిగి సగుణోపాసనమునకు అక్కరైన అవకాశము నొసగిరి. ఇట్టి భావమును గ్రహించుట కసలే యత్నింపక, రాళ్లనే దేవుళ్లనియెంచి పూజాదులు సలుపుట తగదు. చిలి నెక్కువఱకు "భజాభళి"ని పురశ్చరణ మొనరించుట కూడదు. మెదడు నోరులకు తాకట్టువెట్టి తాను "తం దాన తాన" యనుచు, మనుజుడు తన మనుష్యత్వమును మంటగలుపరాదు. శిక్షణను నందుతఁ ఆచార్యు ననుగమించుచున్నను, "ఏల?" "ఎందులకు?" అని ప్రశ్నించు సామర్థ్యము నలవఱుచుకొని, జిజ్ఞాసానలమున వలసినన్ని సమిధలు వేయుచు, మానవుడు తనపరిశీలనమును, తన విమర్శనాపరిజ్ఞానమును వృద్ధి గావించుకొనవలెను. ఈ పరిజ్ఞానము ముందంజవేసిన కొలది, అనుకరణ అనుసరణములు వెనుకంజవేయును. మాయనుండి విడివడినవానివలె, మనుష్యుడప్పుడు హాయినందును; భయసంశయములనుండి విడివడి, సంపూర్ణస్వాతంత్ర్యము నంది ఆనందాంబుధి నోలలాడును. కృష్ణమూర్తిప్రబోధమును తల కెక్కించుకొనజాలినవారు విద్యాధికులలోకూడ మిక్కిలి తక్కువగ నున్నారు. జనసామాన్యమున కిది సూక్ష్మగ్రాహ్య మనునని, అవలీలగ నిది యాచరణయోగ్య మని వచించువా రెవరు? కాలక్రమమునగాని ఇందలి పరమార్థము మానసగోచరము కాదు.

లౌకికవిషయాన్వేషణమునందే హేతువ్యూత్రము పనికివచ్చు నని ఆధ్యాత్మికాంశములం దెంతో దూరము సాగనేరదని తెలిపితిని. మతజీవితమున హేతువుకంటె ఘనతరమైనది విశ్వాస మనుచో, విశ్వాసముకంటె మహత్తరమైనది అంతర్వాణియని పల్కెదను. ఇది కేవల మీశ్వర ప్రేరితము. మానవుని నిమిత్తము గావించి, భగవాను డాతనిద్వారను నుండి అద్భుతసత్యములను జగతిపై దొరలించును. ఈశ్వరుని కారుణ్యముకతన, వాని కన్నులు దివ్యద్యుతుల కాపురస్థానములై యుండును. అపు డాతనికి దివ్యదృష్టి కలుగును. అపూర్వ భావ భూగోళములు, విశ్వమహావృక్షమునుండి వ్రేలాడు ఫలముల ట్లపుడు వానికి గోచరించును— —Reason and Faith, Intuition and Revelation ఆధ్యాత్మిక సామ్రాజ్యమునకు నలువలంకులందును గలనాలుగు ద్వారములు. ఏదిమూయబడినను లోపము కలిగితీఱును.

క్రమదీక్ష నవలంబించుమహాత్ముడు, క్రమగతి నాత్మహృదయమందలి ఈశ్వరసామ్రాజ్యము నవలోకించును. నాలుగుద్వారములనుండి ప్రవేశించి, తనపరమగు పరమార్థమును గాంచి ప్రాప్తకాముడితహృదయు డగును.

పరమార్థమును పడసి, పరమహంసయై పరమానందభరితు డగునాతడే పరిపూర్ణత్వము నందిన తపసి యనబరగును. అనంతకాలమునుండి ఉత్తుంగతరంగములతో ప్రవహించు భావసింధువునుండి ఈతడు తరలిపోడు. తన గుండెనుండి వెడలు భావపూరమందు కలియుట నీతడు అబ్బురపాటుతో విలోకించును. అనంతమైన అంబురాశిని నింగినుండి వీక్షించుచు తన్నుజూచి ఉప్పొంగునాయుదధి తనది యని మరియు పూర్ణచంద్రునిచందమున, ననంతభావవారాశి నవలోకించుచు నీత డానందించును

ఆకసమందును, పుష్పమందును, పారుచువానియందును, వనమాలియందును, అన్నిటియందును, అంతటియందును తన ప్రేమికుడున్నాడని కృష్ణమూర్తి విశ్వసించును; స్వార్థమును చంపి ఈతని గలిసి, వీనితో నొక్కండగుట మానవునిపరమాదర్శమని ఆంతరంగికముగ నమ్మును. ఈయాదర్శమును తా నందితినని యే కృష్ణమూర్తి తెలుపుకొనుచుండును.

ఇట్లు గ్రహించినచో, నీత డతులైశ్వర్యసంపన్నుడు కాజాలియుండును. పాశ్చాత్యు లీతని కెంతో ధనము నీయదలపడిరి. కృష్ణమూర్తి దీనిని నిరాకరించినాడు. వ్యక్తిగాని, జాతిగాని ఎద్దానినైన (అది ధనమగుగాక, అధికారమగుగాక) చేపట్టుట తగదనియు, ఆక్రమణకాంక్షయే ప్రపంచమున పోరును ప్రోత్సహించుచున్నదనియు విశ్వసించువా డీతడు. మేధాకృషికి శారీరకమైనకృషి తీసిపోవునని నమ్మువా డీతడు కాడు. తనతమ్మునిగూడి కేలిఫోర్నియా మున్నగుచోటులందు తా నెట్లు శారీరకముగ శ్రమించియుండెనో యీతడు తెలుపుచుండును. ఇట్టికృషి మానసికముగను, ఆధ్యాత్మికముగను మానవునకు స్వాతంత్ర్య మొసగునని ఈతడు విశ్వసించును. తాను నమ్మిన దానిని తనక్రియయందు ప్రకటించునృతి మనుజునకు నుండవలె నని యీత డనుచుండును; ప్రధానమైనదానినే (ఇది యాధ్యాత్మికమైన అర్థమే యని యూహింపుడు.) మానవు డన్వేషింపవలె నని పలుకుచుండును; సంపూర్ణమైన ఆత్మప్రకాశము ప్రపంచమును శాంతిమయ మొనరించు నని విశ్వసించుచుండును.

ఆంధ్రుడయ్యు, కృష్ణమూర్తి ఇంచుమించుగ నాంధ్రమును మఱచుట శోచనీయము. శైశవమందే ఆంధ్రసంపర్కమునుండి విడివడుటయు దీనికి హేతువు. తనరచనలను,ఉపన్యాసములను ఈత డాంగ్లమందే జరపుచుండును. భావస్వాతంత్ర్యమును, సహజయోచనమును, ప్రబోధించువాడుకావున, వ్యక్తిగతరుచి ననుసరించియే భాషాప్రయోగ ముండవలెనని యీత డనుచుండును.

కృష్ణమూర్తివాక్కులు గంభీరభావబంధురములై యుండును; శైలి సౌందర్యప్రదీప్తమై యుండును. గట్టిముద్దలందు నేయి గలిపి కన్నతల్లి వాని నల్లన బిడ్డగొంతుకలో ప్రవేశపెట్టునట్లు, మహారచయిత చక్కని ఉపమలతో సముచితదృష్టాంతములతో క్లిష్టాంశములను పతితలమనసులందు ప్రవేశపెట్టును అవగాహనమునకు నగ్రస్థాన మొసగు కృష్ణమూర్తి ఆ భావసాధనముల నలవఱుచుకొనినాడు.* మన

* పద్యరచనమున కీని నీతడు తప్పక ప్రయోగించుచుండును.

సును చలింపనీయక తాత్త్వికచింత కలవడిరవా రితని మధుర లంపలి భావవిభూతిని తమయది గావించుకొందురు. మహావక్తలలో నీతం డొక్కండు కాకున్నను, ఆంగ్లరచనమున సిద్ధహస్తులైన అల్పసంఖ్యాకులైన భారతీయులలో నీతం డొక్కండనుట నిస్సంశయము. ఆంగ్లకవనమున నాటితేజి, అంతర్జాతీయమైన కీర్తినందిన ఆధునిక దాక్షిణాత్యు లిద్దరలో (రెండవవాడు ప్రిన్సిపాల్ శేషాద్రియని చదువరు లెఱిఁగియే యుందురు) కృష్ణమూర్తి యొక్కండు.

కృష్ణమూర్తిప్రబోధము నే డెంతయు నక్కఱయైయున్నది. ఆత్మపరిశీలన మెఱుఁగక తన్నుదాను సర్తించుకొనక మనుజుడు పశుప్రవృత్తులను నిరంతరము మేతవేయుచు, ప్రపంచమును పశువులశాల గావించుచున్నాడు. పశుశాలలో కుమ్ములాట యుండునుగాని మనుష్యత్వ ముండునా? తన్నులాట యుండునుగాని తప సుండునా? దుర్గంధ ముండునుగాని సుగంధ ముండునా? అహ్యా మేత అంద మేడ? మృగశాల యేడ పూజాగృహ మేడ? జంతువసతిలో సత్యమునకు, సౌందర్యమునకు, స్థైర్యమునకు, ధైర్యమునకు చోటుండునా? ఆత్మశక్తికి అన్వేషణశక్తికి, సహనశక్తికి స్వతంత్రశక్తికి, సహజశక్తికి సృష్టిశక్తికి పశువులశాలలో నెల వుండునా? కృష్ణమూర్తి వాక్కులకు చెవులొగ్గి ఆతని గూర్చి పృథ్వివాసు లీయద్భుతశక్తులను తమయందును, పరమియందును పునరుద్ధరించుటకు పూనుకొనవలెను. విశ్వమంగును, తమయందును గూడ విశ్వేశుడు విడిసియున్నాడని హృదయపూర్వకముగ విశ్వసించి, నీ దీపానికను సలిపిరేని, బహిరంతరములందు వ్యాపించియున్న తమోమావలిక నదిరములో చించివేయఁగలరు. కృష్ణమూర్తి తెలుపుచుండు ప్రేమికుని గని తమ యైక్యభావమును సర్తింపజాలుదురు, తమ యెడందలందును, అన్యుల సన్నియెడలందును దివ్యాలోకము నాలోకించి సచ్చిదానందముల దోలలాడఁగలరు.

ఈ పంక్తులను పరిశీలింపుడు:

"As the spark
That shall give warmth
Is hid among the grey ashes
So, O friend,
The light
Which shall guide thee
Is concealed
Under the dust
Of thine experience."

"I have read of Thee in Many books.
They tell me
That there are many
like unto Thee,
That many temples
are built for Thee,
That there are many rites
To invoke Thee.
But I have no close
communion with them
For all these are but the shells
Of mens thoughts."

వీరాబాయి ప్రబోధము

గో. నరసింగరావు

ఉదయసింహరాణా చిత్తూర్ ప్రభువు. ఆతని యర్ధాంగి వీరాబాయి. అక్బరు రాణాను రణరంగమున నోడించి, ఖైదు చేసెను. రసపుత్త్రిలు కర్తవ్యము నెఱుఁగక భీతచిత్తులై మిన్నకుండిరి. ఆ తరుణమందు వీరాబాయి వీరపురుషోచితమైన వేషము దాల్చి యుద్ధభూమికి పయనింప నుద్యుక్తురాలై రసపుత్త్రవీరులతో నుడివిన పల్కులు—

ఓ రసపుత్త్ర చమూపతు - లారా! చిత్తూరు రాజ్యలక్ష్మిశుంభ
ద్గౌరవరక్షణదీక్షా - పారయశోవిభవులార! పటుధైర్యులారా!
ఈ నిర్వేద మిదేలఁ దగునే? యిటు లీయెడ నింతగా నుదా
సీనతఁ బూన; శ్రీ యుదయసింహమహీశ్వరుఁ డగ్బరుకుఁ బ్రా

జానికి నగ్గ మానవుల, శత్రువధోద్యమ ముజ్జగించి, మీ
మానితవంశగౌరవము మ్రగ్గఁగఁజేతురె, సిగ్గు లేదొకో ?

ధైర్య స్థైర్యము లెల్ల పోనడఁచి, చింతాక్రాంతతఁ గ్రుంకుటల్
శౌర్యంబే ? రజపుత్రవంశయశ మస్తంగామితన్ బొందునే ?
ఆర్యావర్తము నేఁటితో మొగలరాజ్యాధీన మైపోవునే ?
కార్యాకార్యవిచక్షణప్రవణు లుత్కంఠనంబు, మీ కేటికిన్ ?

పగఱకు వెన్నుఁ జూపు టది పౌరుష మౌనె ? చిత్తూరుసీమలో
దిగు లనుమాట మున్ను కలదే ? ప్రభుసింహుఁడు బందెఖానలో
నెగులును బొందుచున్నపుడు నెమ్మది నెమ్మనమందు నిల్చునే ?
తెగువ వహించి వైరుల వధింపుఁడు, శాంతి విధింపుఁ డాపయిన్.

క్రోధము రోషమున్ విడి, దిగుల్పడ నేల ? చిత్తూరురాజ్యల
క్ష్మీధవు నింక నెట్లయిన మ్లేచ్ఛుల బంధమునందునుండి, స్వే
చ్ఛాధృతి నొందఁజేయుటయె సత్వరకార్యము ; వీఁకఁ బూనుఁడీ ,
యోధులు కారె మీరు ? భయమొందిన మృత్యువు మిమ్ము వీడునే ?

ఎవరిసాయంబు గోరి నిరీక్ష సేతు - రాత్మవిశ్వాస మెల్లఁ బోనాడి మీరు ?
మానధనులయ్యు దేహాభిమానులగుట - కంటె గాజులుతొడిగించుకొంట లెస్స,

ఖైదులో నున్న రాణా ప్రశస్తి నిలుపఁ - ఖైదుమాన్పంగవలయునో జోదులార !
అబలనగు నేనె సంసిద్ధనై దురంబు - కై దుముక నేఁడు మీకు శౌర్యంబు లేదె ?

ఘోరపరాభవాగ్ని పయికొన్నది, దాన నశింప నెంతురో,
వీరవిహారవిస్ఫురణఁ బేరును బెంపు గడించుకొందురో,
శూరవరేణ్యులార ! యొకచో స్వాంతఁ దలంపుఁడు ; పాఱి నిల్వఁగా
వేఱువిచార మేల ? రణవీథికి దూఁకుడు సూఁకుఁ జెల్లరన్.

అదె యిదె లెండులెండు రణమాడఁగ, నక్బరుచక్రవర్తిమ
ర్మనము నణంప నిర్భరపరాక్రమధాటి ; శిశోదయాన్వయా
భ్యుదయము చెంగలింపఁగ సముద్ధతిఁ జూపుఁడు ; ఖడ్గపాణులై
కదలుఁడు 'జై హరా!' యని యకంపనులై విజిగీషపెంపునన్.


వారువమెక్కి, కత్తి గొని, భండనభూమి విరోధిసైన్యముల్
మారిమసంగునాకు నభిమానముతో విజయప్రమోదముల్
సారెకుఁ గూర్చుఁడీ, మిగుల సాహస మూనుఁడి ; రాజ్యలక్ష్మితో
భూరమణున్ స్వతంత్రతను బొందఁగఁజేసి కళంకుఁ దీర్చెదన్.

మాంసమును తిను మొక్కలు

గుమ్మలూరు సత్యనారాయణ

ప్రకృతిని పరిశీలించుకొలదియును 'కోటి విద్యలును కూటికొర' కను ఆర్యోక్తి స్వచ్ఛముగ విశదమగుచుండును. ఒకజీవము బ్రతుకుట కింకొక జీవము ఆహుతికావలెను. బ్రతుకుతెరువులకొరకు మన మింత కష్టపడుచుంటి మనుకొనెదము; కాని యొకసారి విశాలమగు ప్రకృతిని శాస్త్రదృష్టిని పరిశీలించినచో, 'యాచకో యాచక శ్శత్రువ'ని యొకదానితో నింకొకటి యెట్లు విరోధించుచుండునో ఒక సూక్ష్మాహారమును గొనుట కెన్నెన్ని జీవరాసులు కాచుకొనియుండి ప్రయత్నించుచుండునో, ఆ యాహారస్వీకరణమున కెన్ని యంత్ర తంత్రములను సిద్ధపరచుకొనుచుండునో, ఆమహా సంగ్రామమునందు దుర్బలములగు జీవము లెన్ని మరణించుచుండునో— చక్కగ విశదమగును. అందుచే మనము సాధారణముగా దుర్బలములని నిరసనచేయు సూక్ష్మ జీవరాసులలో నత్యంతక్లిష్టమగు నాహార స్వీకరణ సాధనము లగుపడుచుండును. అన్య విషయములలో నవి దుర్బలములు కావచ్చును కాని వాటికి ముఖ్యమగు నాహార స్వీకరణ కార్యసాధనమునకు మాత్ర మవి మహాబలము కలిగియుండును. అటులనే యొకానొక కార్య సాధనలో పురుషులకంటె నబలలగు స్త్రీలును వీరిరువురకంటెను దుర్బలులగు శిశువులును, అధిక కార్యసాధన పరులగుట చూచుచుండుము.

ఉద్భిజ్జములలో నాహారస్వీకరణమునకు ముఖ్యమగు నంగములు— వేరులు, ఆకులు, నని మన మెరుగుదుము. ఉద్భిజ్జములు వేరుల ద్వారా భూమిలోనున్న యాహారమును, ఆకులద్వారా గాలి, సూర్యరశ్మి, తేమ, మొదలగువాని సహాయమున మరికొంతయాహారమును తయారుచేసుకొని స్వీకరించుచుండును. ఇది యుద్భిజ్జములకు సాధారణమగు నాహార స్వీకరణ విధానము. దీనినుండి కొన్ని ఉద్భిజ్జములు వింతవిధానములకు మరలుట కలదు. పరాన్నభుక్కులగు బదనికలు వృక్షశాఖలపై పుట్టి ఆ శాఖలలోనుండి ప్రవహించు ఆహార




౧. చిత్రము: ౧. బదనిక, ౨. వృక్షశాఖనుండి ఆహారమును గ్రహించు ప్రత్యేకాంగము, 3. బెరడు, ౪. శాఖలోని ఆహారనాళములు.

నాళములోనికి నొకవిధమగు స్వీకరణాంగములను జొనిపి, తన్మూలమున అందలి యాహారమును గ్రహించి జీవించుచుండును. (చి. ౧) మరికొన్ని మొక్కలలో 'నిచ్చిపుచ్చుకొను' నియమము కలదు. అం దన్యోన్యలాభము కొంతవరకు కారణమయియుండును. ఆహార విషయములలోగల యట్టి యాన్యోన్యత ఒకానొకపుడు మొక్కలకును, బహు సూక్ష్మ జీవులకును కలిగియుండుటయు గలదు. అందుల కుదాహరణముగా నేపప్పుధాన్యపు మొక్కనైనను వేరులతో సూడబెరికి చూచిన గోచరించును. వాటివేళ్లపై చిన్నచిన్న బొబ్బరలు కొన్నియుండును. వాటియందు సూక్ష్మ జీవరాసులెన్నోయున్నవి. (చి. ౨) ఆమొక్కల వేళ్లనుండా పోవు నాహార నాళముల లోని జీవద్రవ్యములను ద్వారము లున్నవి. సూక్ష్మజీవులవలన మాంసకృత్తులను మొక్కలు కొంతవరకు దీసికొనుచు, అవి వాటి యాకులవలన తయారుచేసిన పిండిపదార్థముల నాజీవరాసుల కిచ్చుచుండును. ఆయాయాహార స్వీకరణవిధానము ననుసరించి యుద్భిజ్జముల యంగవివరణములలో కూడ మార్పు లగుపడుచుండును: బదనికలో స్వతస్సిద్ధముగ ఆహారమును తయారుచేసుకొని గ్రహించునేర్పాటు లేదు; కనుక పత్రములు, వేళ్లును, ఉండవలసినంత విస్తారముగను, ప్రయోజనకరముగను ఉండవు. కేవలము పరాన్నము నపహరించుటకు వలయుపరికరములు మాత్రము చక్కగా నెదిగి యుండును.

ఆహార సంపాదనములో నిట్లు విపరీత విధానముల నవలంబించుటయేగాక సంపాదించు నాహారస్వభావమునందు గూడ విశేషవైపరీత్యము జూపించు మొక్కలుండుట యొకవింత. సాధారణముగా నుద్భిజ్జము లన్నియు శాకాహారము లనియును, జంతువులు మాంసాహారము లనియును మనము చేసిన విభజన. మొక్కలపై జంతువులాధారపడి యుండుట సామాన్యవిషయము కాని, మొక్కలు కొన్ని జంతువులను తిని బ్రతుకుచుండుట—యనగా, నుద్భిజ్జములు మాంసాహారమును గోరుట— సాధారణము గాదు. ఐనను ప్రకృతియందు గోచరమగుచుండుటవలన మాంసమును దిని జీవించు మొక్కల విశేషమును పరిశీలించుట కానందముగా నుండును.

మొక్కలు మాంసము నేలతినవలయును?— ఈ విషయమాలోచించుట యావశ్యకము. ఏ జీవమైనను తాను తినునాహారములో నీదిగువ నుదాహరించిన యాహారతత్త్వములను పొందుపరచుకొనుచుండును.



౨. చిత్రము.

—నీరు, కర్బనోదజనితములు పిండిపదార్థములు, మాంసకృత్తులు, చమురుపదార్థములు లేక క్రొవ్వుపదార్థములు, భస్మములు, జీవసత్త్వములు.

ముఖ్యముగ నీ యేడు ఆహారతత్త్వముల కలయికయైనను, ఒక జీవమునకు కావలయునట్టి యొక కలయికయైనను, ఆహారసంపాదనము, ఆ యాహారధర్మములును మారుచుండును. ఏదో యొకసాధనచే, తన కేయాహారతత్త్వము గావలసినను మొక్క పొందుచున్నది. దాని యాకులు తనలోగల హరితకణముల సహాయమునను, సూర్యరశ్మివలనను, తేమ, బొగ్గుపులుసువాయువును (కాంతిసంకలనపరచి) కలిపి పిండిపదార్థములను మొక్క తయారుచేసుకొనుచున్నది. భూమిలోగల సాధ్యాహార పదార్థముల నన్నిటిని ద్రవరూపమున వేళ్ల ద్వారా తనలోనికి పీల్చుకొనుచున్నది. ఆ ద్రవాహారములో భస్మములు, నీరు మెండుగా నున్నవి. పత్రములలో తయారుచేసిన పిండి పదార్థములు, వేళ్లద్వారా లోనికి గొనివచ్చిన భస్మములును, కలిసి మాంసకృత్తులగుచున్నవి. ఒక్కొకప్పుడు ఎక్కువగు పిండిపదార్థమంతయు నిలువయుండుటకు చమురురూపమున ఘనీభవింపజేయబడియుండును. కొన్ని యితర



౩. చిత్రము: పిట్చర్ ప్లాంటు. కీటకములు ప్రవేశించినతోడనే మూతలు వంచి లోపలనే వాటిని జీర్ణించుకొను కూజాలు మూడు వ్రేలుచున్నవి.

పరిస్థితులలో జీవసత్త్వములను మొక్క తయారుచేయును. సాధారణముగా మొక్కలిట్లు దమకు కావలసిన యాహారతత్త్వములను బొందుచున్నవి. కాని మొక్కలన్నియు సమానశక్తిగలిగి యుండవు.

కొన్ని మొక్కలకు కొన్ని యాహారతత్త్వము లెక్కువ యవసర మగుటచేతనేమి, సాధారణ రూపమున నాయా యాహారతత్త్వసంపాదనకు శక్తిలేమిచేనేమి, విపరీతములగు అంగము లుండును. మాంసకృత్తుల నెక్కువగోరు మొక్కలు కొన్ని గలవు. అదిగాక, యీ మొక్కలలో మాంసకృత్తులను తయారుచేసుకొనుశక్తి నశించి




చి. ౮. చి. ౯.

౮. చిత్రము: లోపలపడి నశించుటకు ఈగలు కూజామూతివద్దకు పోవుచున్నవి.

౯. చిత్రము: ఇది యింకొకరకపు చెట్టు తాలూకు కూజా. దాంట్లో తగుల్కొన్న కీటకమునకు నాశనము తప్పదు.

నది. కనుక తయారయి తినుటకు సిద్ధముగా నుండిన మాంసకృత్తులే కావలయును. మాంసమునందును మాంసకృత్తులు గలవు. ఆ మాంసమును దినునపుడు మాంసకృత్తులును విశేషపరిమితులలో దినబడుచున్నవి. అట్టి మాంసకృత్తులను కలిగియుండు పప్పుధాన్యములు, పాలు, గ్రుడ్లు మొదలగునవి కలవు. కాని వాటిని పొందుటకు దగినయవకాశములు లేకపోవుట యేకాక, స్వల్పములోనుండి యెక్కువ మాంసకృత్తులను పొందగల యాహారము మాంసమే యగుటచేతను, మాంసమునే యెటులైనను స్వీకరించుటకును, ఆ మాంసమును జీర్ణముచేసు కొని మాంసకృత్తులను బొందుటకును, విపరీత పరికరములతో మాంసమును దిని వృద్ధినొందు మొక్కలు కొన్ని గలవు.




౬. చిత్రము: పిట్చర్ ప్లాంటు. కూజానిర్మాణమును తెలుపుకణముల కలయిక. తే. ముఖద్వారముతలుపు. వి. విషగ్రంథులు.

మాంసాహారులగు ఈ మొక్కలు తిను మాంస మంతయు చిన్నచిన్న కీటకములకు సంబంధించినదియే. ఆకీటకములను బట్టి, చంపి, జీర్ణముచేసికొనుటకు తగిన పరికరములన్నియు ఆయా మాంసాహారులగు మొక్కలయం దమరియున్నవి. ఆ పరికరములలో పత్రములును పత్రములకుగల కొన్ని విషగ్రంథులును ముఖ్యమయినవి. ఇవి ఎట్లు ప్రవర్తించునో కొన్నిరకముల మొక్కలయందు పరిశీలింతము.

కొన్ని మొక్కలలో Pitcher plant ఆకులకు చిన్నకూజా లుండును. కూజాకు మూతివద్ద నొకతలుపువలె పత్రభాగ మొకటియుండును. ఆతలుపు, ఎలుకలబోనుబోవలె, కూజాలోభాగమునకు వంగగలదు. కూజా పైభాగమున సాధారణముగ కీటకముల నాకర్షణీయములగు వర్ణములు కొన్నియుండును. ఏకీటకమైనను కూజాతలుపులపై వ్రాలినచో, వెంటనే తలుపులు కూజాలోనికి వ్రాలును వెంటనే కీటకము కూజాలో పడును. తిరిగి తనంతట తానులేచి తలుపు కూజాద్వారమును చేరుకొనును. కనుక కీటకము కూజాలో పడి పోవును. ఇక కూజాలోపలనుండు చిన్న విషగ్రంథులు కీటకముపై పనిచేయ నారంభించును. ఆగ్రంథులు జీర్ణరసములను తయారుచేసి స్రవింపజేయును. కీటకము [illegible]

లందు జీర్ణమయి, మొక్కల శరీరములో కలసిపోవును. మరియొక విశేషము గలదు—




౭. చిత్రము: 'సన్‌డ్యూ' మొక్క.

కూజాలలో నీరుండును. ఎండవేళలలో చిన్నచిన్న తొండలు, బల్లులు వెండలయినవి దాహము తీర్చుకొనుటకయి యీ కూజాలోనికి దిగును. కూజా పొడవుగా నుండుట వలనను సాధారణముగా తిరిగి వెలుపలికి రాలేవు. ఒకపుడు ప్రయత్నించి వచ్చినను మీదనుగల మూతకుదగిలి తిరిగి నీటనేపడును. అంతట ఆనీటిలోనే మరణించి, క్రమముగా జీర్ణ మయిపోవును.



౮. చిత్రము.

బెంగాలుపరిసరములందు మరియొక విధమగు చిన్నమొక్కలున్నవి. Sundew



౯. చిత్రము.

plant. అవి సాధారణముగా పొలములగట్లపై పెరుగును. వాటియాకు లన్నియు గులాబి, చేమంతి పువ్వుపరేకులవలెనే దగ్గరగా దట్టముగా నుండుటయేకాక భూమి నంటుకొని నేలమీదనుండు ఆకుపచ్చనిగడ్డిలో కలసిపోయి కనుపడక యుండును కాని ఆయాకు లన్నిటికిని మీదభాగమున ఎర్రని కేశము లుండును. వానిలో నొక్కొక్కదాని తుద నొక్కొక విషగ్రంథి యుండును. పైకి నగుపడు మొక్క ఆకుపచ్చనిగడ్డిపై నొక చిన్న ఎర్ర మచ్చవలె నుండి, నేలకు సుమారు ౨, 3 అం. పొడవు కాడలుగల ఎర్రనిపూవులు పూచును. చి. ౭. ఉదయమువరకు ఆపత్రములపై రాత్రియంతయు పడినమంచు బిందువులు లేతసూర్యరశ్మికి మెరయుచుండును. కీటకము లుదయముననే ఆహారమునకయి దిగుచుమార్గమునందుండు నాపత్రములపై వ్రాలును. వెంటనే యరుణకేశములలో కీటకములు చిక్కుకొని తప్పించుకొనిపోవ యత్నించుకొలదియు మరింత యసాధ్యమయి తుదకు వానిలో చిక్కి అవి మరణించును. కడకు విషగ్రంథులు స్రవించిన జీర్ణరసమునందు జీర్ణమయి మొక్కలకు చక్కని యాహారమయిపోవును.

నాలుకవలె వెడల్పుగనున్న యొకయాకుపై విషకేశముల నడుమ నొకయీగ చిక్కుకొని యుండుట ౯వ చిత్రములో జూపబడును.

మరికొన్ని జాతులలో(Venus fly trap) వేఱువిధములగు యంత్రము లున్నవి. ఆ మొక్కలు సాధారణముగా చెరువులలోనుండును. (చి. ౯) వాటికి వేళ్లుండవు. కాండము దుర్బలమై తీగవలె నుండును. ఆ కాండముపై నొక్కొకకణుపువద్దను ఆకులన్నియు గుంపుగూడియుండును. మోదుగ, దేవమందార మొదలగువాని ఆకులవలె ఒక్కొకయాకు రెండు సమభాగములయి యుండును. వాటికి బలమగు ముండ్లతో కూడుకొనిన విషకేశము లుండును. (చి. ౧౦) నీటిలో పోవుచున్న చిన్న చేపపిల్లలు, కీటకములు మొదలగునవి ఆ యాకులమీదకు పోయినపో వెంటనే, తెరచియుంచిన పుస్తకముపుటలు మూతపడు నటులు, పత్రముయొక్క రెండుభాగములును మూతపడును. ఆ రెంటికిని మధ్య నాకీటక ముండిపోవును. కీటకము తప్పించుకొనిపోవుటకు ప్రయత్నించుచున్నకొలదియు, విషకేశములు మరింత యధికముగా గ్రుచ్చుకొనుచుండును. పోరాడిపోరాడి ఆజీవి మరణించును. మరణించినదానిని క్రమముగా మొక్క జీర్ణము చేసుకొనును.

ఆకీటకము జీర్ణమయిన పిదప నంతవరకు ముడుచుకొని యుండినయాకు మరల విచ్చును. విషకేశములు తిరిగి తిన్ననగును. మరల నొక




౧౦. చిత్రము.

పురుగును పట్టి బంధించునట్టి స్థితియుండును. కీటకములను పట్టుటలోగల చాకచక్యము ఈ మొక్కయొక్క చిన్న యాకులలో నెక్కువగా నుండును.


మరియొక వింతస్వభావముగల మొక్కలు కొ... పొగాకు మొక్కవంటి మాంసాహారి మొక్కలు యని శంకించుటకవకాశములున్నవి. పొగాకు మీద నొకవిధమగు జిగురుపదార్థమున్నది. బాగుగా పరిశీలించినచో చిన్నచిన్న పురుగులీ యాకుల కంటుకొని చనిపోవుట చూడ



౧౧ చిత్రము (... మొక్క)



౧౨ చిత్రము: బ...ట్ట మొక్క.



౧౩. చిత్రము: 'కొ...పై' ... మొక్క. ఈగలు దీనిమీదకు రాగానే మూసుకొని వచ్చి ... చిక్కుకొని ... గాజులక మరణించి దాని కాహారమయిపోవును.

కములను పట్టుచున్నవి. ౧౧ వ చిత్రములో యీ మొక్క పువ్వుల పట్టు ... నుండును. ఒక రెక్క ... నుండును. ఈ యాకుల మొదట నీరు సాధారణముగ నుండును. దాహముచే పురుగు లాపదనెరుగక నిపుణముగ ... భములకడకు వచ్చి చిక్కుకొనును. (చి.౧౧) తుదకు వెలికిరాలేక అందే మరణించును. ఇక జీర్ణరసముల సహాయమున నీ మొక్కలు కీటకములలోగల మాంసకృత్తులను స్వీకరించును.

౧౨ వ చిత్రములోగల మొక్క (బట్టర్ వర్టు) అరటికొప్పులవలె లోపలికి ముడుచుకొనియున్న యాకులతో కీటకములను బట్టి జీర్ణము చేసుకొనును.

కనుక సాధారణముగా మనకు మాంసాహారము ... గలము. పొగాకువంటి మొక్కలు ... మొక్కలు ... యితరములగు కీటకములను గూడ నొకవిధముగ ... కొగలవనియు, ... మొక్కలను ... మాంసాహారి కొనలవనియు చెప్పవచ్చును.

ఇపుడు చెప్పిన నాలుగైదు రకముల మొక్కలలో పత్రములు కొన్ని విపరీతకరములచే కీటకములను పట్టి, జీర్ణముచేసి, మొక్కల కిచ్చుచున్నటులు గ్రహించితిమి. సాధారణముగా పత్రి యాహారశ్వాసక్రియకు ... పని. మాంసాహారులగు నిట్టి మొక్కలలో పత్రములు ... చేయుచుండుటవలన, వాని ... గా వే... బరియుండవు; కొన్నిటికి బహుస్వల్పములై, ... లములై యుండును.

సృష్టిలో మనుష్యులు ఉన్నట్లుగానే నాటి యాహారపదార్థములకు భూమిమీద నాధారపడి యుండి స్వయముగ ... చేసుకొని భుజించుటయును, ... ఆహారముతోపాటు అనిగాని ... కాహారమగుట సామాన్యము. కాని ... బహుస్వల్పము జంతువులనే పట్టి, చంపి భుజించు ... ప్రకృతిలో మన ... చున్నది.

చెల్లని రూపాయి

కొడవటిగంటి కుటుంబరావు

అది శివరామయ్యగారి దగ్గిరికి ఎట్లా వచ్చిందో తెలీదు, ఆ చెల్లని రూపాయి. మసకకళ్ల వాడు కనుచీకట్లో కూడా ఆ రూపాయి చెల్లదని కనుక్కోవచ్చు—చెల్లని రూపాయల్లోకూడా మరీ వెధవరూపాయి, ఆ చెల్లనిరూపాయి! అది రూపాయల్లే మోగదు. దానిరంగే రూపాయి రంగు కాదు, అది రూపాయి బరువు లేదు. అది చేతికైనా రూపాయల్లే తగలదు. మందమతివాడు కూడా దాన్ని రూపాయి అనుకోటానికి వీల్లేదు—చెల్లని రూపాయల్లోకూడా అంత మరీవెధవరూపాయి, ఆ చెల్లని రూపాయి!

అది శివరామయ్యచేత పడటం మరీ అన్యాయం. శివరామయ్య సాధువు. భక్తిశూన్యమైన ప్రపంచంలో, ఈ కలియుగంలో మళ్లా ప్రహ్లాదుడల్లే పుట్టాడు శివరామయ్య. బియ్యేపాసయి రెండుమూడేళ్లు ప్లీడరీ చేసికూడా లౌకిక సంబంధాలన్నీ తెంచుకుని, ఆర్యధర్మాన్ని అవలంబించి, ఊరికే పైన పటారమూ లోపల లొటారమూ కాకుండా నిజంగా మనోవాక్కాయాల ధర్మరాజల్లే నడుచుకుంటూ, అన్నిరకాల వాళ్లచేతా ఔననిపించుకుంటున్నాడు శివరామయ్య.

అతన్ని తప్పుపట్టినవాడు ఎటు వచ్చీ మా శర్మ ఒక్కడే. (శర్మ కొక్కిరాయవెధవ అని ఎవరెరగరు గనకా?) "వీడు మోక్షానికి అడ్డదార్లు వెతుకుతున్నాడల్లే ఉందిరా! ఈ శివరామయ్య ఫిఫ్త్‌ఫారంనించీ బియ్యేదాకా నోట్సుచదివి పరీక్షలు పాసయినట్టుటం!" అనేవాడు శర్మ-కొక్కిరాయవెధవ!

శివరామయ్యది శుద్ధాంతఃకరణం. వాడు బంగారాన్ని మట్టిగా చూసే వాడు, పరస్త్రీని తల్లిలాగ చూసే వాడు. వాడి మనస్సు పరిపక్వమయింది—శర్మ వెయ్యిఅన్నగానీ!

అటువంటి శివరామయ్య చేతికి వచ్చింది ఈ దిక్కుమాలిన చెల్లని రూపాయి.

ఆ చెల్లని రూపాయిది ఎంతశక్తి! అది శివరామయ్యయొక్క పరిపక్వమైన మనస్సును సూటిగా, స్వయంగా, జయించగలిగి ఉండేది; అందుకని అది శివరామయ్యయొక్క అపరిపక్వమైన అంతరాత్మద్వారా శివరామయ్య మనస్సులో పొగలు ప్రవేశపెట్టింది. మామూలు రూపాయలను మట్టిగాచూసే శివరామయ్య ఎవరైనా "దేహి!" అని చెయిచాస్తే జేబులో ఎంత ఉన్నదీ లెక్కచూడకుండా తీసి ఇచ్చివేసే శివరామయ్య, ఈ మహానాటకంలో తను ధరించటానికి పూనుకున్న పాత్రయొక్క ప్రకృతిశీలాదులన్నీ సంపూర్ణంగా మరచిపోయి, ఆ రూపాయిను ఎట్లా వదిలించుకోవటమా అని ఆరాటపడ సాగాడు.

ఒకనాడు శివరామయ్య ఆ రూపాయితోపాటు మరొక మంచి రూపాయి జేబులో వేసుకుని, పచ్చాల అంగడిలో కొన్ని సరుకులు కొని, నిర్లక్ష్యంగా జేబులోనించి రూపాయి తీసి కోమటి కిస్తే, ఆ కోమటి దానివంక నన్నా చూడకుండా దాన్ని గల్లాలో వేసుకుని చిల్లర తీసి శివరామయ్య కిచ్చాడు. శివరామయ్య ఇవతలికి వచ్చి కొట్టుకుంటున్న గుండెతో జేబులోనించి మిగిలిన రూపాయి చూసుకుంటే అది ఆ దిక్కుమాలిన చెల్లనిరూపాయే! నిశ్చింతగా జేబులో ఉంది... ఇంతకూ భగవంతుడు శివరామయ్య పక్షాన లేడు.

ఆ తరవాత శివరామయ్య వంచనతో మరొకమెట్టు దిగాడు. చెల్లని రూపాయి ఒక జేబులోనూ మంచి రూపాయి మరొక జేబులోనూ పెట్టుకుని ఆయన బట్టలదుకాణంలోకి వెళ్లి తనభార్యకు ఒకగజం రవిక గుడ్డకొని నిర్లక్ష్యంగా జేబులోనించి రూపాయి తీసి బల్లమీద పడేస్తే, రూపాయి ఖంగుమని మోగటంతో పాటూ బయటపడుతుం దని జ్ఞాపకం వచ్చి, గట్టిగా నాలుక కొరుక్కున్నాడు. కాని అది వ్యర్థబాధ అయింది. బల్లమీద పడ్డరూపాయి బాగానే మోగింది. ఫూటా రూపాయి ఉన్నది మరో జేబులో!

అక్కడ బయలుదేరి శివరామయ్య చెల్లనిరూపాయిను మామూలుగా చేతికి అలవాటైన జేబులోకి మార్చి, పచారీదుకాణం మీదకి వెళ్లి, ఒక పాలడబ్బాకొని, పదిహేనణాలని వాడన్నా పూర్తిగా అనకుండా ఆ చెల్లనిరూపాయి తీసి ఆదుకాణదారు చేతిలో పెడితే, అతను ఎవరికో సమాధానం చెప్తూనే ఆ రూపాయి మిగతారూపాయల్లో వేసుకున్నాడు. కాని మరుక్షణమే అన్ని రూపాయల మోతలలోనూ ఆ పాపిష్ఠి చెల్లనిరూపాయిమోత అపస్వరమల్లే అతని చెవికి

సోకిందో ఏమో, అతను పాపంకరిచిన వాడల్లే ఉలిక్కిపడి, రూపాయల్లోకి ఇట్టేచూసి, చప్పున ఆపడనిరూపాయను పైకి లాగి, "ఇది పడదు, స్వామీ! మరొక టిప్పించండి!" అని సవినయంగా అన్నాడు. అప్పుడు శివరామయ్య ఆశ్చర్యం నటించవలిసి వచ్చింది, నటించాడు నటించటమనేది శివరామయ్యకు, పాపం, చాతకానివిద్య; కాని చేసినప్రయత్నం మెచ్చుకోదగినట్టుగానే ఉండింది.

"ప్రాబారూపాయా? ఎవరిచ్చారబ్బా!...సరే, సిదగ్గిరే ఉండని. నాదగ్గిర చిల్లరలేదు, తరవాత చిల్లర ఇచ్చి దాన్నినేనే తీసుకుపోతానులే!" అని అనిపూశాడు శివరామయ్య. దుకాణదారు తక్కువతిన్నవాడు కాడు.

"డబ్బులెక్కడికిపోతై, స్వామీ. తరవాత ఇవ్వండీ! నాదగ్గిర ఇది కూడా ఎందుకూ?" అన్నాడతను.

ఆరూపాయ ఎక్కడా చెల్లలేదు. సినిమాలదగ్గిరా, కాఫీహోటళ్లలో, దుకాణాల్లో, పోస్టాఫీసులో, బాంకిలో — ఎక్కడా ఎవరూ తీసుకోలేదు. ఆ దిక్కుమాలిన చెల్లని రూపాయను.

రైలుస్టేషనులో బుకింగుక్లర్కు "ఈరూపాయ చెల్లదు. ఇంకొకటి ఇవ్వండి!" అన్నాడు మర్యాదగా.

"మంచిదేనే!" అన్నాడు శివరామయ్య అర్థంలేకుండా.

"కావాలంటే కత్తిరించి ప్రూటా చూపిస్తాను!" అన్నాడు బుకింగుక్లర్కు....

ఆ రూపాయ మార్చాలని ప్రయత్నం చెయ్యటంలో శివరామయ్య అవమానంపాలూ అప్రతిష్ఠపాలూ అయేటట్టు కనపడ్డది. అన్నిటికన్నా ముందు అడ్డమైనవాళ్లదగ్గిరా ఆశ్చర్యం నటించటం ఆయన ప్రాణంమీదికి వచ్చింది. అతడి ఆశ్చర్యం అందరిమీదా పారుచున్నట్టు లేదు. ఒకరిద్దరు మందహాసం కూడా చేశారు.

ఏమయినా సరే ఆ రూపాయను ఇకముందు డొక్కశుద్ధి అయినవాళ్ల దగ్గిర బయటికి తియ్యకూడదని శివరామయ్య తీర్మానించుకున్నాడు.

ఇంతలో దేవుడు పంపినట్టు ఒక చిల్లిడబ్బాపట్టుకుని ఎవరో చందాకు వచ్చారు. ఆరూపాయను వదిలించుకోవటానికి ఇంతకంటె మంచి అవకాశం ఏముందీ? కాని అదేదో భగవద్విషయకమైనచందా. ఒక్కరూపాయకోసం పాపంతెచ్చుకోవటంఎట్లా? శివరామయ్య అసబ్బాలో మంచి రూపాయ తెచ్చి వేశాడు....

"నెలజీతం ఇప్పించండి, అయ్యగారూ! ఇంట్లోగింజల్లేవు. ముసలాడు మంచమెక్కాడు. బిడ్డోడికి రేత్తిరినించీ గంజయినా లేదు." అని అడిగింది పనిమనిషి. దానికింకా నెలకాలేదు.

శివరామయ్య మనస్సు చిక్కబట్టి ఆదిక్కుమాలిన చెల్లనిరూపాయ దానిచేతిలో పెట్టాడు. అది కృతజ్ఞతతో పెట్టిన ప్రతిదణ్ణమూ శివరామయ్యకు ఒక్కొక్కబల్లెపుపోట్లా ఉండటమేకాక ఆ వెధవరూపాయ వదిలినతృప్తి అతడికి కలగలేదు. ఆ రూపాయ తన్నంత సులభంగా వదులుతుందా? అది దానికిమాత్రం ఎట్లా మారుతుందీ? ఆముసలిముండ ఎట్లాగో ఆరూపాయ తెచ్చి మళ్లీ తన మీద పారేస్తుంది." "ఇది నేనిచ్చిన రూపాయ కాదు!" అనటానికి తనకు నోరు రాదు. పాపంకూడాను!— ఈ విధంగా మథనపడ్డాడు శివరామయ్య.

కాని ఆ పనిచేసేముండ ఆయన జోలికి మళ్లీ రాలేదు. విశ్వప్రయత్నం చేసినా ఆయనకు మారని ఆరూపాయ దానికి ఇట్టేమారి ఊరుకుంది!

తెలుగులిపి సంస్కారము

గా. హరిసర్వోత్తమరావు

జ్ఞానాజ్ఞానముల యభివృద్ధికి శ్రవణమే ఆధారమై యున్నంతకాలము లిపియుత్పత్తి యుండదు. చక్షురింద్రియమువలనకూడ సంజ్ఞలను గ్రహించి పదములను కూర్చి అర్థమంత [illegible] వచనేర్పరచి పత్రములలో వ్రాసి నిక్షిప్తము చేయుటకు తోడ్పడిన దాదిలిపికి ప్రాముఖ్యము కలిగినది. మనదేశమున లిపి సృష్టితో ప్రచారమున నుండుటకు ప్రజా ప్రబోధ ప్రయత్నమే కారణముగా కన్పించును. అశోకుడు బౌద్ధమత ప్రచారము సాగించు దినములలో అనేక సందేశములను శిలలపై చెక్కించి భారతభూమియందలి పలుప్రాంతములలో స్థాపించినారు. నాటికి నేటికి రెండువేలయేండ్లకు పైబడినను విషయ స్పష్టత వలనబట్టి లిపి ప్రశంసనీయమైన ప్రయోగ [illegible] చేయవలెనని కల్పించెను. ప్రజారా జ్యోద్యమమే యేకభాషయే కలిపుల ప్రశంస [illegible] భాష [illegible] లిపుల [illegible] మహా [illegible] మోద్దీపకమయినది.

భారతభూమిలో నేర్పడియుండు ముఖ్య భాష లన్నిటికి నిక్కల లిపులకు నాగ [illegible] లిపి కాని, దానికి ప్రాచీనబంధువులైన ఇతరలిపులుగాని అనువనుటకు సందేహము లేదు. అంతలోను మనభాషలు అన్నియు సంస్కృతమునుండి పుట్టినవను వాద మంగీకరించినను అంగీకరింపకున్నను అన్నియు సంస్కృతపదజాలము సంస్కృతము సంస్కృతేతర పదజాలము నిండిపోయిన దనుట నిజము. మన సర్వసంప్రదాయములును నిజమునకు సాంస్కృతికములే కాబట్టి లిపినిగురించి వ్యవహరించునప్పుడు సాంస్కృతిక సంబంధము మరచుటకు రాదు.

లిపి భాషయందలి వేరువేరు శబ్దములసంకేతముమాత్ర స్పష్టము. అందుచేత ఉచ్చారణలో కనబడు శబ్దముల బాహుళ్యమునకు అను గుణముగా [illegible] సంజ్ఞలు [illegible] యుటు సహజము. వ్రాయుటలో సుపయోగించు పరికరములను అనుసరించి అక్షరముల స్వరూపము మారుటయును సహజమే. భాషను నియమబద్ధము చేయక వాడుకలోనుండిన [illegible] ఉచ్చారణ [illegible] అనంతమైన సంజ్ఞలు ఏర్పడవలసి వచ్చును. కాని, అట్టి విస్తారమైన భాషను వైయాకరణులు మొదటినుండియు కాపాడినారు. సంస్కృత స్వరూపమును [illegible] ఉదాత్తానుదాత్త స్వరితములతో ఉచ్చారణను బంధించినారు. మనపూర్వులు మనకు సంస్కృతభాషల [illegible] లియబెట్టిచినారు. అందుచేత ఆ భాష కుపకరించిన సంజ్ఞలనే ప్రాతిపదికముగా [illegible] నేటివరకు [illegible] వలెనే [illegible] నారు. ఇంత కట్టుదిట్టములు చేసినను, సంస్కృతమునకు అక్షరములు [illegible] తెలుగునకు [illegible] అని యొకొకప్పుడు [illegible].

* * *

[illegible] సంజ్ఞల, అనగా అక్షరముల సంఖ్య [illegible], వానిసంయోగముల స్వరూపవిషయమునందు మిక్కుటమైన [illegible] అనంతకాలగర్భమున కలిసిన [illegible] కాంగ్రెసు, ఉపరాంగసభల [illegible], కాలగభూతములైనవి. వ్రాయ [illegible] కలిగిన [illegible] మూలకముగా మనభాషలలో, అందును ముఖ్యముగా తెలుగుభాషయందు, [illegible] మైన స్వరూప పరిణామము నేర్పడినది. మన పెద్దలు వ్రాయుట కుపయోగించిన [illegible] తాటియాకులు. [illegible] ఉక్కుగంటము [illegible] గీతలు [illegible] గీచినగాని [illegible] లిపికలవు. కాబట్టి మనలిపి సాంస్కృతిక లిపులలో ప్రధానముగా కాన్పించు అక్షరీకరణ లను [illegible] మారినది. [illegible] [illegible] ప్రయత్నము [illegible] కాలలిపివచ్చునవి. అందుచేత ప్రయత్న లకు మన [illegible] ప్రాధాన్య మేర్పడినది. [illegible] మూర్తి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నిలువగలిగినవి. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఒత్తులు అన్నియు [illegible]. [illegible] [illegible] అక్షరము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కలిగింపవలసియున్నది.

కాని, [illegible] నేర్పడిన [illegible], [illegible] యుగమే తెలుగు [illegible] ప్రజలు [illegible] [illegible] [illegible] [illegible] కన్పట్టుచున్నది.

* * *

ఇప్పుడు మరల [illegible] విజృంభించియున్నది. [illegible] [illegible] కాదు. [illegible] [illegible] [illegible] అనంతముగా [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

మునా ర్నానావశ్యకము నెలకొనెనది. తుర్కీరాజ్యనిర్వాహకుడు కెమాల్‌పాషా తన దేశ ప్రజ విజ్ఞానప్రబోధమునకు ప్రబలాటంకమని దానిని బహిష్కరించి రోమనులిపిని అనగా ఇంగ్లీషులిపి నన్నమాట - దేశమునందు ప్రవేశ పెట్టినారు. రోమనులిపిలో అక్షరములు ఇరువదియారే కలవు. అందులో అచ్చులైదు. ఈ ఇరువదియారును ఐరోపాభాషలన్నిటను ముప్పది తొమ్మిది ఉచ్చారణలు అందిన వన్నమాట నిజమేయైనను, వీనికి పైచుక్కలు క్రింది చుక్కలో తప్ప మరేవిధమైన స్వరూపభేదమును కల్పించక పాశ్చాత్యులు వాడుకొనుటచేత ముద్రణకార్యము అతిసులభము చేసికొనినారు. టైపురైటర్లు లినోటైపు యంత్రములు కనిపెట్టిన పిదప రోమనులిపి యూరోపుఖండమంతటను, అమెరికాఖండ మంతటనూ, ఆస్ట్రేలియాయంతటనూ, ఆఫ్రికాలో కొన్ని కొన్ని ప్రాంతాలలోనూ, విజ్ఞానప్రచారమునకు అతిశీఘ్రసాధన మైనది. కుదకు ఏకం సృష్ట్యాభావమునకై మనము అగుపడవలసి పైబడిన సాంకేతికములను ఉపయోగించుకొనుచున్నామో అనునట్లుగానే పాశ్చాత్యులు ఇరువదియారక్షరములు, పదియంకెలు, కొన్నిగుర్తులు మాత్రము తోకూడిన రోమనులిపిలో హాయిగా అచ్చొత్తుచున్నారు. చదువుకొని యానందించుచున్నారు.

*   *   *

ఈ సందర్భమునందు గమనింపదగిన విషయ మొకటి యున్నది. చేతివ్రాతతో ప్రపంచమంతయు కాలము లినోవ్రాత కనిపెట్టిన నాడు పోయినది. సీసముతో అచ్చుమొలకలు తయారుచేయుట ప్రారంభించినపిదప లిపి వ్రాతకు స్థానము లేకున్నది. టైపురైటరు, లినోటైపుయంత్రము లేర్పడిన ఈ దినములలో ప్రత్యేకము ప్రత్యేకముగా పోసిన యచ్చుమొలకల కూర్పు ప్రయత్నముగూడ వ్యర్థ యని తోచనారంభించినది.

*   *   *

అసలింగ్లీషు టైపురైటరు లినోటైపు యంత్రముల పరమరహస్యమేమో గ్రహింపవలెను. వ్రాతప్రతి చేతికి వ్రాసియివ్వవలసి వచ్చె. వ్యక్తి ఈవ్రాతప్రతి నెదుట పెట్టుకొని ఎత్తు పెట్టవేసికొని కూర్చొనును. అతనియెదుట చేతిపెట్టెకంటె పెద్దదైనగాని యంత్రముండును. దానికి నలువదిరెండు అరకొనిపెద్ద మెట్లవచ్చి యుండును. ఇందులో ఇరువది యారు కీల్లమీద నొక్కొక్క యక్షరము పడును. పదునారింట రెండేసి పడును. అన్నిటను చిన్నక్షరములు పెద్దక్షరములు రెండు రకములు పడును. ఈ మార్పులు జరుపుటకు గాను మరిసాల్గు కీల్లు ప్రక్కల నున్నవి. అక్షరము పడినపిదప కాగితమును జరుపుటకునుండు నైపున నడ్డకఱ్ఱ యుండును. పైని వివరించిన నలువదియారు కీల్లను—దిమ్మెలన్నమాట— అడ్డకఱ్ఱను ఇన్నిటిని రెండుచేతులలోని పది వ్రేళ్లతో సమయానుకూలముగా నడుపుచు వచ్చును 'టైపరేటరు'—అనగా కర్మకరుడు. టైపురైటరులో గాని లినోటైపులో గాని నకలుతీయుటకు కావలసిన మొదటి యచ్చుప్రతిని కాగితముమీదగాని సీసపు పంక్తులలో గాని సిద్ధము చేయుచున్నాడు. టైపురైటరు నుండి రోనియోకు మార్చి వందలకొలది ప్రతులు సిద్ధముచేయుట నేడు సాధ్యమైనది. 'లినోటైపు' నుండి 'స్టీరియో' తీసి లక్షల ప్రతు లచ్చువేయుట ఆచారమైనది. చూచితిరా! నేడు సీసపుమొలకలు కొననక్కరలేదు. గళ్లుగళ్ల పెట్టెలమర్చి యుంచుకొని అందులోనికి మొలకలువేసి కర్మకరుడునిలిచి తిరిగి మొలకిమొలకిగా కూర్చి కాలహరణము చేయ పనిలేదు. స్థలము, కాలము, శ్రమ, పరికరవిస్తారము అన్నియు సంకోచింపజేసి ఏరోప్లేనులో ప్రయాణముచేసిన వేగముతో వ్రాతను కోట్లకొలది ప్రతులక్రింద తీర్చుడానికి రోమనులిపిలో సాధ్యము చేసికొనినారు.

*   *   *

ఒకనిమిషము అచ్చుమొలకల లెక్క కొద్దిగా ఆలోచనచేసి చూతాము. ఈ మొలకలు వేసికొనేపెట్టెకే ఇంగ్లీషులో 'కేసు' అని పేరు. ఇంగ్లీషుఅక్షరాల కేసులో ౧౫౧ గళ్లున్నవి. మనదేశములోని లిపులలో ఎక్కువ అక్షరసంఖ్యగల లిపి అరవములిపి. ఆ అరవము కేసులో ౧౭౭ గళ్లున్నవి. తెలుగులో మూడింతలు ౭౮౭ గళ్లున్నవి. ఎక్కువ ౧౫౧, ఎక్కువ [illegible]? ఇంగ్లీషు లినోటైపులో పైని చెప్పినలెక్కనుబట్టి చూచిన ౧౧౬ అక్షర సంజ్ఞలు ఏర్పడును. నేటిదినము అరవమునకు తెలుగునకు కూడ టైపురైటర్లు ఏర్పరచినారు. అరవమునందు ఇంగ్లీషులోవలెనే ౪౨ కీల్లమర్చినారు. కాని, ఒక్కొక్కకీలున రెండేసి యక్షరములకీలు నిమిడ్చినారు.

ఈ ౪౨ లో ఎనిమిదింటికి ప్రత్యేకత్వము కల్పించి వాటిని ఇతరసంజ్ఞలతో చేర్చి కొత్త సంజ్ఞలు సృష్టించుటకు అవకాశము పెట్టినారు. ఇట్లగుటచేత కొన్నికొన్ని అక్షరము లేర్పడుటకు ఒక్కొక్క యక్షరమునకే నాలుగు పర్యాయములు కీల్లు త్రిప్పవలసి వచ్చుచున్నది. శీఘ్రముగా కార్యముసాగుట దుర్ఘటమగుచున్నది. తెలుగు టైపురైటరు సంగతి యింతకంటే కఠినతరముగా కల్పించును. అందులో నలువదియారు కీల్లేర్పరచినారు. ఇరువదింటిని ప్రత్యేకపరచి వానిని ఇతరములతో చేర్చి వేరువేరుసంజ్ఞలు కల్పించుటకు ప్రయత్నించినారు. అ, ఆ, ఇ, ఈ, ఎ, ఐ, ఒ, ఖ, ఘ, జ, ఝ, ణ, ర, ఱ, బ, ల — ఈపదునారుమాత్రము తమంతట తామే ర్పడునవి. అంకెలుపదియు అట్లే ఏర్పడును. మిగిలినవన్నియు రెండుమూడునాలుగు సంయోగములచే నేర్పడతగినవి. అనగా, ఎంతో ఆలస్యము మీదటగాని, అక్షరములేర్పరుదుటకురాదు. అరవభాషలో లినోటైపుకూడ సిద్ధముచేసినారు. అందులో ౨౭౬ స్వరూపములకు తావుపెట్టినారు. తెలుగులో నిదివరకు లినోటైపు సిద్ధముకాలేదుకాని, సిద్ధముచేయు ప్రయత్నములు సాగుచున్నవి. ఐన, ఆప్రయత్నములకు పైనచెప్పిన టైపురైటరు విధానము పనికివచ్చునట్లు కన్పించలేదు. ఆంధ్రపత్రిక కార్యనిర్వాహకులగు శ్రీ శంభుప్రసాదుగారును వారిమిత్రులును ఈ విషయమున గొప్పపరిశ్రమ చేయుచున్నారు. ౧౫౦ వేరువేరు స్వరూపములకు దిమ్మెలమర్చి తెలుగుభాషా లిపులన్నిటిని అచ్చుగ సాధింప జూచినారు.

*   *   *

ఎవరెన్ని ప్రయత్నములు చేసినను మన భాషకు సంబంధించిన అవతక్ష లిపి సంస్కా

నను ప్రయత్నించుటలో వ్యర్థమైన ఉదాహరణ ప్రవృత్తి అవతరించి తోచుచున్నది. [illegible] పద్ధతిగారికిని [illegible] పద్ధతి గారికిని ఇక బహుకాలము దనుక లిపి సంస్కారమునకు ఆధారము కాక తప్పదు. మా యాశయములు రమ్యములుగదా! సుందరములుగదా! అంతమైనవిగదా! [illegible]కమును, సౌందర్యమును, అందమును కోల్పోవుదమని వాపోవుటచేత కలుగు ఫలమేమియు లేదు. సంస్కారమునకు ప్రయోజనము కావలయు. ప్రయోజనమునకు లోబడి అందచందములు పాలించవచ్చునే కాని ప్రయోజనమతిక్రమించి అట్టి గుణములను పెట్టుకొనుమనిన [illegible] ఏవుకొనవలెను [illegible] వెంటనే [illegible] అయినను [illegible] తీవ్రముగా పోవలసి వచ్చును. ధైర్యము కలదేని మనభాషను రోమనులిపిలోనే అంగీకరించి ప్రపంచములో నేను జరుగుచుండు [illegible] ప్రగతి మనకును నడచుట ప్రస్తుత్యము. రోమనులిపిలోని పై శేష్యము ఇది. అక్షరము లిపులరెండు. ఒకయక్షరము ప్రక్కన మరియొక యక్షరము చేర్చుకుపోవుటచేత అన్నిశబ్ద సంజ్ఞలను ఏర్పరచుకొనవచ్చును. కాబట్టి, యాంత్రి సామగ్రి నిర్మించుకొనుటయందేమి, నిర్వహించుకొనుటయందేమి సమాధానలక్ష్యము నెరవేరుచుయుండును. బహుస్వల్పప్రమాణముతో కార్యము నెరవేరుట కవకాశమున్నది; పరిశీలించి పరిశీలించిరేని మనదేశపు లిపుల [illegible] ప్రక్కన యక్షరములుగల [illegible] అక్షర సమామ్నాయము గూడ రోమను లిపికి సరిపోవునంత స్పష్టపడగలదు. అక్షరమాలలలో ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, మున్నగు ఒత్తక్షరములు సాధించుటకు వీలు లేదు. ఇట్టి ఉత్తమములు మొదలైనవి ప్రత్యేక [illegible] చేత సాధింపవచ్చును. వర్గప్రథమ తృతీయాక్షరముల క్రింద ప్రత్యేకమగు [illegible] తక్కిన భాషలలోని వర్ణసమామ్నాయమును తమిళవర్ణ సమామ్నాయముగల సౌలభ్యముతో

[illegible]నైనను వినియోగించుటకు రాదు. కాబట్టి, ప్రపంచమంతటను ప్రాకిపోవుచుండు రోమను లిపి నేటికార్యములకు సర్వోత్తమమని యెంచవలసియుండును.

* * *

పై రీతిగా విమర్శించిన [illegible] నడుచుచున్న [illegible] కాని, భారతభూమి గాని, సిద్ధపడియున్నదని చెప్పుటకు వీలు కన్పించదు. కాబట్టి, మన లిపులకుగల అక్షర సమామ్నాయమును సంస్కరించి ఎట్లు [illegible] వినియోగించుకొనవలెనా యనునదే ప్రశ్న.

* * *

భారతజాతి కంతటికిని నాగరిలిపి [illegible] కాబట్టి అందరిని సమావేశపరచుట్లు తమ లిపులను సంస్కరించుకొనవలెనని [illegible] మన దేశములోని యితర ప్రాంతములవారు ప్రయత్నించుచున్నారు. ఇటీవల [illegible] సాహిత్యపరిషత్తు జరిగెను. బొంబయి మంత్రి గౌ. కె. ఎమ్. మున్షీ గారు అధ్యక్షత వహించినారు. [illegible] లిపు లన్నిటిని ఏకరూపమునకు తెచ్చుటకు బహుకాలముగా ప్రయత్నించుచున్న [illegible] కపర్దిగారు తీర్మానమునకు వచ్చిరి. అ, క, ఛ, ఝ, ణ, ఙ, ఖ లు [illegible] పడిపోయినవి. వానిని యథావిధిగ సాంప్రదాయికములుగానే వ్రాయవలెనని తీర్మానించిరి. బాలబంధు [illegible] సంస్కారమును సాధించుట కొంతమేలే. కాని లిపిని విడిచి చాల దూరము ప్రయాణము చేసినగుండా తెలుగు [illegible] అంగీకరించి యుపయోగించుకొను [illegible] కాదు. [illegible] నిర్మాణము చేయుటచేత దాక్షిణాత్యులకు బాలబంధు లిపి తప్పక యభ్యాసమయిపోవును కాబట్టి దానినే ఈ భాషల కేల వాడరాదనువారుండరు. కాని ప్రబంధనేసిన దానికి [illegible] కలుగుచున్నది. కాంగ్రెసు ప్రముఖులు [illegible] లిపులలోను హిందుస్థానీ నేర్చుకొనవచ్చునని సిద్ధాంతింపగలరే గాని మరియొకరీతిగా తీర్మానింపలేరు. అందులోను పైజాతులవలన దక్షిణదేశమున ఉద్య

[illegible] కలుగుట్టి ప్రాముఖ్యము [illegible]. ఉత్తరదేశ విద్యాలయములు [illegible] కొలది యధ్యాపకప్రముఖులను ఉద్యోగములో ప్రకటించి [illegible] ప్రాబల్యము కలుగజేసినారు. [illegible] యిందీనిభాషలకు మాతెలుగు, కన్నడము, అరవము, [illegible] అటు [illegible] గాని ఇటు ఉద్యోగముగాని సామీప్యము లేదు. ఈ [illegible] లిపుల [illegible] ముఖ్యమైన భాషలకు సమానమైన [illegible] చేసికొనుటకు తెరవంత యవకాశమున్నదని నా మనవి. ఈ ద్రావిడభాషలలోని [illegible] [illegible] దరిశించినవారు [illegible] [illegible] ప్రాముఖ్య [illegible] [illegible] కర్ణాటకము సంపూర్ణత్వముకల లిపిని వాడుచున్నారు. తెలుగులోను కన్నడములోను [illegible] [illegible]. [illegible] ప్రాముఖ్యము [illegible] చేత [illegible] వాడుచున్నారు. [illegible] సాదరము [illegible] [illegible] నేర్చుచున్నారు. [illegible] ప్రత్యేకముగా [illegible] [illegible] వేర్చుచున్నారు. [illegible] ఇనాడు [illegible] [illegible] వాని వాడుకలకు [illegible] సామ్రాజ్యమును Δ [illegible] నని తోచును. ఖ, ఛ, [illegible] Δ, Δ, Δ, Δ [illegible] వచ్చును. [illegible] మన [illegible] [illegible] యతి [illegible] క, గ, [illegible] వ్రాయ వలసివచ్చును. [illegible] [illegible] చేయవలెను. [illegible] అనునాసికములలో న, ణ, [illegible] [illegible] లేదు. [illegible] స్వరము [illegible] యన్నిటికిని ప్రత్యేకముగా నేర్పరచినది. 'అంక' 'అంజనము' [illegible], 'మందము', 'అంబ' ఉదాహరణ

ణములు. కాబట్టి పూర్ణానుస్వారము అను నాసికములన్నిటిని సాంకేతికముగా గ్రహింపవలెను. 'జ్ఞానము' 'విజ్ఞప్తి' మొదలగువాని లో 'ఞ' ఉన్నదే దీని అవసరమేమి యందు రేమో. ఇది నిజముగా ... నల సంయోగము. కాబట్టి సంస్కృతలిపిలో 'ఞ జన' గ వ్రాయవలెను. 'ఞ' కారముతప్పు తక్కిన యన్ని దీర్ఘములకును కన్నడమున '౽' సంజ్ఞ వలెనే వ్రాయుదురు. 'ఞ'కారమునకు దీని యుపయోగించుటయందు తప్పులేదు. 'ఙ' కారమునకు మనకిది సరిపోవకలదు. 'ఙ' కారమునకు మనకొన్ని ... 'ఙ' 'ఞ' లు నేటి ప్రయోగాలలో లేవు. 'ఏ' త్వమునకు అరవమున మన 'ఏ'ను త్రిప్పి వ్రాసినారు. '...' ఇదిసంజ్ఞ ఎంత చక్కటివలయమో చూడుడు. '...'త్వమున కిందు ... వదివకకుకూడ '...'గా ఉపయోగము గావించుదు.

*   *   *

'...'త్వమునకు దాపల '...' త్వము వలె దీర్ఘసంజ్ఞ అరవమున నున్నది. '...' త్వమునకు '...' ఆ యూర్ధ్వభాగమునే దాపల వ్రాయుదురు. '...'త్వమునకు దాపల '...'త్వము వలెనే దీర్ఘసంజ్ఞ. ఈ విధానము ... ముగా నంగీకరింపవచ్చును. అచ్చులలో అ, ఇ, ఉ, ఎ, ఒలు చాలును. దీని దీర్ఘములు కావలెనన్నచో దీర్ఘసంజ్ఞ ను కలిపి చేసికొనవచ్చును. 'ఐ' 'ఔ' లకు ... 'అయి' 'అవు'లుగా వ్రాయుచున్నాము. హల్సంయోగములు వర్ణక్రమమున తలకట్టులు లేకుండ వ్రాసికొనుటచేత ... యుండును. 'క్రవ్యాద' శబ్దము ... చింపుడు. 'క' కార, 'ర' కార, '...' కారములు 'క్ర'. సంస్కృత లిపిలో 'క' 'వ' కార 'య' కార '...' కారములు 'వ్యా'. సంస్కృతలిపిలో '...' '...' కార 'ఆ' కారములు '...' సంస్కృతలిపిలో '...' పదమును సంస్కృతలిపిలో '...' యని యుండును. ఇంగ్లీషులో '...' కార 'వ' కారములను గమనించునది, మన '...' కు తలకట్టు తీసివేసిన చో పూర్ణానుస్వారముండును. కాబట్టి హల్లు '...' మాత్రసు ... పూర్ణానుస్వారము ... నేనిందు గీసినతిని. ఎ, వ, స లు: న, వ లు: ...లు తెలుగున ఆకృతి ... చిహ్నములకలవి. '...' వ్రాయుటకు అక్షరము ... వచ్చును. '...' ఇది '...' ... తెలుసుకొనుదుము. '...' '...' ల

తలకట్టులు తీసివేసి హల్లులమాత్రము నిలుపవలెను వేరు సాంకేతికములు వినియోగింపక తప్పదు. '...' ను సూచించుటకు అక్షరము క్రింద ఈ ఆకృతిని అడ్డుగీత ఉంచుమందును. అట్లే '...'ను సూచించుటకు క్రింద ఈ ఆకృతిని అడ్డుగీత ఉంచుమందును.

*   *   *

పైన చెప్పిన వివరాలనుబట్టి 'హల్' రూపములు తీసివేసి, అచ్చులక్షరము, అచ్చు ... లేక, అనునాసికమున కొకటి ఒత్తక్షరసంజ్ఞయొక్కటి, మొత్తము ... సంజ్ఞలతో తెలుగును వ్రాయవచ్చునని తోచుచున్నది. ఇంతేకాదు: ఒత్తక్షరసంజ్ఞ పొట్టలో చుక్కపొడిచి దంతోష్ఠ్యోచ్చారణకు దానిని సూచించుకొనిన యెడల తెలుగులోని దంత్యోష్ఠ జలుము ఇంగ్లీషులోని 'f' ఉచ్చారణ ... ములును, ఉరుదూ '...' వర్ణాలును, అరవములోని ழ యును సూచింపవచ్చునేమో.

*   *   *

ఈ వ్యాసమున తెల్పిన పుస్తకములో సూచించిన క్రొత్తగుర్తులలో నొకటిగూడ తెలుగు కన్నడము తమిళము మలయాళములకు బయటిదిగాదు. హల్లులపు ... గా వ్రాసి సంయోగము చేయుట సంస్కృతలిపిలో లేని యాచారముగాదు. అంకెలు, కామాలు వగైరాలు నేడు సాధారణముగా ఇంగ్లీషుపద్ధతినే వాడుచున్నాము. వానిచే ... వచ్చిన నష్టమేమియులేదు.

*   *   *

ఈ సంవిధానమున కొక్క యాక్షేపణ మాత్రము కలుగవచ్చును. వ్రాయునప్పుడక్షరములు విడివిడిగా వ్రాయవలసియుండును గదా ... వ్రాతనెంచునెయని కొంద రాక్షేపింపవలెను. ఇప్పటికే ... వ్రాత గతకాలము నకు చేరిపోయినది. ఇంత దీర్ఘవ్యాసము నేను వ్రాసినప్పటికి అక్షరములు విడివిడిగానే యున్నవి. అందులోను ముప్పదినాలుగు, ముప్పదియైదు సంజ్ఞలతో చక్కని టైపురైటరు వ్రాత ఏర్పడేనాటలలో ... వ్రాతకయి విలపించువా ...

*   *   *

మరియొక సమాక్షేపణయున్నది. అక్షరము ప్రక్కన అక్షరముగా వ్రాయును ... యిప్పటికి స్థలమాక్రమించేవ్రాత యింకను ... మాక్రమించు ... అది

వట్టిదే. ఇప్పటి ... కంటెనెక్కువైన స్థలమాక్రమించి వరుసలువరుసలే ఆక్రమించుచున్నాము. నూతన విధానమునందు ... మును ప్రక్కన ... క్రమింతుము. ప్రక్కల ... క్రమించుట యిప్పటికిని కలదే, క్రొత్తది కాదు. మన 'అ' దీర్ఘము, ఒత్వము, ఓత్వము, కవత్తు, పవత్తు, వవత్తు, క్యావడి, క్రావడి ఇవియన్నియు ప్రక్కలకు స్థలమాక్రమించునవే. నిజముగా క్రొత్తవిధానమున స్థలము మిగులవచ్చును.

*   *   *

ఈ వ్యాసమునందు నేను చేసిన సూచనలను అట్లే యంగీకరింపవలసిన దని కోరుట నాయుద్దేశము కాదు. విమర్శకు ప్రాతిపదికముగా నొక ప్రణాళిక ... పండితులును అభిప్రాయములను సూచించునదే యూహారేఖ నన్నిపరిశీలింపవలెను. శతాబ్దికాలముగా అన్ని అనుకూలప్రయోగములను మహాత్ములైన ... చెందిన జాతుల చేత పరివర్తన మొందిన ... నులిపికే లోపము లెంచువారున్నారు. అందలి యచ్చులకు హల్వ్యాపారము లున్నవి. కొన్ని హల్లులకు అచ్చుల వ్యాపారము ఏర్పడినవి. అచ్చుల దీర్ఘములకు వక్రములకు ప్రత్యేక సంజ్ఞలు కనుపించవు. దంతోష్ఠ్యోచ్చారణకు తగిన గురుతులు లేవు. ఇట్టికొరతలు మూపలున్నవి. కాబట్టి మనభాషలకుగాను నాయూహలమేర కల్పిన ఈతపకను విల్లులు లేవనెనునా? ఇది మన లిపిసంస్కారము నెడల భావమును పురికొల్పి నేటి 'ఏకాక్షను' వేగమున కనువగు రీతిని మనము మన వ్రాతను తీర్చుకొనవలెనను ఆవేదన మనలో కొందరకైనను కలిగినయెడల నా ప్రయత్నము ధన్యమగును.

*   *   *

నే నేర్పరచిన తెలుగక్షరముల నీక్రింద కనుబరచితిని. అ,అ౽, ఇ,ఇ౽, ఉ,ఉ౽ ఎ,ఎ౽, ఒ,ఒ౽, క,క△ గ,గ△, O, చ,చ△, జ,జ△, O, ట,ట△, డ,డ△, ణ, త,త△, ద,ద△, న, ప,ప△, బ,బ△, మ, య, O, ల, వ, శ, ష, స, హ, —(అత్వము)—ా(అత్వదీర్ఘము) ి(ఇత్వము) ీ(ఇత్వదీర్ఘము) U (ఉత్వము) U౽(ఉత్వదీర్ఘము) ౦ (ఎత్వము), ౦౽(ఎత్వదీర్ఘము), ౦... (ఒత్వము), ౦...౽(ఒత్వదీర్ఘము) ం(అనుస్వారము), ః(విసర్గము).

తోటమాలి గురవడు

కనుపర్తి

వరలక్ష్మమ్మ

౧

బుతురాజగు వసంతుని ఆగమనం వల్ల ఆ గృహోద్యానం నవజీవం పోసుకొన్నట్లుండి. తీగలతావులు పాతతొడుగులు వదలి క్రొత్తవస్త్రములు ధరించినవి. గాయకప్రవరుడు పికరాజు తనమనోహరగానమును లోకమునకు వినిపెట్టుటకై గొంతు సవరించినాడు. సకలప్రాణిలోక సుఖాధారమగు గంధవహుడు లోకమును హాయిహాయి మరపించు పిల్లతెమ్మెర వీవనల చేబట్టినాడు. మాలతీమల్లికలు నవపుష్పపరిమళంతో దిక్కులు నింపివేస్తున్నవి. విరబూచినపువ్వులతో సన్నజాజి మేలిముసుగు గప్పిన ముత్తైదువలె వయ్యారం ఒలుకపోస్తున్నది. కలహారవిహారమునైన గుజ్జుమామిడిచెట్లు సుందరతరుల సరససల్లాపకలాపములతో మారుమ్రోగుతున్నవి. కాని ఎటుచూచినా నేత్రపర్వమై చవులవిందుపై మనోహ్లాదకరమైన ఆ వసంతశ్రీ సౌందర్యమును గమనించువారు లేరు. ఒకప్పుడు దాని అపూర్వసౌందర్యమునకు తన్మయులై కాలమునకు మనోజ్ఞరథము నెక్కి ముచ్చటపడిన పద్మావతికి దానిపై యిప్పుడు చూపే లేదు. ఇందిరనుంచి బలవంతముగా పెకలించి నేలపైవేసిన వల్లికవలె ఆమె ఒకమూల శోభావిహీనంగా పడివున్నది. ఆ తల్లి నవ్వు లేక ప్రియతమపదార్థ మెరుగని ఆమెపుట్టి పెరిగిన లేవక నిరాశ్రయమై నేలపై పొరలులతను పోలిన పిల్లలవలె తల్లిని అలముకొని ఉన్నారు.

అవి సీతారాముల కల్యాణదినములు! యింటింట వేడుకలు; వీధివీధిని పందిళ్లు, గుడిగుడిని ఉత్సవములు! ఒక అనిర్వచనీయమైన ఆనందం, ఒక అపూర్వమైన ఉత్సాహం ప్రజలనెల్లర అలముకొన్నది. పగటిపూట పనులు, రాత్రిపూట నిద్రలు మరచిపోయినారు జనులు. అవును, యేడాది కొకమారు జరిగేవేడుక! పాడుపనులు యెప్పుడూ ఉండేవే! పనికిమాలిన నిద్ర యెప్పుడూ పొయ్యేదే! ఈ ఉత్సవానంద లహరిలో ఈనాడు మునకలువేయకపోతే మరల లభించే దెప్పటికి? ఎవరికి! ఏనాటి యువరో మన మెవరమో! గతము గతమే! భవిష్యత్తు మన చేతిలో లేదు. వర్తమానకాలము జారవిడువకుండ అనుభవించువారే వివేకులు, దేవుని ఊరేగింపు ఉత్సవాల్లో ఊదబడే తిరుచూర్ణా(బాణాలు)ల మోతలు ఊరంతటా ఒక్కమాటు వినపడ్డాయి. ప్రజాహ్లాదమైన దేవుడు వస్తున్నాడనే భావంతో జాగరితమైన . పద్మావతికిగూడ ఆశ్వాసి పనించింది. తాను, తన పెనిమిటీ, చెఱుయుక బిడ్డను పొదవుకొని పువ్వుపుష్పాల ... పండువెన్నెల్లో చల్లని పిల్లతెమ్మెరలు వీస్తూవుండగా చూచిన ప్రతి దానిని గుఱించి ప్రశ్నలువేసే బిడ్డల ముద్దుపలుకులకు జవాబులు చెప్తూ కుంటూ ఉల్లాసంగా దేవోత్సవం తిలకించి వచ్చిన గతవత్సర వృత్తాంతం ఆమె తలపునకు వచ్చింది. చిత్తం క్షోభిల్లి దుఃఖం పొంగి కన్నుగవలో నిల్చినది. ... తనూలత వే యెల్లప్పుడు కెప్పైన కొని ఆమె ముఖములోనే దుఃఖం పెట్టుకొని, అద్దములోని బింబములవలె తల్లి దైన్యమును తమముఖాల ప్రతిబింబింపచేస్తూ వున్న బిడ్డలిద్దరూ తల్లి నంటి పెట్టుకొని ఉన్నారు. వారికీ దుఃఖం కొంతైనా ... చెమ్మగిల్లినకన్నులు తుడుచుకుంటూ పెక్కుముఖం వేసుకొని "ఏమిటమ్మా రోదిస్తున్నావు?" అన్నాడు పెద్దవాడు ఒక్కసారిగా. ముద్దుబిడ్డల ప్రశ్న వినగానే పద్మావతి పశ్చాత్తాపపడ్డది. తనకు కలిగిన బాధ వారికి తెలియనీయరాదనుకొన్నది. కంఠంలో ... అమ్మా. అని పిల్ల కళ్లనీళ్లువచ్చాయి. బాబు కాలేపు అల్లా అనుకుంటూ ఉండబట్టలేక కడుపులోనుంచి వస్తున్న ... తల్లి. "అమ్మా! నిను కడుపులోన్నాగా ఉంటే డాక్టర్ బాబయ్యగారిమాట వేమకో పోతుంది" అన్నది పెద్దపిల్ల.

"అమ్మయ్యో! డాక్టరుబాబయ్యగారిమందు! ఆమందు అమ్మోయ్ చేదు. ఆమందు తాగే మన నాయనగారు

చచ్చిపోయినారు కాదూ?" అన్నది పెద్దపిల్ల.

"ఔనునా అమ్మా!" అన్నది చిన్నపిల్ల. పద్మావతి పలుకలేదు. ఆమె మనస్సు ఆ దుఃఖస్ఫురణలో లగ్నమై ఉన్నది.

"ఔను చే! చచ్చిపోవడంవల్లనేగా నాన్నగారు మనకు ఒక్కమారైనా కనిపించడంలేదు. డాక్టరు బాలయ్యగారిమందు త్రాగి అమ్మగూడా అల్లాగే కనుమరుగైపోతే మన కెల్లా?" అన్నది పెద్దపిల్ల వ్యాకులపాటుతో. "అయితే ఆ మందు మన అమ్మకు వద్దు" అని చిన్నబిడ్డ తల్లిని గట్టిగా తన చిన్ని చేతులతో కౌగలించుకొన్నది. పెద్దపిల్లకూడ మఱియొక ప్రక్కనుండి తల్లిని ఆలింగన మొనర్చుకొన్నది. అనన్యబిడ్డలిరువురు తమతల్లి తమ కన్నులకే యెడమై పోతుందేమో అను శంకా మహాభీతితో తాము గట్టిగా పట్టుకొని ఉన్నందువల్ల తల్లి యొక్క దేహ బాధాలవు అను గాఢమయిన సమ్మర్దంతో తమ బాహులతలు పెనవేసి చుట్టుకొని కూర్చున్న బిడ్డలను చూచి కన్నీరుప్రయోగించిన అబల హృదయములో యెంత గాఢంగా నాటుకపోయిందో తెలిసి పద్మావతి మఱింత దుఃఖించుచుండగనే "నే నెక్కడకీ పోతాను పచ్చితల్లుల్లారా! మీ నాన్నగారు ఆ శ్రీరామచంద్ర మూర్తివంటి ఉత్తమ పురుషులు గనుక ఆ పరమాత్మకు ప్రియులైనారు. ఈ అభాగ్యురాలు తెలుగుకు స్వామికి? ఈ యెండ ప్రాణికి ఎన్నేళ్ళాయుష్యాయము వ్రాసినాడో? అంతకు నాకాలిసంకెలలు మీరుండగా యిమ్మేలను యెవరిపాలు చేసిపోతాను?" అని బిడ్డలశిరసులు నిమురుచు కన్నీరుకార్చింది పద్మావతి.

౨

పురుషోత్తమరావు విద్యార్థిదశలో ఉండగానే సంఘసంస్కరణాభిలాష అతనిహృదయంలో రేకెత్తింది. వరకట్నాలపై అతిబాల్య వివాహాలపై యేవగింపు గలిగింది. తాను చేసుకొనే వివాహం ఆదర్శప్రాయంగా యేదుఃఖజీవినో ఉద్ధరించేదిగా ఉండవలెనని అతడు అప్పుడే మనసులో నిశ్చయం చేసుకున్నాడు, కాని ఆ అభిప్రాయంమాత్రం తుదవఱకు యెవరితోనూ చెప్పలేదు. వేలకువేలు కట్నమిస్తామని రోజురోజూ వస్తూ వున్న సంబంధాలు చూచి మురిసిపోయి యేదో గొప్పసంబంధం స్థిరపరుస్తామని తల్లిదండ్రులు యెంత చెప్పినా అతడు ఒప్పుకోలేదు. "చదువు పూర్తికాందే పెండ్లి"ని పాటకొట్టివేస్తూ వచ్చాడు. సరే బి. ఏ. ప్యాసుకాగానే పెండ్లి చేద్దామని తల్లిదండ్రులు అనుకుంటూ వచ్చారు. పురుషోత్తమరావు బి. ఏ. ఫస్టున ప్యాసైనాడు. బ్యాంకులో నూరురూపాయలఉద్యోగం లభించింది. పురుషోత్తమరావు యిక వివాహయోగ్యమైనస్థితికి వచ్చాననుకున్నాడు. వర్ణాంతరవివాహమా! దరిద్రబాలికాకరగ్రహణమా! వితంతు కన్యాపరిణయమా! ఏదయుక్తమని అతనిచిత్తము పరిశీలించింది. అభాగినియగు వితంతుకన్యాస్వీకారమే యుక్తమని అతనిఅంతరాత్మ ప్రకాశించింది. వెంటనే మిత్రులసహాయంతో కన్యాన్వేషణకు దొరకొన్నాడు. ఉత్తమమైన ఉన్నతవంశంలో జన్మించి మంచివిద్యావతి అయి చక్కని సౌకుమార్యంగా పదునాలుగు పదునైదు వత్సరములప్రాయంలో ఉన్న పద్మావతి వరప్రసాదినిలాగా అతనికి లభ్యమైంది. అభిజాత్యంగల పద్మావతిని పరిగ్రహించడానికి పురుషోత్తముడు ఆలసించలేదు. పద్మావతీగూడ పురుషోత్తమునివంటి పురుషోత్తముడు లభ్యమైనందుకు పెన్నిధిగన్నపేదవలె పొంగిపోయినది.

పురుషోత్తముని వర్తనం తల్లిదండ్రులకు మహాక్రోధవిషాదకారణమైంది. ముఖ్యంగా తండ్రి అతన్ని తీవ్రంగా నిరసించి వైదొలుగు అన్నాడు. సిద్ధపడియున్న యీ కష్టాలకు పురుషోత్తముడు కలతచెందలేదు. ఒకచక్కని యిల్లు బాడుగకు తీసుకొని అందు భార్యాసహితుడై కాపురమున్నాడు. వివాహమైన రెండు సంవత్సరాలకు వారికొక కుమార్తె గలిగినది. మఱి మూడు సంవత్సరాలకు మఱియొక కొమార్తె గలిగినది. తమప్రేమఫలితాలైన ఆ ముద్దుబిడ్డలను చూచుకొని తమసాంఘిక కష్టము లన్నీ మఱచి పద్మావతీ పురుషోత్తములు సుఖంగా కాలం గడుపుతున్నారు. ఉద్యోగానికి వచ్చిన [illegible]

లో పురుషోత్తముడిజీవితం మూడింత లైంది. స్వయంపోషకమే ఉత్తమోత్తమమని నమ్మిన పురుషోత్తముడు, తండ్రిఆస్తికి అర్రులు చాచి ఉండక యిరువదివేలకు జీవితం భీమా చేయించాడు. ఒకమంచి స్థలం గొని అందు చక్కని పూలమొక్కలను ఫలవృక్షములను నాటించి వానిమధ్య సుందరమైన గృహం కట్టించి అచట కాపురమున్నాడు. "కులజయు నిర్మలాంగి యనుకూలయు సయ్యుయువిద్యలందు కౌశలవతియు సుశీల గుణసన్నుతురాలును" నైన భార్య, ముద్దులు మూటగట్టు బిడ్డలు! గొప్ప వేతనము గల ఉద్యోగము! పురుషోత్తముని గార్హస్థ్యజీవితం యెంతో సుఖదాయకంగా ముచ్చటగొలుపుతున్నది.

పరస్పరానురాగలతానిబద్ధమైన యీదంపతియుగళాన్ని చూడంజాలక విధి కేమికన్ను కుట్టిందో, పురుషోత్తముడికి తలవనితలంపుగా జ్వరం వచ్చింది. 'ఆఁ, యీ కాస్త జ్వరానికీ డాక్టర్ను పిలిపించడమెందుకు? మన యింట్లో ఉన్నమందు వేసుకుంటే చాలదూ' అని పురుషోత్తముడు నిర్లక్ష్యంగా అన్నప్పటికీ పద్మావతి ఉపేక్షచేయలేదు. నౌకరును పంపించి పురుషోత్తముడికి ప్రియమిత్రుడైన డాక్టరు మధుసూదనరావును పిలిపించింది. మధుసూదనరావు ప్రాణపదమైన స్నేహితుని దక్కించుకొనుటకు పడగలపాట్లు పడ్డాడు. తనచేయి మించింది అనుకొన్నప్పుడు యితర వైద్యుల సహాయంకూడా తీసుకున్నాడు. అహోరాత్రములు ఆహారనిద్రలు వర్జించి అతనినే సేవించాడు. కాని శ్రమ ఫలించలేదు. వచ్చినజ్వరం వచ్చినట్టే పట్టినపట్టు విడువకుండా వుండివుండి యే ఔషధసేవకూ లొంగక విషమించి నానా కల్లోలపెట్టి పందొమ్మిదవనాటిరాత్రి పదునొకండుగంటలకు అతనిని యిహలోకమునకు బాపినది. ఉత్తమోత్తముడైన పురుషోత్తముడి మృతికి ఎల్లరును విచారించారు. సరి యిక పద్మావతిదుఃఖానికి మేరలేదు. ఎవనియొక్క సాంగత్యం తన దుఃఖమయ జీవితానికి సుఖస్వప్న మాయెనో, ఎవనిదర్శనం తనహృదంధకారానికి వెన్నెలరేకఅయ్యెనో, ఎవనికరగ్రహణం తనకష్టవారాశికి తెప్పకొలసయ్యెనో అట్టి ప్రాణప్రియుడైన పురుషోత్తముడు తన్ను బాసిపోయినవెనుక ఆమెశోకానికి పారమెక్కడవుంటుంది? పురుషోత్తముడు తనకు ఆశ్రయమై వుండి తన అనిర్వచనీయప్రేమసుధా మధురధారలతో తన్ను ప్రోదిసేయుచుండినన్నాళ్లీ బంధువులయెడబాటు, సంఘంయొక్క బహిష్కారం, లోకుల అవహేళనలు పూర్ణిమారాత్రులలో నక్షత్రాల కాంతివలె ఆమెకు గోచరించనేలేదు.

కాని నేడు రాకాసుధాకరబింబము అస్తమించగనే ఆచుక్కలకెంత కాంతి వచ్చినది! పద్మావతిదుఃఖము పరిపరివిధాల బహుళమైపోయింది. ప్రాణసమముగా ప్రేమించు వాని మిత్రా! [illegible] కాపురము, ముద్దుగొల్పు [illegible] బిడ్డలు! నా అన్నవారు లేని [illegible]!

పద్మావతి వివాహం చేసుక తన తల్లిదండ్రులచెంతనే వుండి యే [illegible] టికి సంఘం ఆమెను బహిష్కరించేది కాదు. బంధువర్గం ఆమెను విడనాడేది కాదు. తల్లి ఆమెను తనకడుపులో పెట్టుకొని రక్షించేది. తండ్రి ఆమెను ఆదరించేవాడు. తోడబుట్టినవారు ఆమెను కనిపెట్టుకొని ఉండేవాళ్లు. సంఘభోజనాది సౌకర్యాలను ఆమెకు కొరత ఉండేది కాదు. కాని శీలవతియైన పద్మావతి తన సునిర్మలజీవితమును [illegible]నముచే పంకిలమొనర్చుట కంగీకరింపక సత్యసమ్మతముగా [illegible] వివాహమాడింది. అపరాధులను [illegible] కోచంగా తనలో ఇముడ్చుకొనే సంఘం బాహాటమైన యీ సత్ప్రవర్తనకు పద్మావతి దంపతులను శిక్షించింది. మీరు సంఘంలో ఉండి చాటుమాటుగా ఎన్ని ధర్మభ్రంశపు పనులైనా చేయండి భరిస్తాను కాని మీరు బహిరంగంగా వివాహమాడి నతిమంతులై ఉండటానికి అంగీకరించనని చెప్పివేసింది. హా [illegible] వున్న యీ [illegible] మంచి పదార్థాన్నైనా [illegible] యింటిలో పెట్టుకున్న చందంగా ఉన్నప్పటికీ మారిన స్థితిలేని సనాతన లోకము ఉదారమతులై [illegible] [illegible] పరుడు పద్మావతి [illegible]

నటి నక్షత్రము [illegible] లోనుగాక [illegible] నలుగు! అన్నివిధాలం సఖ్యంగా ఉన్నట్టి యీ సంసారబంధా[illegible] మనుష్యులను మనోరంజకమైన [illegible] ఒక [illegible] అనే [illegible] ఈ నానావిధ [illegible] పద్మావతి హృదయం [illegible] పోయింది. కాని ఆమెకు [illegible]?

3

[illegible] ఇల్లు కట్టడా నికి [illegible] పూలమొక్కలు [illegible] పెనిమిటి [illegible] ఆ పూలమొక్కలపై [illegible] వాత్సల్యంతో [illegible] పద్మావతి [illegible] మాటు [illegible] మూనాడమని మన్న [illegible] వ్రాస్తాను. అమ్మగారినాన్న, అయ్యగారి [illegible] అవ రించేవారు. [illegible] వాత్సల్య [illegible]

[illegible]త్రపూజ చేసే విరాగిలా పద్మావతి ఆ పూలమొక్కలను ఒక్క మాటైనా కన్నెత్తిచూడకపోయినప్ప టికీ స్వామి భక్తి తత్పరుడైన గుడవడు [illegible] హృదయంతో ఆ మొక్కలను అనాథశిశువులను సాకినట్లు సాకుతూ యజమాని యందు తనకుగల ప్రేమను కృత జ్ఞతాపూర్వకంగా చూపిస్తున్నాడు. అయ్యగారి మంచిమనసు గుర్తెరిగిన గుడవనికి అమ్మగారిని చూచినా, ఆమె పుట్టింటిబిడ్డలను చూచినా కడుపు రగులుతూ ఉన్నది. కన్నీళ్ళు ఆగటంలేదు. "ఆ మహారాజుగా రుంటే, అమ్మగారి బిడ్డలుగూడా యెంతసుఖమనుభవించేవాళ్లో! ఆ పువంటి కాపురం యెంతలో చితికి పోయింది! పోరుని బిడ్డలంటే ఎంత అపేక్ష! అమ్మగారికి [illegible] యెంత ప్రేమ. ఇన్నాళ్లనుంచి చూస్తున్నా నుగదా ఆ అలూ మగల్లో ఒక్కనా డొక్క పోసుపుమాట అనుకున్నట్టు, కొసరి మొగం చిన్నబుచ్చు కున్నట్టు చూడలేదుగదా! చిలకా గోరువంకల్లాగా అంతముచ్చటగాఉండే వారు. ఇంత కనులపంటైన సంసా రం యెందుకు నిలుపుతాడు దేవుడు! ఆమన కంతా బాగును ఓగు చేయడం ఓగును బాగు చేయడం అనో వేడు కాయి" అనుకుంటూ [illegible], కన్నీళ్లు కార్చుతున్నాడు. అమ్మ గారేది చెప్పినా అగ్గాన అనబెట్టి చేస్తున్నాడు. పిల్లలు ఏదికోరినా [illegible] టాడు. ఇంతకష్టకాలంలో గుడవని వంటి విశ్వాసపాత్రుడైన సేవకుణ్ణి అనుగ్రహించినందుకు పద్మావతి గూడా లోలోన కృతజ్ఞతాపూర్వకం గా భగవంతుణ్ణి స్మరిస్తూవుంటుంది.

౪

ఆనాడు స్వామిలో తీర్థనాళ్లు. వింతో వింత సామానులతో రకరకాల దుకాణాలు వచ్చినవి. చుట్టుప్రక్కల పల్లెలజనం దారంతా నిండిపోయి నారు. రథయంత్రం నాలుగుగంటలయ్యే టప్పటికి జనసమూహంతో [illegible] ప్రక్కకి [illegible]. స్త్రీలు [illegible] లతో [illegible] మిద్దెలు కిటకిటలాడి పోయినవి. మంగళవాయిద్యాలు [illegible] భగవన్నామ స్మరణలతో రథం సాగింది. అడుగడుగున స్వామికి నారి కేళఫలాలు కర్పూరం సమర్పించి ప్రజలు [illegible] అనుకున్నారు. రథో త్సవం ముగిసి స్వామి యధాస్థానం [illegible] జనప్రవాహం స్వామిని విడిచి బజారువీధికి మళ్లింది. బొమ్మలదుకాణాలు గాజులంగళ్లు [illegible] వానిని స్త్రీలతో నిండిపోయినవి. [illegible]దుకాణాలు [illegible]దుకా ణాలు బ్రాహ్మణవితంతువులు చుట్టు ముట్టారు. చెంబుకట్టులు నూరెమితా యి అలగాజనం కొంగ్రొత్త తీసుకు న్నారు. కాస్తంత కల్లుకల్లి తాగితేనే గాని తిరునాళసంబరం అనుభవించి నట్లు గాదని త్రాగుడులవాటుకలవా ళ్లు కల్లుపాకలకేసి నడిచారు. గుడ వడుగూడా తిరునాళ చూడటానికి పోవాలని తలంచినా మనసొప్పక కొంత

పండుగకోసం అపురూపంగా దాచి పెట్టుకొన్న పంతులుగారి పాతదోవతి కట్టి, గీరలవొక్కాణి తొడుక్కొని వేలంలో గొన్న ముసుగురోజాసిల్కు ఉత్తరీయం వేసుకొని ఒక అర్ధరూపాయికబ్బిలు జేబులో వేసుకొని రథోత్సవానికి బయలుదేరాడు. పోతుంటే వెంకి కేకేసి "ఉన్న అర్ధరూపాయికబ్బిలు నీవే జేబులో వేసుకొనిపోతుండావు. ఆ కాస్తా కల్లుపాకల్లో కాలెట్టి రావాక, పోరగాళ్లకేమైనా మిఠాయి కొనుక్కురమ్మన్నది. "సరేలే" అని గురవడు వెళ్లిపోయినాడు పెండ్లాం హెచ్చరించిన మీదట పిల్లలకే కొనుక్కొద్దామని అనిపించినా తీరా బజారుకు వచ్చిన తర్వాత తోటివాళ్లంతా కల్లుపాకలవైపు పోతూవుంటే గురవడికి గూడా అక్కడికే పోవాలని భ్రమపుట్టింది. "వెంకి చెయ్యిడిసేమణిసి కాదులే. పిల్లల కేదో దాచిపెట్టేవుంటుంది. పండగపూటా కాసంత కల్లు నీళ్లు చప్పరించకుండా ఒట్టినోటితో యెందుకుపోవాలె? ఇట్లాంటి పండగపూటన్నా కొత్తనవిచూడకపోతే యెందుకు ఎజన్మ." రథం దేవాలయం వద్దకు చేరగానే గురవడు కల్లుపాకవద్దకు పోదా మని బయలుదేరి బజారులోంచి వస్తున్నాడు. బజారునుంచి కల్లుపాకవైపు పొయ్యేసందుమలుపులో బిడ్డలిద్దరికీ రంగురంగుల బొమ్మలూ గిలకపండ్లూ కొని చేతికిచ్చి ఒక బిడ్డను చంకనెత్తుకొని ఒకబిడ్డనుచేయిపట్టి నడిపించుకుంటూ పోతూవున్న ఒక పుణ్యవతి కనుపించింది. ఆమెను చూడగానే తన యజమానురాలైన పద్మావతి వానికి గుప్పున జ్ఞాపకం వచ్చింది. "మా అయ్యగారు చల్లగా ఉన్నట్టయితే మా అమ్మగారుగూడా యిట్లాగే చిన్నమ్మాయిగారి నెత్తుకొని పెద్దమ్మాయిగారిని నడిపించుకుంటూ బొమ్మలంగడికి వచ్చేవారు గదా. అయ్యో! ఆ అమ్మగారికి, బిడ్డలకు నేడెంత దురవస్థ పట్టింది?" ఈ విషయాలన్నీ తలపున బారేటప్పటికి గురవడిమనస్సు చెయిపెట్టి కలచిన ట్లైపోయింది. కండ్లనీళ్లు బొటబొట కారినాయి. "ఎంత పాపాత్ముణ్ణి! ఈ దినానాళ్లపూటా ఆ అమ్మాయిగార్ల కేమైనా కొనియివ్వకుండా తాగి తందనా లేయడానికి పోతున్నానే" అనుకున్నాడు. యిక కల్లంగడికి పోవడానికి గురవడికి కాళ్లు సాగలేదు. క్షణమాగి ఏమో ఆలోచించి గభ్బున వెనక్కుదిరిగి బొమ్మల దుకాణానికి వచ్చాడు. మూడేసి అణాలకు రెండుబొమ్మలు కొన్నాడు. మిగతా రెండణాలకు రెండు మామిడిపండ్లు పుచ్చుకున్నాడు. చరచరా నడిచి యజమాని యింటికి వచ్చాడు. పద్మావతి యిద్దరుబిడ్డలను దగ్గరపెట్టుకొని నిర్వికారంగా కూర్చునివున్నది. ఆతల్లీ బిడ్డలను చూస్తే గురవడికి బోరున యేడ్పువచ్చింది. ఎట్లో సంబాళించుకొని "అమ్మా! యివ్వాళ వూళ్లో యెంత సంబరం జరుగుతున్నది. అయ్యగా రుంటే ఆ రంగురంగుల మరబొమ్మలతో మనయిల్లు యెంత మెరిసిపొయ్యేది! అమ్మాయిగార్లెంత సంతోషించేవారు!" అని దుఃఖంతో గద్గదికవడినకంఠంతో పలుకుతూ తానుకొనుక్కొచ్చిన బొమ్మలు, పండ్లు ఉత్తరీయపుకొంగులోనుంచి విప్పి బిడ్డలచేతిలో పెట్టాడు. "అయ్యో పిచ్చివాడా! అర్ధరూపాయో పదిఅణాలో పెట్టి యెందుకు తెచ్చావురా లవి? పిల్లలు ఆడుకోడానికి యింట్లో బొమ్మలు లేవట్రా." అన్నది పద్మావతి వాడికృతజ్ఞతకు సంతోషిస్తూనే విచారంతో. ఆబొమ్మల్ను చూడగానే ఆబిడ్డలు సంతోషంతో ముఖాలు వికసించినపువ్వుల్లాగా చేసుకొని ఆనందించడం మొదలుపెట్టారు. గురవడిచ్చినబొమ్మలు చూచి "గురవడు మంచివాడు చక్కనిబొమ్మలు తెచ్చిపెట్టాడు" అని మురుసుకుంటూఉన్నబిడ్డలను చూచి, "పనివాడు గురవ డిచ్చినబొమ్మలకే యింత మురుసుకొంటున్నారు యింకా మేనమామలు, పినతండ్రులు, యిటువంటివి తెచ్చియిస్తే యెంత సంతోషించేవాళ్లో! అయ్యో! నా బిడ్డల కంతభాగ్యమా? మేము సంఘబహిష్కృతులముగదా" అని తలచి దీర్ఘనుగు నిట్టూర్పు విడిచింది పద్మావతి.



“కల్జానాకు వందనములు, నా కుటుంబము తిరిగి మంచి ఆరోగ్యముగా నున్నది.”

కల్జానావల్ల బలహీనత, చర్మవ్యాధులు, అలసట, పాండువు, స్త్రీల జబ్బులు తొలగును.

“అశ్రద్ధ” అని డాక్టరు చెప్పెను.” సంవత్సరములనుండి నేను శిఫారసు చేయుచున్న కల్జానా ఉపయోగము అద్భుతమైన ఫలితములు కొసంగును. కల్జానా సేవించుచున్న కుటుంబములలో మంచి సౌఖ్యమునకు భంగము కలిగించు జబ్బులుగాని, క్రిమిజనముల లోపముచే కలుగు జబ్బులుగాని యుండవు.” ఈ డాక్టరు సలహా ననుసరింపుడు. శరీర బలమునకు, బలహీనత నొందినవారలు తప్పించుకొనుటకు స్త్రీలకు పిల్లలకు కల్జానా శ్రేష్ఠమైనదని పేరుకొలది డాక్టరులు [illegible]చుచున్నారు.

“కల్జానా సేవించిన కొద్దికాలమునకే, దాని ఫలితమును వెంటనే కనుగొంటిని. నా భార్యగూడ దానిని వాడుటలను శీఘ్రముగా బాగుచేసెను. స్త్రీ సంబంధమైన సమస్త వ్యాధుల కిది అమోఘ నివారిణి యని ఆమె కనుగొనెను” అని

యస్ ఇ. హెచ్, యం. గారు వ్రాసిరి.

KALZANA

ఆరోగ్యాభివృద్ధికి ఖనిజాహారము (3)

ప్రతి మందుల దుకాణములోను బజారులోను దొరకును. చేతితో తాకబడనిది.

క్రీస్తుశకంలో ఏ తేదీనాటి తిథినయినను తెలిసికొనే క్రమము.

క్రీస్తుశకంలో ప్రతిసంవత్సరానికీ సంబంధించిన విషయాలు రెండున్నాయి—ఒకటి స్వర్ణసంఖ్య (Golden number), రెండవది వత్సరాది తిథి. (Epac - Age of the moon on 1st. January.)

తేదీ - తిథి

కొంపెల్ల లక్ష్మీనారాయణ

తేదీ-తిథిచక్రం ౧౯ సంవత్సరాల్లో ఒక సంపూర్ణ పరిభ్రమణం చేస్తుంది. అంటే యిప్పుడు ఏ నెల యే తేదీనాడు ఏ తిథి అవుతుందో తిరిగి ౧౯ సంవత్సరాలకి అదే నెల ఆ తేదీనాడు ఆ తిథే అవుతుంది. అట్లాగే ౧౯ సంవత్సరాలకు పూర్వం ఆనాడే ఆ తిథి ఉండేదన్నమాట. ఇలాగు క్రీస్తుశక వర్షాలన్నీ పందొమ్మిది పందొమ్మిదిగా విభజింపబడ్డవి. ఈ పందొమ్మిదేండ్లకు వరసగా ౧,౨,౩ ఇత్యాదిగా...౧౯ స్వర్ణసంఖ్యలు వుంటవి. ఇట్లాగే ప్రతి ౧౯ ఏండ్లకున్నూ స్వర్ణసంఖ్య వరసగా వస్తుంది.

ప్రాచీన గ్రీసు దేశంలో ప్రతిసంవత్సర క్రమసంఖ్య ఏథెన్సు ఆలయంలో (Temple of Athens) మీద స్వర్ణాక్షరాలతో లిఖించి ఉంచడంచేత ఈ క్రమసంఖ్యకు స్వర్ణసంఖ్య అని పేరు వచ్చింది.

సూత్రము: క్రీస్తుశకసంవత్సర సంఖ్యకు ౧ కలిపి ౧౯ చే భాగిస్తే వచ్చిన శేషం ఆ సంవత్సర స్వర్ణసంఖ్యను తెలియజేస్తుంది. ఉదా: ౧౯౩౮ తో ౧ కలిపితే ౧౯౩౯ అవుతుంది. ఆ మొత్తాన్ని ౧౯ తో భాగిస్తే ౧ మిగులుతుంది. ఆ మిగిలిన ౧, స్వర్ణసంఖ్య. ఇలాగే మళ్లా ౧౯౫౬ వరకు వరసగా స్వర్ణసంఖ్య ౨, ౩...౧౯ వరకు పెరుగుతుంది. అవల, ౧౯౫౭-వ సంవత్సరం స్వర్ణసంఖ్య మళ్లా ౧ అవుతుంది. ఇట్లా ప్రతిపందొమ్మిదేండ్లకు తిరుగుతూ ఉంటుంది స్వర్ణసంఖ్యాక్రమము.

ఈ స్వర్ణసంఖ్య సహాయంతో జనవరి -వ తారీఖునాటితిథి తెలుసుకోవచ్చును. దానికి సూత్రము: సంవత్సరం తాలూకు స్వర్ణసంఖ్యలో ౧ తీసివేసి శేషాన్ని ౧౧ తో గుణించి ౩౦ (తిథులసంఖ్య)తో భాగిస్తే వచ్చిన శేషం వత్సరాదితిథిని తెలియజేస్తుంది. ఉదాహరణం: ౧౯౩౮ సం. స్వర్ణసంఖ్య ౧ దాంట్లో ౧ తీసివేస్తే మిగులు సున్న. ఆ సున్నను ౧౧ తో పెంచితే సున్న వస్తుంది. దాన్ని ౩౦ తో భాగిస్తే శేషం సున్న నిలుస్తుంది. అంటే తిథి ౩౦-అమావాస్య అవుతుంది. మరొక ఉదాహరణం. ౧౯౩౯ సం. స్వర్ణసంఖ్య ౨. దాంట్లో ౧ తీసివేస్తే మిగులు ౧. దానిని ౧౧ తో పెంచితే ౧౧ వస్తుంది. దాన్ని ౩౦ తో భాగిస్తే ౧౧ శేషం. అంటే ౧౧ తిథి శుద్ధఏకాదశి అవుతుంది. ఇంతే కాదు.

ఏ తేదీనాడయినా తిథి తెలుసుకోడానికీ మార్గం ఉంది. దానికిసూత్రము: జనవరి ౧-వ తేదీనుండి తిథి కావలసిననాటివరకు జరిగిన తేదీలను ఒక్కటిగా కూడి, ౨౯½ తో భాగించగా మిగిలిన శేషానికి వత్సరాది నాటితిథి కలిపితే కావలసినతిథి తెలుస్తుంది. ఉదా: ౧౮-౬-౧౯౩౮ నాటి తిథి కావలసినది. జనవరి తే ౩౧, ఫిబ్రవరి-౨౮ మార్చి-౩౧, ఏప్రిల్-౩౦, మే-౩౧, జూన్-౧౮. మొత్తం జరిగిన తేదీలు ౧౬౯. ఈ మొత్తాన్ని ౨౯½ తో భాగించగా శేషం ౨౧½ మిగులుతుంది. ఇందులో పూర్ణాంకమే గ్రహించాలి. అంటే ౨౧. అప్పుడు బహుళషష్ఠి అవుతుంది జూన్ ౧౮ తేదీనాడు. ఈ విధంగా నిర్ణయించిన తిథి సాధారణంగా సూర్యాస్తమయ సమయానికి ఉంటుంది. సూర్యోదయ వేళ తిథి తెలుసుకోవాలంటే శేషంలో ౧ తీసివేయాలి. అలా చేస్తే ఆ నాటి ఉదయం పంచమితిథి ఉంటుందన్నమాట.

కోనమన్మమల్లభూపతి కందికుప్ప శాసనము

మల్లంపల్లి సోమశేఖరశర్మ

కొంతకాలము క్రిందట తూర్పుగోదావరి జిల్లా అమలాపురముతాలూకా కందికుప్ప గ్రామమున ఒక పాటిదిబ్బ త్రవ్వుచుండగా శ్రీ పెరిచెల వెంకటకొండయ్యగారికి ఈశాసనము దొరకినది. దీనిని వారు మన్మిత్రులు శ్రీ గొబ్బూరి వేంకటానంద రాఘవరావు పంతులుగారి కీయగా ప్రకటనార్థము వారు దయతో దానిని నా కొసంగినారు.

ఈశాసనము కోనసీమను పరిపాలించిన హైహయవంశజులది. హైహయవంశమువారి శాసనము లింతవరకు అనేకములు దొరకినవికాని అవి యన్నియు శిలాశాసనములే. ఇది యొక్కటే వారికి సంబంధించిన తామ్రశాసనము. ఇంతవర కీవంశమువారి తామ్రశాసనము లేవియు దొరకని కారణమున వారు తామ్రశాసనము లీయలేదేమోయని కొందర యభిప్రాయము; కాని యది సరియైన యభిప్రాయముకాదని దీని ననుసరించి తేలుచున్నది. కోనసీమహైహయు లేలినకాలమున శాసనములు శిలలమీద చెక్కించుట యెక్కువ వాడుకయైనను తామ్రశాసనము లిచ్చునాచారము లేక పోలేదనువిషయము దీనివలన స్ఫుటపడుచున్నది. అగ్రహారములను దానమొసంగి, హైహయు లిచ్చిన తామ్రశాసనము లింకను ఉండవచ్చును; కోనసీమయందు కాని, తత్పరిసర ప్రాంతములందుకాని విచారణచేసిన యెడల హైహయులవి మరికొన్ని శాసనములు దొరకిన దొరకవచ్చును.

ఈశాసనమున ఆరు రేకులున్నవి. ఒక్కొక్క రేకు పెడల్పు ౮ 3/౮ అంగుళములు, పొడువు ౯ ౧/౨ అంగుళములు. ఈయారును ముద్రికతో నున్న ౮ 3/౮ అంగుళముల వ్యాసముగల యొకగుండ్రని కడియమున దూర్చి యున్నవి. ముద్రిక—ఈశాసనము దొరకునప్పటికే కావచ్చును—పూర్తిగ శిథిలమయి చెడిపోయినది. దానిమీద నేముండెనో యిప్పుడు తెలిసికొనుట కష్టము. మొదటి రేకు మొదటిపెడమీదను, ఆరవరేకు రెండు పెడలమీదను వ్రాతయేదియు లేదు. అయిదవరేకు రెండవ పెడనుగల వ్రాతకు కాపుదలగ నుండుటకయి ఆరవ రేకును చేర్చినట్లు తోచును.

శాసనమంతయు బర్నెలుగారు పేరుపెట్టిన 'సంధికాలపు లిపి'లో వ్రాసియున్నది. సంధికాలమనగా లిపికి అంతకుపూర్వ ముండినస్వరూపము మారి క్రొత్తరూపము వచ్చుచుండిన కాలమని భావము. క్రీ. శ. ౧౦౦౦ మొదలు ౧౩౦౦ ల వరకు నని బర్నెలుగా రీకాలమునకు స్థూలవ్యాప్తిని హద్దులు తెలిపినారు. దీని ననుసరించి సరిగా ౧౦౦౦-వ సంవత్సరమునుండియే మార్పారంభమయినదనికాని, ౧౩౦౦ లతో మార్పాగి పోయినదని కాని తలంపరాదు. దక్షిణ హిందూదేశ శాసనములను మొత్తముమీద పరిశీలించి వేసినయంచనా యిది. స్థానికముగ అచ్చటచ్చట ఈ నిర్ణయమున కించుకవ్యత్యాస ముండిన నుండవచ్చును.

ఆంధ్ర కర్ణాట దేశములయందు నాలుగైదుశతాబ్దులలో పల్లవ, శాలంకాయన, గాంగ, కదంబ, వల్లభి మొదలయిన వంశములవారి కాలమునందుండినలిపియే కొంచెమించుమించు పది, పదునొకండవశతాబ్దులవరకు వాడుకలో నుండెను. కేవలము తెలుగులిపి యనికాని, కన్నడములిపి యనికాని విడదీసి చెప్పవీలులేని 'తెలుగు-కన్నడలిపి' యది. బాదామి చాళుక్యలిపియు, వేంగి చాళుక్యలిపియు దానివికాసమే. ఈతెలుగు-కన్నడ అక్షరములకు ప్రస్తుతకము ప్రాథమిక శతాబ్దులనుండి కలుగుచువచ్చిన వికాసము కొంచెమించుమించుగా పదునొకండవశతాబ్ది నాటికి పూర్తియై నాటికి ప్రాం[illegible]

మచ్చినది. అంతటినుండి యవి మార్పునొందు, వ్యక్తిత్వమును పొందినవి. ఈ మార్పు ౧౦౦౦ లవరకు జరిగినదని బర్నెలుగారు స్థూలదృష్టిని చెప్పెను. అటుతరువాత కొంతకాలమువరకుగూడ ఈ మార్పు సాగుచుండెనని చెప్పవచ్చును. లిపి కీకాలమునందు గలిగిన మార్పులకు ఫలితముగ నేటి యక్షరరూపములు ఉద్దు బాటయినవి.

ఈ శాసనమునందలి 'యక్షరములు పైనుదహరించిన 'సంధికాలము' నాటి ఇతరాంధ్రదేశ శాసనములందలి వాటిని బోలియున్నవి. ఇట్టి 'సంధికాలపులిపి'లోని శాసనములను బాపట్ల, బెజవాడ, దాక్షారామము, పాలకొల్లు, సింహాచలము, ముఖలింగము, త్రిపురాంతకము మొదలయిన సుప్రసిద్ధక్షేత్రములయందు పెక్కింటిని గాంచవచ్చును.

ఈ కాలమునాటి కొన్ని శాసనములలో 'ఆ' యను అచ్చు ఇప్పటివలె సంపూర్ణవికాసమును పొందినట్లు కానవచ్చుచున్నను ఈ శాసనమున మాత్ర మట్టిది కానరాదు. అచ్చుల, హల్లులమీది ఎ, ఒల హ్రస్వ, దీర్ఘరూపములు రెంటికిని ఒక్కచిహ్నమే కనుపించుచున్నది. హల్వర్ణములమీది ఐత్వమును సూచించు చిహ్నము ఇంతకుపూర్వము వర్ణమునంటి పెడప్రక్కనుండగా ఈ శాసనమున అది నేటిలిపిలోవలె వర్ణము నగుదకు చేరినది.

ఒకటిరెండు తక్కువగా ఇందు హల్వర్ణము లన్నియు వచ్చినవి. చ, ఛ వర్ణములు రెంటికిని గల భేద మిది. ఛ వర్ణపుపార్శ్వరేఖలు దిగువభాగమున ఒకదానితో నొకటి మెలివేసికొని యున్నవి. చవర్ణమున ఈమెలిక కానరాదు. బ ఇప్పటివలెనే తలకట్టు లేక యున్నది. భ వర్ణముపార్శ్వరేఖలు దిగువభాగమున ఇప్పటిలిపిలోవలె గలసిపోలేదు. ఫ, భవర్ణముల కిప్పటి లిపిలోవలె ఒత్తులు కానరావు. కాని, ఫ వర్ణమునకు మాత్రము ఒత్తు దానికుడి పార్శ్వరేఖనుండు దానినంటి యర్ధాంగీకారముగ నున్నది. థ, ధ లకును, ద, దేలకును భేదము కానరాదు. సంధికాలమునకు పూర్వము వాడుకయందుండిన ఱ (ఱ) వర్ణమునకు తలకట్టిచ్చిన యెడల ఈశాసనమున ఱ వర్ణ మేర్పడుచున్నది. తలకట్టులేని ట, డ, వర్ణములు కొంచెము మించుమించుగ ఒక్కపోలిక నున్నవని చెప్పవలెను. ద్విత్వాక్షరములలోని ద్విత్వములన్నియు తలకట్టులేని ప్రధానవర్ణములే. ఈద్విత్వములలో ఱ, స లు ఈశాసనమున గొంచెము మించుమించుగ ఒక్కపోలిక నున్నవి. అనుస్వారపూర్వకము లయినట్టియు, వలపలిగిలకతో గూడినట్టియు హల్లు లచ్చటచట ద్విత్వమును జెందినవి.

శాసనమునందలి ప్రధానభాగమంతయు సంస్కృతభాషను గద్యపద్యములలో నున్నది. సరిహద్దులను చెప్పినిన భాగము మాత్రము తెలుగున నున్నది. శాసనాంతమున దానసంరక్షణాదిఫలములను తెలుపు మామూలు శ్లోకములు కలవు. చిట్టచివర, ఒకశ్లోకమున దానము ఏశకవర్షమున చేయబడినదో అది తెలుపబడినది.

శాసన ఉత్కీర్ణకుడు శాసనమును అశ్రద్ధగ జెక్కుటచేత ఇందు వ్రాతతప్పులు మొదలయినవి చాల గలవు. ఇందలి తెలుగుపదములలో 'కాలి' యనునది గమనింపదగినది. పదునొకండవ, పండ్రెండవ శతాబ్ది నాటి తెలుగు శాసనములయందు 'కాలి', 'కాలియ' రూపములే కానవచ్చును. ఉదా: నిగ్గలపుంగాలియ; భోడతాతకాలియ; నక్కలకాలియ. 'కాలి'పదము కాలక్రమమున 'కాలియ' అయి, 'కాలువ'గ మారినది. 'కాలువ' అర్వాచీన రూపము. సీమానధులుగ చెప్పబడిన 'కొప్పనిమొట్టు', 'మడకేవ్రు' అను వానిలోని 'మొట్టు', 'మడ' పదములకు అర్థము తెలియవచ్చుట లేదు.

ఈ శాసనము కోనదేశమును పాలించిన మన్మ చోడభూపతికుమారుడు కోన మల్లిదేవరాజుది. శాసనము కోనసీమను పరిపాలించిన హైహయులదే యైనను కోనమన్మసత్య, మల్లిదేవ్రుల పిఠాపురము శిలాశాసనమునవలెనే ఇందును సగముభాగము (పం. ౪౨ వరకు) చాళుక్యవంశావతారక్రమమే వర్ణింపబడినది.

అందునను పౌరాణికవంశానుకథనమును, విజయాదిత్య గాథయు అతివిస్తృతములుగను, అసలు రాజవంశము— కులోత్తుంగచోడునివరకు — అత్యంతసంగ్రహముగను నున్నది. తరువాత శాసనలేఖకుడు కులోత్తుంగ చోడునియాజ్ఞవల్ల వేంగిభూపరిపాలనము నిమిత్తము నియోగింపబడిన వానివంశము నభివర్ణించుచున్నానని చెప్పి (౭౩-వ పంక్తినుండి) యదుకులమునం దుద్భ వించిన హైహయుని సంతతిక్రమమును నిచ్చెను. కోన మండలము లేక కోనసీమను బరిపాలించినహైహయు లకు మండలాధికారమును, రాజలాంఛనములును చా ళుక్యవంశ్యుడయిన కులోత్తుంగచోడునివలన లభించిన వగుటచేత కావచ్చును వారు తమకృతజ్ఞతను వెలి పుచ్చుటకై నిమశాసనములందు ముందు తమప్రభుసంత తిని వర్ణించియున్నారు. ఈవిధమయినక్రమము ననుస రించి శాసనమును మూడువిభాగములుగ పరిగణింప వచ్చును. మొదటివిభాగము చాళుక్యవంశావతారక్ర మము; రెండవవిభాగము హైహయవంశాభివర్ణనమును, దానవిషయకథనమును; మూడవది దానరక్షణ ఫల మును తెలుపు మామూలు శాసనాంతశ్లోకములు.

చాళుక్యుల పౌరాణికవంశానుకథనము విష్ణు మూర్తితో ప్రారంభమగును. విష్ణువునకు బ్రహ్మయు, బ్రహ్మకు అత్రియు, అత్రికి చంద్రుడును కలిగిరి. చం ద్రునినుండి ఉదయనునివరకు చంద్రవంశ మభివర్ణితమయి నది. ఉదయనునకు విచ్ఛిన్న సంతానక్రమమున అయోధ్యా సింహాసనము నధివసించి పాలించిన యేబదితొమ్మండ్రు చక్రవర్తులు గలిగెనుక అవంశమునందలి విజయా దిత్యుడనువాడు విజయాభిలాషగలిగి దక్షిణాపథము నకు వెళ్లి త్రిలోచనపల్లవుని యుద్ధమున నెదుర్కొని కాలవశమున లోకాంతరమును గరిగెను. ఆసమయమున యందున గర్భవతియయిన ఆరాజు మహాదేవి అంతఃపురాధికారులయిన కొలదిమంది యువలిజన ముతో విష్ణుభట్టసోమయాజి పురోహితునిచేత తీసికొని పోబడి నదై, ముడివేము అను పేరుగల అగ్రహారమును చేరి, ఆ గ్రామవాస్తవ్యుడయిన విష్ణుభట్టసోమయాజివలన


కన్నకూతురువలె మన్నింపబడుచు దినములు గడపుచుండగా ఆమెకు విష్ణువర్ధనుడను ఒకకుమారుడు కలిగెను. ఆకుమారునికి క్షత్రియకులోచితముగ జాతకర్మాదులు చేసి యతనిని పెంచెను. తల్లివలన ఆ కుమారుడు జరిగినవృత్తాంతమంతయు విని ఆమెకు నమస్కరించి తపస్సునిమిత్తమువెళ్లి, చళుక్యగిరిమీద నెలకొనియున్న గౌరి నందాభగవతి నారాధించి, కుమారస్వామిని, నారాయణుని, మాతృగణములను సంతుష్టిపఱచి, వారివలననుండి శ్వేతచ్ఛత్రము, శంఖము, పంచమహాశబ్దములు, పాలికేతనము, ప్రతిహారము(?), వరాహలాంఛనము, కుంతము, సింహాసనము, మకర తోరణము, కనకదండము, గంగ యమున మొదలయిన స్వకులక్రమాగతములగు సామ్రాజ్యచిహ్నములను బడసి, కదంబ గంగాది భూపతులను జయించి సేతు నర్మదామధ్యస్థమైన సార్ధసప్తలక్షదక్షిణాపథమును పరిపాలించెను.

ఆ విష్ణువర్ధనభూపతునికి విజయాదిత్యుడును, అత నికి పులకేశియు, అతనికి కీర్తివర్మయు జనించిరి. అతని కొడుకు కుబ్జవిష్ణువర్ధనుడు పదునెనిమిదేండ్లు పాలించెను. అతనితనయుడు జయసింహుడు ముప్పదిమూడేండ్లు ఏలెను. ఆటుతరువాత, కులోత్తుంగచోళదేవుడు. అతని యాజ్ఞను పురస్కరించుకొని వేంగీదేశమును బరిపాలిం చుటకు నియుక్తుడయినవానిసంతతిక్రమ మిది:

యదుకులమునందు హైహయుడు పుట్టెను. అత నికి అడ్డులేనిపోగర్వవిలాసముగల కృతవీర్యుడు జనిం చెను. అతనికి అంధకారమును తొలగించివేయు సూర్యునివలె వేయికరములతో కార్తవీర్యు డుదయిం చెను. ఈతనివంశమున అమేయశౌర్యముగలవారును, గుణాన్వితులును, నిర్మలధర్మవర్తులును, సామ్రాజ్య లక్ష్మీపరివర్ధితులును అయిన కొందరురాజులు గతించిన వెనుక ఆ రాజవంశమున ధర్మధనులైనవారిలో అగ్రేసరు డును, రణరంగమున వీరలక్ష్మినిపొందినవాడును అయిన భూపాగ్రణి రాజపదమును వహించెను. ఈతనికి శిక్షింప బడిన శత్రుమండలములుగల మహమ్మభీముడును, యశో

రాయయినని చోడిమహీపతియు గలిగెను. ప్రథితగుణశ్రేణియు, దానధర్మాదిరాపాఘుడును అయిన ఈ రాజేంద్రచోడునికి (చోడిమహీపతికి) మైలారదేవియందు చేతరాజు, దేవదేవుడు, పురాంతభూపతి, పన్నమహీపతి, మల్లిదేవుడు అనువారలు జనించిరి. వీరిలో పుణ్యమూర్తియు స్థిరరాజ్యలక్ష్మీ విభవుడును, భూపాలకులావతంసుడును అయిన చేతరాజు రాజేంద్రచోడభూనాథుని అగ్రతనయుడు. అతనిభార్య గంగాదేవి. చేతరాజ గంగాదేవులకు శివపార్వతులకు కుమారస్వామివలె, శ్రుతిస్మృతులకు ధర్మమువలె పండితపారిజాతమయిన మన్మచోడి నృపాలుడు పుట్టెను. ఇతనిపత్ని చోడమహాదేవి విశ్వమాతయని ప్రసిద్ధికెక్కినది. ఈదంపతు లిరువురికి రామలక్ష్మణులవలె చేతమహీపాల, మల్లభూపతులు జన్మించిరి; వీరియనుజన్ముడు చోడిభూవల్లభుడు గంగమాంబాతనూభవుడు. మన్మచోడిరాజుకుమారులకు మన్మచేతరాజ మన్మమల్లిదేవులను నామాంతరములు కలవు. మన్మచేతరాజు సోదరుడయిన మల్లభూభర్తకు విష్ణుమూర్తికి లక్ష్మీదేవివలెను, చంద్రునికి రోహిణీవలెను ఆకాదేవి (అక్కాదేవి) పత్నియైనది.

పైన శాసనమునందు చెప్పబడినప్రకారము కోన హైహయుల వంశవృక్ష మిట్లు.



సహస్రబాహుప్రతాపవీర్య సంపన్నుడును, మహామండలేశ్వరుడును, ఆత్రేయగోత్ర పవిత్రుడును అగు కోన మన్మమల్లనరపతి తనతండ్రి మోక్షావాప్తి నిమిత్తము వియత్ (౦), అబ్ధి (౪), రుద్ర (౧౧) సంఖ్యలచేత తెలియనగు - అనగా ౧౧౪౦ - శకవత్సరమున, చంద్రగ్రహణపుణ్యకాలమునందు పిత్రార్జితమయిన నిజవృత్తియగు గుద్దెవిషయమునందలి పల్లమకుర్తి గ్రామమునుండి విడదీసి కందికుప్పగ్రామమును సర్వకరపరిహారముగా దేవభోగముచేసి సమ(?)విద్యాస్థాననివాసియు, గంగాసాగరసంగమాధిపతియు నగు చోడేశ్వర శ్రీమహాదేవునికి ఆచంద్రార్కముగ సాగునట్లు దానము చేసెను. ఈ విషయమును దెలుపుటకే ఈ శాసనము పుట్టినది.

ఈ సందర్భముననే ఆమల్లమహీపతుడు భైరవునికి అయిదు పుట్లభూమిని (పంచఖండుకభూమి) ఇచ్చెను; ఆచోడేశ్వరుని స్థానాధిపతులయిన ఆదిశైవులు కాశ్యపగోత్రులగు భైరవ, విద్దన, శంకరులకును, కౌశికగోత్రుడగు వడుగనకును పూజానిమిత్తము ముప్పదిపుట్లభూమి (త్రింశత్ఖండుకభూమి) కూడ ఇచ్చెను.

దానమిచ్చిన గ్రామము కందికుప్పయొక్క సీమాస్థలివి :

పూర్వమున	—	దండివంకకాలి
దక్షిణమున	—	దండివంకకాలి
పడమట	—	వంకని కుక్కిటికాలి (వంకనికుర్రు కాలువ)
వాయవ్యమున	—	కొప్పనిమొట్ట ఏటి అద్దరి
ఉత్తరమున	—	వడతిప్ప
ఈశాన్యమున	—	చక్కని ఏటి అద్దరి

కోనమండలమును పదునొకండవ, పండ్రెండవ శతాబ్దులయందు పాలించినవారు హైహయవంశజులు. కోనమండలమన్నది ఇప్పటి తూర్పుగోదావరిజిల్లా యందలి అమలాపురము తాలూకా. ఇప్పటికిని ఆ ప్రాంతమునకు కోనసీమయని పేరు. రాజరాజు

నందంపూడి శాసనమున చెప్పబడిన గ్రామముల నడుమనున్నయది అమలాపురము తాలూకాయే అని శ్రీ జయంతి రామయ్యపంతులుగారు ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికలో ఇట్లు వ్రాసియున్నారు:

"రెండు పాయలనడిమి దేశమంతయు గోదావరి జిల్లాలో గౌతమీ వైనతేయముల నడుమనున్న అమలాపురము తాలూకాయనియు, నందంపూడి యనునది రాజోలు తాలూకాలోని నందంపూడియనియు నిర్ధారింపదగియున్నది."

దీనినిబట్టి చూడగా కోనమండలము గౌతమీ వైనతేయముల నడిమిదేశమని నిశ్చయింపవచ్చును.

ఈ కోనమండలమును పరిపాలించిన హైహయుల శిలాశాసనములు ఇంతవరకు చాల దొరకలేదు. ఇదివరలో ముద్రితమైనట్టి ఇదియొక్కటే ఇంతవరకు గానవచ్చిన కోన హైహయుల తామ్రశాసనము. కోన హైహయుల శిలాశాసనము లన్నిటిలో కోనమమ్మసత్య, మల్లిదేవుల (శకవర్షము ౧౧౧౭ నాటి) పిఠాపురము శాసనమే చాల ప్రసిద్ధమైనది. ఇదియు మన శాసనమునందువలెనే మొదట చాళుక్యవంశాభివర్ణనమును, పిదప హైహయ వంశవర్ణనమును గలది. చాళుక్యుల వంశానుక్రమము పిఠాపురము శాసనమున చాల సంగ్రహముగ నున్నది. అందు వదలివేసిన పెక్కు అంశములు మన శాసనమున తెలుపబడినవి. పిఠాపురము శాసనము ప్రకారము కోన హైహయులలో మొదటివాడు మమ్మశిఖీముడు. ఇతనికొడుకు రాజపరేంద్రుడు. ఇతడు మన శాసనమందలి హైహయవంశవృక్షమున మొదటిప్రభువు. పిఠాపురము శాసనము ఇతనికి లక్ష్మి, తొండాంబిక అను ఇద్దరు భార్యలుండిరని చెప్పి, ఆ యిద్దరివలన గలిగిన సంతతిక్రమమును అభివర్ణించినది. ఆ యిద్దరిలో లక్ష్మికి మమ్మశిఖీముడు, రాజేంద్రచోడుడును, తొండాంబికకు సత్యమహీపతియును సత్యాశ్రయుడును జనించిరి. మన శాసనమునందు లక్ష్మికి జనించినవారి సంతతిక్రమముమాత్రమే అభివర్ణితమయినది. పిఠాపురము శాసనము రాజేంద్రచోడునకు మైలాంబికవలన గలిగిన ఆ యిద్దరుకుమారులలో [illegible], మల్లిదేవులను మాత్రమే పేర్కొనును; మన శాసనము మిగిలినవారి పేర్లను తెలుపును. పిఠాపురము శాసనము సత్యరాజు కొడుకయిన మమ్మకోడిభూపతితో ఆగిపోవును; మన శాసనము మల్లిగాక మమ్మకోడిభూపతి కుమారులను (సత్య, మల్లి, కోడిమహీపతులను) గూడ తెలిపి, పిఠాపురము శాసనమువలన మన కిదివరకు తెలిసినసంతతిక్రమమునకు ఇంకొకతరమును కలుపును. పిఠాపురము శాసనమునకును, మన శాసనమునకును గలభేదము లివియే. పిఠాపురము శాసనమువలన కంటె అధికముగ మన శాసనమువలన తెలియవచ్చు చరిత్రవిశేషము లేవియు లేవు.

శాసనదాత మమ్మకోడిమహీపతికి చోడమహాదేవివలన గలిగిన యిద్దరు తనయులలో రెండవవాడగు మమ్మమల్లిదేవనృపతి. ఇతడు [illegible] శాసనకాలము శకము ౧౧౪౧, అనగా క్రీ.శ. ౧౨౧౯ నాటికి మమ్మకోడిమహీపతి లోకాంతరగతుడైనట్లు నిశ్చయమగుచున్నది. మన శాసనమునకు సంబంధించిన విషయములు మాత్రమే ఇట తెలుపబడినవి. కోన హైహయుల చరిత్రమును గురించి ఇంకొకతడవ వ్రాసెదను.

దానమిచ్చినది చోడేశ్వర శ్రీమహాదేవునికి. చోడేశ్వర మహాదేవుడు గంగాసాగర సంగమసన్నిహితుడని తెలుపుటవలన ఈ మూలస్థానము గంగాసాగర సంగమస్థలమునకు దగ్గరనుండినట్లు తెలియవచ్చును. ఇచట గంగయనునది గోదావరీనది పాయలలో నొకటియైన గౌతమీశాఖ. ఇది కందికుప్పకు చేరువనుండియే పోయి సముద్రమున గలియుచున్నది. మమ్మమల్లిదేవుని తండ్రియగు మమ్మకోడిమహీపతియో, లేక ఆతని పూర్వుడగు కోడిమహీపతియో ఈ శివలింగప్రతిష్ఠ చేసియుండును. కాబట్టియే ఆ దేవునికి చోడేశ్వర శ్రీమహాదేవుడను పేరు కలిగినది. ఈ చోడేశ్వర దేవాలయము [illegible]. ఈవిషయము [illegible] సర్వము ప్రాచీనదేవాలయములను [illegible] విద్యాస్థానముగ ఉండెడిది. సమవిద్యాస్థానము మాకేమో బోధపడుటలేదు.

దానమిచ్చిన గ్రామము కందికుప్ప అమలాపురము తాలూకాలో పల్లవపు ర్తికి సమీపమున నున్నది. ఈ గ్రామము నేర్పాటుచేసినవాడు మన్మమల్లి దేవభూపతి. ఈ శాసనము ననుసరించి, కందికుప్పగ్రామ మేర్పాటయి యిప్పటికి ౭౩౦ సంవత్సరము లయినట్లు తెలియుచున్నది. కందికుప్పగ్రామమున నేడు చోడేశ్వరాలయము లేనట్లు తెలియుచున్నది. ప్రాయికముగ అది గాలమిగర్భమున పడిపోయియుండునేమో. కందికుప్పగ్రామము పరిహార్యలుగ దెలుపబడినవానిలో పంకనికుర్రు ఒకటి. ఈగ్రామ మిప్పుడు కానరాదు.

కడపజిల్లా, జమ్మలమడుగు తాలూకాయందు కుందేటియొడ్డున నున్న పెద్దముడియమే చాళుక్యవిష్ణువర్ధనుని జన్మస్థలమని చెప్పబడిన 'ముడివేము'గ గుర్తింపబడినది.

ఈశాసనమున దెలిపినదానము దేవునికిచేసినది. అందువలన కందికుప్ప దేవభోగము, — దేవునికి చెల్లెడిమాన్యము — అయినది. చోడేశ్వర, చోడేశ్వరరూపములు రెండును శాసనమున వాడబడినవి.

ఈస్వామి స్థానాధిపతులు ఆదిశైవులు. శ. ౧౧౪౦ నాటికి అమలాపురముతాలూకాలో ఆదిశైవము విస్తరించియుండెననుటకు ఈ శాసనమే ప్రమాణము.

వామము, దక్షిణము, మిశ్రము, సిద్ధాంతముఅని శైవము నాలుగువిధములుగ జెప్పబడినది. వీనిలో సిద్ధాంతశైవము వేదసమ్మతమయినది.

వేదసిద్ధాంతయో రైక్య
మేకార్థప్రతిపాదనాత్,
ప్రామాణ్యం సమ్మతం జ్ఞేయం
పండితై రేతయో స్సదా

అని శైవతంత్రము. ఈ సిద్ధాంతశైవము మూడువిధములనియు, వీనిలో ఆదిశైవ మొకటియనియు శైవసిద్ధాంతశిఖామణియందు ఇట్లు తెలుపబడినది:

సిద్ధాంతభేదం కథితం త్రివిధం వ్రతతత్పరే,
ఆదిశైవో మహాశైవో వైదికస్స్యాంతశైవకః
ఏవ మాదిత్రిభేదాని శైవే ప్రోక్తాని పార్వతి!

శ్రీ చోడేశ్వరమహాదేవుని స్థానాధిపతులయిన ఆదిశైవులు కాశ్యపసగోత్రులును, కౌశికసగోత్రులును పేర్కొనబడినారు. వీరు బ్రాహ్మణులని యెంచవచ్చును. దీనిననుసరించి శకము ౧౧౪౦, అనగా క్రీ. శ. ౧౨౧౮ నాటికే బ్రాహ్మణులలో వేదసమ్మతమైన శైవము నవలంబించిన శైవు లుండిరని తేటతెల్లమగుచున్నది.

మల్లికార్జునపండితుడు
"భక్తిమీఁద వలపు బ్రాహ్మణులతోఁ బొత్తు
పాయఁజాల నేను బసవలింగ!"
అనిచెప్పినట్లు ప్రసిద్ధమేకదా! మల్లికార్జున పండితాదులు ప్రాయికముగ వేదసమ్మతమయిన సిద్ధాంతశైవము నవలంబించినవారై యుందురేమో.


కందికుప్పగ్రామమున ఇప్పటికిని కొన్నిశైవ బ్రాహ్మణ కుటుంబములు కలవని తెలియుచున్నది. ఈ కుటుంబములవారిలో కాశ్యప, కౌశిక సగోత్రములవారు కలరేమో తెలియరాదు.

మన్మమల్లమహీపతి కందికుప్పగ్రామమును దానముచేసినది శకవర్షము ౧౧౪౦ కి సరియైన క్రీ. శ. ౧౨౧౮ సంవత్సరమునందలి చంద్రగ్రహణ పుణ్యకాలము నిమిత్తమున. క్రీ. శ. ౧౨౧౮ లో ఆషాఢపూర్ణిమనాడును, పుష్యపూర్ణిమనాడును చంద్రగ్రహణములు కలవు. శాసనమున మాసము పేర్కొనబడనందువలన చేత ఈరెంటిలో ఇది ఏగ్రహణమునిమిత్తమున నిచ్చిన దానమో నిర్వచింప వీలులేదు.

కందికుప్ప గుద్దేశ విషయమున నున్నట్లు తెలుపబడినది. ఇదివరకు శాసనములవలన గుద్దవాది విషయము లేక గుద్దవాదినాడు తెలియవచ్చినదికాని గుద్దేశ విషయము తెలియరాలేదు. ఇప్పటి రామచంద్రపురము, ద్రాక్షారామములు పూర్వపుగుద్దవాది విషయములోనివి. ఒకవిధముగ ఇప్పటి రామచంద్రపురముతాలూకా పూర్వపుగుద్దవాదివిషయ మనవచ్చును. గుద్దేశ, గుద్దవాదవిషయము లొక్కటేయైనయెడల ఇప్పటిరామచంద్రపురము, అమలాపురము తాలూకాలు గుద్దవాదినాటిలోని వనవలసియుండును; కాని ఈ విషయ మింకను విచారణీయము.

మూలము

మొదటిరేకు : రెండవ వైపు




౧. ఓం [।*] స్వస్తి శ్రీ ధ రణీ నత్తా... క్షీరవారాశి రాయితః [।*] భా... ... దేవా త్యా ...
౨. భీషద్భు దభూ త్వ్రిః । [।*౧] నస్మి న్నంజాతవా ...శ్రీః భూ్యేకత్రి... దాః ని । ...
3. ఎవా ... ప్రమో న ...స్య స్వస్యధమ్మ ...రాయణః [।*౨] ...యం హేతుం తా ... నస్యం ... భూ...
౪. హి తేరనః। కామస్య త్రిపురారాతి ముఖ్యశేషజనానభూత్ [।*3] నన్వార్గ ...రంజారరహా
౫. ...హారసా శంభోజ... టామం...లము... శ్రీ [*।] [సుధామణీచి] స్యచరా ...రా ...
౬. ం ప్రె...గార...జాగ... ...ల... [।*౬] తత్రోజని ... నస్తు[త్య ...న్యూనాం పు...రా,³ [।*] న
౭. [స్మి] న్నంజాతనా నాయు రాయుతే న హుషః తత । [।*౫] ...[ః] యయూంతి [।*] తస్య హ్యా
౮. [రు*]ః [।*] తస్మా జ్జనమేజయం [।*] తస్మా త్ప్రాచీనః [।*] తస్మా ...ంన్య ...తిః [।*] తస్మా స్వయంతి
౯. [ః] [।*] [త]స్మా త్సార్వభౌమ[।*] స్తస్మా జ్జయసేన[।*] స్తతో మహాభౌమ[।*] స్తస్మా ...శా...[।*] స్తస్మా

1. నా... ...స్వ ...ల ...దీరం...ది.
2. 'క్ష్మంగారు' అని చదువవలెను.
3. '...హా...' ...
4. '...'

గండవరేడు : మొదటిపేట

10.



15.

18.

౧౦. వస్రోనస [।*] తస్మా [...]దక [।*] తస్మా వృషుక[5] [।*] తస్మా వ[...]కక [।*] సరస్వతి[...]నా[...]

౧౧. నామ్నా మతివర్స్తు[...][6] [।*] త్రిష్ట[...]త్రయి తస్మా వ[...]ష్ట ప[...]ష్టక [।౨*] త

౧౨. తః కాత్యాయన [।*] తస్మా నిల[।*] తస్త[...] దమ్యాంత[7][।*] తస్త[...][।*] [అ[...]*]మేధశ[...] [...]ట్వా భరత[...]

౧౩. భాస్కరద్యుతి [।*] ఆవేలం[...] [...]యోరాశ్చే పా[లయామాస] భూతలం [।౩*] తస్మా[...]

౧౪. ద్భుమన్యు[9][।*] తస్మా [...]నహోత్ర [।*] తస్త[...] హ[...] [*] తం[...] [...]రోచన [।*] తస్మా దక్షమ్నా

౧౫. [...] [।*] తస్మా [...]నవంశ[10][।*] తస్య [...]కత్యాత్మ సుధన్వా [।*] తస్మా త్రికిషిత్ [।*] తస్మా [...]సుసేన [।*] త

౧౬. స్మా [...]ప్రసన [।*] తస్మా [...]ు [।*] తస్మా ద్వావిత్రవీర్య[...] [।*] [...] వాం[...]న[...] తస్మా[11]


౧౭. త్సవ[...]భూతమిం [...]రతా [।*] యు[...]రాధయః పుత్రాం[12] [...]రత్న[...]ద్ర[...]మూ [।*ర] స్వస[...]

౧౮. [...]శవాం[...] సుధాకరా[...] [।*] పాండో స్సుతానాం విజ[...] బభౌ[...] [।*] [...]యాం[...]

---

5. 'వృషక' అని.
6. 'నామ్నా మతివర' అని.
7. '[...]ార్తిస్యల' అని.
8. 'సుష్యంత' అని.
9. 'దిగ్యుమన్యు' అని.
10. 'త్సంవర్ణ' అని.
11. 'తస్మా' అ[ని].
12. 'పుత్రా[...]' అని.

రెండవ రేకు :- రెండవ వైపు




౧౯. ఙ్గికవా[హానడప*][।*] కల్పద్రుమదానమిత] పారిజాత [క] కి వై యస్య ధరాధరేంద్రవిద
౨౦. న్యో ధాత్రీకరితాన్వితై [।*] కల్పాంతే కరిభిదిశాం[13]ధి లో వాడనా త్రిర
౨౧. ౯[।*] జేయం యస్య రథస్య చిన్నవిదప్రాద్యూతదానాం[*] శ్రీకాంతాడంచయుగు
౨౨. మాంకితతనుయ్యా డాహారిస్నానాత్[।।౧౧*] తతో భిమస్య[।*]స్తతం పరిమిత్[।*]తతో జ
౨౩. నమేజయ[।*]స్తత షేమక[।*]స్తతో నరవాహన[।*] తత స్తతా[*]న[।*]స్తస్మా దాద
౨౪. యన [।*] తస్మాత్రిభ్యాఖిష్నవద్వ్యాస్తసం[హ్మజయా] [ధారింహానసాదిసేన్య*]మనప
౨౫. స్మి[14]చ[క్ర]వర్తిషు గతేషు[।*] సద్వంశే విజయాదిత్యో [నామరాజా వి][రో మ*][రా] ణ
౨౬. లోకానాం గత్వా త్రిలోచనప్లవ ముఖిమిస్య కాలపశ్లాల్లోకాంతర మగమ[త్][।*]
౨౭. తస్మిన్నంపంయుతే[15]తస్యమహాదేవి గుణగర్భా భారాన్పారాంతఃపురాకిస్యర[కతి*]

---

13. [illegible] అని.
14. 'మ్మేవీ మున్ని' అని.
15. 'తస్మిన్నవసరే' అని.

మూడవ రేకు: మొదటి పెడ . . .



౨౮. [illegible] జనైన [illegible]
౨౯. [illegible] ముహాగమ్య [illegible]
౩౦. నా [illegible]
౩౧. [illegible] [*] [illegible] కుమారస్య [illegible] [ ] [illegible]
౩౨. [illegible] [న*] [illegible][20] [illegible]
౩౩. [illegible] మారాస్య కుమార నరయ
౩౪. [illegible]
౩౫. [illegible][22] [illegible]
౩౬. [illegible]


16. '[illegible]' అని.
17. '[illegible]' అని.
18. '[illegible]' అని.
19. '[illegible]' అని.
20. '[illegible]' అని.
21. '[illegible]' అని.
22. [illegible]
[illegible] అనియవలెను.
23. '[illegible]' అని.

మూడవరేకు : రెండవపక్క

37.

41.

45.



౩౭. య కదంబ గంగాదిభూమిపాన్ విజిత్య సేతునర్మ్మదామధ్యం సార్ధ్ధసప్త

౩౮. మం దక్షిణాపథం పాలయామాస[।*] తస్మా [ద్విష్ణువర్ధ్ధ]నభూపా ద్విజయాదిత్య[।*]

౩౯. తత్సుతః పులకేశి[।*] తస్య పుత్రః కీర్తివర్మ్మా[।*] తస్యాత్మజః కుబ్జవిష్ణువర్ధ్ధనో

౪౦. ష్టాదశవర్షాణి వేంగీదేశమపాలయత్। తదాత్మజ[*] జయసింహః [త్ర]య

౪౧. స్త్రింశద్వర్షాణి। తతః కుబ్జోన్ద్రగ్రదోడదేవ। అపిచ నిజాగ్రజపురస్స

౪౨. [రం*] వేంగీభూపతిపాలనే య[*] నియుక్తవాన్ తదీయ్యసంహా స్వన్వయజు[24]

౪౩. మహచక్రవే[।*] కులేయదూనాం సమభూస్స్వణాం[25]చూడామణిర్హై[హ*]హయ

౪౪. నామధేయః[।*] తత కృత్స్నం కృతవీయ్యా అపి దవాయ్యదోర్గ్గర్గా[26]విరాంస

౪౫. శాలీ[॥౧౧*]తతోజని యథాభాను ర్దైత్యారిశ్చ త్రమోహర[।*] స్ఫురద్యాంసహస్రే

---

24. 'తదీయ వంశ్యా స్వాన్వయజు' అని.

25. 'సమభూన్నృపాణాం' అని.

26. 'దవాయార్గోర్గరగ' అని.

నాలుగవ రేకు: మొదటి పుట



౪౬. ణ కాన్తి - పీయూష ప్రకాశైః [*కా-] న్తాన్యన్వయే సమ్యగ్ సమ్యక్షన్ద్రి- ష్ణమేయశౌర్యై-
౪౭. షు గుణాన్వితేషు । కేషు క్షితీశేషు గతేషు నృప సామ్రాజ్యలక్ష్మీరివకీర్తి శేషు॥[౧౩*] త
౪౮. తో ధన సౌష్ఠవమానితానాం ప్రశస్త నృపై ప్రతీమ్మా నానాగ్రయాయా[।*] గాహా ప్రశ రాజరా
౪౯. పురామా ఉమ్మిన స్వామ్య రక్షిత్సాం[౧౪*]నన్న ముమ్మ నీమన్న జానితారాజిమానసః [।*] అ
౫౦. సిష్ట యశోరాశి కోటి పుష్ప [౧౫*] సోయుంరాశీ ప్రతినిధ గుణానిధి దా
౫౧. నకమ్మారధిరామః[*] శ్రీ మైలాంబ దేవ్యాం రవికులతిలకం త్యథాత్రిపురం [*] సర్వాధ్యాం పెద
౫౨. పేదం త్రిజగదభినుతం శ్రీపురాంతకీతిలకం [।*] సతిల్వన్ద్రి[౧*]పన్న భూపం గుణతిధివం మల్లిపెద
౫౩. కుటీరం[౧౬*] తేషాం నచ సప్పున్న కప్పుణ్యము స్త్రీ మగధీశ్ : *ప్రేరి రాజ్యలక్ష్మీ [*] ప్రసాద్య భూపాల
౫౪. కులావతంసో రాజేంద్రచోడక్షితిపాగ్రగణ్యః [౧౭*] తత్పత్నీ త్రిజగత్ఖ్యాతా గంగాదేవీ వి


27. 'పరిశేష' అని.

28. 'లక్ష్మీః' అని.

29. 'ప్రహిత' అని.

30. 'సమ్మత పూర్వాసూరిణః' అని.


నాలుగవ రేకు : రెండవ పెడ



౫౫. రాజతే[।*] లావణ్యలహరీలోలా వయోంభః పరిపూరితా[॥౧౮*]తాభ్యాం శివాభ్యామివ కార్తి-
౫౬. కేయః ప్రతిష్ఠితిభామివ[31]ధర్మనన్దనః[।*] శ్రీమన్మహోదేవః ...గ్రగణ్యః సంజాతవా-
౫౭. న్ పండితపారిజాతః[॥౧౯*] తస్యమహోదేవమహీశస్య విక్రమాక్రాంతభూభుజః[।*] పత్నీ పోచమ
౫౮. హాదేవీ విశ్వమాతేతి విశ్రుతా[॥౨౦*] ...భ్యాం పోతమ...పాలమల్లభూపాలకాత్మభూ[।*]న్
౫౯. సంజాతో త్రిజగత్ఖ్యాతో[32]యశా శ్రీరామలక్ష్మణ[॥౨౧*]అనుజన్మ[33]మహోదేవమానృశ్చ-
౬౦. భూవల్లభోభవి[।*]భాతి ఘనతేజ...గంగమాంబాతనూభవః[॥౨౨*]శ్రీమ-
౬౧. న్మల్లతక్షితిపానుజన్మా ప్రఖ్యాతపద్మపారిజాతః[।*]దేవద్విజానుగ్రహలబ్ధసం-
౬౨. పద్ఘూరాయు[34]రారోగ్యబలాభివృద్ధిః[॥౨౩*]పత్నీ మల్లమహోదేవ్యా సుధాంశోరివ రోహి-
౬3. ణీ[।*]ఆకాదేపి ముకుందస్య కమలైవ విరాజతే[॥౨౪*]యతోప్యగ్ని[35]కపాయనేత్రరుచయ
౬౪. ప్రాతఃవివస్వత్కరా[36]తేజైరిన్నృపాలకు(?)లవ బృహన్మహారణ్యోన్నతేః[।*] కః[।*] కర్పూరవ

31. 'ప్రతిష్ఠితిభ్యామివ' అని.
32. 'సంజాతో త్రిజగత్ఖ్యాత' అని.
33. 'అనుజన్మా' అని.
34. 'సంపద్భిభూరాయు' అని.
35. 'యతోప్యగ్ని' అని.
36. 'వివస్వత్కరా' అని.
37. 'తేజైరిన్నృపాలకు(?)లవ' అన్నచొ అర్థము సరిపడదు; ఛందస్సును తప్పినది. 'జాతే వైరినృపాలకావలి బృహన్మహా' అని యుండవలెనేమో.

అయిదవరేకు : మొదటిపక్క



౬౫. రాలహార్త్తిక సత్కృతిత్త్రిలక్ష్మీపతి[38][।*]మల్లపతి మన్వయాగ్రేసరం జేయం సమర్థ నృప [తిః*]
౬౬. సోయం స్వస్తి సహస్రబాహుప్రతాపవీర్య గుణసంపన్న[*] శ్రీమన్మహామండలేశ్వర ఆత్రేయ గో
౬౭. త్ర పవిత్రం కోనమన్మ మల్లనరేశ్వరః సర్వ్వవిషయవాసినో రాష్ట్రకూటప్రముఖాన్కు
౬౮. ంబిన[39]స్సమాహూయేత్థమాజ్ఞాపయతి [।*] విదితమస్తు [।*] అస్మత్పిత్రా ంశాప నిప్రవృత్తి[40]గు
౬౯. ద్దేవిషయే పల్లమకుర్త్తిగ్రామాదాదాయ కంద్ది [కుప్ప]గ్రామం సర్వ్వకరపరిహారం దేవభోగ
౭౦. ం కృత్వా[41]సమ(?)విద్యాస్థాన నివాసినే సోడేశ్వర శ్రీమహాదేవాయ సోమగ్రహణనిమిత్తే ఆ
౭౧. చంద్రార్క్కం[42]దత్తమిది । తస్మిన్నేవ పంచఖండుకభూమి ద[త్త*]స్తత్త్యైరవాయ । తస్య సోడేశ్వర స్యాదిదై
౭౨. వానాం స్థానాధిపతీనాం నామగోత్రాణివృత్తిపరిమాణంతు లిఖ్యంతే[।*]కాశ్యపగోత్రిణా పై
౭౩. రవ విద్వనశంకరాభ్యాం[।*]కౌశికగోత్రం[43]నమగనాఖ్య [।*] తేషాం పూజార్థం ద్వాత్రింశత్ఖండుక[44]భూ
౭౪. మి ద[త్త*]స్తః [।*] అస్య కందికుప్పగ్రామస్య సీమానః[।*]పూర్వ్వతః దంపవంక[45]కాలి[*]దక్షిణతః దం

38. 'సత్కృతిత్రిలక్ష్మీపతిః' అని.
39. 'విషయనివాసినో రాష్ట్రకూటప్రముఖాన్కుటుంబినో' అని.
40. 'వృత్తి' అని.
41. 'కృత్వా' అని.
42. 'చంద్రార్కం' అని.
43. 'కౌశికగోత్రః' అని.
44. లేఖకుడు మొదట 'ద్వాదశఖండుక' అని వ్రాసి, దానిని పిదప 'ద్వాత్రింశత్ఖండుక'గా దిద్దెను. ఇట్లు దిద్దుటలో 'త్రిం'లోని సున్న క్రింద వ్రాసెను. 'త్రింశత్ఖండుక'లోని 'త' వర్ణమును 'ఖ' పైని చిన్నదిగ వ్రాసెను.
45. 'వంక' అని.

అయిదవ రేకు: రెండవ వైపు

౭౫. డిదంక్ర[46]కాంచి[।*] ప్రవిమత్తం పఙ్కని[47]రుపిత్తికాంచి[।*] వాయువ్యకోణ రాళ్ళబెట్టు పదికిల్లని[।*]

౭౬. త్తరదిశ మడపదెడ్డ[।*] ఈశాన్యత్తం డక్కు...పదికిల్లని । స్వదత్తాం పరదత్తాం వా యో హరేత వసున్ధ

౭౭. రాన్తమ[।*] షష్టిర్వర్ష సహస్రాణి విష్ఠాయాం జాయతే క్రిమిః[48][।।౭౮*] షష్టివర్ష సహస్రాణి స్వర్గే తిష్ఠతి

౭౮. [భూ]మి భూమిద[।*] ఆచ్ఛేత్తా చానుమన్తా[49] తాన్యేవ నరకే వసేత్[।।౭౭*] బహుభి ర్వసుధా

౭౯. బహుభి ర్భుక్తా రాజభి స్సగరాదిభిః[।*] యస్య యస్య యదా భూమి స్తస్య తస్య తదా ఫలం[।।౮౦*] న

౮౦. ద్వంద్వం పరమేశ్వరం జావా[।*] ... దవెర మనసా భువి భా[50]భూ...[।*]...

౮౧. యుంత్రి మరుభవ్యక్ష ...సమస్తం[।*] తేషా వ్యా... విరచితాంజలి రేషమూర్ధ్న...[।।౮౧*]...

౮౨. ...విధ పఞ్చమద్రస్తి శ్రీకంద్రకుప్పస్యాయం[51][।*] గ్రామ[ం*]నామానుమన్నలితం ...

౮౩. మాన్తుభూ[।*] ప్రాదాదారవితారకం సజితవి[భ*]వేయుశ్రాన్తమో [।*] సంగాసాగర ...

౮౪. ...నో నాదేశ్వరాయూనరాసా[।*౮౨*] శ్రీ శ్రీ [।*]

---

46. 'పంకా' అని.


47. 'పంకని' అని.

48. 'మగ్నయా' అని.

49. 'ఆచ్ఛేత్తానుమన్తా' అని.

50. లేఖకుడు 'భూమి' అన్నది రెండుసార్లు వ్రాయబడినది. ఒకప పంక్తి చివరను వ్రాసెను.

51. 'కంధికుప్పస్యాయం' అని.



కష్టజీవులు

ప్రపంచమందలి పుస్తకాగారములు

బందా వెంకటరత్నం



ప్రాచీనకాలమునుండియు పుస్తకాగారము లున్నట్లు ఇతిహాసములవలన తెల్లమగుచున్నది. క్రీస్తుకు పూర్వము 3౦౦౦ సంవత్సరముల క్రిందట బాబిలోనియా అస్సీరియా దేశములందు ఇటుకలపైన పద్యములు మొదలగునవి చెక్కబడుచుండెను. ఇట్టివిధములగు కొన్ని ఇటుకలే అప్పటి కనువగు గ్రంథాలయములుగ నుండెను. జనసామాన్యమున కుపయోగించుటకు వనువగునట్లు అవి పెద్ద మృణ్మయ భాండములందుగాని, వేము, వెదురు మొదలగువానిచే నల్లబడిన పెద్ద బుట్టలందుగాని నిక్షేపింపబడుచుండెడివి. ఇట్టి గ్రంథాలయములు సాధారణముగా ఒకానొక దేవళమందుగాని, మఠమందుగాని పదిలపరుపబడుచుండెడివి. ఇవియే ప్రాచీనగ్రంథాలయములు. ఆ కాలమునందును పిమ్మటనుగూడ రాజులవద్ద వారి హుకుములు మొదలగువాని నకళ్లు రాళ్లమీద తామ్రపత్రములమీద వ్రాయబడుచుండి జాగ్రత్తపెట్టబడుచుండెను. క్రమముగ నితర విషయకములగు శిలాలేఖలుకూడ సంగ్రహపరుపబడుచువచ్చెను. ఈవిధముగ ప్రభుత్వ పుస్తకాలయము లుదయించెను. క్రీస్తు [illegible] సంవత్సరములకు పూర్వము ఈజిప్టురాజు [illegible] కాలమున [illegible] అనేక గ్రంథములు గలిగిన పుస్తకాగార మున్నట్లు తెలియవచ్చుచున్నది. అలెగ్జాండ్రియాయందలి టాలెమీరాజుల పుస్తకాలయము చాల ప్రసిద్ధమైనది. దీనియందు వివిధవిషయ విభూషితములగు గ్రంథములు నానాదేశములకు చెందినవి లక్షలకొలదిగ నుండెను. జూలియస్ సీజరను రోముదేశపు రాజు ఈజిప్టుపై దాడివెడలిన సందర్భమున ఈగ్రంథాగారమందలి విశేష భాగము కాల్చివేయబడెను. కాగితములు తయారగుట కారంభమైనది మొదలు గ్రంథలేఖనమునకు ప్రోత్సాహము లభించెను. కాని ఒకటికి పదిప్రతులు సిద్ధముచేయవలెనన్న చాల కాలహరణ మగుటయేగాక విశేషధనవ్యయ మగుచుండెడిది. అందుచే నాకాలమున పుస్తకములు వ్రాయుటకంటె వ్రాసినపుస్తకములను పదిలపరచుకొనుటయే ప్రధానలక్ష్యమయ్యెను. మధ్యయుగమువరకును పాశ్చాత్యగ్రంథాలయములందు, గ్రంథములను అలమారులలో బలమగు గొలుసులతో కట్టివేయువారు. పుస్తకములు దొంగిలింపబడునేమో యనుచింత ఎప్పటికప్పుడు జనులను బాధించుచునేయుండెను. పాఠకుడు తెల్లప్పుడును అలమారుల సమీపముననే కూర్చుండి గ్రంథపఠనము చేయవలసివచ్చుచుండెను. సామాన్యజనులకు పుస్తకాలయములందు బొత్తిగ ప్రవేశము లేకుండెను. ధనవంతులుమాత్రము కొద్దిగనో గొప్పగనో లాభ మందుచుండిరి.

ముద్రణయంత్రావిష్కరణముచేతను, విద్యాప్రచారముచేతను పుస్తకాలయోద్దేశములందు మరల మార్పులు కలిగెను. ౧౮-వ శతాబ్దమందుత్పన్నమైన నూతనస్వాతంత్ర్యభావములు వీనికూడను పూర్తిగ సంస్కరించెను. జనసామాన్యము లాభము నందుటకై సార్వజనిక పుస్తకాగారముల ప్రచార మెక్కువయ్యెను. క్రమముగా ప్రచార మెక్కువైనకొలదియు పుస్తకాగారసంబంధమగు విజ్ఞానముకూడ వృద్ధినొందసాగెను. ఏయేపుస్తకముల నెట్లు కొనవలెనో, వానిసూచికల నెట్లు సిద్ధపరచవలెనో, వాని నేప్రకారముంచవలెనో, సామాన్యజనుల కందుబాటులోనుండుటకుగల ఎట్టివ్యవస్థ నేర్పాటుచేయవలెనో మొదలగు గ్రంథభాండాగార విజ్ఞానవిషయకములను గూర్చిన యనేకగ్రంథములు ప్రతిసంవత్సరము వెలువడుచున్నవి. పుస్తకాలయవ్యవస్థాశాస్త్రము మనదేశ విశ్వవిద్యాలయములలోకూడ నిది ప్రవేశించినది. ప్రస్తుతకాలమందు పుస్తకాలయములే విద్యాప్రచారమునకు ముఖ్యసాధనములని గ్రహింపబడెను. ప్రసిద్ధ ఇంగ్లీషు లేఖకుడగు "కార్లయిలు" పుస్తకాలయములే నిజమగు విశ్వవిద్యాలయములని నుడివెను. పుస్తకాగారము లున్నతావులందు, పరీక్షలలో నుత్తీర్ణులు కాకపోయినను ప్రతిమనుష్యుడును జ్ఞానోపార్జన చేయ సమర్థుడగును. వాస్తవమునకు పుస్తకాలయములే రాష్ట్రమునకు మస్తిష్కములు. అన్యదేశములందు పుస్తకాలయ ప్రచార మెట్లున్నది, వానివ్యవస్థ యెట్లున్నదో ఆయా దేశములవారు పుస్తకాలయముల కెట్టి ప్రాధాన్యము నిచ్చుచున్నారో తెలిసికొనినగాని మనవాస్తవికస్థితి మనకు గోచరింపజాలదు. ప్రపంచమంతటిలోను [illegible] వేల భాండాగారములు కలవు.

అమెరికా

పుస్తకాలయముల విషయములో అమెరికా సంయుక్తరాష్ట్రములు లోకమున మేటియని చెప్పదగు. [illegible]-వ సంవత్సరమున నిచ్చట మొదటి గ్రంథాలయసంఘ మేర్పడెను. [illegible] లో ఇచ్చట [illegible] భాండాగారములు మాత్రమే యుండెను. వీనిలో కొన్నిటియందు మాత్రమే సామాన్యజనులకు ప్రవేశము కలదు. ఈసమయమున నిచ్చట [illegible]౦౦ గొప్పపుస్తకాగారములు కలవు. వీనిని సామాన్యజనులుకూడ ధారాళముగ నుపయోగించుకొనవచ్చును. లెక్కలవలన [illegible] మనుష్యుల కొకటిచొప్పున పుస్తకాగారము లున్నట్లు విశదమగుచున్నది. ప్రతిసంవత్సరము ఈ గ్రంథాలయములకు [illegible] కోట్ల రూపాయలు వ్యయపరుపబడుచున్నవి. [illegible] కోట్ల పుస్తకములు పాఠకుల కివ్వబడుచున్నవి. ఆండ్రూసు, కార్నెగీ, రస్సెలు, రాక్ఫెల్లరు మొదలగు కోటీశ్వరులు వీనికి కోట్లకొలదిగ దానమిచ్చిరి. నూరుపాళ్లకు ఒకపెన్నీవంతున ఆదాయముమీద పన్ను విధించి దానిని గ్రంథాలయములకు వినియోగించు నిమిత్త మొకశాసనము మూలమున స్థానికసంస్థల కధికార మివ్వబడెను. సంయుక్తరాష్ట్రమందలి గ్రంథాలయములలో ముఖ్యమైనది వాషింగ్టనులో కాంగ్రెసు పుస్తకాలయము. దీనియందు నలువది లక్షల ఉద్గ్రంథములు కలవు. దీనికొరకు నిర్మింపబడిన భవనమునకు రెండుకోట్ల రూపాయలకంటె నధికముగనే వ్యయమయ్యెను. దేశమందు ముద్రింపబడు గ్రంథము లన్నిటిని రెండేసి ప్రతులు

ఉచితముగ నీ గ్రంథాలయమునకు పంపవలసినట్లు శాసింపబడెను; ప్రభుత్వమునుండి సాలునకు ౬౦ లక్షల రూప్యములుకూడ లభించుచుండును. ౧౯౩౩-వ సంవత్సరములో షేక్స్పియరు గ్రంథాలయమును స్థాపించుటకై మొకానొక సజ్జనుడు ౩ కోట్ల ౫౦ లక్షల రూపాయలు దానమిచ్చినట్లుల మనము వార్తాపత్రికలలో చదివియేయున్నాము.

గ్రేట్ బ్రిటను

౧౬౦౮ న నార్విచ్చినగరమున మొట్టమొదటి సార్వజనికపుస్తకాలయము స్థాపింపబడెను. ౧౮౫౦ లో పుస్తకాలయశాసనము చేయబడెను. ౧౮౭౭ లో గ్రంథాలయ సంఘ మొకటి స్థాపింపబడెను. ఈ సంఘ ప్రచారముచే, ఇష్టములేకపోయినను, ప్రభుత్వమునకు నిధిలేక గ్రంథాలయములకు ధనవ్యయము భరింపవలసివచ్చెను. ఇచ్చట ప్రతి సంవత్సరము ౩ కోట్లరూపాయలు పుస్తకాలయములకొరకు వ్యయపరుపబడుచున్నవి. పల్లెటూరిగ్రంథాలయములకు మనిషి ౧-కి ౦-౧-౦ వంతున ౧ కోటి ౫౦ లక్షల రూపాయలు ఖర్చుచేయబడుచున్నవి. రూపాయకు ౩ పైసల చొప్పున పన్ను వసూలుచేయబడుచున్నది. అచ్చటి విశ్వవిద్యాలయములలో గ్రంథాలయవిజ్ఞానము విశదముగ బోధింపబడుచున్నది. ఒక్క లండనునగరముననే, ఒక్కొక్కదానియందు ౧౦ వేలగ్రంథములకు తక్కువగలేని ౧౫౧ గొప్పగ్రంథాగారములు గలవు.

వీనిలో బ్రిటీషుమ్యూజియముగ్రంథాలయ మన్నిటికంటెను గొప్పది. దీనియందు ౩౩ లక్షలకంటె నధికముగ గ్రంథములు గలవు. వీనిలో ప్రాచ్యభాషాసంబంధములగు లక్షముద్రితగ్రంథములును, ౧౦ వేలు హస్తలిఖితగ్రంథములును గలవు. పుస్తకములజాబితా ౧౨౦౦ సంపుటములుగా నున్నది. బ్రిటిషుసంయుక్త రాష్ట్రమున ముద్రింపబడు ప్రతిపుస్తకమును నొక్కొక్కప్రతి దానికి పంపునట్లు శాసనము చేయబడెను. ఇచ్చట దినమునకు సుమారు యాభయివేల గ్రంథములు వచ్చుచుండును. దీని వ్యయమునకు ప్రభుత్వమువారు ౩౦ లక్షలరూప్యము లిచ్చుచున్నారు. లండను నగరమున అంఖుల గ్రంథాగారమున ౧ లక్ష ౫౫ వేల పుస్తకములు గలవు. ఇంగ్లండులోని యనేకగ్రంథాలయములలో ప్రాచ్యలిఖితగ్రంథములు గలవు. లండనులోని ఇండియా ఆఫీసుగ్రంథాలయములో, సంస్కృత, పార్సీ, అరబీగ్రంథములు ౩౫ వేలును, ఆక్స్ఫర్డులోని బాడ్లియను పుస్తకాలయమున ౧౨ వేల సంస్కృతగ్రంథములును గలవు. ఈ విధముగ ప్రాచ్యవిజ్ఞానమంతయు యూరపుఖండమున జేరి పాశ్చాత్యులకు వైజ్ఞానికులుగ జేసివైచినది.

ఫ్రాన్సు

ఫ్రాన్సుదేశములో తరచుగ పెద్దనగరము లన్నిటిలోను మ్యునిసిపలుగ్రంథాలయములు గలవు. పారిసునగరమున "బిబ్లియోథిక్ నేషనలు" అనుపేరుగలిగిన గొప్పగ్రంథాలయము గలదు. దీనియందు ౪౦ లక్షలకుపైగా గ్రంథములు గలవు. పారిస్ గ్రంథాలయమందు ౧౨ వేల సంస్కృతలిఖితగ్రంథములు గలవు. ఈ దేశమునందు మొత్తమునీద ౧౧౧ గొప్ప సార్వజనికగ్రంథాలయములు గలవు. వానియందలి గ్రంథసంఖ్య సుమారు ౨ కోట్లు.

జర్మని

ప్రతిసంవత్సరము జర్మనీదేశమందు ప్రకటింపబడునన్ని గ్రంథములు ప్రపంచమందే దేశమందును ప్రకటింపబడుటలేదు. ఇచ్చట పుస్తకములుకూడ చాలచౌకగ నమ్మబడును. ఈ కారణములచే పుస్తకాలయములసంఖ్యను బట్టి జర్మనీ ప్రపంచమంతటిలోను అగ్రస్థానము నాక్రమించినది. బెర్లినునగరమందలి ప్రష్యారాజకీయగ్రంథాగారము చాల పెద్దది. దీనియందు ౩౦ లక్షలగ్రంథములు గలవు. ప్రతి సంవత్సరము ౫౦ వేల నూతనగ్రంథము లీ గ్రంథాలయమునకు జేర్పబడుచున్నవి. ఈ గ్రంథాలయమునకు ౨౦ వేల పత్రికలు తెప్పింపబడుచుండును! గ్రంథాలయభవనము ౧౩ అంతస్తులు గలిగి ౨ లక్షలచదరపుటడుగుల వైశాల్యముగలిగిన ప్రదేశము నాక్రమించినది. గ్రంథములజాబితా వేయిసంపుటములు గలది. అక్షరక్రమానుసారము ౩ వేల సంపుటము లయ్యెను. ప్రతిసంవత్సరము ౯౦ సంపుటములు క్రొత్తగ చేర్పబడుచుండును. ఈ గ్రంథాలయమందు ౩౨౦ మంది నౌకరులు గలరు. వారిలో గ్రంథాలయ విజ్ఞానవేత్తలగు వారిసంఖ్య ౭౬. బర్లిను గ్రంథాలయములలో నలుబదివేల సంస్కృత లిఖితగ్రంథములు గలవు. మునిసిపలు విశ్వవిద్యాలయ గ్రంథాలయములుగాక జర్మనీలో ౧౬౦ సార్వజనిక పుస్తకాగారములు గలవు. వానియందలి గ్రంథముల సంఖ్య సుమారు ౩ కోట్లు.

ఇటలీ

౧౮౯౩ నుండి ఇటలీదేశమందు గ్రంథాలయము లున్నతిచెందసాగెను. ఇప్పుడు ఫాసిస్టు ప్రభుత్వమువారు గ్రంథాలయములన్న ఎక్కువశ్రద్ధ తీసికొనుచున్నారు. గ్రంథాలయరక్షణకు ఒకడైరెక్టరు జనరలు అను ఉద్యోగి ప్రభుత్వముచే నియమింపబడెను. గ్రంథాలయ శిక్షణకొరకు ఫ్లోరెన్సునగరమున నొకకళాశాలకూడ స్థాపింపబడెను. ఇచ్చట ౫౦౦ పుస్తకాలయములు గలవు. వీనిలో రోమునగరమందలి రాష్ట్రీయ పుస్తకాలయము ప్రధానమైనది. ౪ లక్షల ముద్రితగ్రంథములును, ౬౦ వేల లిఖితగ్రంథములును గలిగినవాటికన్ గ్రంథాలయము యూరపుఖండమంతటిలోను మిక్కిలి ప్రాచీనమైనది.

రష్యా

బోల్షివిక్కు పరిపాలన రష్యారూపమును పూర్తిగ మార్పుచేసెను. రష్యా యూరపుఖండ మంతటిలోను విద్యావిషయమున మిక్కిలి వెనుకబడి యుండెను. కాని ౧౯, ౧౨ సంవత్సరములనుండి రష్యా పూర్వస్థితి మార్పుచెందెను. లెనిను మహాశయుడు, విద్యాప్రచారము లేనిచో దేశవాసులయందైకమత్యము కుదరదనియు, ఆర్థికస్థితి చక్కబడదనియు, రాజకీయ నైతికోన్నతి యసంభవమనియు వాకొనెను.

ఆతని ప్రయత్నమువలననే ప్రప్రథమమున విద్యాప్రచారమునకు పునాది వేయబడి, ౧౦ వత్సరములలో కోటిమంది యువకులు విద్యాధికులుగ జేయబడిరి. ౧౯౩౫ లోపుగ అశిక్షితులనందరను శిక్షితులనుగా జేయవలెనని సోవియటుప్రభుత్వమువారు సంకల్పించిరి. ఈసమయమున నచ్చట ౧౫౦౦ గొప్ప స్థావర గ్రంథాలయములును, ౮ వేల గ్రామగ్రంథాలయములును, ౫౦ వేల సంచారగ్రంథాలయములును గలవు. వీనిలో గ్రామగ్రంథాలయములే విశేష ఉల్లేఖనీయములు. వీనిలో పల్లెటూరిజనుల నాకర్షించు మనోరంజకములగు గ్రంథములు చేకరింపబడినవి. పట్టణములందలి నాట్యశాలలలోను, సినిమాగృహములందును గూడ గ్రంథాలయములు గలవు. పుస్తకాలయముల కన్నివిధములగు నవకాశములు నివ్వబడెను. గ్రంథాలయములకు పంపబడుపుస్తకముల బంగీలకు తపాలచార్జి బహు స్వల్పముచేయబడెను. లెనిన్‌గ్రేడునందలి రాష్ట్రీయగ్రంథాలయమందును, మాస్కోయందలి లెనిను గ్రంథాలయమందును వరుసగా ౪౦, ౩౦ లక్షల గ్రంథములు గలవు. రష్యాలో సాలునకు ౩౬ వేలకంటె నధికముగ గ్రంథములు ప్రకటింపబడును. ఈవిధముగ ప్రపంచమందలి ఏదేశమందును గ్రంథములు వెలువడుచుండుట లేదు.

యూరపునందలి యితర దేశములు

హాలెండునందలి లేడెనువిశ్వవిద్యాలయస్థితము పుస్తకాలయము చాల ప్రాచీనమైనది. ఇది ౧౫౭౩ లో స్థాపింపబడెను. ఈకాలమున హాలెండులో పుస్తకాలయములు ౫౦౦ కంటె నధికముగ గలవు. జర్మనీయములో ౨౧౦౦ పుస్తకాలయములును, ౩౦ లక్షల గ్రంథములును గలవు. డెన్మార్కులోని ౮౦౦ పుస్తకాలయములకు సర్కారు ౭ లక్షలరూప్యముల 'వార్షికగ్రాంటు' నిచ్చుచున్నారు. అచ్చట మొత్తము సాలునకు ౧౯ లక్షలరూప్యములు గ్రంథాలయములకు వెచ్చింపబడుచున్నవి. పన్నులవలన ౧౨ లక్షల రూప్యములు లభించుచున్నవి. స్వీడనులో జన్మా· ఒకటికి ఒక్కొక్క గొప్పగ్రంథాలయము స్థాపించినారు. వానికి ౧౫ లక్షల రూపాయలు సర్కారు గ్రాంటు వచ్చుచున్నది. నూతన గ్రంథాలయస్థాపనకు ప్రత్యేకముగ ౭౫౦౦ రూపాయలు వార్షికముగ నివ్వబడుచున్నవి. ఈకాలమున స్వీడనులో ౧౫౦౦ గ్రంథాలయములు గలవు. ఆస్ట్రియానుండి విడివడిన పిమ్మట జెకోస్లావేకియారాష్ట్రమున ప్రతిపల్లెయందునుగూడ గ్రంథాలయములు స్థాపింపబడెను. ఇచ్చట ప్రస్తుతకాలమందు ౧[illegible]౨౦౦ పుస్తకాగారములు గలవు. ప్రభుత్వమువారు సాలునకు ౧౦ కోట్లరూప్యములు వ్యయపరచుచున్నారు.

జపాను

౭౭౫-వ సంవత్సరమున, జపానులో మొట్టమొదటి గ్రంథాలయము స్థాపింపబడెను. ఈకాలమున జపానులో ౪౧౬౮ గ్రంథాలయములు గలవు. టోకియోవిశ్వవిద్యాలయమందలి లైబ్రరీలో నున్న ౮ లక్షలగ్రంథములును ౧౯౨౩ సంవత్సరమున భూకంపముచే నశించెను; కాని అమెరికాదేశస్థులసహాయముచే మరల పూరింపబడెను. బ్రిటిషువారుగూడ ఈగ్రంథాలయమునకు ౩ లక్షల ౭౫ వేలు విరాళము నిచ్చిరి. ఇప్పుడు దీనియందు ౬ లక్షలపుస్తకములు గలవు.

చైనా

క్రీస్తునకుపూర్వము ౩ వేల వర్షముల క్రిందటనే ఇచ్చట గ్రంథాలయము లున్నజాడలు గోచరించుచున్నవి. ఇచ్చటి యొక్క గ్రంథాలయము క్రీస్తునకు ౭౦౦ సంవత్సరములకు పూర్వమున స్థాపింపబడెను. అప్పటి గ్రంథములు ౧ లేక ౨౪ అంగుళములపొడవుగల కొయ్యచెక్కలమీద వ్రాయబడుచుండెడివి. పిమ్మట వ్రాతకు పట్టువస్త్రము లుపయోగింపబడెను. ప్రపంచమం దంతటికంటెను ముందుగ చైనాదేశము కాగితములను జేయుట కనుగొనెను. వేలకొలది సంవత్సరములక్రితమే యొక విజ్ఞానసర్వస్వమువంటి గ్రంథము ౧౧౧౦౦ సంపుటములుగ సిద్ధము చేయబడెను. ప్రప్రథమమున నీదేశమే ముద్రణయంత్రమునుగూడ కనుగొనెను. ఇచ్చట ప్రస్తుతము ౩౦౦ గ్రంథాలయములు గలవు. అమెరికాయందలి విశేషజ్ఞులను బిలిపించి నూతనపద్ధతి ననుసరించి గ్రంథాలయముల నిర్మించుచున్నారు. బూన్ విశ్వవిద్యాలయమందు గ్రంథాలయ నిర్మాణమునుగురించిన ప్రత్యేకవిషయ మొకటి బోధింపబడుచున్నది.

టిబెట్టు

టిబెట్టులోగూడ అనేకగ్రంథాలయములు గలవు. ఇవి చాల పురాతనములు. ఇచ్చట బౌద్ధకాలమునకు చాలపూర్వము లిఖింపబడిన సంస్కృత ప్రాకృతగ్రంథములును భారతీయదేశభాషాసంబంధము లగు ననేకగ్రంథములును లభించుచున్నవి. బౌద్ధభిక్షువుడును బౌద్ధమతశాస్త్రముల పరిపూర్ణముగ నభ్యసించిన త్రిపిటకాచార్యబిరుదాంకితుడు నగు శ్రీరాహులసాంకృత్యాయన్ అనునాయన టిబెట్టులోని మఠములు, లామాలు, నిర్మించిన గ్రంథాలయములనుండి యమూల్యములగు అనేక సంస్కృత, ప్రాకృత హిందీగ్రంథములను సేకరించి భారతభూమికి గొనితెచ్చి అవర్ణనీయమగు మేలొనరించెను.

భారతదేశము

వాజసనేయ సంహితయందు "అక్షరపంక్తి ఛందః", "శతసా విష్టాః శతాక్షరాణి" మొదలగువాక్యము లున్నవి. దీనినిబట్టి వైదికకాలమందుగూడ లేఖనపద్ధతి గలదని స్పష్టమగుచున్నది కాని ఆకాలమందు గ్రంథములు వ్రాయబడుచున్నట్లును పుస్తకాలయము లున్నట్లును ప్రమాణము లేవియు లభించుచుండుట లేదు. బౌద్ధయుగమున భారతదేశమందు అనేక ఉత్కృష్టములగు గ్రంథాలయము లున్నటుల "ఫాహియాను", "ఇత్సింగు" మొదలగు విదేశీయ యాత్రికుల వ్రాతలవలన తెలియుచున్నది. ఇంతేకాదు, ఆకాలమున అనేకగ్రంథములు భారతభూమినుండి విదేశములకు గొంపోబడుచుండెడివి. ఫాహియాను తానొక్కడు గ్రంథములను ౫౨౦ మోపులుగ కట్టి తనదేశమునకు గొంపోయెను. ఇత్సింగు అనునతడు [illegible]

బౌద్ధగ్రంథప్రతులను చైనాదేశమున కంపెను. వీనిలో ప్రతిగ్రంథమునందును ౬౦౦ శ్లోకము లుండెను. ౫౬౦-వ సంవత్సరమునాటి వల్లభి శాసనమందు చెప్పబడిన దానము గ్రంథముల కొరకు చేయబడిన ట్లున్నది. ౭-వ శతాబ్దమందలి నాలందలోని 'రత్నోదధి' యను తొమ్మిదంతస్తుల పుస్తకాలయము చాల ప్రసిద్ధికెక్కియుండెను. దీనిభవనము ౯ అంతస్తులు గలిగి ౩౦౦ గదులను కలిగియుండెను. గుప్తరాజుల కాలమున మఠములందును దేవళములందును గొప్పగొప్ప గ్రంథాలయము లుండెడివి.

పాలరాజులకాలమున ౯-వ శతాబ్దమున ఓదంతపురి, విక్రమశిలలయందలి విశ్వవిద్యాలయములలో సంస్కృత, పాళీగ్రంథముల గొప్పసంగ్రహ ముండెడిది. ఈ విశ్వవిద్యాలయములలో టిబెట్టుదేశపు బౌద్ధసన్యాసు లనేకులు విద్య నభ్యసించుచుండెడివారు. విక్రమశిలయందలి గ్రంథాలయము నాలందయందలి రత్నోదధిగ్రంథాలయముకంటె చాల గొప్పది యుండెను. ౧౨౦౦ లో ఈ గ్రంథాలయమును భక్త్యారు ఖిల్జి యనునతడు నాశము చేసెను ఇచ్చటి యనేక అమూల్యగ్రంథములు నేపాలుదేశమున కంపబడెను. గుజరాతునందును, కొత్తయవాడునందును జైన గ్రంథాగారము లుండెడివి. పట్టణమను గ్రామమున ౧౩ వేల లేఖాసంగ్రహ ముండెను. ౧౧-వ శతాబ్దమున భోజరాజు ధారానగరమున గొప్పగ్రంథాగారము నేర్పరచెను. చాళుక్యరాజు వీసలదేవు డనువాడు "భారతీభాండార" మను పేర నొకగ్రంథాలయమును స్థాపించెను. ఇప్పు డావికాలభవనమునకు బదులచ్చట మసీ దొకటి కలదు. హైదరాబాదు రాజ్యమందలి తగాయీశిలాశాసనము ననుసరించి చాళుక్యరాజు రాయనారాయణ యనువానిమంత్రి మధుసూదనుని గ్రంథాలయమున ఆర్గురు భాండాగారోద్యోగు లున్నట్లు తెలియుచున్నది. వీరు సామాన్యసేవకులు గాక గొప్పవిద్వాంసులై యుందురు. దక్షిణదేశములో చోళరాజులసమయమున తమిళగ్రంథాలయము లున్నట్లు జాడలు తెలియుచున్నవి. ఈ గ్రంథాలయములు "పట్టిమండపము" లను పేర బరగుచుండెను.

మహమ్మదీయచక్రవర్తులకు కూడ గొప్ప గొప్పగ్రంథాలయము లుండెడివి. అలాఉద్దీను ఖిల్జియొక్క గ్రంథాలయాధ్యక్షుడు మొట్టమొదటి ప్రసిద్ధహిందూభాషాకవియగు అమీరు ఖుసురూ అయియుండెను. ఈకాలముననే నిజాముద్దీను ఔలియావద్దకూడ ౩ వేలగ్రంథములుగల గ్రంథాలయ ముండెను. మొగలు చక్రవర్తులు గ్రంథనిర్మాణసంగ్రహకార్యములందు మిక్కిలి వన్నెకెక్కియుండిరి. హుమాయూను "షేరుమండల" మను భవనమున తన గ్రంథాగారము నుంచెను. దీని మెట్లనుండి జారియే యతడు మృతు డయ్యెను. అక్బరుకాలమున ఎన్నియో సంస్కృతగ్రంథములు ఫారసీలోని కనువదింపబడెను. ఆతనికి పుస్తకములన్న మిక్కిలి ప్రేమ. అక్బరు గుజరాతునుండి గొప్పగ్రంథాగారము నొకదానిని ఢిల్లీకి తెచ్చెను. అబుల్ ఫైజీ యనువాని గ్రంథములుకూడ నీతని గ్రంథాలయమందే నింపబడెను. ఈ గ్రంథాలయమందలి గ్రంథములు మూడువిభాగములుగ విభజింపబడెను. మొదటివిభాగమందు కావ్యములు, ఆయుర్వేదము, జ్యోతిషము, గణితమును, రెండవదానియందు దర్శనశాస్త్రములు, భాషావిజ్ఞానమును, మూడవదానియందు ధర్మశాస్త్రములు నుంచబడుచుండెను. జహంగీరు, షహజహానులకుకూడ పుస్తకములన్న మిక్కిలి ప్రేమ. మొగలుసామ్రాజ్యక్షీణతకు పిమ్మట ఉత్తరమున నయోధ్యయందును, దక్షిణమున నిజాము, టిప్పుసుల్తానులవద్దను అనేకములు ఫారసీగ్రంథాగారము లుండెను. సిపాయీల కలహమున అయోధ్యనవాబుల పుస్తకాలయము నాశముచేయబడెను. టిప్పుసుల్తాను మరణించినపిమ్మట నాతని ౨౦౦౦ గ్రంథములు కలకత్తా పంపబడెను.

ఆకాలమందు రాజకీయపుస్తకాలయములు గాక, మఠములందును దేవళములందును, ధనవంతుల గృహములందును స్వకీయభాండారము లుండెడివి. ప్రాచీనకాలమునుండియు సంస్కృతవిద్యకు కేంద్రముగనున్న కాశీయందలి ౧౭-వ శతాబ్దమునాటి ఒకానొకగ్రంథాలయ వర్ణనము గలదు. దక్షిణదేశపు సన్యాసి యగుకవీంద్రాచార్యుడే గ్రంథాలయయజమాని. దీనిగ్రంథములసూచిక గాయక్వాడు సిరియప్లటలు సీరీసు ౧౭-వ సంపుటమున ప్రకటింపబడెను. దీనిలో ౬౪ కళలతోపాటు పుస్తకపఠనమను నొకకళనుగురించికూడ వర్ణనకలదు. వాత్స్యాయనకామసూత్రములందుకూడ దీని వర్ణన లభించుచున్నది. మొగలులకాలమున కాశీ, ప్రయాగలందు యాత్రికులపై పన్ను వేయబడుచుండెను. దానినాపుట కీ కవీంద్రాచార్యుడు షహజహానుదర్బారునకు బోయినట్లును, అచ్చట నాతనియుపన్యాసమును విని చక్రవర్తికన్నీరు పెట్టుకొని ఆపన్ను నుదీసివేయుట కాజ్ఞనిచ్చి, యాతనికి విద్యానిధానమను బిరుదు నిచ్చినట్లును ఒకకథ కలదు. ఈ సన్యాసిని, దారాషికోహు యను నతడు గురుభావమున జూచుచుండెను. ఈ పరివ్రాజకుని గ్రంథముపై ఢిల్లీపతిపూజ్యపాద యని యాతనినామమునకు చేర్చియుండెను. ఈతని వద్ద గ్రంథములనకల్లను వ్రాయుటకు అల్లాబక్షు అను నొకానొక మహమ్మదీయుడు నౌకరుగ నుండెను. ఈతనిచే లిఖింపబడిన "గమనసూత్రవృత్తి" యను గ్రంథము కాశీయందలి సరస్వతీభవనమున గలదు. "హేమాద్రి సంహిత" యను గ్రంథమున భారతదేశమందు ప్రాచీనకాలమునగూడ తాళపత్రగ్రంథములు ఇనుపపెట్టెలలో భద్రపరచినటుల గలదు.

మనదేశమున ఆంగ్లేయులు ప్రవేశించినది మొదలు భారతదేశమందలి లిఖిత గ్రంథము లన్నియు పరదేశములపాలయినవి. లక్షలకొలది గ్రంథములు పాశ్చాత్యదేశములకు బోయెను. పారిసు, బర్లిను, ఇంగ్లండు మొదలగుచోట్ల సంస్కృత లిఖిత గ్రంథము లున్నటు లిదివరకే చెప్పబడెను. మిగిలినవానిని రక్షించుకొనుటకు కొలదికాలమునుండి మనదేశమున ప్రయత్నములు జరుగుచున్నవి. పూనాయందలి భాండార్కరు రీసర్చి ఇన్‌స్టిట్యూటునందు ౨౦ వేలును, మదరాసునందలి ఓరియంటలు లైబ్రరీలో ౨౩ వేలును, కలకత్తాయందలి ఏషియాటిక సొసయిటీయందు ౧౪ వేలును, అడయారు దివ్యజ్ఞానసమాజము, కాశీ సరస్వతీభవనము, తంజావూరు గ్రంథాలయములున్నచోట్లను వేలకొలదిగను సంస్కృతగ్రంథముల వ్రాతప్రతులు గలవు.

స్వదేశరాజ్యములలో బరోడా, మైసూరు, బికానీరు, జయపురము, కొల్హాపురము, కాశ్మీరము, తిరువాన్కూరు, నేపాలు మొదలగువాని ప్రాంతముల యందనేకములు గలవు. పాట్నా యందలి ఖుదాబక్షు లైబ్రరీయందును, హైదరాబాదునందలి సయ్యదు అలీ బిల్‌గ్రామీ పుస్తకాలయమునందును అరబ్బీ పారసీ గ్రంథముల వ్రాతప్రతు లనేకములు గలవు. ఖుదాబక్షు లైబ్రరీయందు మొగలు చక్రవర్తుల యమూల్యగ్రంథము లనేకములు గలవు. దీని చరిత్ర విచిత్రమైనది. ఖుదాబక్షు అనువాని తండ్రికి పుస్తకములన్న చాల ప్రేమ. ఆతడు మరణించుసమయమున ౧౪౦౦ గ్రంథముల నప్పగించుటయేగాక ఇంకను గ్రంథముల సంపాదింపుమని కుమారుని కుపదేశించెను. తండ్రి యాజ్ఞను కుమారుడు అక్షరశః పరిపాలించెను. ఖుదాబక్షు బీహారురాష్ట్రమున జన్మించియుండెను. ఆతడు లక్నో, ఢిల్లీ, హైదరాబాదు పట్టణముల నెల్ల గాలించి యనేకగ్రంథములను సంపాదించెను. అరేబియా, సిరియా, ఈజిప్టు, ఈరానుదేశములలో గ్రంథములను సంపాదించుటకతడు ఒక అరబ్బుదేశస్థుని నౌకరుగా నియమించెను. అనుచితరీతిని గ్రంథముల సంపాదించుట యతడు ఉచితమని తలంపలేదు. ఈ పుస్తకాగారమిచ్చినచో విశేషమైన విత్తమిచ్చెదమని బ్రిటిషు మ్యూజియమువారు కోరినను అతడు ఒప్పుకొనలేదు. అతడు [illegible] ప్రపంచమున నున్నారని చెప్పువాడు. నిజముగ నేత్రములు లేనివారు, అమూల్యములగు గ్రంథముల విలువల నెరుగనివారు, అమూల్యములగు గ్రంథములు చేతికి లభించినప్పుడు వారల వానిని వాని యజమానుల కిచ్చివేయువారు. కొందరే — ఇందు నా అభిప్రాయమున — పుస్తకచోరులను అంధులు.

భారతదేశమందలి యాధునిక గ్రంథాలయములలోని కెల్ల కలకత్తాలోని ఇంపీరియలు లైబ్రరీ ముఖ్యమైనది. ౧౮౩౫ లో జనుల ప్రయత్నముచే కలకత్తాలో సార్వజనిక గ్రంథాలయమొకటి స్థాపింపబడెను. ౧౯౦౨ సంవత్సరమున వైస్రాయియగు లార్డు కర్జను ఇంపీరియలు లైబ్రరీని సార్వజనిక గ్రంథాలయమునకు చేర్చెను. ఈ గ్రంథాలయమున భారతదేశమందలి పెక్కు గ్రంథములును గలవు. ముఖ్యముగ బ్రిటిషుయుగ సంబంధములగు గ్రంథము లిచ్చట లభించునట్లు మరెచ్చటను లభింపవు. దీనియందు ౫ లక్షల [illegible] గ్రంథములు గలవు. భారతదేశమందు ప్రతి సంవత్సరము ౧౫ వేల పుస్తకములు ప్రకటింపబడుచున్నవి. అలహాబాదు, లక్నో, లాహోరు, బొంబాయి, మదరాసు నగరము లందుగూడ సార్వజనిక గ్రంథాలయములు గలవు. కాని లాహోరుతక్క మిగిలిన గ్రంథాలయములలో ౫౦ వేలకంటె నధికముగ గ్రంథము లెచ్చటను లేవు.

విశ్వవిద్యాలయములందున్న పుస్తకాలయములు సామాన్యముగ అచ్చటివారికే వినియోగింపబడుచున్నవి. వానిలో ఉన్నత కోటికి చెందిన గ్రంథములే యధికముగ నుండును. వీనిలో లక్ష గ్రంథములకు మించిన పుస్తకాలయ మొక్కటియును లేదు. కలకత్తా విశ్వవిద్యాలయ గ్రంథాగారమునకు దర్భంగామహారాజుగారు భవనమునకు సొమ్ము నిచ్చిరి. కాశీవిశ్వవిద్యాలయపుస్తకాగార భవనమునకు బరోడామహారాజు ౨ లక్షల రూప్యముల విరాళము నిచ్చిరి. దేశభాషల పుస్తకాలయములలో నొక్కటిగూడ మంచిది లేదనియే చెప్పవచ్చును. దేశభాషలందు సాహిత్యము దినదినప్రవర్ధమానమగుచున్నను దేశీయులు దేశభాషాగ్రంథాగారముల విషయమై యుదాసీనభావమును వహించియున్నారు. కలకత్తాయందలి సాహిత్యపరిషత్తువారి బంగాళీ పుస్తకాలయ మొకటియు, కాశీయందలి నాగరీప్రచారిణీసభ వారి హిందీ గ్రంథాలయ మొకటియు, బొంబాయి పూనా నగరములందలి గ్రంథసంగ్రహాలయములును, మరాఠీ గ్రంథాలయమును, ఆంధ్రదేశమందలి గౌతమీ రామమోహన గ్రంథాలయములును దేశభాషానిలయములగు గ్రంథాలయములలో కెల్ల పేర్కొనదగినవి.

బ్రిటిషు ఇండియాయందుకంటె స్వతంత్రరాజ్యములందు గ్రంథాలయముల విషయమున నెక్కుడు శ్రద్ధ చూపబడుచున్నది. భారతదేశమందు [illegible] గ్రంథాలయనిర్మాణము కావించి మార్గదర్శకులైనవారు బరోడా గైక్వాడుగారని చెప్పక తప్పదు. వారు అమెరికాదేశములలో పర్యటనము సల్పినపుడు అచ్చటి గ్రంథాలయములను జూచి వారు ముగ్ధులైరి. ఆ పద్ధతి ననుసరించి గ్రంథాలయముల స్థాపించు నుద్దేశముతో ౧౯౧౦ సంవత్సరమున అమెరికానుండి ఒకానొక నిపుణుని రప్పించి తమ [illegible] ఆ సంవత్సరమునందే పుస్తకాలయవిభాగము నొకదానిని నిర్మించిరి. ౪౫ నగరములందును, ౧౦౦ గ్రామములందును, ఒక సంచారగ్రంథాగారములును ఈ విభాగమునకు లోబడియున్నవి. దీనికొరకు ప్రతి సంవత్సరము లక్ష రూపాయలు వ్యయమగుచున్నవి. నగరపుస్తకాలయములలోని కెల్ల బరోడాలోని కేంద్రపుస్తకాలయము ప్రధానమైనది. దీనియందు ౧ లక్ష గ్రంథములు గలవు. దీనియందు స్త్రీలకును బాలురకును వేరు వేరు విభాగములున్నవి. బాలురకొరకు బాలపత్రికలు, మనోరంజకములగు చిత్రపుస్తకములు, చిత్రపటములు [illegible] ఇచ్చట గలవు. ఈ పుస్తకాలయమున ప్రతిదినము సుమారు ౩,౫౦ మంది పాఠకులు చదువుచుండెదరు. బరోడారాజ్యమందలి గ్రంథాలయము లన్నియు కేంద్రీకరింపబడినవి. గ్రామపుస్తకాలయములు చాలవరకు [illegible] ప్రభుత్వము నుండి విరాళముగ లభించును. నగరనిర్మాణమునకుగూడ నిట్టి సహాయము లభించును.

సంచారపుస్తకాలయములకొరకు చిన్న చిన్న పెట్టెలుండును. వానిలో పుస్తకముల నుంచి పల్లెలకు పంపుదురు. [illegible] వానిని [illegible] సినిమాలు, ప్రదర్శనములు, కథలు, ఉపన్యాసములు [illegible] పుస్తకాలయప్రచారము [illegible] పుస్తకాలయవ్యవస్థాపనము [illegible] కేంద్రప్రాంతాగారమునందు జరుగుచుండును. మైసూరు, తిరువాన్కూరు రాజ్యములందు కూడ నిట్టి వ్యవస్థ [illegible]

త్నములు జరుగుచున్నవి. మైసూరురాజ్యములో బెంగుళూరునందలి సార్వజనిక పుస్తకాలయము చాల ప్రసిద్ధమైనది.

కొలదికాలమునుండి భారతదేశమునందు పుస్తకాలయప్రచారకార్యమునందు శ్రద్ధచూపబడుచున్నది. బెంగాలు, మదరాసు, పంజాబు ప్రాంతములలో పుస్తకాలయసంఘము లేర్పడినవి. పనికూడ చురుకుగ జరుగుచున్నదని చెప్పవచ్చును. పేరునకుమాత్రము "భారతీయ పుస్తకాలయసంఘ" మనునది యొకటి కలదు గాని, అది తరచుగ గాఢనిద్రయందే మునిగియుండును. ఇంగ్లండున కనేకములగు కారణములు గలవు. దానిలో ముఖ్యమనునది ప్రభుత్వమువారి యుదాసీనభావము. సహాయముచేసి తమ కర్తవ్యము నెరవేర్చుట లేదు సరికదా, ఏపుస్తకాలయమును గూడ "కాపీరైటు గ్రంథాలయము"గా జేయుటకుగూడ ప్రభుత్వము ప్రయత్నింపలేదు. కలకత్తాయందలి ఇంపీరియలు లైబ్రరి విషయమై మనకనేకవత్సరములనుండి నిర్లక్ష్యముగ జూపబడుచున్నది. ఇంతవరకు భారతదేశ ప్రభుత్వశిక్షాప్రణాళిక ననుసరించి పురుషులలో వేయికి ౧౩౯ మంది, స్త్రీలలో వేయికి ౧౯ మంది మాత్రమే చదువను వ్రాయను నేర్చిరి. విద్యావిషయ మీవిధముగ నున్నప్పుడు పుస్తకాలయములవృద్ధి యెక్కడ? మనదురదృష్టవశమున రాక్ఫెల్లరు కార్నెగీ వంటి కోటీశ్వరులుగూడ మనదేశమున బుట్టలేదు. ఏకొలదిమందియో నామమాత్రధనికు లున్నను వారికి పాత్రదాన మన్న గిట్టదు. అట్టిచో గ్రంథాలయములకు ధనప్రాప్తి యెట్లు కలుగును? మనదేశనాయకులు రాజకీయమందు బడి దేశసౌభాగ్యమునకు ముఖ్యావసరములగు గ్రంథాలయములను విస్మరించిరి.



మీరాబాయి - తరిగొండ వేంకమాంబ

వడ్డాని సీతారామాంజనేయకవి

పరమేశ్వరుఁడు — పరమేశ్వరారాధనము ననువిషయమును గుఱించి మానవలోకమునందుఁ గల యభిప్రాయ విశేషములను మనము గుర్తించుచునే యున్నాము. పరమావధి యెల్లరకు నొక్కటియే. ధ్యానము సంధానము, సేవయంగను మాత్రమే భేదము పొడకట్టుచున్నది. ప్రవిద్యాశంకర భగవత్పాదులవారి యనుయాయులు భగవంతుని సేవల పరమాత్మగా భావింతురు. జీవాత్మ—పరమాత్మల నైక్యసంధానము వారి మతము, అనఁగా వా రద్వైతులు. ఇఁక విశిష్టాద్వైతులు ప్రపత్తిమార్గావలంబులు. భక్తియే వీరిమతమునకుఁ గీలకము. తమవలె భగవంతుఁడు రూపధారి కాకున్న, సంపూర్ణముగ భక్తిం జూపించి కొలుచుటకు వశముకా దని వీరి విశ్వాసము. భక్తిసిద్ధాంతమును నాలుగు విధములుగ విభజింపవచ్చును: (౧) దాస్యము (సేవ్యసేవకభావము), (౨) వాత్సల్యము (మాతృపుత్రి భావము), (౩) సఖ్యము (సుహృద్భావము) (౪) మాధుర్యము (పణాయప్రణయభావము). పై రెండుమార్గములతోనే మన కీవ్యాసమునఁ బ్రసక్తికలదు. మొదటిదానిపై, హైందవులు, మహమ్మదీయులు, క్రైస్తవులు మొదలైనవా రందఱు నేకగ్రీవముగా భగవంతుఁ డున్నాఁ డని చెప్పుకొన్నవారే; ఆస్తికులే. కాని వారివారి పూజావిధానములు మాత్రము భిన్నభిన్నములుగా నున్నవి. అట్టి భిన్నమార్గములకు జెందినవే యద్వైత విశిష్టాద్వైత మతములు.

మీరాబాయి విశిష్టాద్వైతమతము నవలంబించినట్టి దనియుఁ, దరిగొండ వేంకమాంబ యద్వైతమతము నవలంబించినట్టి దనియు వారి చరిత్రలనుబట్టి తెలియుచున్నది. ఇరువురును భిన్నకాలములకు, భిన్నమతములకు, భిన్నదేశములకు, భిన్నవర్ణములకుఁ జెందినవారయ్యును జీవితములందుఁ జెక్కుసాదృశ్యములు గలిగి భక్తలోకశిరోరత్నములై విరాజిల్లుచున్నారు. గేయకావ్యనిర్మాత్రి మీరాబాయి. పద్యకావ్యనిర్మాత్రి వేంకమాంబ. మీరా గాయకురాలు. వేంకమాంబ తన కావ్యమునకు వలసిన శృంగారవర్ణనములను శ్రీకృష్ణునిచేతనే వ్రాయించిన రసజ్ఞురాలు. ఉభయులును బాల్యవైధవ్య దుఃఖమున భోగస్వామినులే. ఉభయులును గష్టపరంపర సమాగమముగఁ బొందుకొన్నవారే. తమకు సంభవించిన కష్టనష్టములు సంతోషముతో ననుభవించి, సంసారములందు విరక్తినొంది యుభయులును శ్రీకృష్ణ దర్శనానందవారాశి నోలలాడి తన్మయులైనవారలే. ఉభయులును నామపారాయణ పరాయణులే. గోపాలుఁడు, గోవిందుఁడు, గిరిధరుఁడు, ప్రభువు, హరి, శ్యామసుందరుఁడు, నందనందనుఁడు, రాముఁడు, స్వామి మున్నగు నామములతో శ్రీకృష్ణుని శ్రీపురుషుని గొంతెత్తి పిలిచినవారే. భారతభక్తి మహాకాశమున జ్యోత్స్నయును, రశ్మియును ప్రసరింపఁజేసిన రేవెలుఁగును, వేవెలుఁగును మీరా వేంకమాంబలు. ఇరువురును బతిమాధర్మావలంబనార్థముగ సంఘనియమములను నుల్లంఘించిన స్వాతంత్ర్య పరాయణులే. ఇరువురును సర్వకాల సర్వావస్థలయందును భారతీయ మహిళాలోకమున కాదర్శప్రాయులే. ఉభయులును స్త్రీలకేకాక పురుషులకును గూడ నీతిఁగఱపు పవిత్రజీవితచరిత్రలు కలవారే. ఉభయులును పాతివ్రత్య మాహాత్మ్యమును విశ్వవిశ్వమునఁ జిరస్థాయిగా నాటిపోయినవారే. చతుర్విధ పురుషార్థములయందలి మోక్షమే మానవధర్మ మని నిరూపించిన లోకోత్తర చరిత్రలీ వ్యక్తిద్వయము. సత్యాన్వేషణక్రమధురీణ లగు వీరిచరిత్రములు వేర్వేఱ ముచ్చటించి, భావసామ్యమును విడఁబఱిచెదము—

మీరా జీవితకథ

మీరాబాయిని, వేంకమాంబను గుఱించి [illegible]

ఒక గేయములో మీరాయొక్క గురువునుగూర్చిన ప్రస్తావన కాన్పించుచున్నది. క్రీ. శ. ౧౪౦౦ లోనున్న రామానందుని శిష్యుడును, జర్మకారుడును నగు 'రైదాసు' మీరా యొక్క గురువు.

మీవారికుటుంబ చరిత్రమునం బ్రాధాన్యమిచ్చుచు రాజస్థానచరిత్ర వ్రాసిన 'టాడ్' దొరగారు తన వ్రాంతము సహకారిగా నుంచుటకుం గైకొన్న యంశములలో మీరాబాయిచరిత్ర యొకటి. అతనికి దగిన పరికరములు దొరకక పోవుటచే మీరాచరిత్ర సరిగా వ్రాయజాలక పోయెను. కాని మన చరిత్రకారులు బాగుగ బరిశోధించి యథార్థచరిత్రను బ్రచురపఱచియున్నారు.

నభాదాసుయొక్క భక్తమాలయు, దీనిపై బ్రియదాసు వ్రాసిన వ్యాఖ్యయు, ధ్రువదాసుయొక్క భక్తనామావళియు, వేణీ మాధవదాసుయొక్క మూలగోసెన్ చరిత్రయు, హరిరామవ్యాస — మాలుక్‌దాసుల రచనలును మీరాబాయి యొక్క యథార్థచరిత్రను బ్రచురించుచున్నవి. మీరా వ్రాసిన గేయములలోంగూడ, స్వవచన వ్యాఖ్యానములను బ్రక్షిప్తములుగాం బరిహరించి చూచినచో జాలవఱ కామె చరిత్రాంశములు విశదపడుచున్నవి.

మీర్తానాధిపతి యగు రత్నసింహునకు మీరాబాయి యేకైకపుత్రిక. తండ్రిగారి నగరగు 'కూడ్కీ' లో నామె జన్మించినది. ఆమె శైశవమునందే తల్లి గతించినది. తండ్రిగారు నిరంతరము యుద్ధవ్యాపార నిమగ్నులై యుండుటచే సంరక్షణార్థమై తాతగారైన దూదాజీయొద్దను, మీర్తాయందు నామె పెంపబడినది. క్రీ. శ. ౧౫౧౫ లో దూదాజీ పరమపదించెను. పిమ్మట నామె తన పెదతండ్రియగు వీరంజీసంరక్షణలో నుండెను. క్రీ. శ. ౧౫౧౬ లో ఆమెను రాణా సంగునిపెద్దకుమారుడగు భోజరాజున కిచ్చి వివాహము కావించిరి. టాడ్ దొరగారు పొరపాటుపడినట్లు కుంభరాణా కామె పెండ్లి చేయబడలేదు. మీరాబాయి కొక శతాబ్దము వెనుకనున్న కుంభరాణా నెట్లామె పెండ్లాడగలదు? ఇది యసంభవమని చరిత్రపరిశోధకులు రూపించియున్నారు. కావున మీవారు- మీర్తా కుటుంబములకు బాంధవ్యము కుంభరాణా గతించిన పిమ్మట నొక శతాబ్దమునకుం క్రీ. శ. ౧౫౧౬ లో మీరాబాయివివాహకారణమున నేర్పడినది. యువరాజైన భోజరాజు క్రీ. శ. ౧౫౨౬ లోం దండ్రిగారు బ్రతికియుండగనే మరణించెను. ఈతడు 'రాణా' కాలేదు. మీరాయొక్క తండ్రిగారును, మామగారును గూడ క్రీ. శ. ౧౫౨౭ లోం జనిపోయిరి. తనకు ౨౧ సంవత్సరములు నిండకముందే యామె తన తల్లిని, దాతను, భర్తను, తండ్రిని, మామగారినిం గూడ గోల్పోయినది. ఈ యాపద లన్నియుం జుట్టుముట్టి యామె కోమలహృదయమున ననుగలంచి వైచి దుఃఖపూరిత మొనరించెను.

బాల్యమున నామెను బోధించిన దూదాజీ (తాతగారు) విష్ణుభక్తుం డగుటచే నామెహృదయక్షేత్రమున శ్రీకృష్ణభక్తిబీజము నాటుకొనెను. ఆ కుటుంబికుల వైనందిక నిర్యాణములు దానికి దోహదకారులయ్యెను. ఆమె బాల్యవిశ్వాసబీజము, నేటి కంకురించి, కష్ట పరంపరానుభవనీరములచే మారాకుహత్తి, వేరూని క్రమముగా విస్తరించి మహావృక్షమైనది. సంసారమునందు వైరాగ్యము ప్రబలి ప్రాపంచికవిషయములయెడ విముఖత్వము హెచ్చి, యామె భౌతిక వ్యాపారముల నన్నిటిని విడనాడి, గిరిధరుని ధ్యానించుచు, దత్సేవయందే నిమగ్నురాలై, గిరిధరమహిమలు గానముచేయుచు, వైష్ణవ సాధుసమాజపరీతయై, దేవాలయములందు స్వామిమ్రోల భక్తిపారవశ్యమున నాట్యమొనర్చుచు జన్మము ధన్యముగ మొనర్చుకొనుచుండెను.

రాణా సంగునినిర్యాణానంతర మాతని యువ్వనకుమారులు (౧) కర్ణుడు (౨) రత్నసింహుడు (౩) విక్రమజిత్తు ననువారలు వరుసగా సింహాసన మధిష్ఠించిరి. విక్రమజిత్తును క్రీ. శ. ౧౫౩౭ లో వనవీరుడు చంపి, తాను రాజ్య మాక్రమించుకొని క్రీ. శ. ౧౫౪౦ లో రాణా సంగుని కనిష్ఠకుమారుడగు నుదయసింహునిచే జంపబడెను.

రాజవంశమర్యాద నతిక్రమించి మీరాబాయి కోట విడిచి దేవాలయములకు వెళ్లుటచే రత్నసింహ

విక్రమజిత్తులకు మిక్కిలి కంటకముగ నుండెను. హరిభక్తసాధువు లనంతము పరిచితులయినట నామె పాడుటయు, నాడుటయు బొత్తిగా వారికిం గిట్టదాయెను. రాణా విక్రమజిత్తు ముగమోటము విడిచి యామెపద్ధతిని ఖండించియున్నాఁడు. కొందరామెభక్తియే యామెను గడగండ్లపాలు చేసె నందురు. కాని విక్రమజిత్తే మీరాబాయిని మిక్కిలి కడగండ్ల నొందించెనని చెప్పుటకు వీలు చాలఁ గనబడుచున్నది. రాజకుటుంబమర్యాద ననుసరించి, పెండ్లికూతురగు మీరాబాయి చితూరు నగరములో నిలువేల్పుగానున్న యేకలింగేశ్వరునకును, భవానీదేవికిని మ్రొక్కవలసి యున్నను, సమ్మతింపక, పుట్టినింటనుండి తనతోఁ గొని వచ్చిన గోవిందవిగ్రహమునే పూజించుచు భజనలు సేయుచుండెడిది.

"ప్రేమప్రవాహిని యెండిపోకుండ కులు లేకుండఁ బ్రవహింపదు. అందును, గోపాలగోపికలకుఁ బ్రభువైన పరమాత్మునియెడఁగల ప్రేమ దుర్భర దుఃఖభూయిష్ఠ" మని మీరా చెప్పినట్లు, గోవిందభక్తివలన నామె చితూరులో గాలిడినదే మొదలు నామెకు దుఃఖపరంపరయే సంభవించెను. ఆమెను ప్రత్యేకముగ నొకగదిలో బంధించి, తినుట కనువుగాని యాహారపదార్థములను నొసంగుచుండెడివారు. ఆమె యా బాధలను సరకు చేయనే లేదు. నిరాతంకముగ గోవిందుని భజన కొనసాగుటయే యామెకుఁ గావలసినది. ఆమె పట్టుదలను విడువకుండుటఁ జూచి, మొదట విషప్రయోగముఁ జేయించియుఁ, బిదప నొకబుట్టలోఁ బెట్టి భీకరవిషోరగమును బంపియు నామెను లోకాంతరమునకు బంపఁ బూనుకొని విక్రమజిత్తు ప్రయత్నించెను. ఈ విషమావస్థలో నామె కేమిచేయుటకును దోఁచక 'సుఖపాలుఁ' డను నొక బ్రాహ్మణునిచేతి కొక జాబు నిచ్చి, క్రీ. శ. ౧౫౩౬ లేక ౧౫౩౭ లో, నప్పుడు తులసీదాసు ౨౦ వత్సరప్రాయములో నుండఁగా నాతని సలహా నర్థించుచుఁ బంపెను. తులసీదాసువంటి భక్తాగ్రేసరుని ప్రత్యుత్తరము తేటతెల్లమైనను, సాటిలేనిదియు నని వేఱుగఁ జెప్పనక్కఱయే లేదు.

"తన కెంత ప్రేమాస్పదుఁడైయున్నప్పటికి, నే మానవుఁడు భగవంతునిఁ బ్రేమింపఁడో వానిని శత్రువునిగ సహస్రధా పరిత్యజింపవలయును. ప్రహ్లాదుఁడు తండ్రిని దిరస్కరించెను. విభీషణుఁ డన్నను విడనాడెను. భరతుఁడు తల్లి నుల్లంఘించెను. బలి గురునాదేశము నాలింపకపోయెను. గోపికలు తమ ప్రాణేశ్వరుఁ డగు శ్రీకృష్ణుని బొందుటకై భర్తలను విడిచిపెట్టిరి. వారివారి ప్రవర్తన మెంతయు విశ్వశ్రేయోదాయకమై, సౌఖ్యనిధానమై యొప్పినది. భగవంతునితోడి తాదాత్మ్యమువలననే యెల్లవారును వర్ధిల్లుచున్నారు. గాటుకంటికిఁ గాటుక యేల? మనకు భగవంతునిపై మక్కువ నెక్కువచేసెడువాఁడే నిజమైన స్నేహితుఁడు, పూజార్హుఁడు, ప్రాణాధికుఁడు. ఇదే నాయభిప్రాయ" మని తులసీదాస మహాత్ముఁడు మీరాబాయికిఁ గష్టకాలములో నమృతతుల్యమగు సందేశ మిచ్చినాఁడు.

చితూరులో మీరా యనుభవించుచున్న దురవస్థనంతయుఁ దెలిసికొని యామె పెదతండ్రి, రావుపురము దేవుఁడు మనస్సున మిక్కుటముగాఁ గ్లేశపడి, మీరాబాయిను రప్పించి సంరక్షించుచుండెను. ఇక్కడనైతే నామెకు దుఃఖానుభవము తప్పునది కాదు. క్రీ. శ. ౧౫౩౮ లో మాలదేవభూపాలుఁడు దండెత్తి వచ్చి మీర్టారాజ్యమును, రావుపురమును నోడించెను. ఇదే సమయమున మీరా బావగారు యగు విక్రమజిత్తును వనవీరుఁడు పదభ్రష్టుని జేసినాఁడు. ఇఁక నామెకుఁ దలదాఁచుకొనుటకు చోటు లేక, తనకు దక్షిణ మొసంగిన వారి కిట్టి యిక్కట్టులు తటస్థించుటచే, సంసారమునం దామెకుఁ గలిగియున్న విరక్తి మఱింత దృఢమై, తీర్థయాత్ర లొనర్చుచుఁ గాలము గడపుటయే శ్రేయమని యామె నిశ్చయించుకొన్నది. ఇట్టి తలఁపుతో నామె మొదట మథురకును, పిమ్మట బృందావనమునకును వెళ్లినది. పిమ్మట ద్వారకఁ జేరుకొన్నది. అక్కడనే ద్వారకానాథుని భజించుచు నామె శేషజీవితము గడపనెంచినది. ఆమె యెక్కడ కేఁగినను దివ్యపూజలు కొల్లగొనుచుండెడిది. ప్రాచీనార్వాచీన భక్తశిఖామణులలో నగ్రగణ్యమగు మాధుర్యభావము నామె యవలంబించి, గోవిందునే జీవితేశ్వరునిగ వరించి, తానాత్మస్త్రీ యని ప్రత్యక్షముగ శ్రీకృష్ణవిగ్రహ

మునుఁ జూచి, పరమాత్మునితో సంగ్నాగ స్పర్శసుఖము నొందుచు, నాదబ్రహ్మమున లీనమై, చిత్తవృత్తి నెన్నఁడునుఁ బాంచియుండఁగనిమీరా బాయికి నెక్కడను కేఁగినను దివ్యభావ జలు కొల్లలుగ జరుగుట కేమి కొఱఁత?

బృందావనములో, గోపికలకు రాధకును శ్రీకృష్ణ పరమాత్మునియెడఁగల నిర్వ్యాజానురాగ బంధమును, భక్తిమార్గమునకుఁ బ్రాణమును నగుమధురరసమును బ్రజలకెల్లరకు మీరాబాయి చైతన్యదేవుని వలెనే నిరంతరమును బంచిపెట్టుచుండెడిది. జయదేవుఁడు, విద్యాపతి, చండీదాసు, సనాతన గోస్వామి, గోవిందదాసు, జ్ఞానదాసు, నరసీమహతా, సూరదాసు మొదలగు వైష్ణవ కవిశిఖామణులవలె మీరాబాయియు సరళమును మధురమును దివ్యావేశపూరితమును నగు గేయముల నపారముగ విరచించి, తన్మయత్వముతో గాన మొనర్చి శ్రోతలను దన్మయులఁ జేయుచుండెడిది. ఆమె గేయకవిత్వము పట్టణములలోను, పల్లెలలోను, గేదారములలోను, మైదానములలోను నేఁటికిని మాఱుమ్రోగుచున్నది. ఆమె(౧) 'నరసీజీకామాయరా' యను కృతియును, (౨) జయదేవుని గీతగోవిందముపై నొకవ్యాఖ్యయును(౩) 'రాగగోవింద' యనుకృతియును వ్రాసెనది. కానిత్తుది రెండు గ్రంథములు వింతవఱకు లభింపలేదు. ఇట్లామె తన జీవితసర్వస్వమును గోపాలక పాదారవిందములకే సంపూర్ణముగ సమర్పించివేసెనది. లేయుంబవ ప్రేమను గోపించునంత నమేకొని నేఁడొకటి లేదు. ఈ భక్తి యామె నిరుపమోపమ హృదయము నందు కుంటుపడుచు, పెరుగుచున్నదిన్నను గిలిగింతము సన్నిధి శ్రీకృష్ణమూర్తినే దర్శింపఁజేయఁ జాలినది. ఎల్లెడల నామె సమగ్రమగు సౌందర్యమును, జ్ఞానమును, శక్తిని, బ్రహ్మానందమును సర్వదా దర్శించుచుండెను. గోవిందుఁ డెక్కడే యీ విశాలవిశ్వమునఁ బరివ్యాపించెనియు, దక్షిణ సృష్టియెల్ల నీశ్వరప్రకృతి యనియు నామెనిశ్చయము. ఆమె మనశ్శక్తి యనన్యసాధ్యము. సంపూర్ణస్వాతంత్ర్యమే యామెమూర్తి. ప్రపంచ మంతయు నొక్కుమ్మడిఁ బ్రతిఘటించినప్పటికిని నామె తాను సక్రమ మని నమ్మినపని చేసి తీరుట కాని యెకరికి జంకి లొంగు టెన్నఁడును లేదు. ఆమె నడ్యలలోఁ గొన్ని స్త్రీస్వభావమున కతీతముగఁ గన్పట్టుచుండెను. ఉత్తమవంశ సంజాతయగు స్త్రీకి నేఁటివలె నానాఁడును సంగీతనాట్యములు దోష మని యెవ్వ రెన్ని బాధలు పెట్టి నిరసించినను, నామె యపూర్వాస్వాదమునమునిఁగి లక్ష్యపెట్టినది కాదు.

చిత్తూరులోఁ గుంభ రాణా నాఁటి నుండియుఁ బంపొందుచుండిన లలితకళాసాహిత్యమును, విష్ణుభక్తియును మీరాబాయి హృదయమున గాఢముగ నలమికొని, బాల్యమందే యామెకు సంభవించిన వైధవ్యము ఘనమును, బిమ్మట బంధుజాతము సమకూర్చిన నిర్బంధవ్యథయును నుపశమింపఁ జేసి, యామె పాతివ్రత్యమాహాత్మ్యమును లోకమునకు వెల్లడించి,మహాత్ములలో నామె కగ్రస్థానమును బ్రసాదించినవి.

క్రీ. శ. ౧౫౮౦ లో రాణాప్రతాపుని తండ్రియు, రాణాసంగుని కుమారుఁడును నగు నుదయసింహుఁడు పనవీరు నోడించి స్వారాజ్యమును గైకొనెను. క్రీ. శ. ౧౫౫౩లో నంతఁగా మూఁడేండ్లమ్మట రావువీరమదేవుఁడు మీర్టాలో మరలఁ దనయధికారమును బ్రతిష్ఠించెను. ఈ రెండుసమయములయందును మీరాబాయిని ఇంటికిఁ గొనివచ్చుటకుఁ బ్రయత్నములు జరిగినవి. రావు వీరమదేవుఁడు క్రీ. శ. ౧౫౫౫ లో మరణించినతరువాత, నాతనికుమారుఁడు, విష్ణుభక్తాగ్రేసరుఁడు, రావు జయమల్లుఁడు మీరాబాయిని మరల నింటికిఁ దీసికొని వచ్చుటకు శక్తివంచన లేకుండఁ బ్రయత్నించెను. కాని యామె తనదృఢ సంకల్పమునకు వికల్పము రానీయక క్రీ. శ. ౧౫౬౦ లో విష్ణుసాయుజ్యముఁ బొందఁగొన్నది. ఆహా! ఆమె సంసారముతోను, స్నేహితులతోను సంబంధమును ద్రెంచివైచికొని సాధువులను, భక్తులను దంత్రులుగను, సోదరులుగను సన్మానించుచు, నేకాకినియై, పరతత్త్వమునందన్మయురాలై ప్రపంచమున సంచారమొనరించినప్పు డెంతయానందము నొందినదో కదా!

వేంకమాంబ చరిత్రము

ఇక నాంధ్రదేశమువంకకు దృష్టి ప్రసరింపగనే మొల్ల, ముద్దుపళని, తరిగొండ వేంకమాంబ యను కవయిత్రీత్రయము మనకు గోచరించును. అందు రాధాకృష్ణ భక్తిని పురస్కరించుకొని రాధికాసాంత్వనమను కావ్యము వ్రాసిన ముద్దుపళని మీరాబాయి తరువాత నొక శతాబ్దమునకు క్రీ. శ. ౧౭౫౦ ప్రాంతమున నున్నది. భక్తికి ప్రధానమైన సాఫల్య మీమెయందు గానరాకుండుటచే సహజముగ గావ్య మశ్లీలాశయ ప్రతిపాదకముగ నున్నను, జీవితము నీరసమై నిరసనభాజనమై సంఘమునకు బరిగ్రహణ యోగ్యము కాకపోయినది.

తరువాత మఱియొక శతాబ్దమునకు క్రీ. శ. ౧౮౦౦ లో నాంధ్రదేశమును పవిత్ర మొనరింపజేయ దరిగొండ వేంకమాంబ ప్రాదుర్భవించినది. ఈమె మీరాబాయి కేవిధమునను దీసిపోవక, యద్వైత తత్త్వామృతమును గ్రోలి, కావ్యసుఫల నిష్పత్తికి నాంధ్రులచే గ్రోలించుచు, నాంధ్రమాతృతపఃఫలమై విరాజిల్లినది. చిత్తూరు మండలములోని వాయల్పాడునకు నాలుగు మైళ్ల దూరములో నున్న తరిగొండ గ్రామము నివాసస్థలముగా నుండిన నందవరీక నియోగి బ్రాహ్మణుడును, వసిష్ఠగోత్ర పవిత్రుడును నగు కృష్ణయామాత్యుని తనూభవ యీమె. ఈమెకు గనుంగడు బాల్యమునందే వైధవ్యదుఃఖము సంప్రాప్తించినది. నాటినుండియు నీమె సాహిత్యవ్యాసంగముతోడను, వేదాంత విద్యాభ్యాసముతోడను గాలము గడపుచు జన్మము సార్థక మొనర్చుకొన్నది. ఏకాంతముగ నొకగదిలో గూర్చుండి గ్రంథరచన మొనర్చుచు నాత్మజిజ్ఞాస చేయుచు నుండెడిది. పరమాత్మ సాక్షాత్కార విషయమున జేసిన సాధనములోనే మీరాబాయికి నీమెకును భేదము మనకు గోచరించును. కాని తుద కుభయులును బొందిన పరమార్థ మొక్కటియే. శ్రీ కృష్ణభగవానుడీమె ననుగ్రహించి దర్శన మొసంగి ధన్యురాలి నొనరించెను. ఈమె బంధువు లీమెపై ననేక నిందల నారోపించిరి. ఈమె శీలమునకు వారు కళంక మాపాదింప యత్నించిరి. ఈమె వదినెలు తమభర్తలతో నెన్నెన్నో యీమెపై నేరములు చెప్పుచుండెడివారు. నవవైధవ్యము దుస్సహము కదా! అయినను వేంకమాంబ నిశ్చలచిత్తయై యాత్మపరిశోధనోద్యమమునే కొనసాగించుచుండెను. బంధువులెల్ల రప్పుడప్పు డీమెసన్నిధిని శ్రీకృష్ణుని పరిహాసధ్వనియు, నృత్యధ్వనియు వినుచుండుటచేత ననుమానగ్రస్తులై యీమెయుండు గది తలుపులు హఠాత్తుగా దెఱపించి పరిశోధించుచుండెడివారు. శ్రీ కృష్ణుడు తప్ప దా గదియం దన్యులుండ రని యీమె ప్రశాంతముగ వారికి బ్రత్యుత్తరము నిచ్చుచుండెడిది. అన్నివిధముల నీమెను బరీక్షించి వారు కడకు హతాశులైరి. ఈమెశీలము నిరుపహతమై దేదీప్యమానముగ బ్రకాశించినది. బ్రాహ్మణులలో నున్న యాచారమునుబట్టి వితంతు వగు నామె శిరోజములను దీయించుటకై బంధువులందఱును బట్టుబట్టిరి. సాంఘికు లామె యన్నదమ్ములను బహిష్కరింపనున్న సమయమున వారి గ్రామమునకు వేంచేసిన శంకరపీఠాధిపతికడ కామెను దోడ్కొనిపోయిరి; ఆయన వేంకమాంబకు శిరోజముండన సంస్కారమును నిర్ణయించిరి. అప్పుడామె జంకక ఈ సంస్కారమువలన బరపురుషస్పర్శదోషము సంభవించుటలేదా? ఇది సమ్మతమేనా యని యడిగినది. కాని యీమె మొఱ్ఱ లరణ్యరోదనములైనవి. బంధువులెల్లరు నీమెకు బలవంతముగా వపనకర్మ మొనరింపించి, స్నానము చేయించుటకు నదికి గొనిపోయిరి. స్నానముచేసిన వెంటనే యీమె యెప్పటివలెనే కేశభారాన్వితమై యొప్పినది. సన్న్యాసియు, బంధువులును మహాశ్చర్యము నొంది, యామె జోలి కటుపై బోవరైరి. శిరోజముండనముకంటె సతీమణికి శిరఃఖండనమే యానందదాయకమై యుండును. మీరాబాయి పడిన కష్టములతో నీవిషయమును బోల్చిచూచినచో నియ్యది దుర్భరావమానము కదా! వేంకమాంబ మహాయోగిని యగుటచే ఆమె తపోమహిమయే యీ యవమానమునుండి యీమెను రక్షించెను. తపఃప్రభావము నెఱుంగజాలక, కలిపాశబద్ధులై కొందఱు

వృత్తాంతములను సేకరించినంత మాత్రమున వాని పూర్వాపర్యములకు భంగము కలుగునా? పంచాంగములు చించివేసినమాత్రాన నక్షత్రములు పోవునా? [illegible] యొక్క సమాధి గృహాంతర్భాగమున [illegible] యొప్పుచుండును. ఈమె జీవిత విశేషములు మిక్కిలి తక్కువగా తెలియవచ్చినవి. [illegible] కష్టచరిత్రలు [illegible] [illegible]. వేంకటమాంబ హృదయమునకుం [illegible] [illegible] సాహిత్య [illegible] మన మనము [illegible].

ఈమె పురుషులకన్న మిన్నయగు కవయిత్రులు. శ్రీమద [illegible] [illegible] వాసిష్ఠమును [illegible] యీమె రాజయోగసార మను వేదాంతగ్రంథమును రచించెను. ఇది ద్విపద కావ్యము. ఈ గ్రంథమునకు [illegible] వేదాంతము కర [illegible] చున్నది. మఱియు [illegible] వివాహమను [illegible] వేంకటాచల మాహాత్మ్యమను ప్రబంధము గూడ వ్రాసెను. [illegible] రస శిరోమణి యగు శృంగార [illegible] వలయును. [illegible] సాహిత్య [illegible] నాయికా [illegible] [illegible]

యావద్భారమును శ్రీకృష్ణమూర్తి మీఁదనే వదలివైచి యిట్లు ప్రార్థించినది.

"శా. శృంగారాకృతితోడ వచ్చి పదముల్
శృంగారసారంబుతో
[illegible] గూఢంబుగఁ జెప్పు నీ వనిన న
న్నిక్కం జెప్పలే నన్న నక్కి
[illegible] ముం గోపంబునఁ జూచి లేచి యట నీ
వెక్కుంగ మన్నించి త
చ్ఛృంగారోక్తులు తానె పల్కుకొను నా
శ్రీకృష్ణు సేవించెదన్."

ఈమె కావ్యరచనా మూలమునఁ [illegible] దక్షిణ [illegible]. శ్రీ కృష్ణునిపై వ్రాసిన ప్రేమగీతములను శ్రీకృష్ణుఁడే యీమె హృదయపీఠమునఁ బ్రతిష్ఠించి [illegible] కొన్నాఁడట. [illegible] యీమె భాగవతమును ద్వాదశస్కంధములను ద్విపదకావ్యముగా రచించినట్లు,

దారుణ [illegible] బల్కించు
గాయక [illegible],
[illegible] వసు [illegible] నాయ
యంచు [illegible] యిరువదుగాను,
బలికించు గావున భాగవతపురా
ముమున సే ద్విపదకావ్యంబుగాను,
[illegible] మిక్కిలి [illegible] స
మర్పించి శ్రీ వేంకటాద్రిమహిమ,
మతినిష్ఠ రమ్యపద్యకావ్యంబుఁ జేసి,
శ్రీనివాసునకు సమర్పింప నుంట,
[illegible] తోయథి [illegible] బోయినవిధమున,
నాస్వతంత్రత [illegible] నవ్వితో రే!

యను వేంకటాచల మాహాత్మ్యము లోని పద్యములవలన [illegible] మగుచున్నది. [illegible] [illegible] [illegible] మిక్కిలి [illegible], [illegible]

బసురా [illegible] వ్రాసిన యీ క్రింది పద్యమువలన నూహింపఁబడు చున్నది:

"క. అల కోనుండి పిలువఁడె,
[illegible] నందవరప్రదముం [illegible]
నెలకొని కలదై వరతమై
యలరుచు మమ్మేలు [illegible] [illegible] లు
[తరి."

[illegible] భాగవతశాస్త్ర లన్నిటియందును [illegible] కొన్న [illegible] యీమె. ఈమె కావ్యములు ద్రాక్షాపాకము [illegible] యీమె [illegible] శ్రీ కృష్ణునిభక్తి యను ద్రాక్షారసపానముచే [illegible] యున్నది.

భావసాదృశ్యము

మీరాబాయను, వేంకటమాంబను [illegible] ప్రపంచమునెడలను, [illegible] జీవితము నెడలను అభిప్రాయములు సమానములే. జగత్తు [illegible] యనియు, [illegible] మనియు, [illegible] లెల్లరును [illegible] మంటిపాలు కాకతప్ప దనియుఁ, గావున [illegible] రాత్మ [illegible] సంపాదన [illegible] కర్తవ్య మనియు, సర్వమును పరమేశ్వరార్పణ [illegible], భగవద్దాస్యం [illegible] గర్మ [illegible] వచనలయు [illegible], [illegible] ప్రభోధనియు, నా [illegible] సంఘము [illegible] సమా [illegible]

ప్రతిఘటించి తీవలె నిలిచియు, గార్హస్థ్యమును ధర్మియును లేక దానును పరమేశ్వరుని నుంటి మనియుఁ, భ్రాంతిజనకమగు విశ్వవిభావనారహితమై యద్వైతామే స్థిరము. నుండు ను గొప్పదిన బ్రహ్మానందమును దాను బోధించినందున నియు మీరా బాయి గేయములలో నాలపించి యున్నది. ఇదే విధముగ మన వేంక మాంబ కూడ రాజయోగ సారము లోను, వేంకటాచల మాహాత్మ్య ములోను బహ్యాభ్యంతర నుగ్రహించి యున్నది.

"కాయ మస్థిర మని కానంగలేక
పాయక సంసారబద్ధులై మమత
వదలక కామార్థవాంఛలు లనుచు
మదమత్తు లనుచు దురాగ్రహ నొంది
మదిలోన నుబ్బి కామక్రోధ లోభ
మదమోహ మాత్సర్యాల్ మాటిమాటికి మించి
సంపద గలిగిన సామర్థ్య మనుచు
సొంపు మీరిన తుచ్ఛసుఖము మెచ్చుగించి
కామాంధులై తమగతిఁ గానలేక
భామలవలలోనఁ బడి లేవలేక
తెలియఁగని యీషణత్రయవార్ధిలోను
మజిమజి మునుఁగుచు మమత రెట్టింప
నాలుబిడ్డల కని యర్థంబుఁ గూర్చి
కాలంబు నూరకే కడపుచు నుండి
యంతకాలము వచ్చినప్పుడు యమునిఁ
జెంత నేయుచు హింసచే గంది కుంది
కూపంబులఁ బడి కొన్నినాళ్లుండి
పాపాత్ము లనుచుఁ బ్రపంచంబు నందుఁ
బుట్టుచు, గిట్టుచుఁ బోరలు చుండెదరు."

(రాజయోగసారము.)

ఉ. "ఇంతటి యోగపూరుషుఁడు
హెచ్చుఁడు లక్ష్మి సంతతంబు నే
కాంతమునన్ వసించుఁ బఁ
యందుఁ బరాత్పరు జూచుచుండు వి
భ్రాంతులు తన్నుఁ జెట్టినను
గ్రమ్మఱ వారినిఁ దాను దిట్ట డీ
శాంతుఁడు రాజయోగి ఘన
సద్గురుఁడంచు వచింపఁగాఁదగున్."

(వేంకటాచలమాహాత్మ్యము.)

ఆంధ్రేసాహిత్య రత్నాకర గర్భ ము నాంధ్ర మీరాబాయి యనఁ దగు వేంకమాంబవంటి విద్వత్కో సరత్నము లెందరు గాంగారియున్నారో కదా! మహాత్మురాండ్రైన మీరా బాయియు, వేంకమాంబయు జగన్మో హనముగఁ బాడిపోయిన యొక్క గేయమును, శ్లోకపద్యమును సర్వదా మన హృదయమందలిందు మననము చేయుచుందుముగాక!

"ప్రీత్ సాంవరెకీ సృష్టి
మానో ప్రేమకీ కతార్ హై॥
లాగత్ జోత్ భయా, తక
మిటే సతీ బుఝ్ గయా,
తిల్ మత్ వ్యాప్యో ప్రేమ్,
మానో మత్ వాకీ హై।
సఖియాం మిలి దుయా చాక్,
నావక సీ భయా న్యాక్,
హైంతో వాకో నీకో జానే,
కుంజకే విహారీ హై॥
చందకో చకోర్ చాహై,
దీప పతంగ్ దాహై,
జల్ వినా మీన్ జైసే,
జైసే ప్రీత్ హ్యారీ హై।
వినతీ కరూం హే శ్యామ్!
లాగూం మేఁ తుమారె పాయ్,
మీరా ప్రభు ఏసె జానో,
దాసీ తుమారీ హై॥"

ఉ. "రామనృపాల! ఘోరదర
రావణ దైత్యశిక్షా! తపస్విగ
స్తోమ మనోజ్ఞ యోగిజన
రంజిత పాల! కృపాలవాల! శ్రీ
భూమిసుతాత్మలోల! పరి
పూర్ణ సుకీర్తి విశాల! వానర
స్తోమముతోడ వచ్చి మముఁ
జూచి కృతార్థుల జేసితి ముద్ధిరా!"



విమర్శనము

తల్లిప్రాణం

[శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి కథలవరుసలో మూడవది. క్రౌను ౧౬ పేజీలసైజు. ౬౪ పుటలు. ౮ ప్రకరణాలు. వెల. ౫ అ. ౬ పై. కలాభివర్ధనీపరిషత్తు. రాజమండ్రి.]

శ్రీశాస్త్రిగారు నేటిప్రసిద్ధాంధ్రకథకులలో నొకరు. జగమెరిగినవారు. ఈకథ సాంఘికము, గృహ్యమూను. ఇందులోని పాత్రలు-రామబ్రహ్మం,ఒకసంపన్నగృహస్థు; ఆయనభార్య భద్రమ్మ మొగుడుపోయినకొమార్తెకు మళ్లీ పెళ్లిచెయ్యదలచినది; సుందరమ్మభద్రమ్మకుమార్తె మళ్లీ వివాహంచేసుకున్నది; వెంకమ్మ రామబ్రహ్మంతల్లి.

ఇందలికథ-రామబ్రహ్మానికి ఉన్నదంతా అనుభవించడానికి ఏకైకసంతానం సుందరమ్మ. సుందరమ్మకు చిన్నతనంలోనే వివాహం. తల్లియొక్కాను అక్కయొక్కాను బలవంతంమీద తనభార్య, కొమార్తె యిష్టపడకపోయినా అక్కకొమారుడికే తనకొమార్తె నిచ్చి యీయన పెళ్లిచేస్తాడు. పెళ్లైన వెంటనే అల్లుడుకొస్తా దేహం చాలిస్తాడు. అదిమొదలు కొమార్తెగతికి భద్రమ్మ చింతిస్తూ ఉంటుంది. సుందరమ్మఆకారమూ తెలివితేటలూ పెరుగు తెనెక్లే ఉండేవి. భద్రమ్మ మొదట కొమార్తెకు చదువుచెప్పించడానికి ప్రయత్నిస్తుంది. రామబ్రహ్మంతల్లి అడ్డుపడుతుంది. ఆమె పూర్వాచారపరాయణ. ఆయన కూడా ఆమెమార్గం అనుసరించినా పూర్తిగా భార్యకు ఎదురుచెప్పలేకపోతాడు. భద్రమ్మ పంతంపట్టి కృష్ణారావు అనే చక్కనిఅబ్బాయిని ట్యూటరుగా ఏర్పాటు చేయిస్తుంది. సుందరమ్మ కృష్ణారావులను స్నేహం కలిసి వాళ్లయిద్దరిపెళ్లికి భద్రమ్మలోలోపల ఎత్తులు వేస్తుంది. భర్తహృదయాన్ని కరగించి తన మార్గంలోకి తేవడానికి భద్రమ్మ ఎంతెంతో ప్రయత్నిస్తుందిగాని ఆ మొద్దుహృదయం చలించదు. తల్లి ఉపాయంచేతా సాయంచేతా సుందరమ్మ తాను శ్రీగర్భద్రపురం వెడతానని చెప్పి ఎక్కడికో పోతుంది. ఇంట్లో భద్రమ్మా రామబ్రహ్మం కబుర్లు చెప్పుకొంటూఉండగా రాత్రి ఎవరికో పెళ్లివాళ్లువస్తోగంపు ఆవైపు వస్తుంది. శీఘ్రమేవద్దర నిలుస్తుంది. చూస్తే ఎవ రాదంపతులు? కృష్ణారావూ సుందరీనూ! తల్లి సంతోషిస్తుంది; తండ్రి కొయ్య అయిపోతాడు; ముసలమ్మ మండిపడుతుంది.

రామబ్రహ్మం ఒకవైపు. అర్థంలేనిసనాతనధర్మం ఆయనది. ఆడాళ్లకు చదువుకూడదనీ, చదువుకుంటే నిదానిస్తే యేమీ లాభం ఉండదనీ, ఆపైది చదువుకొంటే ఉద్యోగాలు చేస్తుందా ఊళ్లేలుతుందా అని, కాలంగడుపుకోడానికి ఆడాళ్లకి లక్షమార్గా లున్నాయనీ, తీర్థయాత్రలకి పెట్టివ్వవచ్చని, ఈలాంటి అభిప్రాయా లున్నాయి. కొమార్తెపెళ్లివిషయంలో అక్కకూ ముసలమ్మకూ బానిస అయిపోయినాడు. వయసువచ్చినసుందరి, వితంతువు పుణ్యస్త్రీవేషం వేసుకు తిరగడమే కాకుండా, పెద్దపరీక్షలకు చదవడమూ, తరుచు సభలకి వెడుతూఉండడమూ యీయనకు కంగారు పుట్టిస్తాయి. 'మరొకటే మరొకటేఅయితే' అనికూడా జంకేడు.

ముసలమ్మ చాలాపూర్వాచారంది. ఈమెతో వ్యవహారం కష్టం. ఈమెఅభిప్రాయాలు చాలాసనాతనం. తనకుటుంబము ఆహితాగ్నులదట; సుందరి చదువు తమకు అవమానమట. పాటిముసలమ్మలు ఏమనిపోతారో అని యీమెకు భయంకూడా. అర్థంలేనిపూర్వాచారాలకు ఈమె గని.

ఇలాంటివాళ్లకు 'ఝుమాయింది' భద్రమ్మ బదులుచెపుతుంది. కొమార్తెకోసం ఈమెపడే ఆవేదన ప్రతిమెట్టులోనూ కనపడుతుంది. గట్టి పట్టుదలమనిషి. తమ (దంపతుల) వాంఛ లెలాంటివో పిల్ల వాంఛలున్నూ అలాంటివే అని భర్తకు చాలామార్లు మనసుకు వచ్చేటట్లు చేస్తుంది. పట్టుపట్టి కొమార్తెకు చదువు చెప్పించి వివాహానికి సాయంచేసి ఆమెను పెళ్లికూతురుగా మళ్లీ కళ్లచూస్తుంది.

ఈకథలో ప్రారంభము పెంపకమూ ముగింపూ చక్కగా అతికిపోయినవి. పాత్రలను మొదటనే తడుపుకోకుండా ఉండేలాగు చూపుతున్నారు. కొమార్తెకోసం తల్లిపడే సంతాపం ఆదినుండీ క్రమంగా వృద్ధి అవుతూ వస్తుంది. నిరంతరం భర్తతో కొమార్తెచదువుకోసం జగడమాడుతూ భర్త తనతో సరసాలకు దిగితే పెద్దవాళ్లకు తమకే ఈలాగుంటే పసిపిల్లలకు ఏలాగుంటుందని స్ఫురింపజేస్తుంది. అలాంటిమాటలు వచ్చినప్పుడు కొన్నికొన్ని వేశాలు చాలా రసవంతంగా ఉంటాయి, హృదయాన్ని కరగించేస్తవికూడా. క్రమంగా కథ సుందరీవివాహంతో ముగియడం చాలా చక్కగా ఉన్నది.

ఈకథలో బోధ విశేషంగా ఉన్నది. పూర్వాచారాలూ, వాటి నవలంబించేవారూ, వారి అర్థంలేనిమాటలూ, వాదాలూ, పనులూ చదివేవాడికి క్రమేణా మనసులో మార్పుకలిగి తప్పక సంఘసంస్కారం అయితీరవలె నని తోపింపజేస్తాయి.

సుందరి వివాహానికి భద్రమ్మ ఆఖరునవేసిన బీజము మాటమాటలోను ఉత్తమనాటకాలలోని వ్యంగ్యవైభవాన్ని తలపులోకి తెస్తూ రాబోయేఅవస్థను తెలుపుతాయి. 'శుభకార్యానికి అమ్మాయి పోతూంటే' అని భద్రమ్మ అనడమూ, సుందరమ్మ తండ్రితో తానులేని భోజనం అలవాటు చేసుకొమ్మని చెప్పడమూ ఇవి ఉదాహరణాలు.

వీరికథల సామాన్యలక్షణము - విసిగించే వర్ణనలూ అనవసరపు పెంపకమూ ఉండవు. వచనము సులువుగా తనంతటనే జారి దొర్లిపోతూఉంటుంది. మంచివ్యావహారికము. చిన్నచిన్నవాక్యాలు. అందుచేత శైలిలో వేగమున్నూ చదివేవాళ్లకు ఆతురతా కలుగుతాయి. సంభాషణలు యింటిమాటలలాగే ఉంటాయి. తెచ్చిపెట్టుకొన్నశైలి కాదు. నేటిచదువరులు సగం వీరిసంభాషణలకే ముగ్ధ లయిపోతున్నారు.

వే. వెం.

MODERN CHINESE HISTORY

By Prof. Tanyun-shan

Published by the Andhra University, Waltair. Price As. 8.

ప్రొఫెసరు టాన్ యూన్ షాన్ గారు నాన్ కింగ్‌లోవున్న చైనో-యిండియన్ కల్చరల్ సొసైటీయొక్క ముఖ్యప్రచారకులు. చైనా భారతదేశాలమధ్య సహకారం పెంపొందించటం, విజ్ఞాననాగరికత విషయాలలో రెండు దేశాలవారు పరస్పరంగా నేర్చుకోతగిన సంగతులు ప్రచారంచేయటం యీ సొసైటీ ముఖ్యాశయం. ఈ సొసైటీతరఫున టాన్ యూన్ షాన్ గారు భారతదేశం వచ్చినప్పుడు ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చైనాదేశాన్ని గురించి అయిదు ఉపన్యాసాలిచ్చారు. చైనాయొక్క ప్రాచీనచరిత్రను, ఆర్థికంగా, రాజకీయంగా, సాంఘికంగా చైనాలో ఎట్ల అభివృద్ధి జరిగినదీ చక్కగా వివరించారు. ప్రొఫెసరు గారి అయిదు ఉపన్యాసాలూ అయిదు మాణిక్యాలని చెప్పవచ్చు.

మొదటి ఉపన్యాసంలో చైనాశబ్దార్థమును, ఆదేశపు ప్రాచీనచరిత్రను, పూర్వము ఏవిధంగా తనసామ్రాజ్యం నెలకొల్పిందీ, జపానులో చైనాయొక్క నాగరికత విజ్ఞానాలు ఎటుల వ్యాప్తిచెందిందీ విశదపరిచారు. అనాదినుండి ఎన్నో సామ్రాజ్యాలు పుట్టినాయి, గిట్టినాయి. కాని చైనా సామ్రాజ్యంమాత్రం కాలాన్నికూడా ధిక్కరించి యిప్పటికిని పరివ్యాప్తి చెందియుండటానికి గల ముఖ్యకారణాలను టాన్ యూన్ షాన్ గారు సూత్రప్రాయంగా తెల్పారు. చైనాయొక్క ఉత్కృష్టమగు ప్రాచీననాగరికత యింతకాలం సజీవంగా ఉండటానికి అది,

(1) స్వకల్పితమైనది కాని అనుకరణము కాదు.

(2) సర్వతోముఖంగా అభివృద్ధిపొందినది

(3) మానవ సౌభ్రాతృత్వానికే కృషి సల్పింది.

(4) శాంతియే మానవపరమావధి అని నలుదిక్కుల చాటింది.

రెండో ఉపన్యాసమందు చైనాలో సంభవించిన రాజకీయములను మార్పులను వివరించారు. జాతీయోద్యమంయొక్క పుట్టుపూర్వోత్తరాలు, విదేశరాజ్యాలవారెటుల చైనాను ఆర్థికంగా కొల్లగొట్టటానికి ప్రయత్నించిందీ, చైనా జాతీయనాయకులు చీలిపోయిన రాజ్యభాగాలను ఐక్యంచేయటాని కెటుల కృషిసల్పిందీ వివరించారు. జాతీయోద్యమ నాయకులగు డాక్టరు సన్‌యట్‌సేను షియాంగ్‌కైషేకు సేనానులు గావించిన సేవను, చైనాలో సమవాద మెటుల వ్యాప్తిచెందిందీ, దానిని అరికట్టటానికి నాయకులు చేసిన ప్రయత్నాలను సుస్పష్టపరిచారు. "నేడు మాజాతికి ప్రబల విరోధి జపాను. కాని జపానుమూలాన మాకు జాతీయంగా లాభమే కల్గింది. నిరంతరం జపాను గావించుదాడులవలన మా దేశీయులు పరస్పరవిభేదము లంతరింపజేసికొని ఏకమత్యంతో జాతిపునరుద్ధరణకు కృషిసల్పటానికి అవకాశం లభించిం"దని టాన్ యూన్ షాన్ గారు చెప్పారు.

మూడో ఉపన్యాసంలో చైనాలో జరుగుచున్న ఆర్థికాభివృద్ధిని చర్చించారు. వ్యవసాయమే చైనాయొక్క ముఖ్యపరిశ్రమ. "వ్యవసాయమిప్పటి చైనాదేశీయునికి గొప్పమగు కాలం కాదు". అనాదినుండి చైనానాగరికతకు వెన్నెముక. చైనాయొక్క గొప్ప పరిశ్రమలు పింగాణి, పట్టు, తేయాకు. ప్రాచీననాగరికతమూలాన ఆర్థిక స్వసంపన్నతపొందిన చైనా నవీననాగరికతభావాలను ఎదుర్కొని ఎటుల సమన్వయం చేసికొనటానికి ప్రయత్నిస్తున్నదో సూచించారు.

నాల్గో ఉపన్యాసంలో చైనాలోని సాంఘికాభివృద్ధిని తెల్పారు. కుటుంబజీవనం, స్త్రీలకు సంఘంలో గల ప్రత్యేకస్థానాన్ని, పూర్వసంప్రదాయాలను తంతులను క్లుప్తంగా చెప్పారు. ప్రాచీన సంప్రదాయాలకును నవీనాభిప్రాయాలకును కలుగుచున్న సంఘర్షణమునుకూడ వివరిస్తూ చైనాప్రజ లేవిధంగా యీ విషయంలో సంచరిస్తున్నదీ వ్యక్తపరిచారు.

తుదకు చైనాలోగల మతాన్ని గురించి ఉపన్యసించారు. బౌద్ధమతం, కన్‌ఫ్యూషియనిజమ్, టావోనిజమ్ మూలాన చైనాప్రజలలో కల్గిన నైతికపరివర్తనాన్ని తెల్పుచూ, చైనావారి మతప్రాముఖ్యతను అన్యులకు గ్రాహ్యమగునట్లు వివరించారు.

అయిదు ఉపన్యాసాలలో చైనాయొక్క రాజకీయ, ఆర్థిక, సాంఘిక, మతపరివర్తనము అందరికి అర్థమయ్యేటట్లు టాన్ యూన్ షాన్ గారు తెల్పినందులకు వారి నభినందింప వలయును. గ్రంథం ౯౩ పేజీలకన్న ఎక్కువ లేదు. శైలి మనోహరంగా ఉంది. ఇట్టి ఉత్కృష్ట గ్రంథప్రకటనానికి ఆంధ్రవిశ్వవిద్యాలయంవారు వంద్యులు.

గో. వెం. కృ.

వకుళమాలిక

[గీతికాస్వగతము—కర్త: తల్లావజ్ఝల శివశంకరశాస్త్రి- ప్రకాశకులు: నవ్యసాహిత్య పరిషత్తు, గుంటూరు. వెల ౧-౩-౦.]

ఈ మధ్యను,...వేసంగి ఇక వస్తుం దనగా ...అతి ప్రఖ్యాతుడై ఉండీన్నీ, నవ్యసాహిత్య పరిషత్తుతో ఏవిధంగానూ సంబంధబాంధవ్యాలు ఉంచుకోని ఆధునికకవి, నాకు ఆప్తశ్రేణిలోవాడు, అన్నాడు గదా, ఏదోమాటల సందర్భాన- 'ఏంభాయీ! మన శాస్త్రి యిటీవల బొత్తిగా చప్పబడి పోతున్నాడేం?'...(అతనికి...నాకందరికీ పూజ్యులైన శ్రీ శాస్త్రిగారి విషయంలో ఏకవచన ప్రయోగం చేయగల చనువు-స్వాతంత్ర్యమూ కలిసిన సమానస్థాయీ ఉంది). నాకు, అతనెలా అన్నాడని సందర్భమేమిటో తెలుసును. సమాధానం కూడా నాలుకచివరను వ్రేలాడింది: కాని, పండువెన్నెలను మా గొంతుకల జమిలి అపశ్రుతులతో భ్రష్టంచేసేటందుకు యిష్టము లేక, జవాబు ఎటూ తేలని ఒక విగ్రహపు చిరునవ్వు విసిరేసి, మనోప్రసంగ ధోరణిలో నిదురకు మళ్లించాను.

ఇది గ్రంథవిమర్శనకు ఉపకరించని అప్రస్తుత ఉపక్రమణిక కాదు. ఇప్పుడు గ్రంథరూపముగా వెలువడిన 'వకుళమాలిక' అసలు

కథను నడిపింది: లోకంలో అభిరుచులు విభిన్నమార్గములలో పాయలౌతూంటవని అని ప్రత్యేకంగా నిర్దేశించవలసిన అవసరము లేక పోయినా, ప్రతిభల వాదమును కూడా ఉచ్చరించడం... రంగుల పొదుపుకోసం చీకటుల మీదుగా నలుపు తెల్లతెలుపులు దర్శించే చిత్రకారుల పనితనపు ఛాయల సారస్వత ప్రశంసల కలవరమెందుకు:

మనం కథలలో చదవడం, విక్రమాదిత్యుడు తన పబ్బం గడుపుకునేందుకు... ఎదుట ఉన్న అచేతనాలకి ప్రాణం పోసి, వాటిచేత తనకు అనుకూలపడే కథను చెప్పించాడని: నవ్యసాహిత్య యుగంలోనో, ఏందుకూ అక్కరకు రాక, ఏ శుభమూ చూడటానికి నోచుకోక, చీకటిలో, రేకలు నలిగా వాడి రాలిపోతున్న వకుళమాలిక, విడువలేని పరిమళపు నిట్టూర్పులలో, లేనిప్రాణం తెచ్చుకుని, మెరుపువల్లే మెరసి మాయమై మబ్బుల్లో మునిగిపోయిన, సుఖప్రారంభం తెలుసుకుంటూ, విషాదం వరదలైన కథను... చెప్పడానికి యిష్టం లేకుండానే... తీరని కోర్కెల ఆలాపనలో... ఏకరువు పెడుతుంది:

వకుళమాలిక... ఏకధారలో స్వగత ప్రకటనముగా రచనలో ఉన్నప్పటికీ... భావమున్న సౌలభ్యంకోసం... ప్రత్యేక చిత్రములుగా విడదీసికొని పరామర్శించవచ్చును.

వెన్నెల తీవలుగా సాగె, వలపును గిలిగింతలు చేస్తూండగా... ఇందిరాంబ, చెక్కిళ్ల, పెదవుల ఎర్రదనం బింబించుకున్న అరుణ కాంతితన, మనసులో కోరికలు లాగా... పొగడ పూలను మాలగా కూరుస్తున్నది: రచన పూర్తి అయినతరువాత... నాయకుడి సాక్షిగా ప్రేమోపహార మయేలోపుగా... వకుళమాలికకు... పూర్వసుకృత వశాన... వసంతజాలా ... [illegible]ణకాలమే అయినా ...లభిస్తుంది: తరువాత, అతని కౌగిలింతలో ...నాయికతోబాటు... తానూ పారవశ్యంలో కొంత నలిగినా... వారిదాంపత్యసిద్ధి... కలలలో ఆమెకన్న తానెక్కువగా పులకరించుతుంది; ఇక అక్కడనుంచీ ఏకాంత వాసం... కాని వారిరువురూ ఎడబాసి... వేరువపులుగా ఉండేవి... ఇక ఏడు రోజులేగా ...తాను వాడకముందే... ఆమె అతనిలో సగపాలవుతానని... అంత వెన్నెలలోనూ బాస యిచ్చిందిగా...

కాని, దైవం మరోవిధంగా తలచాడు. గడువురోజులు గడచిపోయిన తరువాత... అతడు వచ్చి, ఇంకా గడువున్నదని బుజ్జగించి... చీకటిపెట్టెలో ఒంటరిగా ఉంచుటం మాపడానికి... ఆమెయిచ్చిన ముద్రికను... సహవాసయోగమున, పరస్పరం, తాను, మేలిమివర్ణమూ అలవరచుకుంటూ ప్రోద్బిచ్చం డని ఉంచి... వెళ్లిపోతాడు :

ఈసారి మూత ఎత్తినపుడు... చాలాకాలానికి... నాయకుడి కవళికలలో కల్యాణ-కళ పూర్తిగా మాసిపోయి ఉంటుంది. ఆపెళు అతనిమీద మనసు ఎవరో బోధనలలో సాఫుగా విరిచేశారట.

ఇక్కడితో ఆఖరు కాలేదు. ఈవిషాద పరిణామంలో మరొక విరుపు ఉన్నది... కడసారి... నాయకుడు, మాలికకు చెప్పిన దేమంటే ఆమె, 'సోదరుణ్ణిగా చూసుకోగలను కాని మగనిగాను అనుకోవడానికి మనసు పోకుండా ఉంది.' అని... కాని, అతడికి ఇంకా ఆశఉంది... ఎన్నటికైనా... ఆమె అనుగ్రహించదా అని. మాలికకు కూడా ఒక కోరికఉంది తాను ఆమూపైతే, అతణ్ణి అంతే లలయించకుండా ఏనాడో వరియించి అప్పటికి ఎన్నాళ్లనుంచో సుఖంగా కాపురంచేస్తూ ఉందునుగదా అని.

ఇదీకథ. జరిగి పోయిన దాన్ని వెనుకకు మళ్లించలేము కాని, అలా ఎందుకు కావాలిసి వచ్చిందీ అని కొంచెం విచారణ చేయవలసి ఉంటుంది. మొదటసారి ఇందిరాంబ గడువు కోరినప్పుడు 'తల్లినీవాళ్లనీ వదలి అంతత్వరగా వచ్చేయడం కష్టంగాఉంది. ఇంకకొంతకాలం ఓపికపట్టండి నాకుమాత్రం మీఅంత ఆదుర్దా ఎప్పుడు మీ అర్ధాంగినవుతానా, ఎప్పుడెప్పుడు అనే ఉబలాటము లేదా? కాని, కొంచెము తాళండి నాథా' అని బతిమాలుకోవడం, అతడు సరేనని కోరిక లేలాగ బిగబట్టుకోవడం అంతవరకూ సబబుగానే ఉంది: తరువాత, అకస్మాత్తుగా ప్రకారం ఆనాటకో, పా

ఒకటి రెండురోజులు హెచ్చుతగ్గగానో, ఆతనిద్వైపోయిందా? అసలు కొన్నాళ్లు కనబడటమే మానేసింది. కనబడినా మాట్లాడటం మానేసింది, మాట్లాడినా వెనుకటివన్నీ మరచిపోయి, 'నీవు మంచివాడవు కావని నాకు వారూ వీరూ చెప్తున్నారు. ఏమిటిది? అని నిగ్గదీసి సూటిపోటీలు ప్రారంభించిందే! ఇదేం న్యాయం? అంతటి రసికకవిచక్రవర్తి సుందరమూర్తి ప్రేమను నోచుకున్న భాగ్యశాలి ఇలాగా ప్రవర్తించవలసింది? అయితే, ఇక్కడ నాయకుడిలోపంకూడా పూరాగా కనబడుతూంది! 'నేను అనవసరంగా తొందర చేయడంవల్ల అమాయకురాలు బెదరిపోయి ఇలా సంద్రగోళ పడుతుందేమోనని అసంబద్ధమైన అనునయాలు ఆత్మశాంతికి చెప్పుకోవడం వ్యర్థప్రయాసం: తొందర, గాలేనా తనకన్న ఆమే ఎక్కువ చూపించిందే అంతకు పూర్వం! అప్పుడు నాయకునికి గనుక సరి అయిన గార్హస్థ్యధీమా ఉన్నట్లయితే ఏంచేయవలసి ఉంటుందా, ముందు, వీరి సమాగమాన్ని కటాక్షవీక్షణాలతో కనిపెడుతూఉన్న ఆమెసోదరి సఖ్యం చేసికొని విషయమంతా వివరించి ఆమె ప్రసాదాన ఇందిరాంబను ప్రసన్నను చేసుకోవడం. ఇదికొంతనిదానంతో కూడినపని: అసలు నడపవలసింది ఏమా? బెదిరిపోయి ఏమంటున్నదో కూడా తెలియకుండా గజిబిజ అయి పోతూన్న నాయికను భుజంమీదుగానో, నడుముచుట్టుగానో చేయి వేసి, దగ్గరకు లాక్కొని బుజ్జగించి, అనవసర ప్రసంగాన్నంతా చుంబనభాగంలో మాటుమణగించేసి బెదురు యూపత్తూ తీర్చి తల్లికన్న మిగతా బంధువులకన్నా విడువరానిది అను తానేనని ఆమెకు హితంగా నచ్చచెప్పి ఇక వెనుక తిరిగిచూడ నీయకుండా వెనుకటి తలపులు రానీకుండా వెంట నడిపించుకుని విరిదారుల లోకి మాయం కావలసింది: పరీక్షలో నాయకుడు నెగ్గలేకపోయినాడు అని నిశ్చితంగా తెలుసుకున్న బాణ ఏమంటుంది 'తరిక్కుడే కవితాకన్యకూ ఉండవలసిన బాంధవ్యమే కావ్యంలో కన్యకైన నాకూ నాయక [illegible] వేసుకున్న నీకూ అందేకన్న ఒక

అమృగైనా ముందుకువేసి దగ్గరకు వచ్చేవో, నా ఆన నీకు భాయీ! అవునా...

ప్రకృతిలో అర్థంలేని ప్రణయభంగాలు ఇలా తారసిల్లుతూంటవి అని, స్పృహగా, ఇన్ని అరమరికలు పీకుతూన్న కథను కావ్యముకు ప్రాణంగా సంగ్రహించుకోవడంలో శ్రీ శాస్త్రిగారు ప్రతిభకు మెరుగులు దిద్దుకున్నారు. తలచుకుంటే కూటిగా యకాయని మంగళాంత మయ్యేటట్టుగా వస్తువును సర్దుకుని పూర్వ సంప్రదాయాలు నిలుప్రలేకనా? ఈకథ ఇలాకాక మరోత్రోవను నడచినట్టయితే ఇంతటి రసపరాకాష్ఠను అందించగల ఇరువు దొరికేది కాదేమో:

ఇక, ముఖ్యా మొదటికివద్దాం: రచన కావ్యం మొత్తంమీద ఏలాఉన్నది ప్రాణిసరళి (ఇది విప్పకమెచ్చలేని కొంచెం కరానాజాలి) అంతటికీతగిలిన మరోనిమిషానికల్లా సుఖవుగా కరిగిపోతుంది: కాని చాలా సేపటివాకా, హానితాలూకుస్ఫూటు, ఘుమాయింపు, నోటిని విడువదు. తద్వాతు, ఇతివృత్తంలో మనసుకు పట్టిపోయే ఆలోచనలతో పాఠకులను కలవరపెట్టగల తాహతుఉన్నప్పుడు కవిసామర్థ్యం అంతా శిష్టములైన అలంకారములూ, శబ్దచిత్రాడంబరములూ బజాయించకుండా, ఎంతో నిగ్రహంతో శిల్పాన్ని అనవసరంగా ముందుకు దుముకనీయకుండా, వ్యంగ్యమర్యాదలకు ఆవంత అయినా గుణీభూత-దోషం సంక్రమింప జేయకుండా కాపాడుకుంటూ రావడంలోనే ద్యోతక మవుతుంది. 'వకుళమాలిక' చదివేటప్పుడు అర్థాలు కుదరక వెదుకులో అక్కరలేదు, అన్వయాల దూరపు తెరుగుల్లో దారి తప్పనవసరములేదు. చదివి, పుస్తకం మూసివేసిన తరువాతనుంచీ కథలో ఒక్కొక్క సన్నివేశమే పదింబదిగా 'నా మాట ఏమిటంటే నామాట ఏమిటు'ని కవిత్వ స్తూ భావనకు రవంతయినా తీరికలేకుండా చేస్తవి: ఈసేవ్వరితనం ధన్యవాదాలు కవికి అందవలసినవే:

'వకుళమాలిక' కొంత సర్దుబాటుతో, అభినయకావ్యముగా మార్చుకు నేందుకు వీలున్నట్టు కనిపిస్తూంది: ప్రదర్శించితే 'పద్మావతి'కన్నకూడా ఇదే ఎక్కువ రక్తిలో పడవచ్చును. నవ్యకవికులగురువులు సాహితీపరులకు పూజ్యులు అయిన శ్రీ శాస్త్రిగారిని ప్రతి ఒక్కమారూ ప్రశంసించడం అనవసరం: వారు ఇతోధికంగా కావ్యసంపదలతో తెలుగు వాఙ్మయ జానాలను నింపేయత్నములో ఉన్నట్టు 'వకుళమాలిక' జాకెట్టు మడుపులు అటూ ఇటూ నిండిపోయిన కావ్యనామ మాల సాక్ష్యం. రానీయండి...

మరి, ఈగీతికావ్యాంతంలో దోషాలు నేనే లేవా? అంటే ఉండకతప్పదు: మానవయత్నం కేవలం నిర్దుష్టంగా ఉండటానికి వీలున్నదా...

సన్నివేశముల సందర్భములు అనుచ్చటలు ఇంకా విపులీకరించవచ్చును; నాయిక భావాందోళనను నిరూపించడానికి ఏతన్మూలమున కథావస్తువ్రకపు ఇంకా పుష్టిని తీసుకురావడానికి ముఖ్యంగా ప్రయత్నించి తీరవచ్చును: పద్యముల ఏకచరణములను వీలైనంతవరకున్నూ కలిపిగమకించి ఎక్కువ సత్తాయిచ్చి, విశేష అర్థవంతములుగా జేయవచ్చును. అసలు ఇలా కాకుండా, ఫక్కనే మార్చి సంభాషణ భాగములతో రూపక గమనాన పోనిచ్చి కావ్యమునకు పటుత్వము కలిగించ వచ్చును. కాని, యీ పనులేమీ జరగనందువల్లనయినా గుణసంఖ్యను దోష లేశముల ఛాయలు అతిక్రమించవు కనుక, అంత యిబ్బందిలేదు. శ్రీ శాస్త్రిగారు, తాము తీసి మొదటి అడుగులు వేసి లోకోపయోగమునకు వదలివేసే క్రొత్త బాటలలో ఇది ఒకటి. అందరూ అందుకు మాత్రం ఆయనను అభివందించవలసిం..:

—రామకృష్ణశాస్త్రి.

ఛద్మవిలాసము

[పంచాంకము ౦ సాంఘిక నాటకము "భాషామణి" పత్రికనుండి పునర్ముద్రితము. గ్రంథకర్త వ్యాసి. ప్రకాశకులు: శ్రీ మార్కండేయ భవనము, నరసరావుపేట, గుంటూరుజిల్లా, వెల ౦-౧౨-౦. గ్రంథము నరసరావుపేటలో ప్రకాశకులయొద్దను, రాజమహేంద్రవరమున 'భాషామణీ'పత్రికా కార్యాలయమునను లభించును]

కందర్పరావు వకీలు: ధనవంతుడు; సంఘసంస్కర్త! సంఘ సంస్కరణమును గురించి గంభీరముగ నుపన్యసింపగలవక్త. ఈతనిభార్య మోహిని, గౌరవోపాధ్యాయిని. కాని బాలికలకు పాఠము చెప్పుటలో నామెకు మక్కువ లేదు. దుష్టగుణగణములలో పతికి దీసిపోనియామెని. సంఘసంస్కరణము నెపల ఆతనివలెనే "ప్రేతి" కలది. లక్ష్మీ పెరిబిడ్డ! ఈమెయుపాధ్యాయిని సరస్వతి. ఈమె పుత్ర ఉన్నతవిద్య నంది, విరాగియై వెడలిపోయి నాడు. సరస్వతి రూపవతి; విమలగాంధర్వమున వన్నెకెక్కినట్టి విద్యాసంపదరి. సద్గుణ సంశోభిత. బాలికలకు వీణనేర్పుచు, వలసిన ధనమును సంపాదించి కొడుకు ప్రహ్లాదునకు చదువుచెప్పించుచున్నది. తండ్రి రామారావు పట్టణమును వీడి తనకడ నుండుమని సరస్వతిని వేడుకొనెను. కొడుకుచదువు చెడునను ఆశచే తండ్రియింటికి బోనిచ్చగింపదు. ప్రహ్లాదుడు సత్తుడు. తల్లికడ సంస్కృతాంధ్రములను సంగీతమును అభ్యసించును. ధర్మారావు సార్థక నామము గలవాడు. పరార్థజీవి. సరస్వతి భర్తయే చిదానందయోగియై, హిమగిరి—వనములందు వసించి, పదపడి కృష్ణానదీతీరమందలి కుండినసగరమున కొంతకాలముండును. ప్రస్తుత కథాపాత్రలతో పరిచయము కలుగను. శిష్యుడు: కందర్పరావుకడ సమాస్తాగానున్న వాడే విరాగియై పదపడి యోగీంద్రు నాశ్రయించును. యోగీంద్రుడు త్రికాలవేది. ముక్తిపొందినమహాజ్ఞాని. తాను ఈశ్వరావతారమని విశ్వసించువాడు. "ఈజగన్నాటకమునకు నేను సూత్రధారిని. సాక్షీభూతుడనై చూచుచుండియు నడుపువాడను నేను. నడపియు నేను నిర్లిప్తుడనే. వేరేల? నేనుగాని నొక్కటియు లేదు. నామాయచే నీలోకములన్నియు యంత్రములందలి చక్రములవలె భ్రమించుచుండు" నని ఘంటాపథముగ వక్కాణించినాడు. రాంతీపోంకీసూరీలు దొంగసన్యాసులు; వాంత

శులు; కలియుగనిశాచరులు, మోహినీకందర్ప రావులకు సన్నిహితులు.

స్వేచ్ఛావిహారులైన మోహినీకందర్పరావులకు ఇందు ప్రధానస్థానము కలదు. కందర్ప రావు సరస్వతిని ప్రేమించును. మోహిని ధర్మారావును వలచును. ఈదుష్టులు ఉద్దేశ సిద్ధికై చేయుపెరవులు రోసిరి. కాని ఫలము గాంచరైరి. పరిచారికసూరమ్మయింటికడ కందర్పరావు సరస్వతిని నిర్బంధింపగమకించును. ...వ్రతిమురవస్థ నెఱిగి, ఆమెవలె వేషముదాల్చి ధర్మారావు రాత్రి౧౦ గంటలకు పాడుపడిన శివాలయములో కందర్పరావును హత్య చేయును. ధర్మారావన హత్యచేయదలచిన మోహిని పశ్చాత్తప్తచిత్త యగును. పదపడి యోగీంద్రుని నుపదేశమందును. ధర్మారావు, ఆతనిసతి, ప్రహ్లాదుడు, సరస్వతికూడ నుపదేశము నందెదరు. చక్కనిభరతవాక్యము నుచ్చరించి యోగీంద్రుడు కథను కంచెకంపును.

గ్రంథకర్తగారు సనాతనధర్మపరాయణులు. మహత్తరమైన భారతసంప్రదాయము నారాధించుమహాత్ములు. ఉదాత్తమైనభారతాదర్శములను బూజించుచు, వీరు కాల ప్రవంతి ననుసరించి నడచిన, వీరిగ్రంథము ఆధునికుల సాదరము నందజాలెడిది. సంఘ సంస్కరణమునకును వీరికిని చూపులు లేవు. స్త్రీస్వాతంత్ర్యము నెడలను, పునర్వివాహముల యెడలను వీరికి సానుభూతిలేదు. కైక, చుప్పనాతి, హిడింబ, చిత్రాంగి, (ఈమెనుగూర్చి ప్రత్యేకస్వతంత్రనాటకము) వ్రాసిన, తాటకాదులను పేర్కొని "రాక్షసభావంబు స్త్రీల సొమ్ము, స్త్రీలుచేయజాలనిపని యేది?" అని (తోడ్తోనే సరస్వతిని మెచ్చుచు) ధర్మారావువంటి సద్గుణశాలిచే వీరు పలికించుట భావ్యముకాదేమో! వైరాగ్యమే ముముక్షువులకు శరణ్యమని వీరు భావింతురు. వైరాగి పూజనీయుడే! కాని మనుష్యసంఘమునుండి దూరస్థుడై స్వాంతసుఖము తపించువానికంటె సంఘమందేయుండి కురుక్షేత్రమందే నిలిచి, పరమార్థ బోధలుసలుపువాడే అధికుడని శంకరరామానుజాదులనాటనుండి తిలకుగాంధి ప్రభృతులనాటివఱకును భారతీయులు విశ్వసించుచున్నారు. "కేవల మోక్షేచ్ఛయను సంబంధించిన ప్రారబ్ధమున నివృత్తికి (పండిన వగరమునకు) రావలసినదే. హిమాలయములకేగి తపముగావించినచో నీ సమస్యలన్నియు విడిపోయి ముక్తి లభించును" అని వీరనిన నప్పుడు సమ్మతిపూర్వకముగా తలలూపువారు నేడెందరో యుండరు. ఈ సమస్యలు హిమాలయములలో నెట్లు పరిష్కారమగును!

"నాటకము నాడినతరువాత వైరాగ్యము చెంది తపమునకై హిమాలయముల కేగెదను. అప్పుడిన్నియు సాధ్యపడును" "ఈకవి కేవల పారమార్థికబుద్ధితో భగవదాజ్ఞచే దీనిని హిమగిరిశిఖరప్రదేశములయందు వ్రాసెను." హిమగిరిపై నిలిచినచో, శంభుప్రత్యక్షము కావచ్చును కాని సంఘముయొక్క సత్యపరిస్థితు లెట్లు గోచరించును? సాంఘికనాటకము వ్రాసినగ్రంథకర్త సంఘసముద్ధరణము నభిలషించుమహాత్ముడని తలంపవచ్చును. హిమగిరివాస మేడ? సంఘసముద్ధరణ మేడ? ఏకాంతవాస మేడ? నాటక మేడ?

"బెల్లమున్నచోటికి చీమలు చేరునట్లు నేనిటనున్న మూడుదినములలో నాకడకు వేలకువేలు ప్రజలు వత్తురు" స్వామిశ్రీ యేడ? ఆత్మప్రశంస యేడ?

నాటకము సాంఘికమైనది. కావున సంఘముయొక్క సత్యస్వరూపమును రంగస్థలిపై నిలుపుట నాటకకర్తవ్యము. సంఘగుణములను ప్రదర్శించువారు పాత్రధారులు. కావున సంఘప్రాతినిధ్యమును వహించియే కుశీలవులు రంగస్థలిపై తమకర్తవ్యమును నిర్వహింతురు. నిజప్రత్యేకాభిప్రాయములను గ్రంథకర్త ఒక్క సద్గుణపాత్రధారులచే చెప్పించికేని (యీపాత్రధారులు సంఘప్రతినిధులే యని ప్రజ లూహింతురు కావున) సత్యమునకు తలవంపులు తెచ్చినవా రగుదురు సంఘము నవమానించినవా రయ్యెదరు. "కాలేజీగరల్"ను చిత్రించిన గ్రంథకర్త ఈకీర్తిపొరపాటునకు పాల్పడిరి. ప్రస్తుతగ్రంథకర్తగారుకూడ నీకీర్తిపొరపాటు నుండి తప్పుకొన లేకపోయిరి.

వకీళ్లలో కొందఱు నీతిబాహ్యులు లేక పోలేదు. సంఘసంస్కర్తలలో లోపములు చేసినవారు లేకపోలేదు. కందర్పరావు వకీలును, ఆతనిభార్యయైన మోహిని ఆధునికులని, సంఘసంస్కర్తలని తెలిపి వీరు సుభాషితులని, వితంతువులకు సహాయులని గ్రంథకర్తగారు నిరూపించిరి. అతడు వకీలని, యీపంతులు సంఘసంస్కర్తయని తెలుపవలసిన యక్కఱ కథావస్తువున కనివార్యమైనది కాదు. కాని వారినిట్లు పేర్కొనుట గ్రంథకర్తగారి ప్రధానోద్దేశమై యుండును.

గ్రంథకర్తగారు పవిత్రమైన భారతధర్మము నుగ్గడించుచు, నమ్మించువారు కావున పరమధర్మమైన అహింస వీరికి నొంటబట్టినదే.

"ధరణి నసాధ్య మొండు గలదా? యెట్టి వంటి దురాత్ముడేనియున్ గర మనుతాప మొంది పరగన్ గడుభక్తిని నీశ్వరేచ్ఛ దుష్కరదురితంబులెల్ల నెడబాసి వెలుంగు బవిత్రుడౌచు న, బ్బురముగ బంకిలంబు జలపూరముచే బరిశుద్ధి గాంచినన్."

అని పలికి, దురాత్మురాలై ధర్మారావును చంపింపదలచిన మోహిని ననుతాపవహ్నిలో నిలిపి ఆమెహృదయమున మహత్తరమైన మార్పు గలిగించి (ఇదియే తాత్త్వికులను "Inward renewal") గ్రంథకర్తగారామె నుత్తమురాలిం గావించినారు. వీరికి ధన్యవాదములు. కందర్పరావును గూడ వీరీదృష్టితోనే వీక్షించిన బాగుండెడిది. నాటకరచనమున దుష్కృతులందు పట్టుగ్రుడ్డైనవానిని (Nemesis)ను పురికొల్పుట సమంజసమని వీరూహించియుందురు. ఈతనిహత్య అక్కఱలేనిదని తలచినచో, సోంబి, రాంచి, సుబ్బిలలో నెవ్వరిచేనైన దీనిని చేయింపవలసినది. దుర్మార్గు లొకరి నొకరు కొట్టుకొని చచ్చుట జగతిలో తఱచుగా జరుగుచున్నపనియే! కందర్పరావుదుర్మరణమునకు పవిత్రచారిత్రులైన సరస్వతీధర్మారావులను నిలిపి గ్రంథకర్తగారు పాపపా టొనరించిరి. మహాత్ముడైన ధర్మారావును హంతకుని గావించిరి.! ఊరి బయట శివాలయములో (ఇందు నిత్యపూజలు కాక నిత్యహత్యలు జరుగుచుండును.) నీపని చేయించిరి. ధర్మారావు రక్తసిక్తాంబరములను మడుపక్కఱముల గ్రుచ్చి వానిని దాచు

కానెనట! ఈయకృత్యము నని వానికి జ్ఞప్తికి దెచ్చుచుండవలెనా? "ఇది పాపము గాదు కాని దారుణకృత్యముమాత్ర మగును" అని సరస్వతిచే చెప్పించిరి. దారుణకృత్యము పాప కృత్యము కాదా?

"ఎన్ని నాటకములు వ్రాసినను నాడినను నిహ మేగాని పర మావంతయు గోచరించుట లేదు. ఈ నాటకము నాడినతరువాత వైరాగ్యము చెంది తపమునకై హిమాలయముల కేగెదను. అప్పు డన్నియు సాఫల్యపడును" అని గ్రంథకర్తగారు సూత్రధారునిచే పలికించిరి. ఈతడు పవిత్రవర్తనుడుకదా! నటిసహవర్తి వర్తనముకలదే! దుర్మార్గులైన మోహినీ కందర్పుల పాత్రలను నటిచే ధరింపజేయుట సముంజసమైనపని కాదు. రంగస్థలమందైనను మహాత్ముడు దురాత్ముడు కాలేడు.

సరస్వతి పావనగుణశోభిత. తనపిలుపును తోసివేసిన మోహినీకులశీలమును ఒకరీతి జూచునది. "నీకామోపభోగమునకు లోకమున నెందరో వని తలు లేరా?" అని యీతల్లిచే పలికించుట పాడి కాదు. "ఇప్పు డొక్కరుడ్దయిన నీయనా?" అని కందర్పురా వనిపు డీమెచే "అన్నియు నప్పుడే" యని చెప్పించుట తగునా?

మోహినీ కందర్పరావుల విరహము ప్రబంధములందు పరిపాటియైన విరహమునకు సహపాఠిగా నున్నది. ఇది సహజమైనది కాదనుట స్పష్టము.

ప్రస్తుతము ఆంగ్లనీతిచే ప్రాముఖ్యము వహించి లెలుగు వెనుకబడి యున్నదనుట మీరు గమనించుట ముదావహము.

కొన్నిపద్యరచన రమ్యమైనది. "కవితయుఁ గాంతయున్ ప్రియముగా వరియించిన యప్పుడేగదా, చవులూరు నూరనోల్కెడు రసంబు" "వీణను బ్రాణ మిచ్చినటు ప్రేమల తోనను దంత్రి మీటు" మున్నగుపద్యములు మనోహరములు.

నాటకమున తప్పక పద్యము లుండిలేనవలెనని యూహించువారు గ్రంథకర్తగారు. కావున నొక్కొకచోటున గద్యమందు చెప్పినదానినే క్రింద పద్యమున చెప్పను వచ్చిరి. చూడుడు:

"సరి—ఇంతవఱకుఁ దారపడి మీతో వాదించినాను. ఈ విషయమైన వాదప్రతివాదములు నాకసమ్మతములు. ఇట్టి ప్రసంగములు నేనెన్నప్పుడే నేను మీయిరువుఁ బాలను సంగీకరించెదను.

ఉ. వాదము లేరితో సలుపవత్తును బాలముఁ జెప్ప నంతియే, నాదునిజన్ బొనర్చిన యనంతర మింటికిఁబోదు సూటిగా, నాదను లట్టులుండు............"

"క్షమింపుము" అని గద్యముతో చెప్పి, "క్షమియింపంగదవయ్య నేరముల" అని పద్యముతో దిరుగను జెప్పవలెనా? "నే నంగీకరించెదను సుగా నున్నాను" అని గద్యముతో చెప్పి, వెంటనే "అంగప్రక్రియయున్న వాఁడ"నని పద్యముతో పలుకవలెనా?

"ఆయెలనాగఁ గూడికొని హర్షదమైన సుఖాప్తితోడ నా, నాయుపబంధచాతురి ననంతవిధంబుల జుంబనాదులన్, బాహుని కౌఁగిలింతలను గత్తిలినప్పుడు గాని..."

ఈరీతిపద్యములను తొలగించిన రసభంగము రాదు. "లంకకే" "నాసత్తి" "మొద్దుముండ" మొదలగుమాటలను తుడిచివేయుట తప్పుకాదు.

గ్రంథకర్తగా రందందు చక్కని ఉపమలను, సామెతలను, జాతీయములను, భావబంధురములైనసత్యములను (Epigrams) ప్రకను ముదముగూర్చుమాటలను ప్రయోగించిరి.

భాగవతమునుండి, కృష్ణచింతామణినుండి, రాజయాంతీవిలాసమునుండి, దాశరథిశతకమునుండి, చక్కనిపద్యములను, భజగోవింద కృష్ణకర్ణామృతాది శ్లోకములనుండి చక్కని పంక్తులను గొని ఉచితసందర్భములందు ప్రవేశ పెట్టిరి.

ఈ త్యాగి పూజనీయులు; ఉత్కృష్టగుణముల నారాధించు మహనీయులు. సంఘమున లోపములు గోచరించినపు డిట్టివారికి పవిత్రమైనఆగ్రహము కలుగుచుండును. మానవులందైన లోపములను విశాలస్పష్టితోను విజ్ఞానదృష్టితోను వీక్షించి, ఇట్టిమహాత్ములు వీరిని మాపుచేయుదురుగాక! తమ యుద్దేశసిద్ధికి తోడ్పడునట్టి నాటకరాజములనే వీరు రచింతురుగాక!

ఈ త్యాగి తమగ్రంథమును తమ గురువర్యులకు భక్తిపూర్వకముగా నంకిత మొనరించి, తమహృదయమహత్త్వమును ప్రకటించిరి.

జొ. స.

పోతన ?

[కర్త: వేమూల సత్యనారాయణశాస్త్రి.
ప్రకాశకులు: కందుకూరి రామభద్రరావు, బి. ఏ., సి. ఆర్. కాలేజి, కాకినాడ: వెల ౧ రూపాయి.]

శాస్త్రిగారికవిత్వాన్ని చవిచూచి ఆంధ్రలోకం చాలాయేండ్లక్రిందే ఆనందించింది. కాని అది కేవలం పత్రికాముఖాన. ఆ గ్రంథరూపందాల్చటానికి ఇదే ప్రథమం.

గ్రంథంలో అన్నివిధాలపద్యాలూ ఉన్నవి. దేశభక్తి మొదలుకొని ప్రణయం, విరహం, ప్రకృతిశోభ, వైరాన్వేషణం వెంటనైనవన్నీ వస్తువులైనవి. కాని దేనిలోనైనా కవిస్వాభావం చక్కగా ప్రతిబింబించటంవల్ల, స్వాభావికమైన ఆశయాలూ జీవమూ గోచరిస్తూ కవిత్వాన్ని చదువరిహృదయానికి సూటిగా తాకేట్టు చేస్తుంది.

ఇలాంటికవిత్వానికి ఉచితమైనబాహ్యరూపం ఇయ్యటానికి శాస్త్రిగారికి ధారాశుద్ధి, పాండిత్యం, కళాకౌశలం ఉన్నవి. చక్కని సమాసాలు కూర్చి పద్యాన్ని శ్రావణపర్వంగా చెయ్యటంలో కొందరికి కైతైనవారు ఆధునికుల్లో లేరనవచ్చు:

"నాకు వలంపులేదు లల
నాజనతాకబంధమైకథా
పాకలవన్, సతీమృదుభు
జాంతరతల్పకోపగూహాబి
భోగకమునన్-వసంతరతిక
పోలవిచ్ఛురదావతంసపే-
శాకమునన్, విలాసినుల
పాపటవెండకానిప్పులవన్."

మొదలైనవని చాలామందికుద్రవాళ్లకంటే తా వచ్చినవే.

శాస్త్రిగారి గ్రంథంలో విశేషం యేమిటంటే బాసున్నమాటల్లో చాలామటుకు రవీంద్రనాథటాగూరుగారివిలాగానే వుంటవి. గీతాంజలి మొదలైనకావ్యాలు విప్పిచూస్తే వీరి ఉద్దేశాలన్నీ వాటిలో వుంటవి. మచ్చుకు:

"Pluck this little flower and take it, delay not! I fear lest it droop and drop into the dust..."—గీతాంజలి.

"కోసుకొనుమ యీకోమలకుసుమము
కోరి విరిసె నీకోసమే స్వామీ!
నిడినరేకులమి వడలిపోవునో
వాడిను వీడి పెనుధూళిని రాలునో..."
—దీపావళి.

"This little flute of a reed throw has carried over hills ond dales, and hast breathed through it melodies eternally new"—గీతాంజలి.

"కుశపవకేణాదండ మిటు
లేటికి జెక్కిన వేల చిల్లులై
పో నాగెలింపె దం చాలి
పోయిని, శబ్దపుటూర్పుగాద్పుల
గానముగా మార్చుటకై
గా యని యిప్పుడే నే గ్రహించితిరా."
—దీపావళి.

దళసరికాగితాలమీద గ్రంథం చక్కగా ముద్రింపబడ్డది. —కుం. వ.

లెనిన్

[విద్వాన్ విశ్వంగారిచే వ్రాయబడింది. నవ్యసాహిత్యమాల రెండో పుష్పం వెల ౦-౯-౦.]

ఈ చిన్నగ్రంథంలో విద్వాన్ విశ్వంగారు లెనిన్ జీవితాన్ని సంగ్రహంగా చదువరులకు "చవిచూపించారు." రష్యాలో నిరంకుశ జార్ల నిరంకుశపాలనము, సామ్రాజ్యవాద మెట్టిరూపం పొందిందీ, సాంఘికవాదం ఎటులవ్యాప్తి పొందిందీ, సమవాదనాయకుడు లెనిన్ దేశీయులలో ఏవిధంగా సమవాదసూత్రాలు ప్రచారంచేసి విప్లవాన్ని జయప్రదంగా కొనసాగించిందీ యీ గ్రంథంలో చాలసంగ్రహంగ వర్ణింపబడినాయి. సమవాదపురుషులసూత్రాల నిర్ణయించి మార్క్సు తత్వంలోని మహిమను వెదచల్లిన లెనిన్ మహనీయుని జీవితం యింత టూకీగా ఆంధ్రులకు తెల్పటం బాగుండలేదు. విద్వాన్ విశ్వంగారు రెండవముద్రణంలోనైనా గ్రంథాన్ని విస్తరించి ౧౯౧౭-వ సంవత్సరపు విప్లవం మొదలు యిప్పటివరకు రష్యాలో జరిగిన మార్పులను తప్పులుగ వివరించటం మంచిదని నా అభిప్రాయం.

లెనిన్ చిత్రపటాన్ని గ్రంథంలో చేర్చి యుంటే ఎంత బాగుండేదిది! ఈలోపాన్ని రెండవ ముద్రణంలో విశ్వంగారు సవరిస్తారని ఆశిస్తా.

మొత్తంమీద ౭౨ పేజీలలో రష్యాలో జరిగిన సాంఘికపరివర్తనం లెనిన్ జీవితంతోచేర్చి అరచేతిలో మోక్షంవలె విశ్వంగారు చూపించారు. ప్రతి ఆంధ్రుడు చదవదగిన గ్రంథం.

గో. వెం. కృ.

మాతృభారతి తృతీయ సంపుటము

[శ్రీ మాడపాటి హనుమంత రావు గారు, గౌరవకార్యదర్శి, బాలికల ఉన్నత పాఠశాల- సుల్తాన్ బజారు హైదరాబాదు - దక్కన్]

ఇదియొక తెలుగుపత్రిక. యీ పాఠశాల బాలికలయందు లేఖనోత్సాహమును వృద్ధి నొందించుట కిది నిర్వహింప బడుచున్నది. దీనిలో బాలికలు వ్రాసిన వ్యాసములును కొందరు విద్యార్థినులు వ్రాసిన వ్యాసములును గూడ నెలువడుచుండును. దీనికి వ్యాకరణ శిరోమణి శ్రీమాన్ సి. రా. నీ. రంగాచార్యులుగారు సంపాదకులు. దీనిలో బాలకస్థులను యితర వ్యాసములునుగూడ నున్నవి. కథలు పాఠకుల నాకర్షించుచున్నవి. దీనిలో ౬౪ పేజీలలో ౨౮ తెలుగువ్యాసములలో తెలుగు ఆంగ్లములలో నున్న మూడు సంస్కృత వ్యాసములును కలవు. కథలున్నవి వీటిలోనే చేరియున్నవి. వీటిలో కొన్ని చిన్నవియూ కొన్ని పెద్దవియూగూడ కలవు. సంస్కృత వ్యాసములు మూడును స్త్రీలచేతనే వ్రాయబడినవి. తెలుగువ్యాసములలో ౧౭ స్త్రీలచే వ్రాయబడినవి. ఇదియొక ఉత్తమతరగతిపత్రిక యనుట కెట్టి సందియము లేదు. —రే.

దేవుడు

ఇదొక చాలచిన్నపుస్తకం. దేవుడంటే నిర్గుణపరబ్రహ్మం అనేవిషయం తెలుపడానికి పనికివచ్చే కొన్ని ఉపనిషద్వాక్యాలూ, వాటికి తెనుగూ ఇందులో ఉన్నవి. దీని శ్రీస్థానాపతి రుక్మిణమ్మగారుసంగ్రహించి పుస్తకంగా ప్రకటించినారు. ఈపుస్తకం విశాఖపట్టణంలో శ్రీ గరుడా నీలయ్య శ్రేష్ఠిగారివద్ద దొరుకుతుంది.

భారతీశతకము

వెల రెండణాలు. ౧౯౩౮

గ్రంథకర్త: కొండూరి నరసింహమూర్తి 'భారతీ' యను మకుటముగల వృత్తపద్యశతకమిది. లోకవర్తన మిందు విమర్శింపబడినది. కవిత్వము చాల సామాన్యము.

ప్రకాశకులు: కొండూరి సూర్యనారాయణ, చెరకువాడ, ఆకివీడుపోస్టు, ప. గోదావరిజిల్లా.

నారా సుబ్రహ్మణ్యశర్మగారి గ్రంథములు

౧. విశ్వామిత్రుడు

(౨-వ కూర్పు) వెల ౦-౮-౦.

౨. భరతుడు

(౬-వ కూర్పు) వెల ౦-౮-౦.

3. (అభినవ) సుమతిశతకము

(౮వ కూర్పు) వెల ౦-౨-౦.

దీనిలో వెనుకటి రెండును వచన రచనములు.

ఇది బాలురకొఱకు నుద్దేశింపబడినది. పాఠ్య గ్రంథ నిర్ణాయకసంఘముముద్రను ఏనాడో పొంది మిక్కిలి వ్యాప్తిని చెందినది. వీరి విస్తృత వీనివ్యాప్తిని బట్టియే ప్రకటిత మగు చున్నది. శర్మగారు నెల్లూరుపురమున పెద్ద పేరువోసినపండితులు. వీరిరచన మీా వక్రోక్తి ప్రాసముగ నున్నదయినను ఇంచుక శ్రద్ధతో జదివినబాలురు వీనివలన ప్రయోజనము నధికముగ పొందగలరు.

అగస్త్యుడు—బాలభారతము

[విమర్శనము; క్రౌను ౧౫౪ పుటలు.

కర్త: ఈయున్ని వేంకట వీరరాఘవాచార్యుడు, ఎం. ఏ., ఆంధ్రగీర్వాణ భాషోపన్యాసకుడు; పిఠాపురరాజ కళాశాల, కాకినాడ.]

సంస్కృతమున 'అగస్త్య'విరచిత మని ప్రసిద్ధికెక్కిన 'బాలభారత'మునుగూర్చియు, తత్కర్త అగస్త్యునిగూర్చియు, అతని గ్రంథాంతరములగూర్చియు నిందు సంగ్రహరూపమగు విమర్శ కలదు. సుప్రసిద్ధపండితుడగు విద్యానాథకవి (ప్రతాపరుద్రీయకర్త) యే అగస్త్యుడని యిందు సయుక్తికముగ నిశ్చయింపబడినది. అగస్త్యుని సమకాలికు లగు సంస్కృతాంధ్రకవులగూర్చియు, విద్యానాథుని గ్రంథములగూర్చియు నిందు వ్రాయబడిన యంశములు వాఙ్మయసేవాపరాయణుల కత్యంతోపకారకములు.

ముఖపత్రమునుబట్టియు, 'ఈ యాంధ్ర బాలభారత'మునకు మూలగ్రంథమగు సంస్కృత'బాలభారతము'ను రచియించిన అగస్త్య మహాకవి...'అని ౨వ పుటలోని విషయమును బట్టియు ఇది బాలభారతాంధ్రానువాదమునకు పీఠికారూప మని తోచుచున్నది. ఆ యనువాద మెవ్వరిదో, దాని తత్త్వమేమో యిందు చెప్పబడలేదు. '...'

స్వప్నము (తిరుప్పావై) అను కాత్యాయనీవ్రతచరిత్రము

[నాటకము. డెమ్మి ౩౬ పుటలు; వెల అ. ౩. పెంటపాడు. శ్రీ కృష్ణపత్రిక నుండి పునర్ముద్రితము. కర్త: శ్రీమత్తిరుమల పెద్దింటి రామానుజాచార్యులు దుంపగడప అగ్రహారం.]

ద్రవిడభాషలో ఆండాళమ్మ వ్రాసిన 'తిరుప్పావై' అను ముప్పది పాసురముల గ్రంథము ఆధారముగ ఈ చిన్ని నాటకము మూడంకములలో రచింపబడినది. గోదాదేవి (ఆండాళమ్మ) రాత్రి నాల్గవజామున తండ్రితోగూడ పూలతోటకు బోయి తండ్రి పూవులు కోయుచుండగా తాను గోపికాలీలల దలచి కలతనిద్దుర చెందినట్లును, ఆ కలలో సుప్రతము నోనర్చు గోపికలను, వారి ఆరాధ్యదైవమగు శ్రీకృష్ణుని జూచినట్లును పిదప తనకల తండ్రికి జెప్పి భగవదాజ్ఞానుసారము దివ్యప్రబంధము రచింపగడగినట్లును ఇందు చెప్పబడినది. సుమ్మోహకలను మూడంకములు కూర్పబడినవి.

ఇది భావవ్యక్తిప్రధానమగు గ్రంథము; కథ అత్యల్పము. దృశ్యకావ్యమునకు సరిపడదు; ఈ నాటక మభినయమునకు గాక పఠనమునకే అనుకూలము. విషయపరిగ్రహణమునకుమాత్రమే నాటకసృష్టి అవలంబింపబడిన దన్నచో గ్రంథకర్త ప్రయత్నము ఆమోదింపదగినది. కంపలి రచన సరసము.

'ఆ'

భగవద్గీత

(తెనుగు వచనము. శ్రీ తుపాకుల అనంతభూపాల ప్రణీతము. చిన్నసైజు, ౧౭౦ పుటలు. ప్రకాశకులు: గీతాప్రచారపరిషత్తు, ఎలమంచిలి, విశాఖపట్టణంజిల్లా.

రెండణాల తపాలబిళ్లలు పంపువారికి ఉచితముగ పంపబడును.)

హైందవులకుగల యుత్తమోత్తమవేదాంత గ్రంథములలో భగవద్గీత ప్రధానము. ప్రపంచమున గల నాగరకభాష లన్నింటిలోనికి ఇది పరివర్తనము చేయబడినది. భారతదేశమున దీనికి గల ప్రచారము మఱియేగ్రంథమునకును లేదు.

భగవద్గీతకు తెలుగున పద్యరూపమునను, గద్యరూపమునను లెక్కలేనన్ని అనువాదములు వెలసినవి. అందు ప్రాచీనము లత్యల్పసంఖ్యాకములు; అధునాతనము లధికసంఖ్యాకములు.

అనువాదకుడు 'తుపాకుల అనంతభూపాలుడు' శ్రీ చంద్రగిరి కృష్ణభూపాలుని పుత్రుడు; పదునెనిమిది సంవత్సరముల ప్రాయముగల బాలుడు. ఇతని యనువాదము యథామూలము; సంస్కృతపదజటిలము; రచన కన్న ప్రాధాన్య మిందు విమర్శనమునకు లేదు. అయినను పాఠకులహృదయము నాకర్షించుటకు ఈ గ్రంథ మెంతయు తగియున్నది.

ఆంధ్రులు విజ్ఞానవంతులును, కర్మవీరులును నగునట్లు గీతాప్రచారము సాగింపదలంచి గీతాప్రచారపరిషత్తువారు ఈ గ్రంథము నుచితముగ తెలుగువారి కందజేయుట ప్రశంసనీయము: ఉదారులగు నాంధ్రమహాశయులు పరిషత్తువారి ప్రచారమునకు తోడు పడుదురుగాక!

"ర"

హిమగిరిశతకము

(త్యాగికృతము. ౧/౮ డెమ్మి ౨౬ పుటలు, వెల రెండణాలు, ప్రకాశకులు: శ్రీ మార్కండేయ భవనము, నరసరావుపేట, గుంటూరుజిల్లా.)

'హిమగిరిస్థల మాహాత్మ్య మెన్నదరమె?' అను మకుటముతో ఇందు ౧౧౮ పద్యములలో ఒక రాత్రిలోపల మాఱిన హిమగిరి ప్రాంతము వర్ణింపబడినది. కవిత సామాన్యమైనదె; కొన్ని పద్యములు మకుటముతోడను, తెక్కిన పాదములతోను పొందిక లేకున్నవి. హిమగిరి విశేషములను తెలుపుటయే కవియుద్దేశమైనచో పద్యరచనకంటె గద్యరచనయే అనుకూలము; విషయజిజ్ఞాసువగు పాఠకునికిని గద్యము విసుగు కల్గింపక చదువుటకు సౌకర్యమును కల్గించును.

"ర"

రాష్ట్రగానము

(పద్యములు. కర్త: ఉభయభాషా ప్రవీణ తుమ్మల, సీతారామమూర్తిచౌదరి, బాపట్ల. చక్కని కూరుపు. క్రౌను సైజు; పుటలు ౩౦, వెల ౪ అణాలు)

చిరకాలమునుండి ఆంధ్రులు కోరుచున్న ప్రత్యేకరాష్ట్రపు టావశ్యకత యీ చిన్ని పుస్తకమున సయుక్తికముగ సమర్థింపఁబడినది. ఆంధ్రుల పూర్వప్రౌన్నత్యము, రాజధానిలో వారి దుర్గతులు, ఇతరులవలన వారికి గలుగుచున్న యొత్తిడి, ప్రాక్పశ్చిమాంధ్రుల పరస్పరవైషమ్యముల కారణము, హితచింతన మొదలగు వివిధవిషయము లిందు ముద్దులు మూటగట్టు పద్యములలో నావిస్తరముగ వివరింపఁబడినవి. ఆంధ్రుల ప్రత్యేక వ్యక్తిత్వమిం దంతటను వాచ్యముగను, వ్యంగ్యముగను తెలుపఁబడినది. కాని యిందలి విూసముల నర్చుమాత్ర మతివిస్తృతము; నప్రసక్తము నగుచున్నది.

చక్కఁగా కవిత్వము చెప్పి, పండితపామరుల మనస్సుల నాకర్షింపఁగల యువకవులలో శ్రీ సీతారామమూర్తిచౌదరిగా రొకరు. వీరి రచన లిదివరకే ఆంధ్రహృదయములను చూఱగొనినవి; ఈ రాష్ట్రగానము, అందు ప్రధానస్థానము నాక్రమింపఁగలదు.

ప్రత్యేకరాష్ట్రావశ్యకతను గుర్తించిన ఆంధ్రుల రక్తము నుద్రేకింపఁజేసి, పొంగించి రాష్ట్రసిద్ధిపర్యంతము ఆందోళనపఱచుటకీ రాష్ట్రగానము అత్యంతము అనుకూలము.

"ర"

ప్రకాశవర్షుని రసార్ణవాలంకారము

'రసార్ణవాలంకారము' సంస్కృతమున 'ప్రకాశవర్షు' డను నాలంకారికునిచేఁ గూర్పఁబడిన యలంకారగ్రంథము. 'ఈ కృతిని మొట్టమొదట మహామహోపాధ్యాయ, విద్యాభూషణ బిరుదాంకితులు, వెన్నపురి విశ్వవిద్యాలయ సంస్కృతపండితులు నగు వి. వేంకటరామశర్మగారు రోమ్నలిపిలో నుచ్చారణచిహ్నముల (Dia-critical marks) తోడను, నుపోద్ఘాతముతోడను కలకత్తానగరమున ఆచార్య నరేంద్రనాథ లా సంపాదకత్వమున వెలువడు 'భారతీయేతిహాస త్రైమాసికపత్రిక'లో నేఁటికి తొమ్మిదిసంవత్సరములకుఁ బూర్వము (మార్చి ౧౯౨౯ లో) ప్రకటించియున్నారు. ఈ కృతి గుణోత్తరముగా నుండుట గాంచి యాంగ్లలిపిలో ముద్రింపఁబడిన శ్లోకముల నాంగ్లభాషాభిజ్ఞులే యెంతయో పరిశ్రమ సల్పినఁగాని చదువ నేరనప్పుడిఁక నాంగ్లభాషాగంధము నెఱుఁగని యాంధ్రదేశ సంస్కృతపండితుల కీకృతి యనవచుం బితప్రక్రియగా నుండు నని యెంచి దీనిని* తెలుఁగులిపిలో విపులసమాలోచనపూర్వకముగా శ్రీ వేంకట వీరరాఘవాచార్యులుగారు 'రసజ్ఞలోకమున కనినివేదించుచున్నా'రు.

శ్రీ ఆచార్యులుగారు డే, రాఘవన్, నందకిశోరశర్మ, పాండురంగవామనకాణే, మానవల్లి కృష్ణమాచార్యులు మొదలగువారి మతముల నుపకరించుకొని 'విపులసమాలోచనము' నొనర్చియున్నారు. మూలగ్రంథమున 'పాఠకులకు సుబోధముగా నుండుటకై శ్లోకముల ప్రక్క నాయా శ్లోకములందలి విషయములఁ దెలుపు సూచికలను జేర్చియున్నా'రు. 'విజయనగరమహారాజసంస్కృతకళాశాలలోని 'రసార్ణవాలంకారము'యొక్క వ్రాఁతప్రతియందలి పాఠభేదము లపూర్వమునఁ జూపియున్నారు.

పీఠిక

విపుల సమాలోచనరూప మగు నీ పీఠికయందు రసార్ణవాలంకార కృతికర్తృత్వము, ప్రకాశవర్షుని కాలము, గ్రంథపరిమితి, అలంకారగ్రంథాంతరసారూప్యము, ఏతద్గ్రంథ ప్రతిపాదితవిషయములు విశేషాంశములతోఁ గూడ వివరింపఁబడినవి.

---

* ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకటితము. సంఖ్య ౩౯. సంపాదకుఁడు : ఈయూన్ని వేంకట వీరరాఘవాచార్యుఁడు, ఎం. ఏ., ఆంధ్రగీర్వాణభాషోపన్యాసకుఁడు, పిఠాపుర రాజకళాశాల, కాకినాడ. రాయల్ ౧/౮ సైజు, ౩౫ + ౪౦ పుటలు. వెల ౧ అణాలు.

ప్రకాశవర్షుని పేరితో మాఘ, భారవి వ్యాఖ్యానములు రెండును, ఈ యలంకారగ్రంథమును, సుభాషితగ్రంథములలో ప్రకాశవర్షకృతము లని పేర్కొనఁబడిన కొన్నిశ్లోకములును గానవచ్చుచున్నవి. శ్రీ ఆచార్యులుగారు పయి వ్యాఖ్యలను రచించిన యాతఁడును, సుభాషితశ్లోకాలంకారగ్రంథకర్తయు విభిన్నులని చివరకు నిశ్చయించి తగిన ప్రమాణములను చూపియున్నారు: ప్రకాశవర్షుఁడు --(ఆలంకారికుఁడు) క్రీ. ౧౨౦౦-౧౩౬౩ నడుమ జీవించియుండె నని తోఁచుచున్నదనియు నితని కాలమును నిశ్చయించియున్నారు.

ప్రకాశవర్షుని కాలమును నిర్ణయించు సందర్భమునందే శ్రీ ఆచార్యులుగారొకచో (పుట ౭.) భోజునికంటె నితని యర్వాచీనతను తెలుపును 'ప్రకాశవర్షుఁడు భోజుఁడు దోషమనినదానికపవాదమును...నిపుణముగాఁ జూపియున్నా'డని వ్రాసియున్నారు.

అచటిమూల మిట్లున్నది :—

'శబ్దశాస్త్రవిరుద్ధం య
త్తదసాధు ప్రచక్షతే,

యథా—

భూరిభారభరాక్రాన్త
బాధతి స్కన్ధ ఏష తే,
తథా న బాధతే స్కన్ధో
యథా బాధతి బాధతే.

అత్ర బాధతే రాత్మనేపదిత్వాత్
'బాధతే' ఇతి స్యాత్, న పున 'ర్బాధతి' ఇతి.

(సరస్వతీకంఠాభరణము, పుట. ౮.)

భోజుఁడు దోష మని చెప్పినది ప్రథమార్ధములోని 'బాధతి' అను పదప్రయోగము ; కాని రెండవ సగములోని 'బాధతి' కాదు. అది ప్రాగుక్తాపప్రయోగమున కనుకరణము.

'ఇదం తత్త్వమ్. విద్యమానస్యార్థవత్త్వస్యావివక్షాయాం గవిత్యయ మాహేత్యాదావివ ప్రాతిపదికసంజ్ఞా న ప్రవర్తతే' అను రత్నేశ్వరుని పయిశ్లోకవ్యాఖ్యాంశముకూడ నుత్తరార్ధమునందలి 'బాధతి' అనునది దోషోదాహృతి కాదనియే తెలుపుచున్నది. కాన 'భూరిభార' అను పై శ్లోకమున శబ్దశాస్త్ర

విరుద్ధ మనునసాగుదోషమున కుదాహరణ ముగా భోజుఁడు చూపియుండ నందలి యుత్తరార్ధమును స్వీకరించి ప్రకాశవర్షుఁడు భోజుఁడు దోషమనినదాని కపవాదమును... విపులముగాఁ జూపియున్నాఁ' డని యభి ప్రాయపడుట సరికాదు.

మనకు లభించిన రసార్ణవాలంకారము పంచ పరిచ్ఛేద పరిమితము. అలంకార, రస, విషయనిరూపణ మసమగ్ర మని, ఈ గ్రంథ మాఱుపరిచ్ఛేదముల పరిమితిగల దనియు శ్రీ ఆచార్యులుగారు యుక్తికముగ వివరించి యున్నారు.

పీఠికయందు వాక్యార్థదోషములను వివ రించు సందర్భమున 'ఖిన్న' మను దోషవిశే షము పేర్కొనఁబడినది. ఆలంకారికులు —పెక్కురు 'భిన్నము'ను పేర్కొని యున్నారు. ఇందలి దోషముకూడ 'భిన్న' మై యుండునేమో! 'ఖ, భి' లను లిపులలో సాజాత్య ముండుటచే ప్రతిలేఖకులు పొర పడియు నుండవచ్చును.

పయి సందర్భమున 'విరుద్ధ' దోషమును వివరించుపట్టున పీఠికారచయితలు 'ఇందలి విరుద్ధదోషము 3 విధములు—ప్రత్యక్షవిరు ద్ధము, అనుమానవిరుద్ధము, ఆగమవిరుద్ధము'- (ప్రత్యక్షవిరుద్ధము) '3 విధములు—దేశవిరు ద్ధము, కాలవిరుద్ధము, లోకవిరుద్ధము' (అను మానవిరుద్ధము) '3 విధములు — యుక్తివిరు ద్ధము, ఔచిత్యవిరుద్ధము, కామశాస్త్రవిరు ద్ధము' అని చెప్పి ఆగమవిరుద్ధము నంతర్భేద ములను పొరపాటునఁగాబోలు విడిచిపెట్టినా రు. విరుద్ధదోషము మూఁడువిధములలో నొక్కొ క్కటియు మూఁడువిధములు, అనఁగా నీవిరుద్ధ దోషము మొత్తము తొమ్మిదితెఱఁగులు అని మూలమునఁ బేర్కొనఁబడినది. [చూ. ౧ దోష. ౩౯-౪౧].

భోజుని గుణపరిగణన వివరణ సందర్భ మున నిందు 'ఈతీవలె నింత విలక్షణముగ నిన్ని గుణములను మఱి యే యాలంకారికుఁ డును జెప్పియుండలేదు. ప్రకాశవర్షుఁడుమాత్ర మిందలి 'గతి, ప్రౌఢి' అనువానిని వదలి తక్కిన ౨౨ గుణముల లక్షణములను భోజుని కృతినుండి సంగ్రహించెను' అని వ్రాయఁబడి నది. భోజునివలె తిర గుణములను 'ప్రతాప రుద్రయశోభూషణము'న విద్యానాథ పండి తుఁడును జూపియున్నాఁడు. ప్రకాశవర్షుఁడు రెండు గుణములను 'వదలె'ను గాని విద్యా నాథుఁ డట్టి లోపమును చేయలేదు.

మూలగ్రంథము:

ముద్రితమగు రసార్ణవాలంకారమున మూల ప్రతిశైథిల్యము ననుసరించి చాల లోపములు తటస్థించినవి. ఆ యా స్థలములం దెన్నెన్ని యక్షరములు లోపించినదియు శ్రీ ఆచార్యులు గారు అక్షరసంఖ్య ననుసరించి చుక్కలను సూచించి పెట్టియున్నారు. శ్రీ విజయనగర మహారాజ సంస్కృతకళాశాలలోని ప్రత్యంత రము లభించినచిదప ముద్రితగ్రంథలోపములను పూరించుభాగములను, పాఠభేదములను, మఱి కొన్ని సవరణలను 'అనుబంధము'నఁ గూర్చి యున్నారు. అది మూలగ్రంథసమన్వయమున కెంతయు నుపకారకము.

సంపాదకులు మూలమునందును, అను బంధమునందును అచ్చటచ్చట సమన్వయా భావమును, అనౌచిత్యమును సూచించునపు డుపయోగింపఁబడు ప్రశ్నార్థకచిహ్నములను (?) చాలచోట్ల ఉపయోగించియున్నారు. అట్టి స్థలములందుఁ జాలచోట్ల సమన్వయమున కేమియు నాటంకము కలుగలేదు.

ఈ రసార్ణవాలంకారమునకు మూల మాంధ్రలిపిలో నున్నదగు గ్రంథము. అందుఁ గొన్నియెడల వర్ణోచ్చారణ చిహ్నములు(Dia-critical marks) తారుమారయి, వికృతఁ బడియు నుండవచ్చును. గ్రంథ మాంధ్రలిపిలో వ్రాయఁబడుటవలన సమన్వయ దృష్టితోఁ జూచినచో ముద్రణమున దొరలిన మఱికొన్ని స్వల్పలోపములు పూరింపఁబడవచ్చును. ఇందు 'మిశ్రేతి తం' [3-38], 'తం వినా.' [3-౭౧] అనువానిని 'మిశ్రేతి తాం, తాం వినా' అని వ్రాయవలసినట్లు సమన్వయము కోరువారికి తెలియకపోదు.

ఇట్లే 'రసాక్షిప్తశ్చేయం వాక్యం నైకార్థ మపి దుష్యతి' [౨-౭౬] అనుదానిని 'రసా క్షిప్తధీ యద్వాక్యం నైకార్థమపి దుష్యతి' అనియు, 'ఇతి సమ్యగ్వ్యపేతమేతత్' [౨-౭౯] అనుదానిని 'ఇతి సమ్యగ్వ్యపేతమేతత్' అనియు, 'తత్రాసమాసా వైదర్భీ [ప్రాయో బహు (?) సా శ్లిష్టా] గుణాన్వితా' అను దానిని 'తత్రాసమాసా వైదర్భీ సా శ్లిష్టాది గుణాన్వితా' [3-౧౧] అనియు సులభముగా సరిచేసికొనవచ్చును. మఱియు 'స్వరవర్ణగతి స్థానబద్ధకారాదిబద్ధనా' [3-౧౭] ను, 'స్వరవర్ణ గతిస్థాన బద్ధాకారాది బద్ధనాత్' గను, 'రచనా నామ చాతుర్యం తం వినా కః కవేర్గుణః' [3-౭౧] అనుదానిని 'రచనా నామ చాతుర్యం తాం వినా కః కవేర్గుణః' అనుకృతిగను, 'స్త్రీ (?) — — జాయతే స్త్రియః' [౫-౪౨] ని 'స్తరణా జ్జాయతే స్త్రియః' గాను, 'సమాదిభిరుపాయైస్తు'ను [౫-౬౮] 'సామాదిభిరుపాయైస్తు' నుగను, సమన్వయించి సరియగుపాఠము వ్రా యుట చాల సులభము. పాదాంతమునను, వాక్యమునను సంధి ప్రకల్పిక మని యెఱింగి నచో 'తతః ప్రబుద్ధే సంప్రాప్తేఽప్యభావ భావో భవేద్ద్విధా' [౫-౨] అనుదానిని ప్రశ్నార్థచిహ్నరహితముగను, ఆకారచిహ్న రహితముగను వ్రాయ లయ్యెడిది. ఇట్టి కొలఁదిపాటి సంస్కరణములను కోరుభాగము లించుకను గలవు. వానిని సరిచేసినచో పాఠ కుల కెంతో సౌకర్యము చేకూరెడిది; వైశి ష్ట్యాదిపూర్ణమగు రసార్ణవాలంకారములోని కొన్ని భాగములు సమన్వయానుకూల్యమును పొందియుండెడివి.

'రసార్ణవాలంకార'పుఁ బేరు తెలిసియున్న ను శ్రీ ఆచార్యులుగారు 'ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక' లోఁ బ్రకటించునంతవఱకును 'ఆంగ్లభాషాగంధము నెఱుఁగని యాంధ్రదేశ సంస్కృతపండితులకు' దీని యునికి తెల్లము కాలేదు. శ్రీ రాఘవాచార్యులుగారు విశేష శ్రమల కోర్చి విపులనిమ్నరూపమగు పీఠిక తోఁబాటు దీనిని ప్రకటించుట యెంతయుఁ బ్రశంసనీయము. వీరు 'అనుబంధము'నఁ గూ ర్చిన 'లోపపూరణములు—పాఠభేదములు' మూలగ్రంథసమన్వయమున కెంతయు నుపక రించుచున్నవి.

నీలాసుందరీపరిణయము

కవిసార్వభౌమ కూచిమంచి తిమ్మకవి ప్రణీతము. క్రౌను ౧౦౩ పుటలు; వెల ౬ అణాలు. ప్రకాశకులు, ఆర్. వేంకటేశ్వర్ అండు కో; ఆనందముద్రణాలయము, మదరాసు.

అచ్చతెలుఁగున కబ్బములను రచించినవారిలో కూచిమంచి తిమ్మకవి అగ్రగణ్యుఁడు. ఉన్న కొలఁదిపాటి యచ్చతెలుఁగు గ్రంథములలోను ఇతనికృతులు- అందును నీలాసుందరీ పరిణయము అభిజ్ఞుల ఆదరమును పొందుచున్నది.

నీలాసుందరీపరిణయము మూఁడాశ్వాసముల (౩౫౯ పద్యములు గల) చిన్న ప్రబంధము. ఇతరములగు పెద్ద ప్రబంధములలోని కథకంటె నిందలికథ రసవంత మయినది. రచన మృదుమధురము; 'తేనియతేట' లగు 'తిమ్మయ మాట'లకు అచ్చతెలుఁగున వ్రాయఁబూనిన నియమము ఈ కావ్యమునకు మెఱుఁగు పెట్టినది.

ఈ ప్రబంధ మిదివఱకే పలువురచే ముద్రితమయినది; అవి యన్నియును తప్పులతడకలై, విజ్ఞులకును కొఱకరానికొయ్యలునయి యున్నవి. వానివలన వాఙ్మయమునకు తగినంత సేవ లభింపలేదు. ఈ యంశమును గమనించి శ్రీ ఆనందముద్రణాలయమువారు తగినవారిచే గ్రంథమును పరిశోధింపఁజేసి, చిన్నసైజున-పెద్దచ్చులో చక్కఁగ ముద్రించి ప్రకటించిరి.

ఈ ముద్రణమున ప్రాఁతప్రతులలోని పెక్కుతప్పులు తాళపత్రగ్రంథపరిశోధనపూర్వకముగ సవరింపఁబడినవి; ఉచితపాఠములు స్వీకరింపఁబడినవి; పాఠాంతరము లధస్సూచికలో చేర్పఁబడినవి. ఇంతవఱకును ముద్రాపకులు విడుచుచున్న మూఁడు క్రొత్తపద్యములు మూలమున చేర్పఁబడినవి. ఈ సంస్కరణము పాఠకులకు, విమర్శకులకును మిక్కిలి ఉపయోగకరము.

శ్రీ మునిగోష్ఠి రామన్నగారు విపులమగు 'పీఠిక'యందు కవి 'వంశము, జన్మభూమి, మతము', కవితా 'ప్రశస్తి, నియమము, గ్రంథసందర్భము, కథారచన, ముద్రితప్రతులు, శుద్ధపాఠసంగ్రహము' అను విషయములను గూర్చి పెక్కువిషయములను సయుక్తికముగ వివరించిరి. వారి విమర్శనము ప్రశంసనీయము.

పరిశుద్ధమగు నీలాసుందరీ పరిణయపుఁ బ్రతిని తెలుఁగువారికి అందఁజేసిన శ్రీ ఆనందముద్రాలయమువారు ప్రశంసాపాత్రులు. వారీరీతినే ప్రసిద్ధాంధ్రగ్రంథములను తగినవారిచే పరిష్కరింపఁజేసి ప్రకటించి వాఙ్మయమును పోషించుచు, తమ వాఙ్మయాభిమానమును వెల్లడింతురుగాక!

బు. వేం. ర.

గ్రంథస్వీకారము

వాసిష్ఠరామాయణము అను
శ్రీ యోగవాసిష్ఠము

తాత్పర్యప్రకాశిక యను ఆంధ్రానువాద సహితము. అనువాదకుఁడు—శ్రీ పూర్ణానంద. పూర్వార్ధము.

సంపు. ౧. సంచిక ౪. రాయల్, పుటలు ౪౯౭ మొదలు ౬౭౨ వరకు.

సంచిక ౫. రాయల్, పుటలు ౬౭౩ మొదలు ౮౪౮ వరకు.

సంపాదకస్థానము: శ్రీ వ్యాసాశ్రమము, ఏర్పేడుపోష్టు, చిత్తూరుజిల్లా.

నమ్మాళ్వారు గ్రంథములు (౯౯౩౮)

౧. ప్రపంచ వీరులు
క్రౌను ౧/౮ సైజు ౧౦౦ పుటలు.
గ్రంథకర్త: గోపరాజు వెంకటానందం.

౨. రాజకీయ శాస్త్రము
క్రౌను ౧/౮ సైజు ౧౫౬ పుటలు.
గ్రంథకర్త: మంతెన సుబ్బరాజు.

౩. భాగ్యసాధము
క్రౌను ౧/౮ సైజు ౭౬ పుటలు.
గ్రంథకర్త: గిర్రాజు రామారావు.

౪. వెంకటచలం కథలు
క్రౌను ౧/౮ సైజు ౧౨౮ పుటలు.
గ్రంథకర్త: గుడిపాటి వెంకటాచలం.

౫. శిరోమణి కథలు
క్రౌను ౧/౮ సైజు ౧౨౮ పుటలు.
గ్రంథకర్త: శ్రీనివాస శిరోమణి. ఒక్కొక్క గ్రంథమువెల ఆరణాలు, ప్రకాశకులు: నమ్మాళ్వారు, పోష్టుబాక్సు ౨౫౧, మద్రాసు.

మాధవనిదాన శేషము
(ఆంధ్రతాత్పర్యసహితము)

క్రౌను ౧/౮ సైజు, ౮౩ పుటలు.
వెల ఒకరూపాయ. ౧౯౩౮.
ఆంధ్రతాత్పర్యకర్త: 'రాజవైద్య' ద్విభాష్యం వెంకటరావు, మండపేట, తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రసాహిత్యదర్పణము
ద్వితీయభాగము
(౭-౧౦ పరిచ్ఛేదములు)

రాయల్ ౧/౮ సైజున పు. ౧౫౨. అనువాదకులు: శ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారు. ప్రకాశకులు: వేదము వేంకటరాయశాస్త్రులు అండ్ బ్రదర్సు, ౪, మల్లికేశ్వరస్వామిగుడిసందు, లింగిశెట్టివీధి, మన్నడి, మదరాసు.

Printed and Published by S. Sambhu Prasad,
at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., Madras. Editor:—S. Sambhu Prasad.



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPG A134M147
పుస్తకం పేరు	భారతి
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	129
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	473
లేని పేజీలు	1 TO 469.
తయారు చేసినది	Triveni
పేజీలు విడదీసినది	Triveni
స్కాన్ చేసినది	Sirakshi
పరీక్ష చేసినది	RUKSANA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good